సంపత్ కుమార్ మేడవరపు

శ్రీరామాయనమః.

ఆంధ్రతాత్పర్య విశేషవివరణ యుతంబయిన

ముహూర్తరత్నావళి

634

బ్రహ్మశ్రీ సిద్ధాంతి - శివశంకరశాస్త్రులవారి పుత్రుడైన

శ్రీ - సుబ్రహ్మణ్యశర్మచే సంగ్రహింపంబడినది.

ఇది

మొదటికూర్పు

బ్రహ్మశ్రీ॥ యం. జి. సుబ్రాయ శాస్త్రులచే

మదరాస్,

"ఎంప్రస్ ఆఫ్ ఇండియా" ముద్రాక్షరశాలలో

ముంద్రించి ప్రకటింపంబడియె.

1911.

సంపత్ కుమార్ మేడవరపు



పీఠిక

ప్రాజ్ఞులకు • సవినయవిజ్ఞాపనము. వంశానుక్రమమున వచ్చిన జ్యోతిశ్శాస్త్రంబును నాకు ననుగ్రహించుచు వచ్చిన మత్తాతపాదులవారు నాకు ముహూర్తగ్రంథములను పాఠము చెప్పుటలో, "సర్వజనసులభంబుగను ఋషివచనసంమతితోడ నుండునట్లును గ్రంథమొకటి యుండిన బాగుగానుండును." అని చేసిననునివికి సంమతించి; నాకు వచనజాతంబు నేర్పరచియిచ్చి పాఠముఁ జెప్పిరి. నేనుచదివిగ్రహించిన అర్థవిచారంబును వ్రాయుచువచ్చితిని, అదియే లోకోపకారకంబగు ఈ "ముహూర్త రత్నావళి" యనుగ్రంథముగా నేర్పడినది. ఇట్టి పాఠప్రవచన లో పడినందుననే ఈ గ్రంథము ౮౪ సంవత్సరములనాఁడే వెలువడక యింతయాలస్యముగా ప్రకటింపఁబడియె. దీని సర్వస్వాతంత్ర్యమునువహించి, చక్కని యక్షరంబులతో మంచికాగదంబులలో ముద్రించి ప్రకటించి, ముహూర్తికజనులకు

మిక్కిలి ప్రయోజనమును కలుగించిన బ్రహ్మశ్రీ॥ యం. జి. సుబ్రహ్మణ్యశాస్త్రిలవారు ప్రశంసనీయులై యున్నారు. పిత్రభక్తి గల్గి పెద్దలుచెప్పెడు సద్విషయంబులను సంగ్రహించుట శ్రేయస్కరంబని యీగ్రంథమును లిఖించుటచే లోకులకుఁ దెలుపుచున్నాకు "గోగురురధిగతత్వశిష్య హితోద్యతస్సతం" అను ప్రశ్నోత్తరరత్నమాలికా సముక్తానుసారము, నన్ను సముపదేశంబులనిచ్చుచు సంరక్షించుచుండెడు తీర్థరూపులవారి చరణారవిందంబులకు వందించి, కింకరుండైయుండువాఁడను. మహాత్ములు బాలకుని ప్రేమాదిక దోషంబులను దయచే మన్నింతురుగాక.

విళోధికృద్వత్సర
శ్రీశంకర జయంతీ

ఇట్లు,
సుజనవిధేయుఁడైవిన్నపించుచుండెడు
సిద్ధాంతి. సుబ్రహ్మణ్యశర్మ.

సంపత్ కుమార్ మేడవరపు

శ్రీమహాగణపతయేనమః.

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ।
గురుశుక్రశనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

ఆంధ్రతాత్పర్యవివరణసమేతంబయిన.

ముహూర్తరత్నావళి.

:o:

౧. మంగళాదికము.

శ్లో॥ శ్రీవాగ్దేవీం నమస్కృత్యసంహితాకర్తృకాన్మునీన్॥
ముహూర్తరత్నావళీతి కృతిరత్రవిధీయతే ॥ ౧ ॥

తా॥ శ్రీవాగ్దేవిని సంహితాకర్తలైన మునీంద్రులను మ్రొక్కియిచ్చట ముహూర్తరత్నావళియనెడు జ్యోతిర్నిబంధనగ్రంథము విధింపబడుచున్నది. (చెప్పెడు విషయంబులన్నియును సప్రమాణంబులయిన ఋషివచనంబులనాశ్రయించినవి యనుసంగతిని సంహితాకర్తలైన మునులప్రార్థన చేసూహించునది.)

౨. గ్రంథప్రయోజనము.

శ్లో॥ జ్యోతిశ్చక్రేతు లోకస్య సర్వస్యోక్తం శుభాశుభం।
జ్యోతిర్జ్ఞానంచయోవేద సయాతి పరమాంగతిం ॥ ౨ ॥

తా॥ సూర్యాదిగ్రహమండలమున సమస్తలోకముయొక్క శుభాశుభ ఫలపరిపాక సూచనంబు చెప్పంబడి యుండుటచేత నట్టిజ్యోతిర్విజ్ఞానంబునం దినవాడు ఉత్తమగతి నందుచుండునని గర్గమహర్షి వచనముగాన; జ్యోతిషశాస్త్రోక్తమైన పద్ధతిని శుభాశుభకాలపరిణామంబు నెఱింగిశుభసమయ సదాచారసంపత్తిచేత నిహపరసుఖంబులనందుటయే ప్రయోజనమని భావము.

(౧ శుభాశుభప్రకరణం.)

అవతారిక—అంతట కాలవిచారమున సామాన్యముగా మంచిచెడ్డ లను సూచించువిషయంబులన్నియును ఈమొదటిప్రకరణమున వివరింపంబడుచున్నయవి. అందుమొదటిది తిథిగాఁగన నాతిథ్యధిపతులు మొదలగునవి వరుసగాచెప్పంబడును.

3. తిథ్యధిపతులు.

శ్లో॥ పఞ్చమ్యా విధాతా ద్రిసుతా గణేశరి। సపోష విశ్వాభోఽ
దితిర్జో మహేశరి। దుర్గా యమో విశ్వహరిశ్చ కామరి।
శర్వో నిశేశశ్చ పురాణగృష్టారి ॥ 3 ॥

తా॥ ౧ అగ్ని; ౨ బ్రహ్మ; 3 గౌరి; ౪ గణపతి; ౫ నాగుడు; ౬ కుమారస్వామి; ౭ సూర్యుడు; ౮ శివుడు; ౯ దుర్గ; ౧౦ యముడు; ౧౧ విశ్వేదేవతలు; ౧౨ విష్ణు; ౧3 కాముడు; ౧౪ శివుడు; ౧౫ చంద్రుడు; ——ఇట్లు వరుసగా పాడ్యమిమొదలు పున్నమవరకు తిథుల కధిదేవతలు గా నుందురు. అని వసిష్ఠ వచనము.

౪. తిథిసంజ్ఞాఫలము.

శ్లో॥ నందాభద్రాజయారిక్తాపూర్ణాస్స్యస్తిథయఃపునఃి ।
పర్యాయశ్వేనవిజ్ఞేయా నేష్టమధ్యేష్టదాస్సితే ।
కృష్ణేపక్షేపీష్టమధ్యనేష్టదాఃక్రమశఃస్మృతాఃి ॥ ౪ ॥

తా॥ ఆ ౧౫ తిథులలో ౧-౬-౧౧ నందతిథులు; ౨-౭-౧౨ భద్ర తిథులు; 3-౮-౧3 జయతిథులు; ౪-౯-౧౪ రిక్తతిథులు; ౫-౧౦-౧౫ పూర్ణతిథులు; ఇవి తమనామానుగుణ ఫలదంబులు. మటి వీటిలో శుక్లపక్షము న ౧-౨-3-౪-౫ అధమము, ౬-౭-౮-౯-౧౦ మధ్యమము, ౧౧-౧౨-౧3-౧౪-౧౫ ఉత్తమము. కృష్ణపక్షమున ౧ ౨-3-౪-౫ ఉత్తమము, ౬-౭-౮-౯-౧౦ మధ్యమము, ౧౧-౧౨-౧3,౧౪,3౦ అధమము అని నారద సంహితావచనము.

౫ నందాది సిద్ధయోగఫలము.

శ్లో॥ శుక్రజ్ఞకుజమందేజ్యా వారా నందాదిషుక్రమాత్ ।
సిద్ధాతిథిస్సిద్ధిదాస్స్యుస్సర్వకార్యేషు సర్వదా ॥ ౫ ॥

శుక్రవారము.	బుధవారము.	మంగళవారం	శనివారము.	గురువారము.
ప్రతిపత్తు.	ద్వితీయ	తృతీయ	చతుర్థి.	పంచమి.
షష్ఠి.	సప్తమి.	అష్టమి	నవమి	దశమి.
ఏకాదశి.	ద్వాదశి.	త్రయోదశి.	చతుర్దశి.	పూర్ణిమ
నందాతిథి.	భద్రాతిథి.	జయాతిథి.	రిక్తాతిథి	పూర్ణాతిథి.

ఈ వారములతో చేరిన ఈతిథులు సిద్ధతిథులనంబడును. సర్వకార్యంబులలో నివి సిద్ధికరంబులని వసిష్ఠవచనంబు గలదు.

౬. వారయుక్తనిషిద్ధతిథులు.

శ్లో॥ ఆదిత్యభౌమయోరనందాభద్రాశుక్రశశాంకయోరిం ।
జయాసౌమ్యే గురౌరిక్తాశనౌపూర్ణా మృతిప్రదా ॥౬॥

తా॥ రవిమంగళ వారంబులలో నందాతిథులును; సోమశుక్ర వారంబులలో భద్రాతిథులును; బుధవారమున జయతిథులును; గురువారమున రిక్తాతిథులును; శనివారమున పూర్ణాతిథులును; చేరిన వైనాతిథులు మృత్యు సంజ్ఞగలవిగాన మంచివికావని నారదవచనము.

౭. వారయుక్త నిషిద్ధనక్షత్రములు.

శ్లో॥ యమర్క్షమర్కవారేజ్జేచిత్రాభౌమేతువిశ్వభం ।
బుధేశ్రవిష్ఠార్యమ్ణర్క్షం గురౌజ్యేష్ఠాభృగోర్దినే ॥
రేవతీశనివారేతు దగ్ధయోగాభవంత్యమీ ॥ ౭ ॥

తా॥ఆదిత్యవారమున భరణి, సోమవారమున చిత్ర. మంగళవారమున ఉత్తరాషాఢ, బుధవారమున ధనిష్ఠ, గురువారమున ఉత్తరభద్రని, శుక్రవారమున జ్యేష్ఠ, శనివారమున రేవతి—ఇవిచేరిన దగ్ధసంజ్ఞగలవిగాన మంచిదికాదని నారదవచనము.

౮. క్రకచాదినింద్య యోగములు.

శ్లో॥ త్రయోదశేస్యుర్ఋలనే సంఖ్యాయా స్తిథివారయోశ్చి।
క్రకచోనామ యోగోయం మంగళేష్వతిగర్హితఃి॥ ౯ ॥
నప్తమ్యామర్క-వారశ్చే త్ప్రతిపత్సోమ్యవాసరే।
సంవర్తయోగోవిజ్ఞేయ శ్శుభకర్మవినాశకృత్ ॥ ౧౦ ॥

తా॥ తిథిసంఖ్యను వారసంఖ్యతో కలిపిన ౧౩అగునేని యది క్రకచయోగం బనంబడును. అనగా ౬శని, ౭శుక్ర, ౭గురు, ౯బుధ, ౧౦మంగళ, ౧౧సోమ, ౧౩రవి, యోగము సర్వశుభంబులకును నింద్యంబులైన క్రకచయోగతిథులు. మఱియు, నప్తమీ రవివారంబును, ప్రతిపత్సోమ్యవారంబును సంవర్తసంజ్ఞగలదిగాన శుభకర్మ వినాశకరంబు. అనినారదవచనంబులుగలవు.

౯. కృత్యవిశేషంబులలో నిషిద్ధతిథులు.

శ్లో॥ షష్ఠ్యాంతైలం తథాష్టమ్యాం మాంసంక్షౌరం తిథ్యాకలేశిి।
పూర్ణిమాదర్శయోర్నారీ సేవనం పరివర్జయేత్ ॥౧౧॥

తా॥ షష్ఠినాడు అభ్యంగనము, అష్టమినాడు మాంససేవనము, చతుర్దశినాడు క్షౌరము, పున్నమనాడు నమావాస్యనాడును సంభోగము తగదని నారదవచనము.

శ్లో॥ షష్ట్యాందర్శప్రతిపది ద్వాదశ్యాంచదినక్షయే।
కుర్యాదామలకస్నానం దశమ్యాంమూఢదీర్ఘరిః ॥౧౭॥
పుత్రనాశోభవేత్తస్య త్రయోదశ్యాంధనక్షయరి।
సంపత్పుత్రక్షయస్తస్య ద్వితీయాయామసంశయం ॥౧౩॥
సప్తమ్యాంచనవమ్యాంచ అమాయాంకులనాశనం ॥
(ఇతికశ్యపవచనాని) „ —— ॥ ౧౪ ॥

తా॥ పాడ్యమి, షష్ఠి, ద్వాదశి, అవమతిథి, దశమి, వీట్లలో మూఢుడైనవాడు ఆమలకాభ్యంగమం జేయును. అట్లుచేసిన నతనికి పుత్రనాశము త్రయోదశియందు ధనక్షయము, విదియనాడు సంపత్పుంతానక్షయము, సప్తమినవమీ దర్శలలో కులనాశనంబు.

౧౦. దగ్ధయోగము.

శ్లో॥ ద్వాదశ్యేకాదశీనాగ గౌరీస్కందనసుష్వపి।
నవమ్యాందగ్ధయోగాఖ్యా భానువారాదితరిక్రమాత్ ॥

తా॥ ౧౭ ఆదిత్యవారము. ౧౧ సోమవారము, ౫ మంగళవారము 3 బుధవారము, ౬ గురువారము, ౮ శుక్రవారము, ౯ శనివారము, ఈతిథివారయోగము దగ్ధయోగంబని వసిష్ఠవచనము.

౧౧. విషయోగము.

శ్లో॥ షష్ఠీశశాంకేనవమీ చశుక్రే బుధేద్వితీయాతిపనేచతుర్థీ।
జీవేష్టమీసౌరికుజేఽహ్ని సప్తమీ యోగావిషాఖ్యాస్థి
కులనాశనాస్యుః ॥ ౧౬ ॥

తా॥ సోమవారమున షష్ఠియును, శుక్రవారమున నవమియును, బుధవారమున విదియయును, ఆదిత్యవారమున చవితియును, గురువారమున అష్టమియును, మంగళశనివారంబులలో సప్తమియును, విషసంజ్ఞగలది గావున వర్జ్యంబులని బృహస్పతివచనము.

౧౨. హుతాశనయోగము.

శ్లో॥ షష్ట్యాదితిథయస్సప్త చంద్రవారాదిభిర్యుతాః।
క్రమాత్పక్షద్వయేపిస్యుర్హిసప్తయోగాహుతాశనాః॥౧౭॥

తా॥ రెండుపక్షంబులలోను - రవిద్వాదశియును, సోమషష్ఠియును, భౌమసప్తమియును, బుధాష్టమియును, గురునవమియును, శుక్రదశమియును, శనైశ్చరైకాదశియును హుతాశనసంజ్ఞగలదిగావున శుభకర్మలలో వర్జ్యయోగమనిగురువచనము.

౧౩. యమఘంటక యోగము.

శ్లో॥ సూర్యాదివారేతిథయోహిపైత్ర్య ద్వ్యేశేషమూలాగ్నివిరంచివాస్తాః। భవంతిసూర్యాద్యమఘంటకాశ్చ శుభేవివర్జ్యాగమనేత్వవశ్యం ॥ ౧౮ ॥

తా॥ ఆదిత్యవారమున మఖయును, సోమవిశాఖయును, మంగళవారార్ద్రయును, బుధమూలయును, గురుకృత్తికయును, శుక్రరోహిణియును, శనిహస్తయును, యమఘంటక సంజ్ఞగలది గావున శుభకర్మలయందు త్యాజ్యంబులు, ప్రయాణమునకు తగనివి, యని గర్గవచనము.

౧౮. మాసశూన్య తిథులు.

శ్లో॥ అష్టమీనవమీ చైత్రే పక్షయోరుభయోరపి।
మాధవేద్వాదశీ త్యాజ్యా పక్షయోరుభయోరపి ॥ ౧౯ ॥
జ్యేష్ఠేత్రయోదశీనింద్యా సితేకృష్ణేచతుర్దశీ।
ఆషాఢేకృష్ణపక్షస్య షష్ఠీశుక్లేతునప్తమీ ॥ ౨౦ ॥
ద్వితీయాచతృతీయాచ శ్రావణేసితకృష్ణయోరి।
ప్రథమాచద్వితీయాచ నభస్యేమాసినిందితే ॥ ౨౧ ॥
దశమ్యేకాదశీనింద్యా మాసీమేశుక్లకృష్ణయోరి।
ఊర్జేచతుర్దశీశుక్లే కృష్ణపక్షేతుపంచమీ ॥ ౨౨ ॥
సప్తమీచాష్టమీసామ్యే పక్షయోరుభయోరపి।
పౌషీపక్షద్వయేచైవ చతుర్థీపంచమీతథా ॥ ౨౩ ॥
మాఘేతుపంచమీషష్ఠీ కృష్ణేశుక్లేయథాక్రమం।
తృతీయాచచతుర్థీచ ఫాల్గునేసితకృష్ణయోరి ॥ ౨౪ ॥
తిథయోమాసశూన్యాఖ్యా వంశవిత్తవినాశదాః।
ఆమశ్రాద్ధంప్రకుర్వీతనైవమంగళమాచరేత్ ॥ ౨౫ ॥

మాస	చైత్ర	వైశా	జ్యేష్ఠ	ఆషా	శ్రావ	భాద్ర	ఆశ్వ	కార్తీ	మార్గ	పుష్య	మఘ	ఫాల్గు
శుక్ల	౮-౯	౧౨	౧౩	౬	౨	౧	౧౦	౧౫	౫-౬	౮-౯	౬	౩
కృష్ణ	౮-౯	౧౨	౧౫	౭	౩	౨	౧౦	౫	౭-౮	౮-౯	౫	౪

ఇవి మాసశూన్య తిథులనంబడుచున్నయవి యని వసిష్ఠముని వచనము. వీట్లలోనే శుభకర్మయును తగదు. శ్రాద్ధంబులను చేయవచ్చును.

౧౫. తిథినక్షత్ర యోగవిశేషము.

శ్లో॥ ప్రతిపద్యుత్తరాషాఢా నవమ్యాంకృత్తికాయది।
పూర్వభాద్రపదాష్టమ్యా మేకాదశ్యాంచరోహిణీ॥
ద్వాదశ్యాంచయదాశ్లేషా త్రయోదశ్యాంమఘాయది।
ద్వితీయయాచానురాధా త్రుత్యుత్తరాశ్చతృతీయయా॥
పంచమ్యాచమఘాయుక్తా చిత్రాస్వాత్యాత్రయోదశీ।
ఏషుకార్యంకృతంచేత్స్యాత్తన్నాసాన్మరణంధ్రువం॥౨౮

తా॥ ౧ ఉత్తరాషాఢ; ౯ కృత్తిక; ౮ పూర్వాభాద్ర; ౧౧ రోహిణి; ౧౨ ఆశ్లేష; ౧౩ మఘ; ౩ అనూరాధ; 3 ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలు; ౪ మఘ; ౧౩ చిత్ర, స్వాతియును — చేరిన నీతిథి వార యోగము శుభకర్మలయందు కర్తకు ౬ మాసములలోన నష్టముజేయునని లల్లాచార్య వచనము.

౧౬. చైత్రాదులలో శూన్యనక్షత్రంబులు.

శ్లో॥ అశ్వినీరోహిణీచైత్రే శూన్యభేపరికీర్తితే।

చిత్రాస్వాతీచవైశాఖే జ్యేష్ఠేవిశ్వేజ్యకారకే ॥ 29 ॥
భగవాసవమాషాఢే శ్రావణేహరివిశ్వభే ।
నాభస్యేవారుణాంత్యర్క్ష మజపాదర్శ్వయుజ్యపి ॥ 30 ॥
కార్తికేపితృవహ్న్యర్క్షే సౌమ్యేచిత్రాద్విదైవతే ।
పౌష్ణేదస్రకరార్ద్రాస్న్య మూఘేమూలంచవిష్ణుభం ॥
తపస్యేశక్రభరణీ శూన్యభాన్యాహురగ్రజాః ।
ఏషుయత్తుకృతంకర్మ ధనైస్సహవినశ్యతి ॥ 31 ॥

తా॥ చైత్రమున అశ్వినీరోహిణులు; వైశాఖమున చిత్రాస్వాతులు; జ్యేష్ఠమున పుష్యమ్యుత్తరాషాఢలు; ఆషాఢమున పూర్వఫల్గునీధనిష్ఠలు; శ్రావణమున ఉత్తరాషాఢా శ్రవణములు; భాద్రపదమున శతభిషగ్రేవతులు; ఆశ్వయుజమున పూర్వాభాద్ర; కార్తికమున కృత్తికామఖలు; మార్గశిరమున చిత్రావిశాఖలు; పుష్యమాసమున అశ్విని ఆర్ద్రాహస్తలు; మాఘమున మూలా శ్రవణంబులు; ఫాల్గునంబున భరణీజ్యేష్ఠలు-శూన్యనక్షత్రంబు లనంబడును. వీట్లలో చేసిన కర్మధన సహితంబుగా నశించిపోవును. అని వసిష్ఠసంహితావచనంబు.

౧౭. చైత్రాదులలో శూన్యరాసులు.

శ్లో॥ ఘటమత్స్యవృషాయుగ్మ మేషకన్యాన్వృశ్చికారి ।
తులాచాపకుళీరాఖ్యమృగసింహాశ్చరాశయః ॥ 33 ॥

చైత్రాదామాసశూన్యాఖ్యా వంశవిత్తవినాశదాః ।
తస్మాత్తాన్సంపరిత్యజ్య శోభనంకారయేత్సుధీః ॥౩౪॥

తా॥ చైత్రమున కుంభము, వైశాఖమున మీనము, జ్యేష్ఠమున వృషభము, ఆషాఢమున మిథునము, శ్రావణమున మేషము, భాద్రపదమున కన్య, ఆశ్వయుజమున వృశ్చికము, కార్తికమున తుల, మార్గశిరమున ధనుస్సు, పుష్యమున కర్కాటకము, మాఘమున మకరము, ఫాల్గునంబున సింహము. ఈరాసులు ఆయానెలలలో శూన్యరాసులనంబడును. ఇవి వంశవిత్తనాశకంబులు గాన వాటినివిడిచి, శుభకార్యంబుల నాచరించ తగును.

౧౮. తిథిగతదగ్ధలగ్నంబులు.

శ్లో॥ మృగసింహాతృతీయాయాం ప్రథమాయాంతులామృగౌ
పంచమ్యాంబుధరాశీద్వౌ పంచమ్యాంచాపచంద్రభే ॥
నవమ్యాంసింహకీటాఖ్యా వేకాదశ్యాంగురోర్గృహే ।
వృషమీనౌత్రయోదశ్యాం దగ్ధసంజ్ఞాస్త్వమీగృహాః।
దగ్ధనవ్యనియత్కర్మ కృతంసర్వంవినశ్యతి ।
తస్మాద్దగ్ధగృహాస్త్యాజ్యాః శోభనేష్వఖిలేష్వపి ॥ ౩౫ ॥

తా॥ తదియనాడు మకరసింహములు, పాడ్యమిని తులామకరములు, పంచమిలోమిథునకన్యలు, సప్తమిలోధనుశ్శ కర్కాటకంబులు, నవమిలో సింహవృశ్చికములు, ఏకాదశిలో ధనుర్మీనములు, త్రయోదశిలో వృషభమీనంబులు;—ఇవిదగ్ధరాసులనంబడును. కావున నీరాసులను ఆతిథులలో

వదలిపెట్టి శుభకర్మల నాచరించవలయును. ఆచరించిననవి నిష్ఫలంబులగునని వసిష్ఠసంహితా వచనము.

౧౯. ఆనందాది యోగంబులు.

శ్లో॥ రవివారక్రమాదేతే దాస్రభాదిందుభాద్విధా।
సార్పాద్భమేబు ధేహస్తాన్నైర్ఋతభాద్దేవమంత్రిణి ॥౩౮॥
వైశ్వదేవాద్భృగుసుతేవారుణా ద్భాస్కరాత్మజే।
ఆనందరికాలదండోధధూమ్రోధాతాశుభావ్యయి॥౩౯॥
ధ్వాంక్షోధ్వజాఖ్యశ్శీవత్స వజ్రముద్గరచత్రకాఠి ।
మిత్రమానసపద్మాఖ్య లంబకోత్పాతమృత్యవఠి ॥ ౪౦ ॥
కాణస్సిద్ధిశ్శుభాఽమృత ముసలాంతకకుంజరాఠి ।
రాక్షసాఖ్యశ్చరస్థైర్య వర్ధమానాది క్రమాదమీ ॥ ౪౧ ॥
యోగాస్సవిసంజ్ఞాఫల దాస్త్రయస్త్రావింశతిసంఖ్యకాఃl
అభిజిదృక్షసహితైస్సప్తవింశతితారకైఠి ॥ ౪౨ ॥

తా॥ ఆదిత్యవారమున అశ్వినినుండి, సోమవారమున మృగశిరనుండి, మంగళవారమున ఆశ్లేషనుండి. బుధవారమున హస్తనుండి, గురువారమున అనూరాధనుండి, శుక్రవారమున ఉత్తరాషాఢనుండి, శనివారమున శతతారనుండియును; వరుసగా అభిజిత్సహితంబుగా అశ్విన్యాది ఇరువది నక్షత్రంబులను చేర్చి చూచిన—ఆనందము, కాలదండము, ధూమ్రము, ధాత, అశు

భము, ధ్వాంక్షము, గ్వజము, శ్రీవత్సము, వజ్రము, ముద్గరము, ఛత్రము, మిత్రము, మానసము, పద్మము, లంబకము, ఉత్పాతము, మృత్యు, కాణము, సిద్ధము, శుభము, అమృతము, ముసలము, అంతకము, కుంజరము, రాక్షసము, చరము, స్థిరము, వర్ధమానము; అని ౩౨ యోగములు నామానుగుణ ఫలదంబులుగా నుండునని నారద సంహితా వచనంబులుగలవు.

౩౦ హాలాహాల యోగంబును తత్ఫలంబును.

శ్లో॥ అర్క-వారేగ్నిపంచమ్యాసోమేచిత్రాద్వితీయయా ।
కుజేపూర్ణేందురోహిణ్యాకిం నప్తమీయామ్యయోర్బుధే॥
గురామిత్రత్రయోదశ్యోషష్ఠీశ్రవణ యోస్సితే।
పౌష్ణాష్టమ్యాశ్వినావేతే యోగాహాలాహాలాహ్వయాఃి॥
ఏషుయోగేషుకర్తవ్యం శత్రూచ్చాటనమారణం।
వివాహాదిషుకార్యేషునియతం నిధనప్రదం ॥ ౫౫ ॥

తా॥ ఆదిత్యవారమున కృత్తికయును పంచమియును; సోమవారమున చిత్రయును ద్వితీయయును; మంగళవారమున రోహిణియును పున్నమయును; బుధవారమున భరణియును సప్తమియును; గురువారమున అనూరాధయును త్రయోదశియును; శుక్రవారమున శ్రవణంబును షష్ఠియును; శనివారమున రేవతియును అష్టమియును; చేరినచో నదిహాలాహాల యోగంబనంబడును. ఇట్టియోగముగల కాలమును శత్రుమారణ శత్రూచ్చాటనాదుల కుపయోగించదగును. వివాహాది శుభకార్యంబులలో నుపయోగించికొనిన తప్పకహానిఁజేయునని వసిష్ఠవచనంబులు.

౨౧. దుర్యోగవిధ్వంసక రవియోగంబులు.

శ్లో॥ సూర్యాచ్చతుర్థే దశమేచషష్ఠే విశ్వర్క్షకేవింశతి
భేనవక్షే । భవంతిషడ్యాను మహర్క్ష యోగాఃి
కుయోగవిధ్వంసకరా శ్శుభేషు ॥ ౪౬ ॥

తా॥ సూర్యుడు ఏనక్షత్రమునగలడో దానినుండి చంద్రుడున్ననక్షత్రము దిననక్షత్రం బనంబడును. అది ౪-౧౦-౬-౧౩-౨౦-౯వ-నక్షత్రంబు గానుండిన, నాడుపైచెప్పిన దుర్యోగంబులలో నేదియున్నను ఆదోషంబుపరిహారంబై శుభకరంబుగా నుండునని వసిష్ఠవచనము గలదుగావున నీయారు మహర్క్షయోగంబులను దుర్యోగాప వాదంబులని యెఱుంగనగును.

౨౨. తిథివారర్క్ష యోగంబులకు దేశవ్యవస్థ.

శ్లో॥ తిథివారోద్భవానేష్టా యోగా వారర్క్ష సంభవాఃి
హూణవంగఖశేభ్యో న్యదేశేష్వేతే శుభప్రదాఃి ॥౪౭॥

తా॥ తిథివారయోగము చేతనైనను, వారనక్షత్రయోగముచేతనైనను తిథివారనక్షత్ర యోగముచేతనైనను గలుగునట్టి దుర్యోగంబులన్నియును హూణ వంగఖశ దేశంబులకేగాని, తక్కినదేశంబులలో శుభప్రదంబులని నారదవచనంబు.

౨౩. శుభకర్మలయందంతట వర్జ్యపదార్థంబులు,

శ్లో॥ సూర్యభౌమశని రాహుకేతవఃి । పాపసంజ్ఞ ఖచరాఃి

తృయిచంద్రరి । పూర్ణచంద్రగురుశుక్ర సోమజారి ।
సర్వకర్మసుహి సామ్య ఖెచరారి ॥ ౪౮ ॥

తా॥ సమస్త కర్మలయందును రవి కుజ శని రాహు కేతువులు పాపసంజ్ఞ. గలవారనియును; పూర్ణచంద్ర బుధ గురు శుక్రులు శుభులని యును; తెలియుట మహీష్మవచనార్థము.

శ్లో॥ చంద్రసూర్యోపరాగేషు త్ర్యహం ప్రాగశుభం భవేత్ ।
సప్తాహమశుభ పశ్చా త్స్నా లతం గ్రహణశూలకం॥౪౯॥

తా॥ సూర్యచంద్రుల గ్రహణకాలములు సంభవించినపుడు గ్రహణ మునకు మునుపు మూడుదినంబులును, గ్రహణానంతరము ఏదినంబులును గ్రహణశూలకంబనుటచే నాపడిదినంబులలోను శుభకార్యం బులుకూడదని గర్గవచనము.

శ్లో॥ సర్వగ్రాసేదినాన్య ష్టౌ సర్వకార్యేషువర్జయేత్ ।
షడ్దినాన్యర్ధగ్రాసేత్రిభాగోనే అర్ధగ్రాసేచతుర్దినం ॥
చతుర్థాంశేత్రిరాత్రంస్యాద్గ్రహణేచంద్రసూర్యయోరి ॥౫౦॥

తా॥ సూర్యచంద్రగ్రహణంబులలో పాదగ్రాసమైన 3దినంబులని యును, అర్ధగ్రాసమైన 6దినంబులనియును, త్రిపాదగ్రాసమైన 8దినం బులనియును, సంపూర్ణగ్రాసంబున 8దినంబులు వర్జ్యంబులనియును వసి ష్ఠవచనము.

శ్లో॥ నిత్యైనై మి త్తికేకామ్యే జప హోమక్రియాసుచ ।
ఉపాకర్మణిచోత్సర్గే గ్రహవేధో నవిద్యతే ॥ ౫౧ ॥

తా॥ సంధ్యోపాసనాది నిత్యకర్మలకును, నామకరణాదినైమి త్తికకర్మలకును, కృత్యాప్రయోగాది కామ్యకర్మలకును, మంత్రజపంబులకును హోమక్రియలకును, ఉపాకర్మకును, ఉత్సర్జనంబునకును గ్రహణవేధలేదు. అనిగురువచనము.

శ్లో॥ స్వజన్మమాసర్క్షతిథిక్షణేషు వైనాశకాద్యర్క్షగణేషు
భేషు। నోద్వాహమాత్మాభ్యుదయాభిలాషీ। నైవాద్య
గర్భద్వితయంకదాచిత్ ॥ ౫౨ ॥

తా॥ తాను పుట్టిననెలలోను దినమున నక్షత్రమునను క్షణమునను వైనాశకాది యోగదినంబులయందును వివాహము ఆద్యగర్భము తగదని వసిష్ఠవచనము.

శ్లో॥ నకుర్యాన్మంగళంనిష్ట్యాంజీవితార్థీ కదాచన ।
కుర్వన్నజ్ఞస్తదాశీఘ్రంతత్సర్వంనాశతాంవ్రజేత్ ॥ ౫౩॥

తా॥ శుభకార్యంబులను విష్టియనగా భద్రయని పంచాంగమున వ్రాయంబడుకరణమున చేయరాదు. తెలియక చేసిననది నాశనంబగునని వసిష్ఠవచనము.

శ్లో॥ నవైధృతోయోవ్యతిపాతయోగరి । సర్వోవ్యనిష్టరి పరి
ఘూర్ధమాద్యం ॥ నవైవదర్శేపితృకర్మనైవ ।
నాన్యద్విధేయం శుభపోష్టికాద్యం ॥ ౫౪ ॥

తా॥ అమావాస్యానాడు అంతయును, వైధృతివ్యతీపాతయోగంబులయందు అంతయును, పరిఘయోగమున మొదటి ఆర్ధభాగంబును, సర్వశుభకర్మలకు వర్జ్యంబని వసిష్ఠవచనము.

శ్లో॥ అనమాఖ్యం తిథేర్దోషం కేంద్రగో దేవపూజితః ।
హంతియద్వత్ త్వాపచయం వ్రతం వైవార్షికం యథా ॥
త్రిద్యున్స్పృగాహ్వయాదోషం సామ్యం కేంద్రగత స్తదా ।
హంతియద్వత్ త్వాపచయ మశూన్యశయనవ్రతం ॥ ౫౫ ॥

తా॥ పంచాంగగతమైన అవమతిథి శుభకర్మలకుపనికిరాదు. విధిలేక దానినాచరించవలసిన నప్పుడు లగ్నమునకు కేంద్రమున గురుడుండిన చోనాదోషమును వైక్యవార్షికవ్రతము పాపములనుపరిహరించినట్లు గురుడు పరిహరించును. త్రిద్యున్స్పృగనిన మూడుదినములలో సంబంధించినతిథి శుభకర్మకుతగదు, విధిలేకచేసికొనిన నాటిలగ్నమునకు కేంద్రమున బుధుడున్న చో నాబుధుడు అశూన్యశయనవ్రతము పాపములను పరిహరించునట్లు దోషమును పరిహరించునని వసిష్ఠవచనంబులు.

శ్లో॥ యస్మిన్నహ్నిమహాపాత స్తద్దినంనవర్జయేచ్ఛుభే ।
అపిసర్వగుణోపేతం దంపత్యోర్మరణప్రదం ॥ ౫౬ ॥

తా॥ పంచాంగములలోవ్యతీపా, వైధృతి, అని వ్రాయబడినదినము మహావ్యతీపాత దినమనబడును. ఆదినము సర్వశుంగళగుణంబులతో నిండియున్నను వర్జించవలయును. అట్లువర్జించక శుభకర్మనాచరించిన నా దంపతులకు హానియని నారదవచనంబు.

సంపత్ కుమార్ మేడవరపు

శ్లో॥ విష్కంభవజ్రయోస్త్రిస్రో షట్చగండాతిగండయోరి ।
వ్యాఘాతే నవశూలేతు పంచనాడ్యస్తుగర్హితారి ॥౫౭॥

తా॥ విష్కంభము వజ్రము ఈయోగంబులలో మొదట ౬గడియలును, వ్యాఘాత యోగమున ౯ గడియలును, శూలయోగమున ౫ గడియలును, నింద్యములుగావున నానమయంబున శుభకర్మలుతగదని కశ్యప వచనము.

శ్లో॥ చతుర్దశీ చతుర్థీచ అష్టమీ నవమీతథా ॥
షష్ఠీచద్వాదశీచైవ పక్షచ్ఛిద్రాహ్వయాఇమారి ॥౫౮॥
క్రమాదేతాసు తిథిషు వజ్రనీయాశ్చనాడికారి ।
భూతాష్టమనుతత్వాంక దశశేషాస్తుశోభనారి ॥ ౫౯॥
దోషనాడీషుయత్కర్మ శుభంసర్వంవినశ్యతి ।
వివాహేవిధవానారీ వ్రాత్యస్సాన్యచ్చూపనాయనె॥౬౦॥
నీయంతేగర్భనాశస్సా శ్రాద్ధశేమరణంధ్రువం ।
అగ్నినాదహ్యతేశీఘ్రం గృహారంభేవిశేషతరి ॥ ౬౧ ॥
రాజరాష్ట్రవినాశస్సా త్ప్రతిష్ఠాయాంవిశేషతరి ।
కిమత్రబహునోక్తేన కృతంకర్మవినశ్యతి ॥ ౬౨ ॥

తా॥ చతుర్దశిలో మొదటి ౫ గడియలును, చవితిలో మొదటిరెండు గడియలును, అష్టమిలో మొదటి ౧౮ గడియలు, నవమిలో మొదటి ౨౧ గడి

యలు, షష్ఠ్యష్టమీనవమీయలు, ద్వాదశిలో మొదటి ౧౦ ఘడియలును, అతిథులు పఱ్ఱిచ్ఛిద్రతిథులు గావున వర్జ్యంబు లనబడినవి. తక్కినతిథులు శుభకరంబులు. ఆవర్జ్యకాలమున వివాహముచేసిన వధువు విధవయగును. ఉపనయముచేసిన బటువుభ్రష్టుడగును. సీమంతమునాచరించిన గర్భనాశనమగును. అన్నప్రాశనము మరణమునిచ్చును. ఇల్లుకట్టిన కాలిపోవును. దేవప్రతిష్ఠంజేసిన రాజునకును రాష్ట్రమునకును హానిచేయును. ఎక్కువచెప్పవలసినదేమి సకలశుభకర్మలకును తగదని వసిష్ఠవచనంబులుగలవు.

౨౪. కులికాదిదుర్ముహూర్తములు.

శ్లో॥ శైలాశ్వవేదాస్తరాబ్ధి నాగాపించాగ్ని బాహవః ।
వేదాబ్ధిభాణాలోకైకే భాస్త్వష్టిగివహ్నయః ॥౬౩॥
చంద్రర్తురాశి కులిక యమఘంట్యర్ధయామకాః ।
ప్రహారార్ధప్రమాణాస్తే భానువారాదితఃక్రమాత్ ॥

తా॥ పగటినాలుగు జాములనురెట్టించిన ఆరజాములనును. వీట్లలో; రవివారమున ౭-౫-౪; సోమవారమున ౬-౪-౭; మంగళవారమున ౫-౩-౬; బుధవారమున ౪-౨ ౫; గురువారమున ౩-౧-౪; శుక్రవారమున ౨-౭-౩; శనివారమున ౧-౬-౬; వరుసగా నుండు ఆరజాములు కులికయమఘంట అర్ధయామంబనిన కాలవేళయను దుర్ముహూర్తంబు లనంబడును. అనికశ్యపవచనము. ఇవి వార దుర్ముహూర్తంబులని చెప్పంబడుచున్నయవి.

శ్లో॥ నిధనంప్రహరార్ధంతు నిస్వస్వంయమఘంటకే ।
కులికేసర్వనాశస్స్యా ద్రాత్రౌవేతే నదోషదాః ॥౬౫॥

తా॥ ప్రహరార్ధమను కాలవేలాదుర్ముహూర్తము దెబ్బనిచ్చును. యమఘంటయను దుర్ముహూర్తము దారిద్ర్యమునిచ్చును. కులికమను దుర్ముహూర్తము సర్వమును నాశముజేయును. వీటిదోషము రాత్రికాలమనలేదని వసిష్ఠవచనము.

శ్లో॥ వింధ్యస్యోత్తరకూలేతు యావదాతుహిమాచలం ।
యమకంటకదోషోస్తి నాన్యదేశేషువిద్యతే ॥ ౬౬ ॥
మత్స్యాంగమగధాంధ్రేషు యమఘంటస్తుదోషకృత్ ।
కాశ్మీరేకులికందుష్ట మర్ధయామస్తుసర్వతః ॥ ౬౭ ॥

తా॥ వింధ్యనుండి హిమవంతమువరకు యమకంటకదోషంబనియును, మత్స్యాంగమగధాంధ్ర దేశంబులలోయమఘంట దోషంబుగలదనియును, కాశ్మీరంబున కులికంబుదోషమనియును, అర్ధయామంబను కాలవేలాదోషము అంతట నన్నిదేశంబులలోను వర్తించుచుండునని గగవచనముగలదు. కావున దేశభేదముల ననుసరించియాచారంబులు భిన్నంబులయ్యె.

౨౫ హోలాష్టకనిషేధము.

శ్లో॥ శుక్లాష్టమీంసమారభ్య ఫాల్గునస్యదినాష్టకం ।
పూర్ణిమావధికంత్యాజ్యం హోలాష్టకమిదంశుభే ॥౬౮॥

తా— ఫాల్గునమాసమున శుక్లాష్టమి మొదలు పూర్ణిమాంతమునరకు రాదినములను శుభకర్మలకు వడలవలయును. అనిశీఖ్యబోధనమున చెప్పంబడియున్నది. అచ్చటనే;—

శ్లో॥ శుతుద్రాంచవిపాశాయా మిరావత్యాంత్రిపుష్కరే
హూహోష్టలాకం వివాహాదౌ త్యాజ్యమన్యత్రశోభనం ॥

తా॥ శుతుద్రానది, విపాశానది, ఇరావతి, ఈనదీతీరములవారికిని త్రిపుష్కరదేశమువారికిని ఈహూహోలికాష్టకము అశుభకరము. వివాహాదుల లోతక్కిన వారికిశుభము.

౨౬. భద్రాపవాదము.

శ్లో॥ కన్యాతులా మకరధన్విషునాగలోకే ।
మేషాళ్యివృశ్చికవృషేషు సురాలయేస్యాత్ ।
పాతీనసింహఘటకర్కటకేషుమర్త్యే ।
చంద్రేవదంతిమునయ స్త్రివిధాంహివిష్టిం ॥ ౭౦ ॥

తా॥ కన్యా తులా, మకర, ధనూరాసులలో చంద్రుడుండునపుడు నాగలోకంబులోనును; మేషము, వృశ్చికము,మిథునము, వృషభము ఈరాసులలో చంద్రుడుండిన స్వర్గలోకమునను; మీన, సింహ, కుంభము, కర్కాటకము, వీనిలోచంద్రుడుండినపుడు మర్త్యలోకమనను విష్టియను భద్రాకరణముండునని దానిశుభాశుభంబులు అచ్చటి వారికని యెఱుంగవలయునని భూపాలశ్లోకీయగ్రంథమున చెప్పంబడినది.

శ్లో॥ వధబంధవిషాగ్న్యస్త్ర చ్ఛేదనోచ్చాటనాదియత్ ।
తురంగమహిషోష్ట్రాది కర్మ విష్ట్యాంతుసిద్ధ్యతి ॥ ౭౧ ॥
నకుర్యాన్మంగళం విష్ట్యాం జీవితార్థీ కదాచన ।
కుర్వన్నజ్ఞస్తదాశీఘ్రం తత్సర్వంనాశతాంవ్రజేత్ ॥౭౨॥

తా॥ హింస బంధనము, విషప్రయోగము, అగ్నికృత్యము, ఛ్ఛేదము. వెళ్లగొట్టుట, వీట్లు మొదలగువాటిలోను; గుఱ్ఱములు, ఎనుములు, ఒంటెలు, వీటిపనులలోను,విష్టియత్యంతశుభకరము. బ్రతుకవలయునను నాశగలవాడు తక్కినశుభకర్మలలో నీవిష్టినివడలవలయును. తెలియకచేసినచో సర్వము నాశనమగును. అని వసిష్ఠవచనంబులుగలవు.

౭౨. మలమాస త్యాజ్యము.

శ్లో॥ అగ్న్యాధానం ప్రతిష్ఠాంచయజ్ఞదాన వ్రతానిచ ।
వేదవ్రతవ్యుత్సర్గ చూడాకరణమేఖలాః ॥ ౭౩ ॥
మాంగల్యమభిషేకంచ మలమాసేవివర్జయేత్ ।
గ్రహప్రవేశగోదాన స్థానాశ్రమమహోత్సవం ॥ ౭౪ ॥

తా॥ అసంక్రాతిమాసము అధికమాసంబనబడును. అదియేమలమాసము. ధానిలో ఆధానము, దేవప్రతిష్ఠ,గ్రహప్రవేశము, ఉత్సవంబులు, వివాహము, ఉపనయనము, చౌలము, వ్రతాదులు, పట్టాభిషేకము, ఇంకనితర మంగళకృత్యములు,వీట్లనాచరించతగదు. ఇట్లే ద్విసంక్రాంతి మాసము కూ

యమాసంబనబడును. అది బహుసంవత్సరములకు గల్గునదిగావున నావిచారము ఇచ్చట ప్రాయంబడలేదు.

౭౮. గురుశుక్రాస్తాది దోషము.

శ్లో॥ బాలేశుక్రేవృద్ధేజీవే వృద్ధేశుక్రెజీవేబాలే ।
జీవేసింహాసింహాది త్యే జీవాదిత్యేనక్రేజీవే ॥ ౭౫ ॥

తా॥ గురుశుక్రులు అస్తంగతులైనపుడును, వారు అస్తమగుటకు మునుపు ౭ రోజులు వృద్ధులనంబడియుండునపుడును, ఉదయమైనతరువాత ౭ రోజులుబాలురని బడియుండునపుడును, గురువుసింహమునందుండునపుడును, ఒకరాసిలో రవిగురుపులుండునపుడును, గురుమకరంబునందుండునపుడును, వివాహాది శుభకార్యంబులు తగవని యెఱుంగవలయును. ఈవచనము సామాన్యముగా సంగ్రహమైనవచనము. దీనికిమునివచనంబులేవియనిన.

శ్లో॥ ఏకరాసిగతౌసూర్య జీవౌస్యాతాంయదావునరి ।
వ్రతబంధవివాహాది శుభకర్మాఖిలంత్యజేత్ ॥ ౭౬ ॥

అనిశౌనకవచనంబు.

గురుక్షేత్రగతోభానుర్ భానుక్షేత్రగతోగురుర్ ।
గురార్కాదిత్యసంవిజ్ఞేయర్ గర్హితస్సర్వకర్మసు ॥ ౭౭ ॥

అనిగురుని వచనంబు.

బాలేవాయదివావృద్ధే శుక్రేవాస్తంగతేగురౌ ।
మలమాసఇవైతాని వర్జయేద్దైవచింతనం ॥ ౭౮ ॥

అని వృద్ధగర్గవచనము.

౨౯. సింహమకరగుర్వపవాదము.

శ్లో॥ భాగీరథ్యుత్తరేకూలే గౌతమ్యాదక్షిణేతటే ।
వివాహోవ్రతబంధోవా సింహస్థేజ్యేనదూష్యతి ॥ ౭౯ ॥

తా॥ గంగకుత్తరమున గోదావరికి దక్షిణమున సింహగురు దోషము లేదని వసిష్ఠవచనము.

శ్లో॥ మాగధేగౌడదేశేచ సింధుదేశేచకొంకణే ।
వ్రతంచూడాంవివాహంచ నర్జయేన్మకరేగురౌ ॥ ౮౦ ॥

తా॥ మగధదేశమునందు, సింధుదేశమునందు, కొంకణదేశమున, గౌడదేశమున, మకరగురుదోషము ముఖ్యము. తక్కినచోట్లలోలేదు. అని ద్రైవజ్ఞమనోహర గ్రంథమున నుదాహృతవచనము.

౩౦ గురుశుక్రసమసప్తక దోషము.

శ్లో॥ సమసప్తకయోర్జీవ శుక్రయోశ్చపరస్పరం ।
తదామూఢసమోదోషః శుభకార్యవినాశదః ॥ ౮౧ ॥

తా॥ గురుశుక్రులు సమసప్తకమున నుండునపుడు ఆది మూఢదోషమువంటిదిగావున నాకాలమున శుభకార్యంబులనాచరించ రాదని వసిష్ఠవచనంబుగలదు.

౩౧. వారప్రవృత్తి తత్ఫలయోజనంబును.

శ్లో॥ వారప్రవృత్తిర్గదితా దినేశాత్కాలాఖ్య హోరాసహిత

యది క్రమేణ । సాధేకనవాడీ ద్వితయే నవమః షష్ఠశ్చ
షష్ఠశ్చపునః పునః స్యాత్ ॥ ౮౩ ॥

తా॥ సూర్యునినుండి వారప్రవృత్తి చెప్పంబడినది. అఱగడియయొప్పనే నవగా నిక్కాలపుగంటా ప్రమాణము క్రమముగా రవి చంద్ర కుజ బుధ గురు శుక్రశనులలో మరలమరల వారిలో నారవవారు వరుసగా హోరాధిపతులగుచుందురు. అనగా నర్క శుక్ర బుధ చంద్ర మంద జీవ కుజహోరలు ఆదిత్యవారమునాడు వరుసగా నిచ్చే 24 గంటలకు త్రిప్పుచుపోయిన 24వది సోమహోర యగుచున్నదిగాన సోమవారంబైయె. ఆదిమొదలు అనగా చంద్రహోరనుండి త్రిప్పిన 24 వ-హోర మంగళవారము, దానికి 24వది బుధవారము, దానికి24వది గురువారము, దానికి 24వది శుక్రవారము, దానికి 24వది శనివారము. ఇట్లువారప్రవృత్తి హోరననుసరించివచ్చినదియని భావము ఇదివసిష్ఠవచనము దీని ప్రయోజనంబేమనిన :—

శ్లో॥ యస్యభోటస్య యత్కర్మ వారేప్రోక్తం విధీయతే।
గ్రహస్యతస్యవారేపి తస్యతత్కర్మ సర్వదా ॥ ౮౩ ॥

తా॥ ఏగ్రహోద్దేశముగా నేకర్మచెప్పంబడునో, మఱియునేకర్మ ఏవారంబున విధింపంబడునో, దానిని ఆవారంబున నాగ్రహహోరలో జనుపుట శుభకరంబని నారదవచనము.

3౨. ప్రశ్నకాలికహోరా ప్రయోజనము

శ్లో॥ భానుహోరామృతింకుర్యా చ్చంద్రహోరాస్థిరాసనం।
కారాబంధంభౌమహోరా బుధహోరాచపుత్రదా ॥ ౮౪ ॥

వస్త్రాలంకారదాజీవహోరా శ్రేక్రీవివాహదా।
జడత్వంశనిహోరాయాం సప్తహోరాఫలంత్విదం॥ ౨౫॥
ప్రశ్నకాలేయదా హోరాతదాఫల మవాప్నుయాత్॥
తాతాత్కాలికగ్రహస్థిత్యా సంయోజ్య ఫలమాదిశేత్ ।

తా॥ ప్రశ్నకాలమున నేహోరయో దానినాటింగి, రవిహోరయైన చో మృతిని, చం-స్థిరతను, కు-కారాగారమును, బు-పుత్రప్రదము, గు-వస్త్రాలంకారమును, శు-వివాహమును, శ-జడత్వమును, హోరాఫలమును మిశ్రముచేసికొని తత్తాత్కాలగ్రహస్థితిఫలముతో ప్రశ్నజెప్పవలయును.

33. ఇష్టేనక్షత్రంబులంగోను ఫలప్రయోజనము.

శ్లో॥ యస్మిన్ ఋక్షేతు యత్కర్మనిఖిలం కథితంచయత్।
తద్దైవత్యేతన్నహూర్తే కార్యంయాత్రాదికంతథా ॥

తా॥ ఏనక్షత్రంబునగే కర్మవిధింపంబడునో తద్దేవతాకంబైన తన్ముహూర్తమున ప్రయాణాది తత్కర్మ చేయబడవలయునని నారదవచనము.

34. శుభకర్మ వర్జదినములు.

శ్లో॥ అయనేవిషువేచైన శయనేబోధనేహరేః।
అనధ్యాయంప్రకుర్వీత మన్వాదిషుయుగాదిషు ॥ ౨౬ ॥

తా॥ దక్షిణాయనము ఉష్ట్రాయనము అను పర్వదినములయందును ఆషాఢశుక్లైకాదశీ కార్తికశుక్లైకాదశీ దినములయందును, మన్వాదులలో,

ను, యుగాదులలోను, అనధ్యయనమనిన వేదపాఠంబును తదుపలక్షకం బును శుభకర్మలను వదలవలయును. అనియాపస్తంబ వచనము ఇవి స్నాన దాన వ్రతతర్పణ శ్రాద్ధయోగ్యంబులుగానున్నవి యెట్లనిన ; —

3౫. యుగాదులు.

శ్లో॥ కార్తికేశుక్లనవమీ చాదిరి కృతయుగస్యసా।
త్రేతాదిమాధవేశుక్లాతృతీయాపుణ్యసంమితా॥౮౯॥
కృష్ణాపంచదశీమాఘేద్వాపరాదిరుదీరితా ॥
కలాబ్ధిస్యాత్కృష్ణపక్షేనభస్యేచత్రయోదశీ ॥౯౦॥

తా॥ కార్తిక శు॥ కృతయుగాది; వైశాఖ శుక్ల 3 త్రేతాయుగాది; మాఘకృ 3 ద్వాపరాది ; భాద్రపదకృష్ణ 13 కలియుగాది ; అనినారదవచనం బు. ఇవిశుభములకుతగవు.

3౬. మన్వాదులు.

శ్లో॥ ఆశ్వయుక్శుక్లనవమీ కార్తికే ద్వాదశీతథా.
తృతీయాచైత్రమాసస్య తథాభాద్రపదస్యచ ॥ ౯౧ ॥
శ్రావణస్యత్వమావాస్యా పౌషస్యైకాదశీతథా।
ఆషాఢస్యాపిదశమీ మాఘమాసస్యసప్తమీ ॥ ౯౨ ॥
శ్రావణస్యాష్టమీకృష్ణా ఆషాఢస్యాపిపూర్ణిమా।
కార్తికే హ్యాల్గునే చైత్రే జ్యైష్ఠే పంచదశీ సితా ॥౯3॥

సంపత్ కుమార్ మేడవరపు

మన్వంతరాదయశ్చాతాదత్తస్యాక్షయకారికాశ్చార॥

తా॥ ఆశ్వయుజశుక్ల ౯; కార్తికశుక్ల ౧౨; చైత్రశుక్ల ౩; భాద్రపదశు ౩; శ్రావణకృ ౩౦; పుష్యకృ ౧౧; ఆషాఢకృ ౧౦; మాఘశుక్ల ౭; శ్రావణకృ ౮; ఆషాఢశు ౧౫; కార్తికశు ౧౫; ఫాల్గునశుక్ల ౧౪; చైత్రశుక్ల ౧౫; జ్యేష్ఠశుక్ల ౧౫;—ఇవి ౧౪ను మన్వంతరంబులనం బడును. ఈదినములలో చేయుదానధర్మంబులును అక్షయఫలదంబులని మత్స్యపురాణ వచనంబులు.

ఇట్లు సామాన్యశుభాశుభ ప్రకరణంబు.

ముహూర్తరత్నావళి.

ఆంధ్రీతాత్పర్య సమేతంబయినది.

---

(౨) నక్షత్రప్రకరణము.

---

32. అశ్విన్యాదినక్షత్రాధిపతులు, వాన్నక్షత్రకృత్యములును.

అవతారిక॥ నక్షత్రప్రకరణమున మొదట నిచ్చట నక్షత్రాధిపతులను వాటికృత్యంబులను తెలుపునట్టి నారదవచనంబులు చెప్పంబడుచున్నవి.

ఎట్లనిన:—

శ్లో॥ నక్షత్రేశాంత్రమాద్ర్దస్ర యమనహ్నిపితామహాఃి ॥౯౫॥
చంద్రేశాదితిజీవాహి పితరోభగనంజ్ఞితాఃి ।
అర్యమార్క త్వష్ట్రమరు చ్చక్రాగ్ని మిత్ర వానవఃి ॥౯౬॥
నిరృత్యుదకవిశ్వేజ గోవిందోవసవోంబుపఃి ।
తతోజపాదహిబుధ్న్యాఃి పూషాచేతిప్రకీర్తితాఃి॥౯౭॥

తా॥ వరుసగా నశ్విన్యాది నక్షత్రంబులకు అశ్వినీదేవతలే మొదలుగాగలవారు అధిపతులుగా నుందురు. వీటి యర్థమునను సరించియే చెప్ప బోవు శ్లోకంబులకు తాత్పర్యము వ్రాయంబడు చుండును.

శ్లో॥ వస్త్రోపనయనక్షౌర సీమంతాభరణక్రియాఃి ।
స్థాపనాశ్వేభయూనస్త్రీ కృషివిద్యాదయోశ్వినీ ॥౯౮॥

తా॥ అశ్వినీదేవతలే అధిపతులుగాగల యశ్వినీనక్షత్రమున, నూతనవస్త్రధారణము, ఉపనయనము, క్షౌరము, సీమంతము, అలంకారము, దేవప్రతిష్ఠ, గజారోహణము, స్త్రీసుఖము, వ్యవసాయము, విద్యాభ్యాసము మొదలగువాటికి ప్రశస్తంబు.

శ్లో॥ వాపీకూప తటాకాది విషశస్త్రాగ్నదారుణాఃి ।
శిలప్రవేశగణిత నిక్షేపాయామ్యభేశుభాఃి ॥౯౯॥

తా॥ బావులుతోడుట, తటాకప్రతిష్ఠ, సరోవరనిర్మాణము, విషకృత్యము, శస్త్రకృత్యము, క్రూరకార్యములు, హింసానులు, గవిజొచ్చుట, గణితము, నిధినెత్తుట, మొదలగువాటికి యమదేవతాకంశైన భరణీ నక్షత్రము శుభకరంబు.

శ్లో॥ అగ్న్యాధానాస్త్రశస్త్రోగ్ర సంధివిగ్రహదారుణాని ।
సంగ్రామౌషధవాదిత్ర క్రియాశ్శస్తాశ్చవహ్నిభే॥ ౧౦౦॥

తా॥ అగ్నిదేవతాకమైన కృత్తికానక్షత్రము, అగ్న్యాధానము, అస్త్రవిద్య, శస్త్రాభ్యాసము, క్రూరకృత్యములు, మాధ్యస్థ్యము, యుద్ధము, హింస, జగడము, ఔషధసేవనము. సంగీతము, మొదలగు క్రియలకు చూంచిది.

శ్లో॥ సీమంతోన్నయనోద్వాహ వస్త్రభూషా స్థిరక్రియా ॥
హయహస్త్యభిషేకాశ్చ ప్రతిష్ఠాబ్రహ్మభేశుభాః॥౧౦౧॥

తా॥ బ్రహ్మదేవతాకమైన రోహిణియందు- సీమంతము, ఉపనయనము, వివాహము, వస్త్రాలంకారములు, స్థిరమైనపనులు, అశ్వ గజ పట్టాభిషేకములు, దేవప్రతిష్ఠ, మొదలగువాటికి ప్రశస్తంబులు.

శ్లో॥ ప్రతిష్ఠాభూషణోద్వాహ సీమంతోన్నయనక్రియాః ।
క్షౌరవాస్తుగజోష్ట్రాశ్చ యాత్రాశ్శస్తాశ్చంద్రభే ॥

తా॥ చంద్రదేవతాకంబైన మృగశిరయందు- దేవప్రతిష్ఠ, భూషణములు, పెండ్లి, సీమంతము, ఉపనయనము, క్షౌరము, వాస్తుకృత్యములు, గజములు, ఒంటెలు, ప్రయాణము, వీట్లకు ప్రశస్తముగా నుండును.

శ్లో॥ ధ్వజతోరణసంగ్రామ ప్రాకారాస్త్రక్రియాశ్శుభాః ।
సంధివిగ్రహవైరాణి రసాద్యాశ్శర్వభే శుభాః ॥౧౦౩॥

తా॥ రుద్ర దేవతాకంబైన ఆర్ద్రయందు- ధ్వజతోరణా రోపణాదులు, యుద్ధము, గ్రామక్రియ, కోటలపని, ఆయుధక్రియలు, సంధివిగ్రహంబులు, శత్రుత్వము, రసకర్మపు పనులు, వీట్లకు త్తమంబు.

శ్లో॥ ప్రతిష్ఠాయూనసీమంత వస్త్రనాస్తూపనాయనం ।
క్షౌరాశ్వకర్మాదితిభే విధేయంధాన్యభూషణం ॥౧౦౮॥

తా॥ అదితి దేవతాకంబైన పునర్వసువునందు దేవప్రతిష్ఠ, ప్రయాణము, సీమంతము, వస్త్రధారణము, వాస్తుకృత్యము. ఉపనయనము, క్షౌరము, అశ్వకర్మ, మొదలగువాటికి ప్రశస్తము.

శ్లో॥ యాత్రాప్రతిష్ఠాసీమంత వ్రతబంధప్రవేశనం ।
కరగ్రహంవినాసర్వం కర్మ దేవేజ్యభేశుభం ॥ ౧౦౯ ॥

తా॥ ప్రయాణము, దేవప్రతిష్ఠ, సీమంతము, గృహప్రవేశము, వేదవ్రతాదులు, ఉపనయనము, వివాహముతప్ప తక్కిన శుభక్రియల కంతటికిని గురుదేవతాకంబైన పుష్యమి ప్రశస్తంబైనది.

శ్లో॥ అనృతంవ్యసనంద్యూతం ధాతువాదౌషధాదికం ।
వివాదరసవాణిజ్యం కర్మ కద్రుజభే శుభం ॥ ౧౧౦ ॥

తా॥ అనృతము, వ్యసనములు, ద్యూతము, ధాతువాదము, ఔషధసేనాదులు, వివాదము, రసవర్గవ్యాపారము, వస్తికము, మొదలగువాటికి సర్ప దేవతాకంబైన ఆశ్లేషానక్షత్రము ప్రశస్తమైనది.

శ్లో॥ కృషివాణిజ్యగోధాన్య రణోపకరణాదికం ।
వివాహాన్నత్తగీతాద్యం నిఖలంకర్మభైతృభే ॥ ౧౦౬ ॥

తా॥ పితృదేవతాకంబైన మఖానక్షత్రమునందు;—వివాహము, నృత్తము, గీతము, వాద్యంబులు, కృషి, వర్తకము, గోధాన్య సంగ్రహము, యుద్ధసామగ్రుల సంగ్రహము, మొదలగు పనులకంతటికిని మంచిది.

శ్లో॥ వివాదవిషశస్త్రాగ్ని దారుణోగ్రాహవాదికం ।
పూర్వాత్రయేఖిలంకర్మ క్రూర్యంమాంసవిక్రయం॥౧౦౭

తా॥ భగదేవతాకంబైన పూర్వఫల్గునియందును; జలదేవతాకంబైన పూర్వాషాఢయందును; అజైకపాద్దేవతాకంబైన పూర్వాభాద్రయందును;— వివాదము, విషశస్త్రాగ్నిహింస కృత్యంబులు, హింసాకృత్యములు, క్రూరకృత్యము, యుద్ధము, మాంసవిక్రయము, మొదలగువాటికి మంచిది.

శ్లో॥ ప్రతిష్ఠోద్వాహసీమంతా భిషేకవ్రతబంధనం ।
ప్రవేశస్థాపనాశ్వే భవాస్తుకర్మోత్తరాత్రయే ॥౧౦౮॥

తా॥ అర్యమదేవతాకంబైన ఉత్తరఫల్గునియందును; విశ్వేదేవదేవతాకంబైన ఉత్తరాషాఢయందును; అహిర్బుధ్న్యదేవతాకంబైన ఉత్తరాభాద్రయందును;— దేవప్రతిష్ఠ, వివాహము, సీమంతము, పట్టాభిషేకము, ఉపనయనము, గృహప్రవేశము, కలశస్థాపనము, వాస్తుకృత్యము, గజాశ్వ కృత్యములు మొదలగువాటికి మంచిది.

శ్లో॥ ప్రతిష్ఠోద్వాహసీమంత యానవస్త్రోపనాయనం ।
క్షౌరవాస్త్వభిషేకాశ్చ భూషణంకర్మభానుభే ॥౧౧౦॥

తా॥ సూర్యదేవతాకంబైన హస్తనక్షత్రమునందు:— దేవప్రతిష్ఠ, వివాహము, సీమంతము, ప్రయాణము, వస్త్రధారణము, ఉపనయనము, క్షౌరము, వాస్తుకృత్యములు, పట్టాభిషేకము, అలంకారము మొదలగు వాటికి ప్రశస్తంబు.

శ్లో॥ ప్రవేశనస్త్రీసీమంత ప్రతిష్ఠావ్రతబంధనం ।
త్వాష్ట్ర భేదాస్తువిద్యాశ్చక్షౌరభూషణకర్మయత్ ॥౧౧౨

తా॥ త్వష్ట్రదేవతాకంబైన చిత్రనక్షత్రమునందు;— గృహప్రవేశము, వస్త్రధారణము, సీమంతము, దేవప్రతిష్ఠ, ఉపనయనము, వాస్తుకృత్యము, విద్యాభ్యాసము, క్షౌరము, అలంకారాది కర్మలకును మంచిది.

శ్లో॥ ప్రతిష్ఠోపనయోద్వాహ వస్త్రసీమంతభూషణం ।
వివాదశ్చేభకృష్యాది క్షౌరకర్మనమీరభే ॥ ౧౧౩ ॥

తా॥ వాయుదేవతాకంబైన స్వాతీ నక్షత్రమునందు:— దేవప్రతిష్ఠ, ఉపనయనము, వివాహము, వస్త్రధారణము, సీమంతము, ఆభరణములు, వివాదము, కృషి, గజవాజి వాణిజ్యములు, క్షౌరము మొదలగువాటికి మేలుగా నుండును.

శ్లో। వస్త్రభూషణవాణిజ్య రసధాన్యాదిసంగ్రహ ।
ఇంద్రాగ్ని భేనృత్యగీత శిల్పలేఖనకర్మయత్ ॥ ౧౧౩ ॥

తా॥ ఇంద్రాగ్నిదేవతాకంబైన విశాఖయందు;— నూతనవస్త్రము భూషణంబులు, వాణిజ్యము, రసధాన్యాదుల సంగ్రహము, నృత్తము గీతము, శిల్పము, వ్రాతవనులు, మొదలగునవి ప్రశస్తంబులుగా జరుపనగును.

శ్లో॥ ప్రవేశస్థాపనోద్వాహ వ్రతబంధాష్టనుంగళం ।
వస్త్రాభూషణహస్తాశ్చ మైత్రభే సంధివిగ్రహం ॥౧౧౪॥

మిత్రదేవతాకంబైన అనూరాధా నక్షత్రమునందు - గృహప్రవేశము, స్థాపనము, వివాహము, ఉపనయనము, అష్టమంగళంబులు, వస్త్రాలంకారంబులు, అభరణంబులు, వాస్తు కర్మ, సంధివిగ్రహంబులు, మొదలగువాటికి మిక్కిలి ప్రశస్తంబు.

శ్లో॥ క్రూరోగ్రశస్త్రవాణిజ్య గోమహిష్యంబుకర్మచ ।
ఇంద్రభేనృత్యవాదిత్ర శిల్పలోహాశ్మలేఖనం ॥ ౧౧౫ ॥

తా॥ ఇంద్రదేవతాకంబైన జ్యేష్ఠానక్షత్రమునందు - క్రూరకృత్యములు, భయంకరకార్యంబులు, శస్త్రములు, వర్తకము, గోవులు, బ్రాహ్మలు, నీటిపనులు, నృత్తము, వాద్యము, లోహము, రాతిపనులు, శిల్పము, వ్రాతపనులు, మొదలగు వాటికిమంచిది.

శ్లో॥ వివాహకృషివాణిజ్య దారుణాహవ భేషజం ।
నిరృతిభేనృత్యశిల్ప సంధివిగ్రహ లేఖనం ॥ ౧౧౬ ॥

తా॥ నిరుతిదేవతాకంబైన మూలానక్షత్రంబునందు;— సంధివిగ్రహంబులు, శిల్పము, లేఖనము, వివాహము, కృషి. వాణిజ్యము, క్రూరకృత్యములు, కలహము, ఔషధము, మొదలగువాటికి ప్రశస్తము.

శ్లో॥ ప్రతిష్ఠాక్షౌరసీమంత యానోపనయనౌషధం ।
పురగ్రామగృహారంభా విష్ణుభే పటబంధనం ॥ ౧౧౭ ॥

తా॥ విష్ణుదేవతాకంబైన శ్రవణమున;— దేవప్రతిష్ఠ, క్షౌరము, సీమంతము, ప్రయాణము, ఉపనయనము, ఔషధము, గ్రామపట్టణగృహనిర్మాణంబులు, వస్త్రధారణంబు మొదలగువాటికి ప్రశస్తము.

శ్లో॥ వస్త్రోపనయనంక్షౌర ప్రతిష్ఠాయానభూషణం ।
వసుభే వాస్తుసీమంతప్రవేశాఽస్త్ర విభూషణం ॥౧౧౮॥

తా॥ వసుదేవతాకంబైన ధనిష్ఠయందు;— వస్త్రధారణము, ఉపనయనము, క్షౌరము, సీమంతము, ప్రయాణము, దేవప్రతిష్ఠ, అలంకారము సీమంతము, వాస్తుకర్మ, గృహప్రవేశము, అస్త్రకర్మ, ఆభిరణములు వీటికి మంచిది.

శ్లో॥ ప్రవేశస్థాపనక్షౌర మౌంజీబంధనభేషజం ।
అశ్వారోహణసీమంతం వాస్తు కర్మజలేశభే ॥ ౧౧౯ ॥

తా॥ వరుణదేవతాకంబైన శతభిషయందు;— గృహప్రవేశము, క్షౌరము, దేవస్థాపనము, ఉపనయనము, ఔషధము, గుట్టుమొక్కట, సీమంతము, వాస్తుకృత్యము, మొదలగువాటికి మంచిదిగా నున్నది.

శ్లో॥ వివాహవ్రతబంధాశ్చ ప్రతిష్ఠాయానభూషణం ।
ప్రవేశనస్త్రసీమంత క్షౌర భేషజమంత్యభే ॥ ౧౨౦ ॥

తా॥ పూషదేవతాకంబైన రేవతియందు;— వివాహము, ఉపనయనము, దేవప్రతిష్ఠ, ప్రయాణము, అలంకారము, గృహప్రవేశము, వస్త్రధారణము, సీమంతము, క్షౌరము, ఔషధము, మొదలగువాటికి మంచిది.

౩౮. ధ్రువనక్షత్రములు; తత్కృత్యములును; వీటికివారనియమంబులును.

శ్లో॥ స్థిరసంజ్ఞంభచతుష్టయ మంబు జజన్యర్క్షము త్తరాత్రితయం । నరపతిప త్తనసదనం ప్రవేశబీజాది సిద్ధ్యతేతత్రత్ర॥

తా॥ ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి;— ఇవి ర ను ధ్రువసంజ్ఞయనిన స్థిరమను పేరుగల నక్షత్రంబులు. ఇవి ప ట్టాభిషేక, పట్టణనిర్మాణ, గృహనిర్మాణ, గృహప్రవేశ, బీజావాపాదుల లో ను త్తమనక్షత్రంబులు. అని వసిష్ఠవచనము. దీనికి తగినట్లు ధ్రువాదు లలో తగిన వారకృత్యములును ఉక్తంబులు ఎట్లనిన;—

శ్లో॥ నృపాభిషేకమాంగల్య సేవాయానాస్త్రకర్మయత్ । ఔషధాహవ ధాత్వాది విధేయంభానువాసరే ॥౧౨॥

తా॥ పట్టాభిషేకము, మాంగల్యము, సేవనము, ప్రయాణము, అ స్త్రవిద్యాకృత్యము, ఔషధము, కలహము, ధాతువాదము మొదలగునవి భానువాసరమున తగినవియని నారదవచనము ఈధ్రువనక్షత్రప్రకరణ పూ ర్తమైయున్నది.

౩౯. చరనక్షత్రకృత్యములు సోమవారము.

శ్లో॥ అదితిరి శ్రుతిభాత్రితయం చర సంజ్ఞంపంచకంమరుద్భంచ। వాహనకర్మవిభూషణచరకార్యోద్యానమంత్రసిద్ధ్యైతత్ ॥

తా॥ స్వాతి, శ్రవణము, ధనిష్ఠ, పునర్వసు, శతభిష;— ఇవి ౪ను చరసంజ్ఞగల నక్షత్రములు. వీట్లలో వాహనము, అలంకారము, మంత్రసిద్ధి, ఉద్యానము, మతియును చరకృత్యములు, కాగలవని వసిష్ఠవచనము.

శ్లో॥ శంఖముక్తాంబురజత వృక్షేక్షుస్త్రీవిభూషణం ।
పుష్పగీతక్రతుక్షీర కృషికర్మేందువాసరే ॥ ౨౦౪ ॥

తా॥ చరనక్షత్రకృత్యంబులు, శంఖము, ముత్యములు, నీటిపనులు, పెండిపనులు చెరుకు మొదలగు వృక్షకృత్యములు, స్త్రీకృత్యము, అలంకారములు, పుష్పకార్యము, గీతము, పాలు వ్యవసాయము మొదలగునవి సోమవారంబున తగినవియని నారదవచనము.

౮ం. ఉగ్రనక్షత్రకృత్యములు-మంగళవారము.

శ్లో॥ పూర్వత్రితయం పిత్र्యధ్రుగాఖ్యమిదంచపంచకంయామ్యం । మారణభేదనబంధన విషహననంపంచభేకార్యం

తా॥ పూర్వభల్లుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, మఖ;— ఈ ౫ను ఉగ్రసంజ్ఞగల నక్షత్రములు. వీట్లలో, కృత్యాప్రయోగములు బంధనము, భేదనము, విషవ్యాపారము, హింస మొదలగువాటికి తగునని వసిష్ఠవచనము.

శ్లో॥ విషాగ్నిబంధనస్తేయ సంధివిగ్రహమాసవం ।
ధాత్వాదికంప్రవాలస్త్రీ కర్మ భూమిజవాసరే ॥ ౨౦౫ ॥

తా॥ చరనక్షత్ర కృత్యంబులును, దొంగతనము, సంధివిగ్రహంబులు మద్యపానము ధాతువాదము పగడములవని స్త్రీకర్మ మొదలగునవి మంగళవారమున తగినదని నారదవచనము,

౪౧. మిశ్రనక్షత్రకృత్యములు. బుధవారము.

శ్లో॥ భద్వితయంశ్వసన సఖం సేంద్రాగ్నిభకం హిమిశ్ర సంజ్ఞంహి । నిశలానిచ సాధారణకార్యా ణ్యుగ్రాణితత్రకార్యాణి ॥ ౧౨౭ ॥

తా॥ కృత్తిక, విశాఖ, ఇవిరెండును మిశ్రసంజ్ఞగలవి. వీట్లలో సాధారణములగు కృత్యములు, క్రూరకృత్యంబులును తగునని వసిష్ఠవచనము.

శ్లో॥ నృత్యశిల్పకలాగీత లిపిభూ రస సంగ్రహం । వివాహధాన్య సంగ్రాహ కర్మసౌమ్యస్యవాసరే ॥

తా॥ చరనక్షత్ర కృత్యంబులును, నృత్తము, శిల్పము, విద్య, గీతము భూమి, రసగ్రహణము, వివాహము, ధాన్యసంగ్రహము, మొదలగువాటికిని బుధవారము శుభకరమని నారదవచనము.

౪౨. లఘునక్షత్రకృత్యములు. గురువారము.

శ్లో॥ సురసచివాశ్వినిహస్తా స్తారాస్యుః క్షిప్రసంజ్ఞకాస్తాసు । ఔషధపణ్యవిభూషణ శిల్పకలాజ్ఞానకర్మసిద్ధిస్సాల్పత్ ॥

తా॥ ఆశ్విని, హస్త, పుష్యమి, అభిజిత్తు;— ఇవినాల్గును లఘునక్షత్రంబు లనంబడును, వీట్లలో ఔషధము, వ్యాపారము, అలంకారము శిల్పము, విద్యాజ్ఞానకర్మలు తగునని వసిష్ఠవచనము.

శ్లో॥ యజ్ఞపౌష్టికమాంగల్య స్వర్ణవ స్త్రాదిభూషణం।
వృక్షగుల్మలతాయాన కర్మదేవేజ్యవాసరే ॥ ౧౩౦ ॥

తా॥ లఘునక్షత్ర కృత్యంబులు యజ్ఞము, పుష్టికార్యము, మంగళ్ కార్యములు, వస్త్రాద్యలంకారము, వృక్షకృత్యము, పాదలపని, తీగెలవనులు ప్రయాణకృత్యము మొదలగువాటికి గురువాసరంబు ప్రశస్తంబని నారద వచనము.

౪౩. మృదునక్షత్రములు. శుక్రవారము.

శ్లో॥ మృదువృందం భచతుష్టయమంత్యత్వాష్ట్రాఖ్య సౌమ్య మిత్రర్క్షం। మంగళవనితాభూషణ మందిరగీతాని సిద్ధ్యంతి ॥ ౧౩౧ ॥

తా॥ మృగశిర. రేవతి, చిత్ర- అనూరాధ;— ఇవి నాల్గును మృదుసంజ్ఞగల నక్షత్రంబులు. వీట్లలో మంగళకృత్యములు, స్త్రీలు, అలంకారములు గృహము, గీతము, మొదలగునవి సిద్ధికరంబులని వసిష్ఠవచనంబు.

శ్లో॥ నృత్యవాదిత్రగీతాది స్వర్ణ స్త్రీ రత్నభూషణం।
భూషణోత్సవ గోధాన్య కర్మభార్గవవాసరే ॥ ౧౩౨ ॥

తా॥ మృదునక్షత్ర కృత్యంబులు సువర్ణము, భూమి, పణ్యకృత్యము గోవులు, ధాన్యకర్మ మొదలగువాటికి శుక్రవారము తగినదని నారద వచనము.

౪౪. తీక్ష్ణనక్షత్రములు. శనివారము.

శ్లో॥ దారుణభానిపురందర కోణప శివసర్పదైవాని ।
దారుణబంధన దహన ప్రహరణ కర్మాణిసిద్ధిమాయాంతి

తా॥ జ్యేష్ఠ, మూల, ఆర్ద్ర, ఆశ్లేష;— ఇవి నాల్గును దారుణసంజ్ఞగల నక్షత్రములు. వీట్లలో తీవ్రపుసనులు, బంధనఘ్ను, కాల్చుట, కొట్టుట, మొదలగు పనులు తగియుండునని వసిష్ఠవచనంబు.

శ్లో॥ త్రపుసీసాయసాశ్మాస్త్ర విషపానా సవాన్నతం ।
స్థిరకర్మాణిలంవా స్తు సంగ్రహం సౌరివాసరే ॥ ౧౩౪ ॥

తా॥ సీసము, తగరము, ఇనుము, రాతిపని, ఆయుధములు, విషము పానము, మద్యము, ఆసవ్యము, మఱియు స్థిరకృత్యంబులు గృహప్రవేశము, వాస్తుక్రియ, మొదలగువాటికి శనివారము ప్రశస్తంబైనదని నారద వచనము.

౪౫. అధోముఖనక్షత్రములు. తత్కృత్యములు.

శ్లో॥ భరణీకృత్తి కాశ్లేషా మఖామూల విశాఖకాః ।
తిస్రఃపూర్వాస్తథాచైవ అధోవక్త్రాఃప్రకీర్తితాః॥
వాపీకూపతటాకాది జననంచ తృణాదికం ।
దేవతాగారజననం నిధానఖననంతథా ॥ ౧౩౬ ॥
గణితంజ్యోతిషారంభం ఖనీబిలప్రవేశనం ।
కుర్యాదధోగతాన్యేవ కార్యాణి వృషభధ్వజ ॥ ౧౩౭ ॥

తా॥ భరణి, కృత్తిక, ఆశ్లేష, మఖ, మూల, విశాఖ, పూర్వఫల్గుని పూర్వాషాఢ, పూర్వాభాద్ర;— అను నివి తొమ్మిదియును అధోముఖ నక్షత్రంబు లనంబడుచున్నవి. వీట్లలో బావిత్రొవ్వుట, కొలనుకట్టించుట తటాక నిర్మాణము, గడ్డిమొలిపించుట, దేవాలయారంభము, నిక్షేపముత్రవ్వించుట, గణితము, జ్యోతిషారంభము, గనులెత్తుట, బిలప్రవేశము, మొదలగువాటికి ప్రశస్తంబైన నక్షత్రంబులని గరుడ పురాణంబునగలదు.

౪౬. ఊర్ధ్వముఖనక్షత్రములు. తత్కృత్యంబులును.

శ్లో॥ రోహిణ్యార్ద్రాతథాపుష్యధనిష్ఠాచోత్తరాత్రయం ।
వారుణంశ్రవణం చైవనవచోర్ధ్వముఖాఋక్షకాఃll౧౩౪
ఏషురాజ్యాభిషేకంచ పట్టబంధంచకారయేత్ ।
ఉచ్చిత్రితానిచసర్వాణి కర్మాణిచ వృషధ్వజ ॥ ౧౩౫ ॥

తా॥ రోహిణి; ఆర్ద్ర, పుష్యమి, ధనిష్ఠ, ఉత్తరభల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిష, శ్రవణము;— ఇవి ౯ యును ఊర్ధ్వముఖనక్షత్రంబులు. వీట్లలో, రాజ్యాభిషేకము, పట్టబంధము, మఱియు నింకయు నభివృద్ధికి రాతగిన పనులు, ఆభ్యుదయిక కర్మలు, యజ్ఞయాగాదులు, మొదలగువాటికి ప్రశస్తంబుగానుండును. అని గరుడపురాణవచనంబులు.

౪౭. తిర్యఙ్ముఖనక్షత్రములు. తత్కృత్యంబులు.

శ్లో॥ రేవతీచాశ్వినీచిత్రా స్వాతీహస్తథా పునర్వసుఃl
అనూరాధాన్యగజ్యేష్ఠాఏతాఃపార్శ్వముఖాఃస్మృతాఃll

గజోష్ట్రాశ్వబలీవర్ద దమనం మహిషస్యచ ।
బీజానాంవపనంకుర్యా ద్గమనాగమనాదికం ॥ ౧౪౧ ॥

చక్రయంత్రరథాదీనాం నావాదీనాం ప్రవాహణం ।
పార్శ్వేష్వయానికర్మాణి కుర్యాదేతేషుతానిచ ॥౧౪౨॥

తా॥ రేవతి, అశ్విని, చిత్ర, స్వాతి, హస్త, పునర్వసు, అనూరాధ, మృగశిర, జ్యేష్ఠ;—ఇవితొమ్మిది నక్షత్రంబులను తిర్యఙ్ముఖ సంజ్ఞ గలవిగానుండును. వీట్లలో, గజారోహణము, ఒంటెనెక్కుట, అశ్వారోహనము, ఎద్దులను వశపరచుట, ఎనుబోతులను స్వాధీనపరచుట, బీజావాపనము, గమనాగమనంబులు, రథచలనము, చక్రయంత్రచలనాదులు, నావలనుక్రొత్తగా విడుచుట, నౌకారథాది ప్రయాణంబులు. ఇవియే మొదలగు కార్యంబులను చేయనగునని గరుడపురాణ ప్రోక్తంబు.

౪౨. నూతనవస్త్రధారణ ముహూర్తము.

శ్లో॥ రోహిణీషుకరపంచకేశ్వభేత్ర్యుత్తరేపిచపునర్వసుద్వయే
రేవతీషువసుదైవతే శుభే నవ్య వస్త్రపరిధానమిష్యతే॥

తా॥ రోహిణి, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, అశ్విని, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పునర్వసు, పుష్యమి, రేవతి, ధనిష్ఠ;—వీట్లలోనూతనవస్త్రధారణము త్తమంబని శ్రీపతివచనము. వస్త్రధారణవారఫలముకూడ శ్రీపత్యుక్తంబిట్లున్నది.

శ్లో॥ జీర్ణంరవౌసతతమింధుభిరార్ద్రమింద్వా। భౌమేశుచే బుధది
నేచభవేద్ధనాయ ॥ జ్ఞానాయమంత్రిణి భృగౌప్రియసం
గమాయ। మందేమలాయచనవాంబరధారణంస్యాత్ ॥

తా॥ రవివారమున నూతనవస్త్రమును ధరించితే అదిత్వరగా జీర్ణ మగును. సోమవారమున నెల్లప్పుడును తడిసియుండును, మంగళవారమున నపరిశుద్ధమగుచుండును. బుధవారమున ధనప్రదము. గురువారమున జ్ఞానప్ర దము. శుక్రవారము స్త్రీసుఖదంబు. శనివారమున మలినంబగును.

౪౯. ప్రవాళశంఖ వలయకాంచనాది ధారణము.

శ్లో॥ కరాదిపంచకేశ్విభే సపౌష్ణ వాసరేస్థితా।
ధృతిశ్చశంఖకాంచన ప్రవాళర క్తవాససం ॥ ౧౪౫ ॥

తా॥ హస్త, చిత్ర, స్వాతీ, విశాఖ, అనూరాధ, అశ్విని, రేవతీ; వీట్లలో పగడములను శంఖములను, గాజులును, బంగారును, ఎఱ్ఱనిబట్టల ధరించవచ్చునని శ్రీపతివచనము. మఱియు '' మాంజిష్ఠ కౌసుంభకరాగయో శ్చమహీసుతకి కాంచనభూషణేషు '' =రంగుబట్టలను బంగారుసామ్ములను మంగళవారమున ధరించవచ్చుననియును అచ్చటనే చెప్పంబడియున్నది.

౫౦. మౌక్తికరత్నాభరణాది ధారణము.

శ్లో॥ నాసత్యపౌష్ణవసుభైకరపంచకేన । మార్తాండభౌమగు
రుదానవమంత్రివారైకి॥ ముక్తాసువర్ణమణివిద్రుమశంఖ
దంత। రక్తాంబరాణి విధృతానిభవంతిసిద్ధా ॥ ౧౪౬ ॥

తా॥ పైగాచెప్పిన నక్షత్రంబులలోను, గురుశుక్ర రవిమంగళవారం బులలో మృత్యములు భంగారుసొమ్ములు పగడములు శంఖములు దంత ములు ఎఱ్ఱవస్త్రములు వీట్లనుధరించుటకు తగుననిశ్రీపత్యాచార్యవచనంబు.

౫౧. స్త్రీలకునూతనవస్త్రభూషణ ధారణలోవిశేషము.

శ్లో॥ రోహిణీగురుపునర్వసూత్తరేయాబిభర్తినవవస్త్రభూషణం
సానయోషిదవలంబతేపతింస్నానమాచరతివారుణేపివా

తా॥ రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుని, ఈనక్షత్రంబుల లో ఏస్త్రీనూతనవస్త్రంబులను ధరించునో నూత్నభూషణంబులను ధరించునో శతభిషానక్షత్రమున నభ్యంగస్నానముచేయునో నా మగువ పతిని విడనాడునని ఫలము చెప్పంబడుటచేతనవి తగవు. వీనికనుగుణంబుగా చంద్రేశ్వరవచనంబుగల దెట్లనిన:—

౫౨. స్త్రీలకు శతభిషాస్నాననిషేధము.

శ్లో॥ స్నానంకుర్వంతియానార్యశ్చంద్రేశతభిషాన్వితే ।
సప్తజన్మభవేద్వంధ్యావిధవాదుర్భగాభృశం ॥౧౮౮॥
ప్రమాదాచ్చతిభంస్నానం నారీణాంయదిజాయతే।
పూజయేత్స్వామినంతత్ర చాత్మనాచధనేనచ ॥౧౮౯॥

తా॥ శతభిషలోచంద్రుడుండగా నభ్యంగస్నానముచేసిన వనిత యేడుజన్మములు గొడ్రాలును, విధవయును, జారిణియును, అగునుగాన. తెలియకచేసినచో ఆమగువ మెటనే శక్తికొలది, సుబ్రహ్మణ్యస్వామి నారాధించితద్దోషపరిహారము నందవలయునని చెప్పంబడియున్నది.

౫౩. ఆకస్మికదగ్ధ వస్త్రఫలవిశేషము.

శ్లో॥ నవాంశుకంసమంకృత్వా చింతయేచ్చ శుభాశుభం ।
వసంతిదేవతాకోణే చాంత్యమధ్యద్వయేనరాః ॥౧౫౦॥
మధ్యాంశత్రితయేద్వైత్యా శ్చైవంశయ్యాసనాదిషు ।
అర్థప్రాప్తిర్దేవతాంశే పుత్రవృద్ధిర్నరాంశకే ॥ ౧౫౧ ॥
హానిఃపీడాపిశాచాంశే సర్వప్రాంతేష్వశోభనం ।
శంఖచక్రాంబు జచ్ఛత్ర ధ్వజతోరణసన్నిభాః ॥౧౫౨॥
శ్రీవత్ససర్వతోభద్ర నంద్యావర్త గృహాకృతిమాః ।
వర్ధమానస్వస్తికేన మృగకూర్మ రుషాకృతిః ॥౧౫౩॥
భేదాకృతిర్దైత్య భాగే వ్యాయురర్థ ప్రదానృణాం ।
ఖరోష్ట్రోలూకకాకాహి జంబుకశ్వవృకోపమాః॥౧౫౪॥
త్రికోణసూర్యాకృతయో దేవభాగేప్యశోభనాః ।
నిందితంవసనందద్యా ద్విజేభ్యశ్చస్వర్ణసంయుతం॥ ౧౫౫॥
ఆశిషోవాచనంకృత్వా త్వన్య ద్వస్త్రంచధారయేత్ ।
తద్దోషపరిహారస్స్యా దితికశ్యపభాషితం ॥ ౧౫౬ ॥

తా॥ ఆకస్మికముగా కప్పుకొన్నదో కట్టికొన్నదోవస్త్రమునివ్వుతగిలి కొంతకాలిపోయినపుడు, ఆవస్త్రమును తొమ్మిదిభాగములుగా విభాగముచే

తా॥ హస్త, చిత్ర, స్వాతి, పుష్యమి, పునర్వసు, శ్రవణము, ధనిష్ఠ, శతతార, అశ్విని, రేవతి, అనూరాధ, మూల ; ఆదిత్యవారము. శుభదినములలోను;—వీట్లలో వైద్యుఁజేయుటకు ప్రశస్తముగానుండునని వసిష్ఠవచనము.

౫౮. ఆయుర్దాయకర యోగంబులు.

శ్లో॥ షట్‌సప్తాష్టాంత్యశుద్ధౌచ బలినశ్శుభఖేచరాః ।
ఆయుర్దాయకరేయోగే కర్తవ్యాహ్యౌషధక్రియా

తా॥ లగ్నమునకు ౬-౭-౮-౧౨లలో గ్రహములు లేకయుండుట, శుభగ్రహములు బలవంతులైయుండుట, ఇట్టి ఆయుర్దాయయోగమునందు ఔషధక్రియ ప్రశస్తమని కశ్యపవచనము.

౫౯. వైద్యమునకు జన్మనక్షత్రనిషేధము.

శ్లో॥ జన్మనక్షత్రగశ్చంద్రః ప్రశస్తస్సర్వకర్మసు ।
క్షౌరభైషజ్యవాదాధ్వ కర్తనేషుచ వర్జయేత్ ॥ ౧౬౭॥

తా॥ తానుపుట్టిననక్షత్రమున చంద్రుడుండునపుడు అన్నిపనులకును ప్రశస్తము. క్షౌరము, వైద్యము, వివాదము, ప్రయాణము, ఛేదనము, ఈపనులకు జన్మనక్షత్రము నిషిద్ధమనిదీపికా వచనము.

౬౦. సూచీకర్మముహూర్తము.

శ్లో॥ అదితివాసవంత్వాష్ట్ర మైత్ర భైందవవాజిసరి ।
సూచీకర్తనక్షత్రాణ మేభీయుక్షౌరిప్రశస్యతే ॥ ౧౬౩ ॥

తా॥ పునర్వసు, ధనిష్ఠ, చిత్ర, అనూరాధ, అశ్విని, మృగశిర—ఈనక్షత్రంబులు కుట్రపుపనికిని కవచనిర్మాణమునకును ప్రశస్తంబులని వ్యవహారోచ్చయగ్రంథము నందుగలదు.

౬౧. క్రయవిక్రయ ముహూర్తము.

శ్లో॥ యమాదిశక్రాదిహుతాశపూర్వా నైష్టారిక్రయేవిక్రయ
ణేతిశస్తాః॥ పౌష్ణాశ్విచిత్రాశ్వినవిష్ణువాతాఃశస్తారిక్రయే
విక్రయణే నిషిద్ధారి ॥ ౧౬౪॥

తా॥ అశ్విని, శ్రవణము, రేవతి, చిత్ర, స్వాతి, శతతార—ఇవిక్రయము చేయుటకు ప్రశస్తనక్షత్రంబులు ; ఇవి విక్రయంబునకు పనికిరావు. భరణి, విశాఖ, కృత్తిక, ఆశ్లేష, పూర్వఫల్గుని, పూర్వాషాఢ పూర్వాభాద్ర;—ఈనక్షత్రంబులు విక్రయమునకు ప్రశస్తంబులు : ఇవి క్రయముచేయుటకు తగినవికావు. అని దీపికావచనము.

శ్లో॥ కుంభరాశిమపహాయసాధుషుద్రవ్య కర్మభవమూర్తివ
ర్తిషు । అవ్యయేషువశుభదాయిషూద్గమే భాగవేవిపణిరిందు
సంమితే ॥ ౧౬౫॥

తా॥ నవమి, చవితి చతుర్దశి మంగళవారము, కుంభలగ్నము, వీటినివదలిపెట్టి ; తక్కిన శుభతిథివారలగ్నములలో ౧౨-లలో పాపగ్రహములులేక శుద్ధములైనపుడును శుక్రవారమునాడును లగ్నమున చంద్రుడుండునపుడును అంగడిపెట్టి విక్రయించుటకు ప్రశస్తంబని రత్నమాలా వచనము.

౬౨. అశ్వవిషయ ముహూర్తము.

శ్లో॥ పుష్యాశ్వినీహస్తిహరీణి సౌమ్యభేషు పౌష్ణానిలాదిత్యకరాన్వయేషు । సవాసవార్ద్రేషు బుధైస్సృతాని సర్వాణి కార్యాణితురంగమాణాం ॥ ౧౬౬ ॥

తా॥ ఆశ్విని, పుష్యమి, హస్త, రేవతి, ధనిష్ఠ, మృగశిర, స్వాతి, శతతార, పునర్వసు ;—ఈనక్షత్రంబులలో గుఱ్ఱములకొనుటమొదలగు అశ్వకార్యంబులకు తగునని రత్నమాలావచనము. ఇంక నశ్వారోహణంబునకై దైవజ్ఞుడు నిర్ణయంబునందు అశ్వచక్రము చెప్పఁబడినది ఎట్లనిన—

శ్లో॥ అశ్వాకారంలిఖేచ్చక్రంసాభిజిద్భానివిన్యసేత్ ।
స్కంధేచసూర్యభాత్పంచపృష్ఠేచదశభానిచ ॥ ౧౬౭ ॥
పుచ్ఛేద్వేస్థాపయేత్సప్తజఠరేచతురోపదేచతుష్టయం ।
ఉదరేవిన్యసేత్పంచముఖేద్వేతురగస్యచ ॥ ౧౬౮ ॥
అర్థలాభోముఖేసమ్యగ్వాజినశ్యతిచోదరే ॥
చరణస్థైరణేభంగఃపుచ్ఛేపత్నీవినశ్యతి ॥ ౧౬౯ ॥
అర్థసిద్ధిర్భవేత్పృష్ఠే స్కంధేలక్ష్మీఃపతిర్భవేత్ ॥ ౧౭౦ ॥

తా॥ అశ్వాకారముగా నొకచక్రమును వ్రాసి దానిలో చూచికొను సమయమున సూర్యుండెడు నక్షత్రమునుండి యభిజిత్తులతోడ ౨౮ నక్షత్రములను వ్రాయవలయు భుజమున ౫ వీపులో ౧౦, తోకలో ౩, పాద

ములలో నాల్గు. కడుపులో ౫, ముఖమున ౨, ఇట్లువరుసగా వ్రాయునది. గుట్టమునెక్కువాఁడు ముఖనక్షత్రమునెక్కితే ధనలాభము. కడుపున గుట్టి ముచచ్చును. కాళ్లలో అపజయము. తోకలోనెక్కినవానిభార్యకు హాని, వీపున అర్థసిద్ధి భుజమున సంపదగల్గునని యీచక్రము చెప్పంబడినది.

౬౩. హస్తికార్యమునకు ముహూర్తము.

శ్లో॥ హస్తత్రయేసౌమ్య హరిత్రయేచ పౌష్ణద్వయేపుష్యపు
నర్వసౌచ । మైత్రేపిసర్వాణ్యపికుంజరాణాం కర్మాణిశ
స్తాన్యఖిలానియాని ॥ ౧౭౧ ॥

తా॥ చిత్ర, అనూరాధ, మృగశిర, రేవతి, అశ్విని, పుష్యమి, హస్త, శ్రవణము, ధనిష్ఠ, శతతార, పునర్వసు, స్వాతి— ఈ ౧౨ నక్షత్రంబులలో నేనుగను గొనుట దానిందెచ్చుట మొదలగు కార్యంబులకు ప్రశస్తముగా నుండునని వసిష్ఠవచనము.

శ్లో॥ శుభతారేశుభేలగ్నే శుభాంశేశోభనేతిథౌ ।
అంకుశాకిరిణాంయో జ్యశ్శలగ్నేశనేదినే ॥ ౧౭౨ ॥

తా॥ మంచినక్షత్రములో శుభలగ్నములో శుభాంశలో మంగళమైనతిథిలో శనివారమునాడు శనిలగ్నంబులనిన శనిచూచిన శనియున్న మటియు మకరకుంభంబులలో నేనుఁగునుఁదగ నంకుశమును స్థాపించనగునని వ్యవహారోచ్చయ గ్రంథస్థవచనము. మఱియునచ్చటనే:—

శ్లో॥ పౌష్ణాశ్వినీవరుణ మారుతశీతరశ్మి ।
చిత్రాదితిశ్రవణ పాణిసురేజ్యవిత్తైరి ।

వారేషుజీవశశిసూర్యసి తేందుజానా ।
మూరోహణరగజ తురంగరథేషుశస్తం ॥ ౧౭౩ ॥

తా॥ రేవతి, అశ్విని, హస్త, మృగశిర, శతభిష, చిత్ర, పునర్వసు, శ్రవణము, హస్త, పుష్యమి, ధనిష్ఠ, ఈనక్షత్రంబులలోను; సోమ బుధ సూర్య గురువారంబులలోను, గజతురగ రథారోహణంబునకు మిక్కిలి ప్రశస్తంబని చెప్పంబడినది.

౬౮. సొమ్ములు చేయించుటకు ముహూర్తము.

శ్లో॥ ధ్రువచలాచలమిశ్రేక్షిత్రా మావర్జితేషుదివసేషు ।
నిఖిలేష్వపివారేష్వపిత్రిపుష్కరే భూషణంకార్యం ॥

తా॥ శ్రవణ, ధనిష్ఠా, శతతారా, పునర్వసు, స్వాతి, పుష్యమి అశ్విని, హస్త, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ;— ఈనక్షత్రంబులలోను; చవితి, నవమి, ఏకాదశి, అమావాస్య, తప్పతక్కిన తిథులలోను; అన్నివారంబులలోను; త్రిపుష్కరయోగము కలనాడును; ఆభరణంబులను చేయింపవచ్చును. ఇది వసిష్ఠవచనము.

౬౯. రత్నాభరణంబులను చేయించుముహూర్తము.

శ్లో॥ స్థిరసాధారణచరభేషు మైత్రేష్వర్కకుజవారే ।
తేషామేవవిలగ్నే మాణిక్య మయంవిభూషణంకార్యం ॥

తా॥ మూల, జ్యేష్ఠ, ఆశ్లేషా, పుబ్బ, పూషా, పూభా, భరణి, మఖ;— ఇవితప్ప తక్కిన నక్షత్రంబులలోను; ఆదిత్యవారము, మంగళవా-

రము, వీట్లలోను; వారిలగ్నములనిన సింహ మేష వృశ్చిక లగ్నంబులలోను రత్నాభరణంబులను చేయించవలయును. అని వసిష్ఠోక్తిగలదు.

౬౬. ముక్తావజ్రాద్యాభరణంబులముహూర్తము.

శ్లో॥ తీక్ష్ణమృదుధ్రువచరభే శశిసితయోర్వాసరేషుతల్లగ్నే ।
ముక్తాఫలవజతమయం భూషణమఖిలంసవజ్రకంకార్యం ॥

తా॥ చర, ధ్రువ, మృదునక్షత్రంబులలోను; సోమశుక్రవారంబుల లోను; కర్కాటక వృష తులా లగ్నంబులతోను; పెండ్లి, ముత్తెములు, వజ్రములు, పుష్యరాగముల నగలను చేయవలయునని వసిష్ఠవాక్యము.

౬౭. పెండిబంగారు పాత్రలుచేయించుటకు.

శ్లో॥ లఘుమైత్రధ్రువమృదుభే సితేందుబుధజీవవారేషు ।
హేమరజతాది భోజన భాజన మారోగ్య మమృతయోగేషు ॥ ౧౭౭ ॥

తా॥ లఘుధ్రువ మృదునక్షత్రంబులలోను, సోమబుధగురువారంబుల లోను, అమృతయోగదినంబులలోను, పెండిబంగారు పాత్రలనుచేయించి వాట్లలో భుజించువారికి ఆరోగ్యముగల్గునని వసిష్ఠవచనము.

౬౮. ముద్రాపాతన ముహూర్తము.

శ్లో॥ మృదుధ్రువతీక్ష్ణచరేషుభేషు యోగేప్రశస్తే శనిచంద్ర వర్జ్యే । వారేతిథౌపూర్ణ జయాఖ్యయోశ్చముద్రాప్ర తిష్ఠాశుభదానరాణాం ॥ ౧౭౮ ॥

గుర్వస్తేవాసితాస్తేవాము ద్రాయాఘట్టనగక్వచిత్ ।
క్రూరగ్రహక్షాంశలగ్నేన కార్యంభూతిమిచ్ఛతా ॥

తా॥ సోమశనివారములుతప్ప తక్కిన వారంబులలోను; స్వా-త్రో ధని-శత-ఉత్తర-ఉపా-ఉభా-రో-మృగ-చిత్ర - రేవ-అనూ-అశ్వ-హ స్త-పుష్య-అభి-ఈ నక్షత్రంబులలోను; ద్వయాపూర్ణ తిథులలోను; నాణ్యములు వేయుటచే ప్రజలకు మేలు. క్రూరగ్రహలగ్నాంశలలోను గురుశుక్రాస్తకాల ములలోను ఐశ్వర్యమునందెడు రాజులు నాణ్యములను వేయరాదు. అని సారసముచ్చయ వచనంబులు.

౬౯. నూతన వస్త్రధౌతనకాలము.

శ్లో॥ (గణేశదైవజ్ఞ॥) పౌష్ణాదిత్యాదినం దాశ్వివసుషుచభవే
ద్వాససాంధౌతనాద్యం । హిత్వాష్టీంచపర్వాబ్జసుతశని
దినంశ్రాద్ధఘస్రంశుభంస్యాత్ ॥ ౧౭౯ ॥
(చండేశ్వరి) శనాభూమిసుతే శ్రాద్ధేషష్ఠ్యామావాస్య
యోస్తథా । వస్త్రధౌతనజోదోషోదహత్యాసప్తమం
కులం ॥ ౧౮౦ ॥
సంక్రాంత్యాంపంచదశ్యాంచ ద్వాదశ్యాంచరవేర్దినే ।
వస్త్రంనిష్పీడయేన్నైవ వస్త్రరేణాపినయోజయేత్ ॥

తా॥ క్రొత్తగుడ్డల నుతుకుటకుగాని ఉతికించుటకుగాని, ధని-అశ్వి-హ స్త-చిత్ర-స్వా-విశా-అనూ-పున్న-పుష్య- ఈనక్షత్రంబులు ప్రశస్తంబులు

షష్ఠి, ద్వాదశి, పున్నమ, అమావాస్య, శ్రాద్ధదినము, ఈతిథులు తగవు. సంక్రమణ దినము కూడదు. మంగళ-శని-సూర్య-వారములుకూడదు. అనుక్తకాలమందు నూతనవస్త్రము నుతికితే కులనాశము జేయును.

౭౦. ఖడ్గాదిధారణ ముహూర్తము.

శ్లో॥ పుష్యేచాదితిచిత్రపద్మ తనయేశక్రోత్తరారేవతీ ।
వాజీహస్తవిశాఖమిత్రసహితేభానాగురుభార్గవే ॥
కుంభేకీటగృహేమృగపతౌ చంద్రేశుభైర్వీక్షితే ।
సన్నాహశ్శరఖడ్గకుంత ఛురికాధార్యాన్నృపాణాంహితాఽ॥

తా॥ పుష్య-పున-చిత్ర-ఆనూ-జ్యే-ఉ-ఊషా-ఉభా .. రేవతీ-హస్త-విశాఖ-రో-అశ్విని-ఈనక్షత్రములలోను; భాను-గురు-శుక్ర-వారంబులలోను సింహ వృశ్చిక కుంభ లగ్నంబులలోను; చంద్రునికి శుభగ్రహవీక్షణ గల్గియుండగా నృపులకు క్రొత్తగా ఖడ్గాద్యాయుధ ధారణంబునకు హితకరం బని వ్యవహారోచ్చయ గ్రంథస్థవచనము.

౭౧. శయ్యాస్యప్రభో గ్రహణముహూర్తము.

శ్లో॥ మైత్రేందుపుష్యయ మభాదితివాజిచిత్రా ।
హస్తోత్తరాత్రయ హరీజ్యవిధాతృభాని ।
ఏతేష్వతీవశయనాసన పాదుకానాం ।
సంభోగకార్యము దితంమునిభిశ్శుభాహే ॥ ౧౮3 ॥

తా॥ అనూ-మృగ. పుష్య-భరణి-పున్న-అశ్వి-చిత్ర- హస్త-ఉ-ఉషా-ఉభా-శ్రవ-రో-పుష్య- ఈనక్షత్రంబులు గల్గిన శుభవారంబులనిన సోమ బుధ గురు శుక్రవారంబులలో, పరుపు, పీఠములు, మెత్తలు, దిండ్లు, పాదుకలు, మొదలగు దేహోపభోగవస్తువులను క్రొత్తగా నుపయోగించుకొనదగునని దీపికావచనంబు.

22. అంధకాది నక్షత్రంబులు.

శ్లో॥ అంధకమధమందాక్షం మధ్యమసంజ్ఞంసులోచనంపశ్చాత్ । పర్యాయేణచగణయేచ్చతుర్విధం బ్రహ్మధిష్ణ్యాతఠి॥

తా॥ రోహిణి మొదలుకొని వరుసగా అంధకము, మందాక్షము, మధ్యమము, సులోచనము, అని సంజ్ఞనంది నక్షత్రములు గణ్యమని వసిష్ఠ వచనము. అనగా;—

అంధములు;—రో-పుష్య-ఉత్తర-విశా-పూషా-ధని-రేవతి. ౭.

మందాక్షములు;—మృ-ఆశ్లే-హస్త-అనూ-ఉషా-శత-అశ్వి. ౭.

మధ్యమములు;—ఆర్ద్ర-మఘా-చిత్ర-జ్యే-అభి-పూభా-భర. ౭.

సులోచనంబులు;—పున-పూష-స్వాతి-మూ-శ్ర-ఉభా-కృత్తి. ౭.

23. అంధాదినక్షత్రఫలంబు.

శ్లో॥ లాభోంధకేనికట ఏవహృతస్యచౌరై ।
ద్రవ్యస్యలబ్ధిరహకేకర భేప్రయత్నాత్ ।
దూరశ్రుతిశ్చిపిట భేషుకథంచిదేవ ।
నప్రాప్తిస్తమవిలోచన భేకదాచిత్ ॥ ౧౪॥

తా॥ చొంగతనము పోయినప్పుడు అంధక నక్షత్రంబులలో నవి మరల లభించుచున్నవి. మందాక్షనక్షత్రంబులలో కొంచము ప్రయత్నము చేసిన పిసప లభించును. మధ్యమ నక్షత్రంబులో నెట్లో దూరవార్తమికిఁ-లి ప్రయాసము. సులోచన నక్షత్రంబులలో దొరుకుట యరుదని, రత్నమాలా వచనము.

౭౫. ధనప్రయోగని సిద్ధననక్షత్రాసులు.

శ్లో॥ ధ్రువోగ్రసాధారణ దారుణక్షేత్ ।
నిక్షిప్తమధ్వం త్వథవాప్రనష్టం ।
చౌర్యైర్హృతందత్త ముపస్థవేవా ।
విష్టయ్యంచపాతేన చలభ్యతేతత్ ॥౧౮౬॥

తా॥ ధ్రువ, ఉగ్ర, క్రూర, సాధారణ నక్షత్రంబులలో; భద్రాకరణమున, మహాపాతనమయమునను, భూస్థాపనచేసిన ద్రవ్యంబును, నష్టద్రవ్యంబును, దొంగిలింపఁబడినదియును, గ్రహణసమయమున నిచ్చిన ద్రవ్యంబును, మరల లభించదు.

౭౬. జలాశయారంభ ముహూర్తము.

శ్లో॥ శశాంకతో యాంశకరార్యమిత్ర ।
ధ్రువాంబుపిత్ర్యే వసురేవతీషు ।
ఉద్యానవాప్యాది తటాకకూప ।
కార్యాణిసిద్ధ్యంతి జలంధ్రువంస్యాత్ ॥ ౧౮౭॥

సంపత్ కుమార్ మేడవరపు

తా॥ మృగ-పూషా-హస్త-పుష్య-అనూరాధ మఖ-ధనిష్ఠ-రేవతి-ఉత్తర-ఉపా-ఉభా,—ఈనక్షత్రంబులలో తోటలు, బావులు, చెరువులు, మొదలగు కార్యంబులు సిద్ధించుచున్నవి. వీట్లలో చేసిన వాటిలో ధ్రువజలముగల్గునని వసిష్ఠవచనము జీర్ణోద్ధార విషయంబుగా నెఱుంగునది. వీటి యారంభమునకైనను?

శ్లో॥ గురౌ జ్ఞేవాలగ్నగతే శుక్రేకర్మగతేపీధా।
ఆప్యభేజలకార్యాణా మారంభస్సిద్ధిదస్స్మృతిరి ॥౧౮౯॥

తా॥ లగ్నమున బుధుండుగాని గురుండుగాని; ౧౦లో శుక్రుండుగాని చంద్రుడుగాని; యుండి, వైజలకార్య నక్షత్రంబులలో నారంభించి చేసిన జలకార్యబులు సిద్ధించుచున్నవని కశ్యపవచనము.

౩౬. సంగీతనృత్తాదులకు ముహూర్తము.

శ్లో॥ త్రిస్రోత్తరామిత్రగురుశ్రవిష్ఠా హస్తేంద్రవారేశ్వరపౌష్ణభేషు। సంగీతనృత్యాదిసమస్తకర్మ కార్యంవిభోమార్గజవాసరేషు ॥ ౧౮౯॥

తా॥ ఉత్తర-ఉపా-ఉభా-అనూ-పుష్య-హస్త-జ్యేష్ఠ శతభిష-ఆర్ద్రా-రేవతి-ధనిష్ఠ;—ఈనక్షత్రంబులలోను; ఆదిత్యకుంగళవారములు తప్పతక్కిన వారంబులలోను; సంగీతము నృత్తము మొదలగు కార్యంబులకు మంచిదని వసిష్ఠవచనము.

శ్లో॥ లగ్నసంస్థేబుధేచంద్రే బుధరాశౌతువీక్షితే।
శుభగ్రహైశ్చతుర్థస్థైర్నాట్యారంభం ప్రశస్యతే ॥౧౯౦॥

తా॥ నాట్యాద్యారంభంబునకు లగ్నమునందు చంద్రుడును బుధుడు లేకబుధక్షేత్రములైన మిథునకన్యలు లగ్నముగానుండగా, లగ్నమును బుధుడు చూచియుండగానైనను, రలో శుభగ్రహములుండగా ప్రశస్తంబని కశ్యపసచనము.

22. సేవకాదాన ముహూర్తము.

శ్లో॥ దశమైకాదశేసూర్యేకుజే వాశుభలగ్నగే।
విద్యాయుధాభ్యాసయుక్త సేవకర్మాపిసిద్ధ్యతి ॥ ౧౯౧॥

తా॥ ౧౦-౧౧లో రవికుజులును, శుభలగ్నంబును గల్గియుండగా విద్యాభ్యాసమూ ఆయుధాభ్యాసమూ ప్రతిఫలముగా నెంచి సేవకునిగా నొకనినియమించుటకు ప్రశస్తము అనికశ్యపవచనము. ఇకవేతనమనగా నెలజీతమునకు బంధ్రీతునుంచుటకైన :—

శ్లో॥ త్రీప్రేమైత్రే మృగేపూష్ణే కర్మాయస్థేరవౌకుజే।
శుభలగ్నే సేవకస్యగ్రహణం శుభదంభవేత్ ॥ ౧౯౨॥

తా॥ పైనచెప్పిన లగ్నశుద్ధిగాక, ఆశ్వి-పుష్య-హస్త-చిత్ర-అనూరాధ, మృగ-రేవతీనక్షత్రంబులు జీతమునకు బంధ్రీతునుంచుటకు తగునని జ్యోతిఃప్రకాశవచనము. వై రంన్యనారోన్యపభృత్యయోశ్చ' అనువసిష్ఠవచనసూచన ననుసరించి భృత్యగ్రహణంబున యజమానుడు యోనిషాం తనమునుగూడ చూచికొనవలయునని తెలియవచ్చుచున్నది,

౭౮. ఋణప్రదానాదాన ముహూర్తము.

శ్లో॥ మృదుపుష్యాశ్వినీచైవ విశాఖాశ్రవణత్రయం ।
పునర్వసూచశంసంతి ధనాదినిధివర్తనం ॥ ౧౯౩ ॥

తా॥ స్వా, పున, చిత్ర, అనూ, మృగ, రేవ, విశా, పుష్య, శ్రవ, ధని, శతతార :—ఈ౧౧నక్షత్రంబులలో అప్పిచ్చుటకు ప్రశస్తముగానుండునని భీమపరాక్రమవచనము.

శ్లో॥ శుద్ధేషుధర్మాత్మ జనైధనేషు
చరేవిలగ్నేద్రవిణ ప్రయోగరి ॥ ౧౯౪ ॥

తా॥ లగ్నమున, ౫లో, ౯లో నేగ్రహముండరాదు; లగ్నము మేష; కర్కాటక తులా, మకరంబులలో నొకటిగానుండవలె; అప్పుడు అప్పుని చ్చుటకు తగునని రత్నమాలావచనము.

శ్లో॥ ఋణంభౌమేనగృహ్ణీయాన్న దేయంబుధవాసరే ।
ఋణచ్ఛేదంకుజేకుర్యాత్ సంచయంసోమనందనే॥ ౧౯౫॥

తా॥ మంగళవారమునాడు అప్పుతీయరాదు ; అప్పుతీర్చవలయును బుధవారమున నప్పివ్వరాదు; డబ్బుచేర్చి పెట్టవలయును. అనిజ్యోతిప్రకాశవచనము. మతియును :

శ్లో॥ హస్తేర్క-వారేసంక్రాంతౌ యఋణంస్యాత్కలేషుతత్ ।
వృద్ధియోగేతథాజ్ఞే యమృణచ్ఛేదంతుకారయేత్ ॥

తా॥ హస్తనక్షత్రమున, ఆదిత్యవారమున, సంక్రమణదినమున, వృద్ధియోగమున. అప్పును తీర్చవలయును. ఇట్లు తీర్చెడువానికి కులమునకు ఋణబాధగలుగ నేరదనిభావము.

౭౯. దున్నుటకు ముహూర్తము.

శ్లో॥ మృదుధ్రువక్షిప్రచర విశాఖాపితృభేషుచ !
హలప్రవాహంప్రథమం విదధ్యాన్మూలభేనృపైరి ॥౧౯౭

తా॥ మృ, అను, చి, రే. ఆశ్వి, పుష్య, హస్త, అభిజిత్తు, పున, స్వాతి, శ్ర, ధని, శత, రోహి, ఉ, ఉపా, ఉభా, మూల, విశాఖా, మఖ, ___ ఈనక్షత్రములు మొదట మడకపట్టుటకు మంచివి. అనినారదవచనము.

శ్లో॥ గురౌలగ్నగతేశుక్రే బలిన్యాభోడయేవిధౌ।
శస్తాకృషిక్రియాతత్ర దుర్బలైక్రూరఖేచరైరి ।౧౯౮॥

తా॥ లగ్నమునగురుండు. శుక్రుడు బలవంతుడు, చంద్రుడుజన్మరాశిలో; క్రూరగ్రహములు దుర్బలులునైయుండగా కృషికర్మారంభములకుతగునని కశ్యపవచనము.

శ్లో॥ మేషలగ్నేపశూన్హంతికర్కేజలజంభయం ।
సింహేనస్యభయంజ్ఞేయం తులాయాంహాయసంభయమి
మకరేసస్యనాశస్స్యాత్కుంభేచోరభయంతథా ।
హంత్యష్టమోబలీవర్దాన్న వమోనస్యఘాతినీ ॥ ॥౧౯౯॥

షష్ఠీచకీటజననీపశూనాం హంతిచతుర్దశీ ।
చతుర్థీచతథైవస్యాత్ హలకర్మణి వర్జయేత్ ॥ ౨౦౦ ॥

తా॥ కృషికర్మయందు, మేషమునపశుహాని, కర్కటమున నీటిభయము, సింహమున సస్యభయము, తులలో గుఱ్ఱములకుహాని, సస్యహాని, కుంభమున దొంగలభయము, అష్టమిలో నెద్దులుపోవుట, నవమినాడు సస్యహాని, షష్ఠిలోపులుగులబాధ, చతుర్దశినాడు పశునాశము, అట్లేచవతినాడును, కావునవీటిని పరిత్యజించి, శుభముహూర్తమున నారంభించవలయునని జ్యోతిస్సార సాగరవచనము.

౮౦. బీజావాపముహూర్తము.

శ్లో॥ వసువాయుజనై ర్ఋత్య తీవ్రధువమృదూడుషు ।
సీతాంస్మృత్వాథబీజో ప్తె రత్యుత్కృష్టఫలప్రదా ౨౦౧

తా॥ ధనిష్ఠ, మూ, స్వా, రోహి, ఉత్తర, ఉపా, ఉభా, అశ్వి, పుష్యమి, హస్త, చిత్త, అనూ, రేవ, మృగ, అభిజిత్తు;—ఈ౧౪ నక్షత్రంబులలోశ్రీసీతాదేవిని స్మరించిచేయు బీజావాపము మిక్కిలిఫలదాయకంబని కశ్యపవచనము.

౮౧. బీజావాప ఫణిచక్రము.

శ్లో॥ భవేత్ భత్రితయంమూర్ధ్నిధాన్యనాశాయరాహుభాత్
గళేత్రయంకజ్జలాయనృద్ధిదాద్వాదశచోదరే ॥ ౨౦౨ ॥
నిస్తండులత్వంలాంగూలేభచతుష్టయమీరితం ।

నాళోబహింపంచకేస్యాత్ బీజోప్తావితిచింతయేత్ ౨౦౩॥

తా॥ సర్వాకారమునొకటిని వ్రాసిదానిలో — రాహువుండెడి నక్షత్రమునుండి 3 నక్షత్రంబులను పడిగెలో వ్రాయునది. అవిధాన్యనాశకంబులు గొంతులో 3, పంటనలు పెక్కును, కడుపున ౧౩ వ్రాయునది, అవిధాన్య వృద్ధినిచ్చును. తోకలో ౪ నక్షత్రంబులు నిష్ఫలదంబు. అనిఫలమునైతింగి కడుపుననుండు ౧౩ నక్షత్రంబులలో బీజావాపము ప్రశస్తంబని నారదవచనములు గలవు.

౮౨. బీజావాపమునకు లగ్నశుద్ధి.

శ్లో॥ భవరిపునహుజేపాపై స్త్రిస్త్రికోణకేంద్ర స్థితైశ్చశుభైః ।
కథితేషుచధిష్ణ్యేష్వపి । శుభలగ్నే బీజవాపనం కార్యం ॥

తా॥ లగ్నమునకు 3-౬-౧౧లో పాపగ్రహంబులును ౧-౫-౪-౭-౯-౧౦-లో శుభగ్రహంబులునుండగా నైనచెప్పిన నక్షత్రంబులలో బీజావాపమును చేయవలయునని పరిషోక్తిగలదు.

౮౩. హలప్రవహణమునకు హలచక్రము.

శ్లో॥ హలాదౌవృషనాశాయభత్రయం సూర్యభుక్తభాత్ ।
అగ్రేఋక్షత్రయంలక్ష్మ్యైసౌఖ్యం పార్శ్వస్థపంచకే ।
శూలత్రయేపినవకం మరణాయాన్యపంచకం ।
శ్రియైపుచ్ఛత్రయం శ్రేష్ఠం స్యాచ్చక్రేలాంగలేశుభే

తా॥ నాగేటివలె నాకచక్రమునఁబ్రవాసి అందు సూర్యుఁడుండెడు నక్షత్రమునుండి చెప్పునట్లు లెక్కగా నక్షత్రములను బ్రవాసికొనునది. ఎట్లనిన ;- సూర్యనక్షత్రమునుండి మొదటి మూడునక్షత్రములలో మడకకట్టిదున్నితే యెద్దులు నాశమగును, దానివెనుకటి 3 నక్షత్రంబులు సంపదనిచ్చును. ఆ వెనుకటిపార్శ్వమునందలి ౩ నక్షత్రంబులు సౌఖ్యకరంబులు. అటుపైత్రిశూలంబుననుండెడు ౯ నక్షత్రంబులు మరణప్రదము. అటుపైమతియొక పార్శ్వమునందలి ౩ నక్షత్రంబులు సంపదనిచ్చునవి. దానిముందరి పుచ్ఛగత నక్షత్రంబులు మూడు సరోష్ణమంబు. అనినారదవచనంబులు. ఇచ్చట మొదటచెప్పిన ఊర్ధ్వనక్షత్రంబులుగాను ఈఫణిచక్రములలోహల చక్రములలో శుభదంబులుగానుండెడు తారలు గ్రాహ్యంబులని యెఱుంగనగు.

౨౪. వస్తివిరేచనాదులకు ముహూర్తము.

శ్లో॥ చిత్రాయుగేవిధియుగే ।
మిత్రయుగే లఘుషు వారుణే విష్ణౌ ।
వస్తివిరేచనవేధా ।
శ్శుభదినతిథిచంద్రలగ్నేషు ॥ ౨౦౭ ॥

తా॥ చిత్ర, స్వాతి, రోహిణి, మృగ, ఆర్ద్రా, జ్యే, శ్ర, శతతారగ, ఆశ్వి, పుష్య, హస్తఁ;—ఈ నక్షత్రంబులలో శుభవార శుభతిథి శుభలగ్న శుభచంద్ర సమయంబులలో; వస్తియనుదేహశోధనకృత్యము, శిరామోక్షమను రక్తము తీసివేయు చికిత్స, విరేచనంబు, వమనమునకు తీసికొనుట మొదలగుకార్యంబులకు తగియుండునని జ్యోతిస్సార సాగరవచనము.

౮౫. శాంతికపౌష్టిక కర్మలకుకాలము.

శ్లో॥ శుభగ్రహోర్క్ష వారేషు మృదుతీక్ష్ణేధ్రువోడుషు ।
శుభరాశివిలగ్నేషు శుభంశాంతికపౌష్టికం ॥ ౨౦౯ ॥

తా॥ ఆదిత్య సోమ బుధ గురు శుక్రవారంబులలోను; అశ్విని, పుష్యమి, హస్త, రోహిణి, ఉత్తర, ఉత్తరా షాఢ, ఉభా, మృగ, చిత్ర, అనూ, రేవతి, ఈనక్షత్రంబులలోను; శుభగ్రహాధిపత్యముగల శుభలగ్నములలోను; ధర్మక్రియా కోటిహోమ రుద్రానుష్ఠానాది పౌష్టిక శుభకర్మల నాచరించ వచ్చునని దీపికావచనము.

౮౬. ధాన్యచ్ఛేద ముహూర్తము.

శ్లో॥ రౌద్రేపిత్ర్యేతథాసార్పేహస్తేపుష్యేనిలేతథా ।
సస్యచ్ఛేదంప్రశంసంతి మూలశ్రవణవాసవే ॥ ౨౧౦ ॥

తా॥ ఆర్ద్ర, మఖ, మృగ, హస్త, పుష్య, కృత్తిక, మూల, శ్రవ, ధనిష్ఠ;—ఈ నక్షత్రంబులలో ధాన్యముల కోతకు బాగుగానుండునని రాజమార్తాండవచనము.

౮౭. ధాన్యమర్దనమునకు నక్షత్రంబులు.

శ్లో॥ ఘాల్లునాన్యశ్రవణశ్చైవమఖామూలంతథామతా ।
అనూరాధాతథాజ్యేష్ఠా రేవతీధాన్యమర్దనే ॥ ౨౧౧ ॥
కెవలేసింహలగ్నే వాగురు శుక్రోదయేథవా ॥

తా॥ పుబ్బ, శ్రవణము, భరణి, మూల, ఆరూ, జ్యేష్ఠ, రేవతి—ఈ నక్షత్రంబులు ధాన్యమున్నుండంపుటకు ప్రశస్తంబులు. మతియు సింహలగ్నము మంచిది. గురూదయ శుక్రోదయసమయంబులు మేలు. అని వ్యవహారోక్తి యవచనము.

౨౨. సస్యరోహణ ముహూర్తము.

శ్లో॥ పూర్వాభాద్రపదామూల రోహిణ్యుత్తరఫల్గునీ ।
విశాఖావారుణం సస్యధాన్యానాంరోపణేవరాః ॥ ౨౧ ॥

తా॥ పూభా, మూల, రోహిణి, ఉత్తర, విశాఖ శతతార ఈ ౬ నక్షత్రంబులలో ధాన్యములను పెట్టినచాపునుండి మరియొక్కచోటుకు మార్చుటకును, నాటిన నాటుపెరికియొకచోట నాటుటకును తగియుండునని రాజమార్తాండవచనము.

౨౩. ధాన్యస్థాపన ముహూర్తము

శ్లో॥ యామ్యాగ్నిరుద్రాహివిశాఖపూర్వ మహేంద్రపిత్ర్యే
తరభైశుభాహే । ధాన్యాదిసంస్థాపనమే షుశస్తంమ్య
గస్థిరద్వ్యంగ గృహోదయేషు ॥ ౨౨ ॥

తా॥ భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లేష, విశాఖ, పూష, పూష, పూభా మఖ, జ్యేష్ఠ;—ఈ నక్షత్రములు తప్పతక్కి నానక్షత్రంబులలోను, శుభదినంబున, తులాకర్కాటక మేషములు తప్పతక్కిన లగ్నములలోను ధాన్యస్థాపనంబునకు బాగుగినుండునని దీపికావచనము.

౯౦. ధాన్యవృద్ధి ముహూర్తము.

శ్లో॥ శ్రవణత్రయంవిశాఖాధ్రువపుష్యపునర్వసూనివాయుశ్చ।
అశ్విన్యశ్చజ్యేష్ఠాధన ధాన్యవివర్ధనేశస్తాని ॥ ౨౧౩ ॥

తా॥ అశ్వి జ్యేష్ఠ, శ్రవణధనిష్ఠాశతభిషలు, విశాఖా, పునర్వసు, పుష్యమి, స్వాతి, ఉత్తర, ఊషా, ఊభా, రోహిణి;— ఈ నక్షత్రంబులు ధన, ధాన్యవృద్ధికి మంచివని దీపికావచనము. ధాన్యవృద్ధియనిన నిల్వపడు మూములు, ధాన్యమిచ్చిన ౧-౧౫ నెలకు 3 తూములుగా నీవలెనను ఒప్పందము తోచేయు ధాన్య వ్యాపారంబనంబడును.

౯౧. శాంతికపౌష్టికాదిక ముహూర్తము.

శ్లో॥ మిత్రాదిత్యమఖోత్తరాశతభిషక్స్వాతీ విరంచ్యాచ్యుత।
స్వర్గాధీశ్వరపూజ్యపౌష్ణరవిషుస్ఫీతేతుపారత్విషి ॥ క్తాం
పర్వవిహాయ సౌమ్యదివసేశస్తే నృణాంభూతయే।సరై్వ
శ్శాంతికపౌష్టికంని గదితంగర్గాది ఛిర్నిశ్చయాత్ ॥౨౧౪॥

తా॥ అశ్విని, హస్త, పుష్యమి, ఉత్తర, ఊషా, ఊభా, రోహిణి, స్వాతి, శ్రవణ, ధనిష్ఠ, పునర్వసు, రేవతి, అనూరాధ, మఖా, శతతార, నక్షత్రంబులలో; చంద్రుడు వృద్ధినొంది ప్రకాశించుచుండగా, శుభవారంబునందు చవతి నవమి చతుర్దశి పున్నమలను వదలి తక్కిన తిథులలో, పుష్టికామకంబులగు మంగళ కృత్యంబులను వినాయశాంత్యాదులు అరిష్టపరిహా

రకంబులైన శూలనక్షత్రాద్యుత్పన్నశాంతులును చేయుటకు ప్రశస్తంబని దీపికావచనము. ''పూర్ణేచంద్రే వేశ్మగేర్క్షాంబరస్థే లగ్నేజీవే వాక్పతేర్వాఽనరేచ'' = పూర్ణచంద్రుడు ర లో, రవి ౧౦ లో, లగ్నమునగురుడును, ఉండగా గురువారము ప్రశస్తంబని లగ్నశుద్ధి రత్నమాలయందు చెప్పంబడినది. ఈశాంతికర్మలకు ''శాంతికర్మాణి కుర్వీత రోగేవైమిత్రికేతథా। గురుభార్గవమాఢ్యేపి దోషస్తత్రనవిద్యతే'' అని దీపికావచనము గురుశుక్రాస్తదోషము లేదనియును చెప్పచున్నది.

౯౬. హోమాహుతిశుద్ధి ముహూర్తము.

శ్లో॥ నక్షత్రత్రేయత్రభానుస్యాత్తదాద్యం భత్రికంత్రికం।
సూర్యర్క్షశక్రసౌరీణాందు భౌమబ్రహ్మస్తథోరి॥౬౫॥
రాహూశకేతోశ్చనిర్దిష్టం వదనాదాశుభాశుభం।
సాఖ్యార్ధనాశస్సూర్యేస్యాదిందాజలమయీకృషి॥౬౬॥
భూమేగ్నిదాహోరాష్ట్రస్యబుధేబుద్ధి వివర్ధనం।
గురౌలబ్ధిరభీష్టస్యరాజ్యం సౌభాగ్యనందితం॥౬౭॥
భార్గవేకార్యసంపత్తిరై హికాముష్మికీభవేత్॥
శనెర్ముఖాహుతౌజ్ఞేయోరాజ్యభంగోధనక్షయ॥౬౮
కాహోర్ముఖాహుతౌహానిస్సర్వస్యహరికీర్తితా।
కేతోర్ముఖాహుతౌజ్ఞేయంమృత్యుం దేశప్లవం॥౬౯

మరణంప్రాణినాంచైవ రాజ్యభంగంతథైవచ।
తస్మాత్సర్వప్రయత్నేనగ్రహ నక్షత్రసంగమే ॥ ౨౨౦॥
దుష్టేనకుర్యాద్ధవనమిత్యాహుభార్గవాదయః ॥
ఇతి కశ్యపవచనాని ॥ ౨౨౧।

తా॥ సూర్యుడు వినక్షత్రమునసుండునో ఆనక్షత్రమునుండి మూడేసినక్షత్రములు త్రికసంజ్ఞగలది. అట్టిత్రికములు ౨౭ నక్షత్రంబులకు ౯ అగును. పంచాంగచారమున నిత్యచంద్రనక్షత్రము ఎన్నియవ త్రికములో చేరియున్నదో తెలిసికొనునది. మొదటి త్రికము సూర్యుడు; ౨ బుధుడు; ౩ శుక్రుడు; ౪ శని; ౫ చంద్రుడు; ౬ కుజుడు; ౭ గురుడు; ౮ రాహు; ౯ కేతు:—సూర్యత్రికమున చంద్రుడుండగా హోమముచేసిన ధన సుఖమోని. ౨ వ బుధ త్రికమున చంద్రుడుండగా హోమముచేసిన బుద్ధివర్ధనంబు. ౩ వ శుక్ర త్రికమున ఇహపర సుఖసంపదకల్గును. ౪ వ శనిత్రికమున రాజ్యభంగము ధననాశముకూడకల్గును. ౫ వ చంద్రత్రికమున కృషియంతయు జలమయంబగును. ౬ వ కుజత్రికంబులో రాష్ట్రమున కగ్నిదాహమగును. ౭ వ గురుత్రికమునందు అభీష్టలాభంబగును. ౮ వ రాహుత్రికమున సర్వవినాశము. ౯ వ కేతు త్రికమున దుర్భిక్షము దేశక్షోభము ప్రాణులకు మరణంబును గల్గును. కావున శుభత్రికమున హోమకర్మచేయ నగునని భావము.

౯౩: తన్మహూర్త దోషశాంతి.

శ్లో॥ క్రూరగ్రహాముఖేచైవ సంజాతేమావనేశుభే।
శాంతింవిధాయగాందద్యా ద్బ్రాహ్మణాయకుటుం బినే॥
ఆయసీంప్రతిమాంకృత్వానిఖిపేత్తా మధోముఖం ।
గోమూత్రమధుగంధాద్యైరర్చితాంప్రతిమాంతతః ॥
కుండెనిధాయసంపూజ్యతత్ర హోమోవిధీయతే ।
వృషాకపీసమారాధ్యో సర్వశాంతిర్భవిష్యతి ॥౨౨౪ ॥

తా॥ దైవికముగా మైత్రికంబులలో క్రూరగ్రహాతికము హోమాది శాంతికర్మకు సంభవించినప్పుడు కుటుంబియగు సాధుబ్రాహ్మణునికి గోదానము చేయవలయును. ఇనుముతో ప్రతిమజేయించి దానిని తలక్రిందుగ హోమకుండంబునందెట్టి, గోమూత్రము తేనె గంధము-వీటిచే పూజించి పిదప హోమము నాచరించవలయును. హరిహరుల నారాధించినచో సమస్త దోషంబులు నశించును. అని విష్ణు ధర్మోత్తర వచనంబులు.

౯౪. హోమకాల విశేషవిషయము.

శ్లో॥ తిథివారయుతిస్సైకావేద భక్తావశేషకాత్ ॥
నివాసోగ్నేర్వ్యాప్తిహూవే విత్తప్రాణవినాశకరం౨౨౫
పాతాళేద్విశేషేణ ధనసంచయనాశకరం ।
గుణవేదావశేషేణభూమావిపుల సౌఖ్యదం ॥ ౨౨౬ ॥

సంస్కారేషువిచాగోస్యనకార్యోనాపివైష్ణవే ।
నిత్యేనైమిత్తికేకార్యేనచాబ్దేమునిభిఃస్మృతిః ॥ ౩౨॥

తా॥ హోమముచేయునాటికి, శుక్లపక్షాదినుండి తిథిసంఖ్యను నా టివారసంఖ్యను కలిపి ౪ టి చే భాగించినచో నిలిచిన శేషము ౧ అయిన నగ్ని గగనమున నున్నట్లు భావింపఁబడును, అపుడు చేసిన హోమము ధన ప్రాణహాని నిచ్చును. ౨ మిగిలిన నగ్ని పాతాళమున నున్నట్లు, చేర్చినధన ము నాశమగును. 3-౪ శేషముగా నిలిచినపుడు అగ్నిభూగతుడు మిక్కిలి సౌఖ్యము కల్గును. కావున విశేష హోమసంస్కారసమయమున దీని నె ఱింగి, అగ్ని భూవాస సమయములో హోమాదులంజేయనగును. మఱియు నీవిషయము జాతకర్మాది సంస్కారంబులలోను విష్ణుప్రీణన సత్కర్మయం దును నిత్యనైమిత్తికకర్మలలోను ముఖ్యముకాదు. కామ్యపుష్టికాది కా ర్యంబులంబట్టి చేయు హోమసమయంబున నీవిషయము ముఖ్యమని భావము.

౯౫. వాష్టికనవాన్నభక్షణ ముహూర్తము.

శ్లో॥ నవాన్నభోజనంన్యాణాం మృగపుష్యక్రచైశ్శుభం ।
శుభేష్టితయుతేలగ్నే విషనాడీంవివర్జయేత్ ॥ ౩౩॥

తా॥ అశ్విని, హస్త, పుష్యమి, స్వాతి, శ్రవణ, ధనిష్ఠ, పునర్వసు మృగ, చిత్ర, ఆనూ, రేవతి;— ఈ నక్షత్రంబులును. శుభగ్రహంబులచే

చూడబడు చేరియుండు లగ్నంబును, త్యాజ్యములేకయుండెడు సమయంబును ; ప్రతివత్సరంబుసను క్రొత్తగాపండివచ్చిన ధాన్యమును భుజించుటకు సుముహూర్తంబని భుజబలివచనంబు.

౯౬. నౌకాఘటన ముహూర్తము.

శ్లో॥ జ్ఞృభహరిఘటలగ్నే శక్రపిత్రద్వితీయే।త్రి నయనవిధియామద్వంద్వసార్ధాంత్యభేన్యే । సుకరణతిథియోగే శుక్ర జీవార్క-వారే।తరణిఘటనమిష్టంచంద్రతారావిశుద్ధా ॥

తా॥ మిథున, కన్యా, సింహ, లగ్నంబులును; జ్యేష్ఠా, మఖా, విశాఖార్ద్రా)రోహిణీ భరణీకృత్తికా శ్లేషా రేవతీనక్షత్రంబులు తప్పతక్కిన నక్షత్రంబులు గాయును; శుభతిథిబును; శుభకరణంబులును; భానుసుతు శుక్రవారంబులను; చంద్రతారాబలంబును; నౌకానిర్మాణమునకు ప్రశస్తంబని దీపికావచనంబు.

౯౭. నౌకాచలన ముహూర్తము.

శ్లో॥ శుభాహేవిష్ణుయుగ్మేందు భగమైత్రాశ్విపాణిషు ।
చాలనంఘట్టనస్థానాన్నావశ్శుభతిథీందుషు ॥

తా॥ శుభదినంబున, శ్రవణ ధనిష్ఠామృగశిర పూర్వభద్రున్యనూరాధాశ్వినీహస్త నక్షత్రంబులలో, శుభతిథియందునౌకను నిర్మాణస్థానమునుండి చలింపచేయుటకు శుభముగానుండును, అనిదీపికావచనంబు.

౯౮. నౌకాయాత్ర ముహూర్తము.

శ్లో॥ అశ్వినీ కరేజ్యసుధానిధి పూర్వా। మిత్రధనాచ్యుతభే శుభ
లగ్నే ॥ తారకయోగతిథీందు విశుద్ధా। నౌగమనంశుభ
దం శుభవారే ॥ ౨౩౧ ॥

తా॥ అశ్విని, హస్త, పుష్యమి, మృగశిర, పూష, పూషా,పూభా, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణము, ఈనక్షత్రంబులలోను; శుభలగ్నంబునను; నక్షత్రతిథియోగము మంచిదిగానుండునపుడును; చంద్రుడుశుద్ధుడుగానుండునపుడును; శుభవారంబునను; ఓడమీఁద్రయాణము మంచిదని దీపికావచనంబు.

౯౯. అభిచారిక ముహూర్తము.

శ్లో॥ శశినైర్ఋతియమపిత్ర్యభే వ్యష్టమశుద్ధాభృగుచరతారాభే॥
ఘటలగ్నగతే శశిజేనిక్షా వేతాలసిద్ధిస్సాన్యత్ ॥ ౨౩౨ ॥

తా॥ మృగశిర, మూల, భరణి, మఖ, ఈనక్షత్రంబులలో; లగ్నము నకు తన ఇల్లు శుద్ధముగానుండగా; శుక్రుడు నాల్గిలోనుండగా; బుధుఁడు కుంభమునెక్కియుండగా; వేతాళంబనిన వీరసాధనంబు నాభిచారికక్రియకు మంచిదని వసిష్ఠవచనంబు.

౧౦౦. ఆరోగ్య స్నానముహూర్తము.

శ్లో॥ పిత్ర్యమారుతసర్వాంత్యస్థిరక్షేత్ర స్వాంబుశుక్రయోరి।
నకుర్యాద్వారయోరోగముక్తిస్నానంకదాచన ॥

తా॥ రోగబాధనుండిముక్తుడు ఆరోగ్యస్నానము చేయుటకు;— మళ, స్వాతి, ఆర్ద్రేష, రేవతి, ఉత్తర, ఉపా. ఉభా, రోహిణి, సోమవారము, శుక్రవారము, ఇవిపనికిరావనిన తక్కినవిశావచ్చు ననికశ్యపవచనము.

శ్లో॥ స్థిరేజ్యాదితిసర్పాంత్యపి తృవారుణభేషుచ ।
నకుర్యాద్రోగముక్తస్య స్నానంవారేజ్యశుక్రయోరి ॥

తా॥ పైవచనమునుసరించి, మతియు పుష్యమిశత తారానక్షత్రంబునుకూడ నారోగ్యస్నానమునకు తగదని నారదసంహితావచనము తెలుపుచున్నది.

శ్లో॥ లగ్నేచరేసూర్యకుజేజ్యవారే రిక్తేతిథౌచంద్రబలేచపిశా
నే । త్రికోణకేంద్రోపగతైశ్చపాపైఃస్నానంహితంరోగవిముక్తకానాం ॥ ౭౩౫ ॥

తా॥ ఆరోగ్యస్నానమునకు— మేషలగ్నము, కర్కాటకము, తుల, మకరము, రవికుజగురువారంబులు, చవితి నవమి చతుర్దశి ఈ తిథులు కృష్ణచంద్రుడు, పాపగ్రహంబులు ౧-౫-౯-౪ ౭-౧౦లోనుండుట, ఇదిప్రశస్తంబని లగ్నశుద్ధినిగూడ శ్రీపత్యాచార్యులవారునుడివిరి.

౧౦౧. శిల్పవిద్యా ముహూర్తము.

శ్లో॥ లగ్నకర్మగతేసౌమ్యే జీవేవామ్యతిథీక్షితౌ ।
తదోర్వ్యర్థస్థితేశిల్పి విద్యారంభఃప్రశస్యతే ॥ ౭౩౬ ॥

తా॥ లగ్నమున ౧౦లో బుధగురువులున్న వారివర్గలో చంద్రుండు నుండగా శిల్పవిద్యారంభము భాగ్యముగానుండునని రత్నమాలావచనము.

శ్లో॥ శశితనయేజ్యవేవాచంద్రే వాలగ్నబలినిధర్నేవా ।
తద్వర్గేలగ్నగతేశిల్పారంభరి ప్రశస్యతేసతతం॥ ౨౩౭ ॥

తా॥ బుధుడుకాని గురుడుగాని చంద్రుడుగాని, లగ్నముందో ౧౦లో నోబలిష్ఠుడునై యుండగా శిల్పారంభము చక్కగానుండునని వసిష్ఠులవారివచనము.

౧౦౨. సంధాన ముహూర్తము.

శ్లో॥ భాగ్యేపుష్యేసమైత్రేచలగ్నేశుక్రక్షితీయుతే ।
కరజ్యేత్రితులేష్టమ్యాం ద్వాదశ్యాంసంధిరిష్యతే ॥

తా॥ పూర్వఫల్గుని, పుష్యమి, అనూరాధ, ఈనక్షత్రంబులను; శుక్రుడున్నలగ్నము; శుక్రుడుచూచినలగ్నము; త్రితులకరణము, అష్టమి, ద్వాదశి, ఇవి సంధానమనినసంధి చేయుటకుమంచివని కశ్యపవచనము.

౧౦౩. పరీక్షాముహూర్తము.

శ్లో॥ నోశుక్రాస్తేష్టమార్కేగురు సహితరవౌజన్మమాసేష్టమేందౌ । విష్టోమాసేమలాఖ్యేశుజశనిదివసే జన్మతారాసుచాశు ॥ నాడీనక్షత్రహీనేసురగురు రజనీనాథతారావిశుద్ధా । ప్రాతశ్శిల్పార్యపరీక్షాద్వితనుచరగృహం శోధయేశస్తలగ్నే ॥ ౨౩౮ ॥

తా॥ పరీక్షయనగా సువర్ణస్తైయాది మహాపాతకంబులంజేసిన వారి యొక్క శుద్ధ్యశుద్ధి విచారాత్మకంబైన తత్తమాపాదిగూఢదివ్యంబులు. దీనిని చేయించుమన్యాయాధిపతి. శుక్రుడస్త. గతుడైయుండగాను, లగ్నంలో రవియుండగాను, రవిగురువులు ఒకరాశిలో నుండగాను, లగ్నంలో చంద్రుడుండగాను, భద్రకరణంబునను, ఆధికమాసములోను. మంగళశనివారంబులలోను, జన్మనక్షత్రంబునను; పరీక్షచేయరాదు, నాడీనక్షత్రంబులనిన జన్మనక్షత్రము నుండి ౧- ౧౦-౧౬-౧౪-౨౩-౨౫ వీట్లనువదలి, శుద్ధగురుండును శుద్ధి చంద్రుండును శుద్ధతారయనిన మూలపునర్వసూశ్రవణ జ్యేష్ఠాశ్వతితారలలోను, ప్రాతఃకాలంబున ప్రశస్తమైనచరద్విస్వభావరాసులలోనొకటి లగ్నము నైయుండగా పరీక్షచేయింపనగునని దీపికావచనంబు. ఇక్కాలంబున నట్టిదివ్యపరీక్షలు సులేవుగాని, శాస్త్రోక్తక్రమము చూపంబడినది.

౧౦౪. సామాన్యముగాలగ్నశుద్ధి.

శ్లో॥ ఉపచయభేలగ్నగతేవ్యయనైధన శుద్ధిసంయుతేలగ్నే ।
ఉపచయగేశీతకిరేవంగళ కర్మాణికార్యాణి॥ ౨౪౦ ॥

తా॥ సామాన్యముగా సర్వశుభకర్మలకును, తనజన్మలగ్నమునకు ౩-౬-౧౦-౧౧ వ లగ్నముగానుండగా, ౧౨-౮-వ ఇండ్లలో శుభగ్రహము గాని అశుభగ్రహముగాని లేకయుండగా, చంద్రుడు ౩-౬ వ స్థానములనె శ్కి యుండగా ప్రశస్తుబని విశిష్టవచనము. లగ్నమునకు శుభగ్రహయోగ ముగాని దృష్టిగానిగల్గుటమఱీయు మేలనియెఱుంగనగును.

౧౦౫. జ్వరోత్పత్తియైననక్షత్రమునకుఫలము. తచ్ఛాంతియును.

శ్లో॥ పూర్వాత్రయస్వాతిభుజంగ రౌద్రసురేశ్వరశ్లేషుచయ
స్యరోగకృత్ । స్యాద్రక్షితుం దేవచికిత్స కోబక్షితావశక్తిఖలురోగిణంచ ॥ ౨౮౧ ॥

కృచ్ఛ్రోత్ స్ఫుటంప్రాణితిమిత్రపౌష్ణ ధిష్ణ్యేచమూసాచ్ఛశివిశ్వదిజ్యైశ్య । రోగస్యకు క్తిపితృదేవధిష్ణ్యే వార్ధభవేద్వింశతిభిశ్చనూనం ॥ ౨౮౨ ॥

పక్షాబ్ధసుద్వీశకరేషుభేషుమూ లాశ్వినాగ్నిత్రితయేనవాహాత్ । తోయేశచిత్రాంతకవిష్ణుభేషు నైరుజ్యమేకాదశభిర్దినైశ్చ ॥ ౨౮౩ ॥

పుష్యేత్వహిబుధ్న్యపునర్వసూచబ్రహ్మర్యమశ్లేషుచసప్తరాత్రాత్ । ఋక్షేశరూపంకనకేనకృత్వా తల్లింగమంత్రైశ్చసుగంధిపుష్పైః ॥ ౨౮౪ ॥

వస్త్రైర్ఘటైర్ధేనుగుగ్గులుధూపదీప నైవేద్యతాంబూలఫలైశ్చసమ్యక్ । పూజాంచకృత్వాత్వమయనాశనాయ. ద్విజాయదద్యాదతులంశివాయ ॥ ౨౮౫ ॥

*

తా॥ పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, స్వాతి, ఆశ్లేష, ఆర్ద్ర, జ్యేష్ఠ;—వీట్లలోనాడుదిగా నిమగవాడుగానిరోగము వచ్చిపండుకొనిన దానికిచికిత్సచేయుటకు అశ్వినీదేవతలకు లేకధన్వంతరికిగూడ నలవిగాదనిన నారోగిబ్రతుకుట దుస్తరము. అనూరాధ, రేవతి; — ఈరెంటిలోపరుండినరోగి మిక్కిలికష్టముతో బ్రతుకును. మృగశిరోత్తరాషాఢలలో నెలరోజులకు రోగము నిమ్మళించును. మఖానక్షత్రమున ౨౦ రోజులకు నిమ్మళించును. హస్తవిశాఖాధనిష్ఠలలో ౧౫ రోజులకును; మూలకృత్తికాశ్వినీ నక్షత్రములలో ౯ రోజులకును; భరణీ చిత్రాశ్రవణ శతతారలలో ౧౧ రోజులకును; పుష్యమిపునర్వసూత్తరాభాద్రలలోను ఉత్తరషట్టునీ రోహిణీలలోను ౩ దినములకును; రోగవిముక్తియనియెఱుంగనగును. రోగమునివర్ణించి మంగళకరంబగుటకై ఆయానక్షత్రాదిదేవతల బింబమును యథాశక్తిసువర్ణముతోచేయించి తత్తన్మంత్రములతో గంధపుష్పతాంబూల ధూపదీపనైవేద్యకులచే నర్చించి బ్రాహ్మణునికి దానముచేయుట శ్రేయస్కరంబని వసిష్ఠవచనంబులు చెప్పుచున్నవి.

౧౦౬. శీఘ్రముగారోగికి మరణమగుయోగంబులు.

శ్లో॥ ఆశ్లేషార్ద్రాత్రిపూర్వాయ మవరుణమరుచ్చక్రతారాన
లాస్వ్యర్కద్వాదశ్యంస్కందరిక్తాతిథిషుచ రవిజారార్కవారేషు యేషాం । రోగస్సంజాయతేతేయమపురమచిరాత్ ప్రాప్నువంత్యేవ చంద్రేజన్మనవ్యష్టాఖ్యబంధువ్యయభవనగతేమృత్యులగ్నే చరాశౌ ॥ ౬౫ ॥

తా॥ ఆశ్లేష, ఆర్ద్ర, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, శతతార, స్వాతి, జ్యేష్ఠ, కృత్తికానక్షత్రంబులును; ద్వాదశి, షష్ఠి, చవతి చతుర్దశి, ఏకాదశి, ఈతిథులును; శనిభాను మంగళవారంబులును;—ఇట్లు తిథివారనక్షత్రంబులు చేరియుండగా రోగముసంభవించిన యెడల శీఘ్రముగా మరణముసంభవించునని యెఱుంగవలయును. మఱియు చంద్రుడు జన్మలోను ర-౧౭-౮-లోనుండినను మృత్యులగ్నమునందును తప్పక మరణసంభవమని వసిష్ఠవచనము.

౧౦౭. ప్రేతదాహముహూర్తము.

శ్లో॥ శ్రీప్రాహిమూలేంద్ర హరీశవాయుభే ।
ప్రేతక్రియాస్యాజ్జ్యేష్ఠకుంభగేవిధా ॥
ప్రేతస్యదాహం యమదిగ్గమంత్యజేత్ ।
శయ్యావితానం గృహగోపనాదిచ ॥ ౬౪౭ ॥

తా॥ అశ్విని, పుష్యమి, హస్త, ఆశ్లేష, జ్యేష్ఠ, మూల, శ్రవణ ఆర్ద్ర, స్వాతి,—ఈనక్షత్రములు తప్పతక్కిన ౧౮ నక్షత్రంబులలోను; చంద్రుడు కుంభమీనములలోనుండగాను; ప్రేతదాహము తగదు. చేసినచో స్వజనహాని. విధిలేక చేయునప్పుడు శాంతిపురస్సరముగా చేయనగును మఱియు నా ౧౮ నక్షత్రంబులలో దక్షిణదిక్కుకు ప్రయాణంబును, తృణకాష్ఠట్వాది సంగ్రహంబును, శయ్యావితానాది సంగ్రహంబును తగదని ముహూర్తచింతామణి వచనము.

౧౦౨. త్రిపుష్కరయోగంబును. తత్ఫలంబును.

శ్లో॥ విషనుచరణంధిష్ణ్యంభద్రాతిథిర్యదిజాయతే ।
సురగురుశనిఖ్ష్మాపుత్రాణాం కథంచనవాసరే ।
మునిభిరుదితస్సోయంయోగస్త్రిపుష్కరసంజ్ఞిత ।
స్త్రిగుణఫలదోవృద్ధానష్టేహృతేచమృతేపివా ॥౬౮౯॥

తా॥ త్రిపాది నక్షత్రములనగా-కృత్తిక, పునర్వసు, విశాఖ, ఉత్తరాషాఢ; భద్రాతిథులనిన—ద్వితీయ, సప్తమి, ద్వాదశి; మంగళ గురు శనివారంబులును; ఈ మాటిలో నేయొకొక్కటి చేరియుండినను ఆదిత్రిపుష్కరయోగంబనబడును. అట్టియోగము సంభవించియుండగా వృద్ధికిని నష్టమునకును మరణమునకును త్రిగుణంబు. అనిన వాసమయంబున వస్తువు నష్టమైనవెంటనే మఱిదానికి రెండింతలు నష్టమగును. వృద్ధిగల్గిన నచ్చోట మరలమరణములు ఘటిల్లును. వృద్ధిగల్గినను అట్లేయని శ్రీపతివచనము.

శ్లో॥ అర్కార్కభామవారేచేద్భద్రాయాం విషమాంఘ్రిభం
త్రిపుష్కరస్త్రిగుణదోద్విగుణోయమళాంఘ్రిభే॥౬౮౯॥
దద్యాత్తద్దోషనాశాయగోత్రయంమూల్యమేవవా ।
ద్విపుష్కరేద్వయందద్యాన్నదోషస్స్వల్పమాత్రతః॥

తా॥ త్రిపాన్నక్షత్రంబులును భద్రాతిథులును ఆదివ్యమంగళ శనివారంబులును చేరిన నదిత్రిపుష్కరం బనబడును; ఇదిత్రిగుణఫలదంబు. మఱి

యు, ద్విపాద్నక్షత్రంబులనిన మృగశిర, చిత్ర, ధనిష్ఠ, వీట్లతో నాతిథివా రములు కలిసియున్ననదియును త్రిపుష్కరయోగంబనబడు; ఇదిద్విగుణఫల దంబు. దీనికి, త్రిగుణమున మూడుగోదానంబులను, ద్విగుణంబున రెండు గోదానంబులను, వాటియు ల్యదానంబుపు గాని చేసిన నాదోషము శాంతి యగునని యు నారదవచనంబులు.

౧౨౯. శవప్రతికృతిదాహ నిషిద్ధకాలంబు.

శ్లో॥ ఋక్షారార్కి-షుభేశ-భూతిమదనే నందాసుతీక్ష్ణోగ్రభే।
పౌష్ణేవారు-భే త్రిపుష్కరది నేన్యానాధిమానేఽయనే॥
యామ్యేబ్దాత్పరతశ్చపాతపరిఘే దేవేజ్యశుక్రాస్తకే,
భద్రావైధృతయోశ్శవప్రతికృతేర్దాహోనపక్షేసితే॥

తా॥ ఈ శవప్రతికృతిదాహము మూడువిధములుగా సంభవించును. ౧ ఆశౌచమధ్యంబున. ౨ సూతకాత్పరమధ్యమున. 3. సంవత్సరానంతరంబున ప్రత్యక్షశవదాహంబునకు "ప్రత్యక్షశవసంస్కారేదినం నైవవిశోధయేత్" అనుగగ్రవచనమునుపట్టి దినశుద్ధి విచారమక్కరలేదు. ఇంక శవముదొరకక తత్ప్రతికృతింబట్టి కర్మచేయునపుడు ఆశౌచమధ్యంబునందైనచో యధోచితముగా దినశుద్ధి విచారణీయంబు. వ్యవధ్యంబునందగాని వ్యవధానంతర మునగాని అవశ్యముగా కాలశుద్ధి విచార్యముగానుండును. ఎట్లనిన—మం గళ ఋక్ర శని వారములు తగదు. పాడ్యమి షష్ఠి ఏకాదశి త్రయోదశి చ తుర్దశి అమావాస్య ఈతిథులు పనికిరావు. తీక్ష్ణనంబులనిన మూలాశ్లేషార్ద్రా

జ్యేష్ఠానక్షత్రంబులును, ఉగ్రంబులను పూర్వఫల్గునీ పూర్వాషాఢా పూర్వా భాద్రా భరణీ మఖానక్షత్రంబులును, కేవతియను, శతతారయును, త్రిపుష్కరయోగంబులును అధికనక్షయమానంబులును కూడదు. వత్సరానంతరం బైనచో దక్షిణాయనంబున తగదు. మహావ్యతీపాత మాహేంద్ర్యతులలోను పరిఘ యోగంబులండునాడును భద్రాకరణంబుండునాడును గురుశుక్రాస్త కాలంబులలోను కూడదు. శుక్లపక్షంబునను శంఖవప్రతిక్రతిదాహంబు తగదని ఫలితాంశము. ఈవైవిచారమంతయును గయాక్షేత్రంబునను గోదావరీతీరంబునను చూడనక్కరలేదు. తెలిసినవెంటనే చేయవచ్చును. అని ముహూర్తచింతామణి చెప్పుచున్నది.

౧౧౦. అభుక్తమూలస్వరూపము.

శ్లో॥ భుజంగహారంధరపొష్ణభానాం తదగ్రభానాంచయసంత రాలం। అభుక్తమూలంప్రహరప్రమాణంత్యజేత్సుతం తత్రభవాంసుతాంచ ॥ ౨౫౨ ॥

తా॥ ఆశ్లేషాంత్యము మఖాదిభాగముచేరిన యామకాలంబును; జ్యేష్ఠాంత్యభాగము మూలాదిభాగముచేరిన యామకాలమును అభుక్తమూలయనంబడును. అట్టిసమయమున పుట్టిన మొగబిడ్డనైనను ఆడబిడ్డనైనను పరిత్యజింపవలయునని ఇసిష్ఠవచనంబు.

శ్లో॥ అభుక్తమూలజంపుత్రంపుత్రీమపి పరిత్యజేత్ ।
అథవాబ్దాష్టకంతాత స్తన్ముఖంనవిలోకయేత్ ॥ ౨౫౩ ॥

తా॥ అభుక్తమూలలో జనించిన పుత్రునింగాని పుత్రికనుగాని విసర్జింపనగును. అటులేకపోయిన నాశిశువు తండ్రి ఆ సంవత్సరములవరకు నాబిడ్డ మొగముఁ జూడరాదు.

౧౧౧. మూలాశ్లేషలలోజనించిన, చరణభేదముంబట్టిఫలములు

శ్లో॥ మూలాద్యపాదజనితం పితరంనిహంతి ।
ద్వైతీయజం స్వజననీం త్రిపదేష్టనృందం ।
తౌరీయజశ్శుభకరః ఫలమేతదేవ ।
వైలోమతోభుజగధిష్ణ్యభవస్యసర్వం ॥ ౩౫౭ ॥

తా॥ జనన కాలంబునందు మూలనక్షత్రమున మొదటిపాదము, ఆశ్లేషలో ౪ వ పాదంబును, తండ్రికి గండము నిచ్చును. మూలద్వితీయ చరణము, ఆశ్లేష 3 వ చరణమును, తల్లికి గండము నిచ్చును. మూల తృతీయపాదము, ఆశ్లేషా ద్వితీయచరణమును, ధననాశముం జేయును. మూల ౪ వ పాదము, ఆశ్లేష ౧ పాదము, శుభకరంబు గానుండును. అని వసిష్ఠవచనము.

శ్లో॥ మూలసార్పాదిజాంచేష్టాంస్యాత్సంధ్యంతులగ్నపే ।
సకూరేజ్జేచవిబలే శుభదృష్టివిహీనతే ॥ ౩౫౪ ॥

తా॥ ఈ మూలాశ్లేషలలో జనించినవారికి, జననకాలంబున లగ్నపతి శుభుడై చంద్రుడు బలిష్ఠుడై శుభదృష్టుడై శుభయుతుడై యున్నచో నానక్షత్రదోషము బాధించదు. లగ్నపతి క్రూరుడై మతిమగ్బలుడై, చం

ద్రుడును దుర్బలుడై పాపయుత దృష్టుడైనచో నాదోషము సంపూర్ణము గా ఫలించునని బాదరాయణ వచనము.

౧౧౨. జ్యేష్ఠానక్షత్ర జననఫలములు.

శ్లో॥ జ్యేష్ఠాదామాతృజననీంమాతామహాంద్వితీయకే ।
తృతీయేమాతులంహంతిస్వయంతాంచతుర్థకే॥౩౫॥
ఆత్మానంపంచమేహంతిషష్ఠేగోత్రక్షయోభవేత్ ।
సప్తమేకులనాశస్స్యా దష్టమే జ్యేష్ఠసోదరం ॥ ౩౬ ॥
నవమేశ్వశురంహంతిసర్వస్వందశమేతథా ।
తస్మాచ్ఛాంతింప్రకుర్వీతజ్యేష్ఠానిష్టనివృత్తయే ॥ ౩౭॥

తా॥ జ్యేష్ఠానక్షత్రముయొక్క ఆద్యంతమానమును ౧౦ భాగములు గా విభజించి, అందులో మొదటిభాగమున శిశు జననమైన తల్లితల్లికి చెడుగు. ౨ తల్లితండ్రికి. 3 మేనమామకు. ౪ తల్లికి. ౫ శిశువునకు. ౬ గోత్ర మునకు. ౭. కులమునకు. ౮. అన్నకు. ౯ పిల్లనిచ్చెడి మామకు. ౧౦ సర్వస్వ నాశము

౧౧౩. విశేషసూచన—

ఈముహూర్త రత్నావళిలో, నక్షత్రమును ప్రధానముగా నెంచి చూడబడు ముహూర్తముల విచారమునకై యీనక్షత్రప్రకరణము చెప్పు బడినది. ఇందులో జననకాల నక్షత్ర ఫలాఫల విచారంచేల? జాతకఫల ములలోగదా దీనివిచారము? అని శంక గలుగవచ్చును. అట్లుగాదు, కాం

తి చేయవలసిన నక్షత్రములకు తగినట్లు గ్రహస్థితి నెఱింగి ముహూర్తంబును గ్రహింపవలసి యుండును. కావున నవి సూచింపఁబడినవి. మఱియు, ఇశ్లే పైమూలాశ్లేషా జ్యేష్ఠాది నక్షత్రములకును శూలయోగాదులకును గండాంతంబులకును సూర్యసంక్రాంతి వ్యతీపాత వైధృతులకును కుహూసినీవాలీ దర్శాదులకును కృష్ణచతుర్దశికిని తత్తదుక్త శాంతివిధానంబులను ఏక నక్షత్ర జననశాంతిని గ్రహణశాంతిని శాంతి కమలాకర ప్రముఖగ్రంథంబులనుండి గ్రహించి, ఆస్తికబుద్ధితో ముహూర్తములను పాటించువారు తత్తచ్ఛాంతులను భక్తితో యథాశక్తిగా నెరవేర్చి శ్రేయస్సునందవలయును. ఇంక నశ్విన్యాది నక్షత్రనామంబులను నక్షత్రస్వరూపంబులను వివాహ నక్షత్ర తారకాతుల్య వధ్యఫల పరిజ్ఞానాదులకై జ్యోతిశ్చంద్రోదయ తరంగమునుండి గ్రహింపనగును:—

౧౧౪. జలాశయారామదేవప్రతిష్ఠా ముహూర్తము.

శ్లో॥ జలాశయారామసురప్రతిష్ఠా సౌమ్యాయనేజీవశశాంకశుక్లే। ద్వ్యేమృదుస్థిరచరధ్రువేస్యాత్పక్షేసితేస్వర్క్షతిథిత్రయేవా ॥ ౨౫౯ ॥

తా॥ సామాన్యముగా వాపీకూప తటాకాది ప్రతిష్ఠలకును, ఉద్యానప్రతిష్ఠకును, శివవిష్ణ్వాది దేవతాప్రతిష్ఠలకును:—ఉత్తరాయణంబనిన మకరాది రాశిషట్కమున సూర్యుడుండగా, గురుశుక్రచంద్రవీక్షణము గల్గియుండగా, మృదుస్థిరప్రచర ధ్రువ నక్షత్రములలో చంద్రుడుండగా, శుక్లపక్ష

మునందు, చవితి నవమి చతుర్దశీ తిథులను వదలి తక్కిన తిథులయందును మంగళ శనిభానువులు తప్ప తక్కిన వారములయందును;— ప్రశస్తకాలంబని యెఱుంగవలయునని ముహూర్తచింతామణి వచనము.

౧౧౫. ప్రతిష్ఠావిషయమున విశేషవచనము.

శ్లో॥ అథప్రతిష్ఠాంకథయామిసమ్యక్ శ్రీవత్సవిష్ణోస్త్వథవ పరేషాం । సౌమ్యాయనేదేవగురౌచశుక్రేసంద్యశ్యమానేపగిచారకాణాం ॥ ౫౬౦ ॥

శ్లో॥ మానేతపస్యేతిథిప్రతిష్ఠానాయురారోగ్యకీర్తిచకర్తుఃి, వైత్రేమహోదుగ్ధయదాచశుక్రే సమాధవేస్యుత్రథనాప్తయేస్యాత్ ॥ ౫౬౧ ॥

శ్లో॥ ఆషాఢమాసాదిచశుష్టయేపికృతసంతానవినాశదాస్యత్ । జ్యేష్ఠేచక స్యుర్ధనప్రదాచసౌమ్యేసపౌ ష్ణలదుఃిఖదాస్యాత్ ॥ ౫౬౨ ॥

శ్లో॥ వళక్షపక్షశ్శుభదస్సనుస్యస్సదైసత్రతాద్యదినంవిహాయ । అంత్యత్రిభాగంపరివృత్య కృష్ణపక్షేపిశస్తంఖిలు పక్ష మన్యే ॥ ౫౬౩ ॥

శ్లో॥ రిక్తావమత్య్ ర్కడినేష్వనింద్యయోగేషు వైనాశకవర్జి
తేషు । దినేమహాదోషవివర్జితేచశ . శ్చాంద్రతారాబలసం
యుతేచ ॥ ౩౬౮ ॥

తా॥ శివవిష్ణ్వాది దేవప్రతిష్ఠలకు ఉత్తరాయణము సామాన్యముగా ముఖ్యము. గురుశుక్రులు అస్తంగతులుగా నుండరాదు. దేవాదిప్రతిష్ఠ చేయుకర్తకు మాఘసాల్గున మాసంబులు ధనాయురారోగ్య కరంబులు. వైత్రెము మహారోగభీతి నిచ్చును. వైశాఖ జ్యేష్ఠములు ధనలాభము నిచ్చును. ఆషాఢ శ్రావణభాద్రపదాశ్వయుజంబులు కళత్రసంతాన వినాశప్రసంబులు కార్తికము కర్తకాయుర్నాశన మిచ్చును. మార్గశిర పుష్యంబులు మిక్కిలి యశస్కరము నిచ్చును. శుక్లపక్షమున ప్రతిపత్తును కృష్ణపక్షమున దశమి మొదలు ౫ దినంబులును, తప్ప తక్కిన రెండుపక్షంబులును ప్రతిష్ఠకు ప్రశస్తము. రిక్తతిథులు, అవమదినము, నింద్యయోగంబులును, పనికిరావు. వైనాశిక నవక్షత్రబల చంద్రతారాబలయుక్తంబును మహాదోష రహిత దినంబును శుభకరంబుగా నుండునని వసిష్ఠవచనంబులు.

౧౧౬. వైనాశికనక్షత్రంబులు.

శ్లో॥ వైనాశికనక్షత్రాణి నారదోక్తాని తచ్ఛృణు ।
జన్మభాద్గశసంకర్మ సంఘాతక్షంచపోడశం ॥ ౩౬౯॥
అష్టాదశంసాముదాయక్షత్ర యోవింశంవినాశభం ।
మానసంపంచవింశక్షం నాచరేచ్ఛుభ మీప్సుతు॥ ౩౭౦॥

తా॥ జన్మనక్షత్రమునుండి ౧౦ యవ నక్షత్రము కర్మనంజ్ఞగలది. ౧౬ వది సంఘాతం భనబడును. ౧౯ వది సాముదాయికంబడును. ౨౩ వది వినాశం బనబడు. ౨౫ వది మానసంబనబడు. ఈ ౫ నక్షత్రంబులును వైనాశకంబులు గావున వీటిలో నేశుభకార్యంబులను చేయరాదు.

౧౧౭. దక్షిణాయనంబున దేవప్రతిష్ఠలు.

శ్లో॥ మాతృభైరవవారాహ నారసింహత్రివిక్రమాం ।
మహిషాసురహంత్రీచ స్థాప్యావై దక్షిణాయనే ॥ ౨౬౬॥

తా॥ గ్రామదేవతలు, భైరవుడు, వారాహమూర్తి, నరసింహమూర్తి, త్రివిక్రమమూర్తి, మహిషాసురమర్దని, మొదలగువాటి ప్రతిష్ఠలకు దక్షిణాయనము ప్రశస్తమని వైఖానస సంహితావచనము.

శ్లో॥ శ్వేతోత్తరేప్రతిష్ఠా స్యాదయనేముక్తిమిచ్ఛతాం ।
దక్షిణేతుముముక్షూణాం మధ్యమానేనసద్వయోః ॥

తా॥ దేవప్రతిష్ఠకు మోక్షకాములు ఉత్తరాయణమును గ్రహింపదగును, దక్షిణాయనంబును మధ్యమానంబును పనికిరాదని శైవసిద్ధాంత శేఖర వచనము.

౧౧౮. ప్రతిష్ఠలో ప్రత్యేకవారఫలంబులు.

శ్లో॥ కీర్తిప్రదంశ్లేమకరం కృశానౌ ।
భయప్రదం వృద్ధికరంద్వయంచ ॥

లక్ష్మీకరం సుస్థిరదంత్వినాది ।
వారేసుసంస్థా పనమామనంతి ॥ ౨౬౮ ॥

తా॥ ప్రతిష్ఠలో:— ఆదిత్యవారము కీర్తికరము, సోమవారము క్షేమకరము, మంగళవారము అగ్నిభయదంబు, బుధవారము వృద్ధికరము, గురువారము స్థిరఫలదంబు, శుక్రవారము లక్ష్మీకరము. శనివారము మిక్కిలి స్థిరఫలదంబని వసిష్ఠవచనము.

౧౧౯. దేవతాప్రతిష్ఠాదులకు లగ్నశుద్ధివిచారము.

శ్లో॥ సూర్యేందుభౌమార్కిహికేతవశ్చ లగ్నస్థితాస్తై ర్ధనదా శ్చభర్తుః । సౌమ్యగ్రహాలగ్నగతాస్తదైవహ్యాయు ర్బలారోగ్యకరాశ్చనూనం ॥ ౨౬౯ ॥

శ్లో॥ సర్వేగ్రహాస్తైర్ధనదాస్తథాజస్రం సౌమ్యా అసౌమ్యాఃఖలుమృత్యుసంస్థాః । పంచేష్టకోజీవశశాంకసూర్యా ముక్త్యగ్రహైస్సౌమ్యనవాంశయుక్తైః ॥ ౨౭౦ ॥

శ్లో॥ లగ్నేస్థితేచోభయరాశియుక్తే నవాంశకేచోభయగేస్థితేవా । చరోదయేలగ్నగతేనకార్యం సంస్థాపనంస్థిరచరాంశకేపి ॥ ౨౭౧ ॥

శ్లో॥ చరోసిముఖ్యస్సకలాంశకశ్చ సదామృదుత్వాత్సరనన్నివేశే । ఏకోపిజీవోబలవాంస్తనుస్థితోపి సౌమ్యోప్యథవాబలీచేత్ ॥ ౨౭౨ ॥

దోషాసశేషాన్వినిహంతిసద్యస్ స్వయందోయథాతారక
దైత్యసంఘమ్ ॥

తా॥ లగ్నమున రవి చంద్ర మంగళ శని రాహు కేతువులు ప్రతిష్ఠాసమయమున కర్తకు హానికలుగజేయుదురు. తెక్కిన శుక్ర బుధ గురువులు లగ్నమునందుండిన నాయురారోగ్యబలంబుల నిచ్చెదరు. అష్టమము గ్రహ రహితంబుగా నుండవలయ. అందులో శుభులున్నను అశుభులున్నను కర్తకు మరణము నిచ్చెదరు మఱియును, లగ్నమునగాని గ్రహముల లోగాని స్థిరద్వి స్వభావనవాంశలు గ్రాహ్యంబులు. చరాంశలు పనికిరావు. అందులో, చరాంశయైనను తులాంశను శుభదంబగుటచే సాధించదగును. ముఖ్యముగా గురుండు, లేక శుక్ర బుధులైనను బలిష్ఠులుగా లగ్నమునందుండినచో సమస్తదోషంబులను కుమారస్వామి తారకాది దైత్యసంఘమును ధ్వంసముచేసినట్లు పరిహరించెనని వసిష్ఠ వచనంబులు.

శ్లో॥ శుభలగ్నే శుభాంశేచ కర్తుస్తేనిధనోదయే ।
రాశేయస్సకాలాన్శే ప్యశుభగ్రహయుతేక్షితారి ॥
గుణాధికతరేలగ్నే దోషేత్యల్పతరేయది ।
సురాణాంస్థాపనంతత్ర కర్తుర్విష్టాగ్గసిద్ధిదం ॥ ౩౭ ॥

తా॥ సామాన్యముగా గుణాధికంబుగను దోషములు అత్యల్పముగా నుండినను శుభగ్రహములతోకూడిన ముహూర్తచూడబడినచో అష్టమశుద్ధిగల్గిన

౧౨ రాసులలో నేదియైనను దేవప్రతిష్ఠకు మంచిదిగా నుండునని నారద వచనంబులు.

౧౨౦. తత్తద్దేవతోచితలగ్నంబులు, నక్షత్రంబులును.

శ్లో॥ సింహోదయేదినకరోమిథునేమహేశోనారాయణశ్చయువతౌఘటభేవిధాతా। దేవ్యోద్విమూర్తిభవనేచనివేశనీయాఽఽ ఋద్రాశ్చరేస్థిరగ్రహానిఖిలాశ్చదేవాఽ॥ ౨౫ ॥

తా॥ సింహమున రవిని, మిథునమున శివుని, కన్యయందు విష్ణువును కుంభమున విధాతను, మిథునకన్యా ధనుర్మీనలగ్నంబులలో దేవిని, చరలగ్నంబులలో చతుష్షష్టి యోగినీప్రభృతులను, తక్కినఇంద్రాది సమస్తదేవతలను స్థిరలగ్నంబులలోను ప్రతిష్ఠజేయదగునని శ్రీ పతివచనము.

శ్లో॥ సప్తర్షయోయత్రచరంతిధిష్ణ్యేకార్య్యాప్రతిష్ఠాఖలుతత్రతేషాం। శ్రేష్యాసవాల్మీకిఘటోద్భవానాంతథాస్మృతాఽఽవాక్పతిభేగ్రహాణాం ॥ ౨౬ ॥

తా॥ ఏనక్షత్రంబున సప్తర్షులు సంచరించుచుందురో ఆనక్షత్రమునాడు వారినిప్రతిష్ఠింపవలయు. పుష్యమిలో వ్యాసవాల్మీక్యగస్త్యములను చంద్రాదిగ్రహంబులను ప్రతిష్ఠింపనగునని రత్నమాలా వచనము.

శ్లో॥ గణపరివృఢరక్షోయక్షభూతాసురాణాం ।
ప్రమథఫణిసరస్వత్యాదికానాంచ పొష్ణే ॥

శ్రవసి సుగతనామ్నో వాసవేలోక పానాం ।
నిగదితమఖిలానాం స్థాపనంహి స్థిరేషు ॥ ౨౨ ॥

తా॥ గణపతిని విద్యాధరోపనిషత్ యక్షరక్షోగంధర్వ కిన్నరపిశాచ గుహ్యకసిద్ధులను సర్పంబులను సరస్వత్యాదులను కూడ పుష్యమిలో ప్రతిష్ఠించనగును. శ్రవణనక్షత్రంబున జినప్రతిష్ఠతగును. ధనిష్ఠయందు లోకపాలకులను, అందరినిస్థిరలగ్నంబులలో ప్రతిష్ఠించనగునని రత్నావళి.

ఇట్లు ముహూర్తరత్నావళిలో నక్షత్రప్రకరణంబు.

ముహూర్తరత్నావళీగ్రంథమున

(3). సంక్రాంతిప్రకరణం.

౧౩. సంక్రాంతిలోనామంబులు తత్ఫలంబులును.

శ్లో॥ ఘోరాధ్వాంక్షీమహోదర్యామందాకిమందాకినీతథా ।
మిశ్రారాక్షసికాసూర్యసంక్రాంతిస్స్వర్క-వాసరాత్ ౨౩

తా॥ ఆదిత్యవారమున గల్గిన సూర్యసంక్రమణంబునకు ఘోరంబనియు, సోమవారమున ధ్వాంక్షీయనియు, మంగళవారమున మహోదర్యమని యు, బుధవారమున మందయనియు, గురువారమున మందాకినీయనియు

శుక్రవారమున మిశ్రయనియు, శనివారమున రాక్షసికయనియు, నామం బులు గల్గియుండునని కశ్యపవచనము.

శ్లో॥ ఘోరోగ్రక్షే ధ్వాంక్షీలఘుభే మహోదీమృదుభే।
మందాకినీ చరక్షే మందామిశ్రేచరాక్షసీతీక్ష్ణే ॥౨౯॥

తా॥ ఉగ్రనక్షత్రంబులలో సూర్యసంక్రమణంబైన ఘోరంబని, ల ఘునక్షత్రంబులలో ధ్వాంక్షియని, చరనక్షత్రంబులలో మహోదరియని, మృదు నక్షత్రంబులలో మందాకినియని, చరక్షనక్షత్రంబులలో, మందయని, మిశ్రన క్షత్రంబులలో మిశ్రయని, తీక్ష్ణనక్షత్రంబులలో రాక్షసియని యొఱుంగనగు నిది వసిష్ఠవచనము.

శ్లో॥ శూద్రతస్కరవైశ్యాఖ్యా దేవభూపగవాంక్రమాత్ ।
అనుక్తానాంచసర్వేషాంఘోరాద్యాఃసుఖదాఃస్మృతాః॥

తా॥ పైనచెప్పిన ఘోరాదినామములుగల సంక్రాంతులు వరుసగా శూద్రులు దొంగలు వైశ్యులు బ్రాహ్మణులు క్షత్రియులు గోవులు చండా లాదులు వీరలకు వరుసగా సుఖప్రదంబులై యుండును. అని కశ్యప వార దవచనము.

౧౨ వ. సంక్రమణ కాలఫలంబులు

శ్లో॥ పూర్వాహ్ణే నృపతీన్హంతి విప్రాన్మధ్యదినేవిశః ।
అపరాహ్ణే స్తగేశూద్రాన్ప్రదోషే చపిశాచకాన్॥౩౧

Powered by Sampat Kumar Medavarapu

నిశిరాత్రించరాన్నాట్యకారానక్తరాత్రికే।
గోచారేంశ్చసంధ్యాయాంలింగినంరవిసంక్రమే ॥ ౨౮౭ ॥

తా॥ సంక్రమణసమయము ప్రొద్దునపదిగడియలలోనైన రాజుల కనిష్టము, పదప-౨౦ గడియలలో బ్రాహ్మణులకును, పదపసాయంత్నమువరకు వైశ్యులకును సంధ్యాకాలమునశూద్రులకును, రాత్రిమొదటియామము పిశాచంబులకును అర్ధరాత్రిలో రాక్షసులకును, రాత్రి కేవయామమున నట్టుపుల కును, వేసువజామున గొల్లలకును పాషండులకును, మంచిదికాదని భావము. అనినారద కశ్యపవచనము.

౧౨౩. జన్మనక్షత్రమున సంక్రాంతిఫలము.

శ్లో॥ యస్యజన్మర్క్షమానాద్యరభ సంక్రమణంభవేత్ ।
తన్మాసాద్యంతరే తస్యరోగక్లేశోధనక్షయః ॥ ౨౮౩ ॥

సూర్యసంక్రమణమైనదినంబున నెవనికి జన్మనక్షత్రదినమగునో, వానికి తన్మాసాదిగా నముమ రోగము చిక్కులు ధనవ్యయము దీపికాగ్రంథమున చెప్పంబడినది.

౧౨౪. సూర్యచంద్రాదిగ్రహంబులకు సంక్రమణపుణ్యకాలములు.

శ్లో॥ నక్షత్రరాశ్యోరవిసంక్రమేస్యురర్వాక్పరత్రాపిరసేందునాడ్యంతే । పుణ్యస్తువేందోస్త్రిధరాపలైద్యుగ్యుగ్మైకనాడీ మునిభిశ్శుభోక్తా ॥ ౨౮౪ ॥

శ్లో॥ నాడ్యశ్చతస్రస్సపలార్కజస్య బుధస్యతిస్రోమనవశ్చలాని
అబ్ధ్యబ్ధినాడ్యర్కపలస్తయుక్తా గురోశ్చశుక్రేసపలాశ్చతస్రః ॥ ౫౫ ॥

శ్లో॥ ద్వినాగనాడ్యర్కపలస్తయుక్తాశ్శనైశ్చరస్యాభిహితాస్సపుణ్యాః।
అదస్యంతమధ్యేజపదానహోమంకుర్వన్నవాప్నోతిసురేంద్రధామ ॥ ౫౬ ॥

తా॥ మేషసంక్రమణము, వృషభసంక్రమణము, అని యిట్లు రాశిసంక్రమప్రవేశంబులు రూఢిలోవాడుచున్నారుగాని నక్షత్రసంక్రమమును పరిపాటించకయున్నారు. దానినిగూడ గ్రహింపవలయుననియును, సూర్యునికివలెనే చంద్రాదిగ్రహంబులకును సంక్రమణకాలమును గ్రహించి తత్ఫలాఫలంబుల నెఱుంగవలయుననియును—జైమునిమునులచేనిట్లు, వీగ్రహంబునకైనను సంక్రమప్రవేశము రాసులలోగాని నక్షత్రములలోగాని పూర్వోత్తరనాడికలనుపట్టి పుణ్యకాలంబులని యెఱుంగగునని చెప్పియున్నారు—ఎట్లనిన:—

గ్రహములు.	రవికి.	చంద్రు.	కుజునికి.	బుధునికి.	గురునకు.	శుక్రునికి	శనికి.
నాడికలు	౧౬	౧	౪	౩	౪౪	౪	౮౩
వినాడికలు	౦	౧౩	౧	౧౪	౭	౧	౭

ఇట్లు తెలియజేసిన ఈపూర్వోత్తరసంక్రమకాలంబుల నడుమచేయునట్టి జపదానహోమాదులు అనంతఫలదాయకంబులు. అనగా, నెవనికియే

గ్రహము చాలదోవాడు నానక్షత్రమును రాశిని ఆగ్రహము ప్రవేశించిన పుడు తద్దోషశాంతి చేయవలసియుండును. ముఖ్యము, నట్టివానికి ముహూర్తనిర్ణయము చేయునపుడు తదవిరుద్ధముగా కాలము నిష్కర్షింపవలసియుండును. ఇట్టిపుణ్యకాలంబులలో శుభముహూర్తముల నునుపరాదు. అట్టికాలంబులలో చేసిన శుభకార్యంబులకు తద్దోషపీడాదోషములు గల్గుచుండును. కావున నీసంక్రమవిచారము ఈముహూర్తరత్నావళిలో చూపంబడినది. ఇట్లే అపారమగునీ శాస్త్రవిచారములు అనేకంబులు ముహూర్తవిచారంబునకే కావలసియుండునుగాని, గ్రంథవిస్తరభీతిచే సంగ్రహంబుగా కొంత కొంత చూపంబడుచుండును.

౧౨౫. సంక్రాంతివశమున శుభాశుభంబులు.

శ్లో॥ సంక్రాత్యుద్భరనక్షత్రాద్గణ యేజ్జన్మభావధి ।
త్రికంషట్కంత్రికం షట్కం త్రికంషట్క-మితిక్రమాత్ ॥
పంథాభోగోవ్యథా వస్త్రంహానిశ్చావిపులంధనం ।
నారదోక్తమిదంన్యాణాం రవిసంక్రాంతిజంఫలం ॥

తా॥ సంక్రాంతిప్రవేశము ఏనక్షత్రమందుగునో దానిపూర్వనక్షత్రము అనగా ఆర్ద్రిలోసంక్రాంతిగల్గిన మృగశిరనుండి తానుపుట్టిననక్షత్రము వరకునెంచునది. అట్లుఎంచగా మొదటిమూడునక్షత్రములలో జన్మనక్షత్రముండిన నప్పుడు ప్రయాణ సంభవమున్నదనియును; పిమ్మటఒనక్షత్రంబులలోనుండిన సుఖమని యెఱుంగనగును, పిదప 3లో పీడయనియును; పిద

ప నారింటిలో వస్త్రాదిలాభంబనియును; ఆటు వెనుక మెటిలో ద్రవ్యహానియనియును; తరువాత నారింటిలో ద్రవ్యలాభంబనియును; ఫలంబునెఱుంగవలయును. దానినికనిపెట్టివాని వానిముహూర్తనిర్ణయ కాలములను చూచికొనుటలో మేలుగలదు.

౧౨౬. సంక్రమణబలానుగుణంబుగాఫలము.

శ్లో॥ రాజాలోకనసమయే రవిరార్యంకరతలగ్రహేసుబలీ।
రణసమయేధరణిసుతశ్ప్రయాణసమయేసితోతిబలీ॥

శ్లో॥ దీక్షణసమయేర్కసుతశ్శశితనయోజ్ఞానశిల్పవిధౌ।
నిఖిలేష్వపికార్యేషుచ చంద్రబలంముఖ్యమఖిలనృణాం॥

శ్లో॥ బలప్రదస్యగ్రహవాసరేయ ద్యచ్ఛోభనదివ్యంసముపైతి సిద్ధిం। సుదుర్బలస్యగ్రహవాసరేత త్ప్రయత్నపూర్వం త్వపినైకసాధ్యం॥ ౨౯౦॥

తా॥ ఇదిక కార్యవిశేషమందు బలంబు, సామాన్యముగా సంక్రమణగ్రహబలంబును చెప్పబడుచున్నది — రాజదర్శనసమయంబున రవియును; వివాహసమయంబున చంద్రుండును; యుద్ధసమయంబున అంగారకుండును; ప్రయాణసమయంబున శుక్రుండును; దీక్షాసమయంబున శనియును; శిల్పజ్ఞానాదులలో బుధుండును; సమస్తకార్యంబులలోను చంద్రుండును; సమస్తమనుజులకును ముఖ్యముగాబలము గలవారనియును బలమిచ్చువారనియును గ్రహింపవలయును. మఱియునిక్కార్యంబులు సబలగ్రహవారంబులలో సిద్ధించుననియును వసిష్ఠవచనంబులుగలవు.

శ్లో॥ తారాబలేనశీతాంశుర్బలవాంస్తద్వశాద్రవిః।
బలీసంక్రమమాణస్యవశాత్ఖేటా బలాధికాః ॥ ౯౯ ౨ ॥
యాదృశేనేందునాభానో స్సంక్రాంతిస్తాదృశంఫలం।
నరఃప్రాప్నోతితద్రాశేశ్చీతాంశోస్తద్వసాధుతః॥ ౯౯ 3॥

తా॥ తారాబలముచేత చంద్రుండుశుభుండని గ్రహింపవలయుము. ఎప్పుడు చంద్రసంక్రమణంబగునో అచ్చట తారాబలము గల్గియున్నచో ఆ దినము చంద్రుండశుభుండైనను శుభుండనిగ్రాహ్యము. తారాదోషమున్న యెడచంద్రుండుశుభుండైనను అశుభుండనియునుగ్రాహ్యము. ఇట్లే; చంద్రునిబలమునుండి రవి సంక్రమణంబున అశుభుండైనను మాసపర్యంతము శుభుండనియును; శుభుడే ఆయినచో మిక్కిలి శుభఫలదంబనియును; చంద్రదౌష్ట్యమున శుభుడైనను అశుభుండనియును గ్రాహ్యము. తక్కిన కుజాదులు సూర్యబలమునుండియిట్లే అశుభులైనను శుభులనియును; స్వరాశిభోగకాలమువరకు రవిదౌష్ట్యంబునందు శుభులైనను అశుభులనియును గ్రాహ్యము. అనగానేమియనది? కుజాది సంక్రమ బలముకన్ననురవిసంక్రమంబును, దానికన్న చంద్రసంక్రమంబును, అంతకన్న తారాబలంబును బలిష్ఠంబులని భావమును కళ్యపవచనంబులు తెలియజెప్పుచున్నవి. కావునసే దీపికయందు ఇట్లునిర్ణయింపబడినది;—

శ్లో॥ యాదృశేనశశాంకేనగ్రహస్సం చరతేనృణాం।
తాదృశంఫలమాప్నోతిశుభంవాయదివాశుభం॥ ౯౯ ౪॥

తా॥ ఎట్టిచంద్రునితోగ్రహము సంచరించుచుండునో, శుభమునుగాని అశుభమునుగాని, అట్టిఫలమును అగ్రహము నశ్థలకిచ్చుచుండును.

శ్లో॥ **యస్మిన్మాసేర్క సంక్రాతిర్దర్శనా త్ప్రాక్పురస్సరం;**
దర్శముల్లంఘ్యభవతి సనసర్పోధిమానసి ॥ ౯౯ ॥
ఆరభ్యశుక్లప్రతీపత్ప్రవేశాత్సంక్రమద్వయం ।
ఆగామీందుక్షయస్యాం తాత్ప్రాక్న్యూనాఖ్య స్త్వహం
ఫతిరిస్ఫుటార్క సంక్రమాద్విద్యాన్యూనాభనమాసాధిమా
సకౌ। మాసౌన్యూనాధికౌతౌతుసర్వకర్మబహిష్కృతౌ॥

తా॥ శుక్లప్రతిపత్తు మొదలు మరలశుక్లప్రతిపత్తు వుట్టుటకులోపల నే చాంద్రమాసంబున సూర్యునికిరాశి సంక్రమణ ప్రవేశముసంభవించదో; ఆచాంద్రమాసము అధికమాసం బనబడి ౬౦ దినాత్మకంబగును. వీచాంద్ర మాసమున రెండురాశిసంక్రమణ ప్రవేశంబులు సూర్యునికిగలుగునో ఆనెల క్షయమాసంబనంబడు క్షయమాసమువచ్చినప్పుడు దానికి నిరుగెలంకులలోను అధికమాసంబులు రెండుసంభవించును. క్షయమాసమునకు మొదటవచ్చునట్టినది అంహస్పతియనునధికమాసము. క్షయమాసమునకు పిదపవచ్చునది సంసర్పాధిమాసము. క్షయమాసముసంభవములేక సామాన్యగావచ్చునధిక మాసము మలమాసంబనంబడు, వీట్లలోసకలశుభకర్మలును బహిష్కరింపంబడినవియని కశ్యపవచనంబులు. కావున—ముహూర్తవిచారమునకు ఇవియావశ్యకము—

ఈదిగువ చూపినట్లు. మలమాసవిషయమున సామాన్యముగాధర్మ శాస్త్రనిర్ణయములు గ్రాహ్యము—

సంపత్ కుమార్ మేడవరపు

మలమాసవర్జ్యావర్జ్యవిచారః. —

శ్లో॥ అనన్యగతికంనిత్యంనైమిత్తికంకామ్యం చాధికమాసశు
ద్ధమాసయోరికర్తవ్యం । సగతికంనిత్యంనైమిత్తికంకామ్యం
చవర్జ్యం । తథాహి- సంధ్యాగ్నిహోత్రాదినిత్యం । జ్యోతి
ష్టోమాదినిత్యం జాతేష్ట్యాదినైమిత్తికం పుత్రకామేష్ట్యాదికా
మ్యంచ మలమాసోత్తరం శుద్ధమాస్యేవకర్తవ్యం । ఆరబ్ధకా
మ్యన్యమలమాసేప్యనుష్ఠానం । నూతనారంభస్సమాప్తిశ్చనక
ర్తవ్యా । తథాపూజాలోపాదినిమిత్తక పునరూర్ధ్వప్రతిష్ఠాం
గర్భాధానాద్యన్న ప్రాశనాంత సంస్కారాన్ప్రాప్తకాలానన
న్యగతికాజ్వరాదినోగశాంతిమలభ్యోగే శ్రాద్ధవ్రతాదికం
నైమిత్తిక ప్రాయశ్చిత్తం నిత్యశ్రాద్ధ మూనమాసికాది శ్రా
ద్ధాని దర్శశ్రాద్ధంచ మల మాసేపికుర్యాత్ । మలమాస్యేతా
నాం కదాచిద్బహుకాలేన తస్మిన్నేవమలమాసేప్రాప్తేమల
మాసఏవ ప్రతిసాంవత్సరికంశ్రాద్ధంకర్తవ్యం । శుద్ధమృతానాం
ప్రత్యాబ్దికంశ్రాద్ధంమలమాసేనకర్తవ్యం । శుద్ధఏవకార్యమితి
దిక్” ధ. సిం. ॥ ఇతి ॥

కాలాంతరమం దవకాశములేనిదగు నిత్యకర్మలను ఆట్టినైమి త్తిక కామ్యకర్మలను అధికమాసమునందు చేయవచ్చును. అవకాశముగల్గిన నిత్యనైమి త్తిక కామ్యకర్మల నాచరించకూడదు. ఎట్లనిన—సంధ్యాగ్నిహోత్రాది నిత్యకర్మలును గ్రహణస్నానాది నైమిత్తికకర్మలును వ్యర్థముగుటయేకాకుండ చేయు కారీరేష్టి బ్రహ్మహత్యనుబట్టిన వానిభాగుచేయుకొఱకు రథోత్సృష్టి మొదలగు కామ్యకర్మలును మలమాసమందు కూడచేయవలసినవి. అతిజ్యోతిష్టోమాది నిత్యకర్మలును జాతకర్మమొదలగు నైమిత్తిక కర్మలును పుత్రకామేష్టి మొదలగు కామ్యకర్మలును చేయకూడదు. పూర్వమారంభించిన కామ్యకర్మయేదియైనను మలమాసమునం దారంభింపవచ్చునేకాని నూతనారంభమును గానికర్మపరిసమాప్తినిగానిచేయరాదు. ఇట్లు పూజాలోపనిమిత్తికమైన దేవతామూర్తి పునఃప్రతిష్ఠను అవసరప్రాప్తమైన గర్భాధానము మొదలన్నప్రాశనవరకు కర్మలను అగతికములైన జ్వరాదిరోగశాంతికర్మలను అలభ్యయోగనిమిత్తములైన శాంతిప్రతాదులను నైమిత్తిక ప్రాయశ్చిత్తకర్మయును నిత్యశ్రాద్ధమును ఊనమాసికాదులను దర్శశ్రాద్ధమును మలమాసమునం దును చేయనగును.

ఇట్లుముహూర్త రత్నావళిలోసంక్రమప్రకరణము.

3. వది ముగిసెను.

సంపత్ కుమార్ మేడవరపు

ముహూర్త రత్నావళి యందు,

౪. గోచర ప్రకరణంబు.

(o)

అ॥ ముహూర్తనిర్ణయమునుం జేయునప్పుడు; ఏవనినిగుఱించి ముహూర్తమునునిర్ణయించవలయునో; వానియొక్క-గ్రహ చారస్థితిననుసరించి గోచరబలం బెట్లున్నదని చక్కగానెఱింగి చూచికొని; తద్గుణాగణములచే తద్బలాబలంబులను కనిపెట్టి, కాలమునందు బలకరంబుగా నాగోచారశుభసూచనకు అనుకూలంబుగా నుండునట్లు ముహూర్తమును నిర్ణయింపవలసియుండును. కావున నీముహూర్తరత్నావళిలో గోచరప్రకరణము ఇచ్చటనిరూపింపబడుచున్నది;— గోచరమనగానేమి? జన్మరాశినుండి చెప్పంబడిన నిషిద్ధస్థానస్థితులగు నిష్పటిగ్రహంబులవశముచే శుభాశుభనిరూపణంబు నొనరించుటయే గోచరంబనంబడును. అదియెట్లనిన;—

౧౩౦. రవిగోచర విచారము.

శ్లో॥ శుభోరోగ్-జన్మతస్త్యా యదశమష్ఠస్తువిధ్యతే ।
జన్మతోనవపంచాంబు వ్యయగైశ్వకీభి స్తదా ॥

తా॥ (ఇదివారదవచనము.) సూర్యుడుజన్మరాశినుండి 3-౬-౧౦-౧౧ వరాసులలోనుండగా; శనితప్పతక్కినగ్రహములు ౯-౧౭-౪-౫వ రాసులలోనుండినయెడల విద్ధుండైశుభుండనంబడును. అనగాసైనచెప్పిన 3-౬-౧౦

౧౧వ స్థానములలోరవిమంచివాడయ్యే. తక్కిన ర-గే-౭-౮-౯-౧౨-౧-౩ స్థానములలో నశుభఫలదుండని భావము. అందుల్లోను ౧౨-ర-౯-గే స్థానములలోనున్నసూర్యుడు అనిష్టస్థానములలోనున్నను, పూర్వోక్తక్రమమున సరించి పంచాదిస్థానస్థితులైన శనివర్జితగ్రహములనుండి విద్ధుడుకాకపోయిన ననిష్టఫలదుండు. ఇదియేవామవేధయనంబడును. ఎపుడువిద్ధుడో అపుడు శుభఫలదుండు. ఇంక ౭-౩-౭-౮ స్థానంబులలోనినిష్టుండనిభావము.

౧౩౧. చంద్రగోచర విచారము.

శ్లో॥ విధ్వతేజన్మతోనేందు ర్నాద్యాయారిఖత్రిషు ।
స్వేష్టాంత్యాంబుధర్మ స్థై ర్విబుధైర్జన్మతశ్శుభ ॥

తా॥ (ఇదినారదవచనము.) జన్మరాశ్యాదిగా ౧౦-౩-౧౧-౧-౬-౭-చంద్రుడుండగా ర-గే-౮-గే-౧౨-౩ స్థానంబులలో బుధేతరగ్రహంబులుండిన శుభఫలదాయకుండు. ఇట్లుండినవిద్ధుండనంబడును. దీనికివ్యతిరేకముగా గ్రహాస్థితిగల్గిన నవగా ర-గే-౮-గే-౧౨-౩లో చంద్రుడుండగా, ౧౦-౩-౧౧-౧ ౬-౭ స్థానములలో బుధేతరగ్రహములున్నయెడ పార్శ్వవిద్ధయనంబడును. అపుడును అశుభుడైనను ఫలదాయకుండు. విద్ధుడుకాకయుండిన ఫలదాయకుండు కాడనిభావము.

౧౩౨. కుజశని రాహుకేతు గోచరవిచారము.

శ్లో॥ త్రిషడేకాదశసహితోధరాసుతోరిపుధర్మసుతసంస్థై ర్ధి।
దినకరతనయోపిశుభోన విధ్వతేఖచరై ర్వినోష్ణకరం ॥

ఇతివసిష్ఠ.

రాహుకేతుఫలంసర్వంమంద వత్క-థితంబుధైరి ।
వేదోపితద్వ్యదేవో హ్యా వామవేధ స్థైవచ ॥

ఇతిశార్ఙ్గధరః.

తా॥ జన్మరాశ్యాదిగా కుజశని రాహుకేతువులు ౬-౧౧-3లో నుండగా; ౯-౪-౧౨లో నుండు తక్కినగ్రహములచేత విద్ధులనంబడి శుభఫల ప్రదులు. దీనికివ్యతిరేకమైన పాపులైనను వామవేధగలవారలై శుభఫలప్రదులే అగుదురు. తక్కినస్థానంబులలో నశుభఫలప్రదులు. అయిన సూర్య నివలన ఖనికివిద్ధలేదు.

౧33. బుధగోచరవిచారము.

శ్లో॥ జ్ఞస్యాభ్యర్కష్టఖాయేషు జన్మతశ్చేన్నవిధ్యతే ।
సుతత్ర్యంకాద్యష్టమాంత్య సంస్థితై రింసుజశ్శుభరి ॥

ఇతినారదః.

తా॥ జన్మరాశిమొదలు బుధుండు ౩-౪-౬-౮-౧౦-౧౧ స్థానముల లోనుండగా ౩-౩-౯-౧౨-౧౨లలో నితరగ్రహంబులచే విద్ధుడైశుభుండనం బడును. వ్యతిరేకముగానున్న నశుభుండైనను వాముడిద్ధుడగుటచేత శుభుండ గును. బుధునికి చంద్రవేధలేదు. విద్ధుడుకాక యితరస్థానములలోన శుభుండ నిభావము.

౧3౪. గురుగోచర విచారము.

శ్లో॥ శరాబ్ధిద్వ్యంత్యగోదిగ్ద్వ్యవహ్ని రుద్రాగ్నిభిఃక్రమాత్ ।
జన్మరాశేర్గురుశ్శ్రేష్ఠోగ్రహైర్యదినవిధ్యతే ॥ 30౪ ॥

ఇతినారదః.

తా॥ గురుండు జన్మరాశినుండి ౫-౭-౯-౭౧ స్థానములలోనుండగా, శ-౧౭-౧౦-3-3 స్థానములలో నుగ్రహంబులచేత, శుభఫలదుండు, వ్యతిరేకముగాండి పాపుడైనను వామవిద్ధచేశుభుం డనంబడును. విద్ధలేకతక్కిన 2 స్థానములలోనుండిన నశుభుండని భావము.

౧౩౫. శుక్రగోచర విచారము.

శ్లో॥ జన్మభాదాసుతాష్టాంకాంత్యా యేష్విష్టోనవిధ్యతే ।
భార్గవోమృత్యుసప్తాద్య స్వాంకేశాయారివహ్నిగై ॥

ఇతినారదః.

తా॥ జన్మరాశ్యాదిగా ౧-౭-3-౪-౫-౯-౭-౧౧ స్థానములయందుండగా ౮-౭-౧-౧౦-౯-౫-౧౧-౬-3 స్థానగతగ్రహంబులచేత విద్ధుండైన; వ్యతిరేకమున వామవిద్ధుడై, మొత్తముమీద స్థానంబులలో శుభఫలదాయకుండనంబడును. తక్కినమూటిలోమాత్రమశుభుండు.

౧౩౬. వేధావిచారప్రయోజనము.

శ్లో॥ అపవిద్ధోగ్రహఃకశ్చిన్నదదాతిశుభంఫలం ।
వామవేధవిధానేన త్వశుభోపిశుభప్రదః ॥ 30౬ ॥
అత స్తద్విధంమూలం విచార్యవఫలంవదేత్ ।
హిమాద్రివింధ్యయోర్మధ్యే వేధజంతద్గ్రహాలయాత్ ॥
ఉజ్ఝా త్వాద్విధంవేధంయోగ్రహజ్ఞోబలంవదేత్ ।
సమ్యఙ్నావచనాభాప్తిహాస్యం యాతిజనైస్సదా ॥ 30౭ ॥

తా॥ సైనచెప్పినట్లు విద్ధుడుకాని గ్రహము శుభఫలదాయకుండు కాచాలదు. వామవేధవిధానముచే గ్రహము అశుభుండైనను శుభఫలదుండగును. కావున నావేధావిచారంబును సమూలంబుగా చక్కగానెఱింగి ఫలముచెప్పవలయును. ఈవేధావిచారము హిమవంతంబునకును వింధ్యపర్వతంబునకును. నడుమనుండువారికి ముఖ్యమైనది-తక్కినవారికినీవిచారములవలదు. ఈద్వివిధవేధ నెఱుంగక గ్రహబలంబును చెప్పునట్టి జోయిసుండు అనత్యవాదియనంబడి జనులచే పరిహసింపంబడును అనికశ్యపవచనంబులు. ఇంక సామాన్యముగా నంతట నందటికిని విహితనిషిద్ధస్థానఫలంబులు విధిరత్నంబనుగ్రంథమున చెప్పంబడియున్నది. అదియెట్లనిన;—

౧౩-వ. సూర్యాద్వాద శభావసంచారఫలము.

శ్లో॥ స్థానంజన్మని నాశయేద్ధనకరే కుర్యాద్ద్వితీయేభయం ।
దుశ్చిక్యశ్రియమాతనోతిహిబుకేమానక్షయంయచ్చతి॥
సైన్యంపంచమగకికరోతి రిపుహాషష్ఠోర్థహానష్టమే ।
వీడామష్టమగకికరోతిపరుషాం కాంతిక్షయంధర్మగరి ॥

శ్లో॥ కర్మసిద్ధిజనకస్తు కర్మగో ।
విత్తలాభకృదథాయసంస్థితః ॥
ద్రవ్యనాశజనితామహాపదం ।
యచ్చతివ్యయగతో దివాకరః ॥ ౩౧౦ ॥

తా॥ (విశేషసూచన — ఈగోచారఫలమును జన్మకాలమునందు కుండలిలో చంద్రుడుండెడు రాశిజన్మ రాశియనరుబడును. అదిమొదలుతత్తత్ స్థానములకు గ్రహములచ్చినప్పుడు శ్లో॥ కోక్తఫలంబులు జరుగుచుండుననునది సామాన్యముగాలోక విదితవిషయము. ఆదిగాక, జన్మకాలకుండలిలో నేయే గ్రహము ఏయే రాశిలోనుండునో నాయాగ్రహగోచారమును చూచునప్పుడు ఆగ్రహముండినరాశినుండి తత్తత్ స్థానఫలంబును కూడనీప్రకారముగాగ్రహింపవలయును. ఇదిజ్యోతిస్సంప్రదాయపద్ధతిగానున్నది.) సూర్యుడు జన్మరాశ్యాదిగా, ౧లో స్థాననాశనము. ౨లోభయము. 3లోసంపద. ౪లో గౌరవహాని. ౫లో దీనత్వము. ౬లో శత్రునాశము. ౭లో ధనహాని. ౮పీడనము. ౯లో తేజోహాని. ౧౦లో సత్కర్మసిద్ధి ౧౧లో ధనలాభము. ౧౨లో ధననాశమువలన మహావిపత్తు;— పేటిని కలుగజేయుచుండును.

౧3వ. చంద్రద్వాదశ భావసంచారఫలము.

శ్లో॥ జన్మన్యన్నంవిశతిహిమగు ర్విత్తనాశంద్వితీయే ।
దద్యాద్ధర్మవ్యంసహజభవనేకు ఙ్మీరోగంచతుర్థే॥
కార్యేనాశంతనయగృహగోవి త్తలాభంచషష్ఠే ।
ద్యూనేద్రవ్యంయువతిసహితంమృత్యుసంస్థోపమృత్యుం॥

శ్లో॥ నృపభయంకురుతే నవమస్థశీ ।
దశమధామగతస్తు మహాత్సుఖం ॥
వివిధమాయగతఃి కురుతేధనం ।
వ్యయగతస్తురుజంధన సంక్షయం ॥ 3౧-౩ ॥

సంపత్ కుమార్ మేడవరపు

తా॥ చంద్రుఁడు జన్మరాశ్యాదిగా—౧లో అన్నసౌఖ్యమును, ౩లో ధనహానిని. ౩లో ద్రవ్యలాభమును, ౪లో కడుపునొప్పిని, ౫లో కార్యనాశమును, ౬లో ధనలాభమును, ౭(స్త్రీ)లో ధనలాభమును, ౮లో అపమృత్యుభయమును, ౯లో రాజభయమును, ౧౦లో మహాసౌఖ్యమును, ౧౧లో స్త్రీధననసుఖమును, ౧౨లో రోషమునుధన హానినికూడనిచ్చుచుండును.

౧౩౯. కుజద్వాదశభావచారఫలం.

శ్లో॥ ప్రథమగృహగతశ్చ క్షోణీసూనుఃకరోత్యరిజంభయం ।
తుపయతిధనంవి తస్థానేతృతీయగతోర్థదః ॥
అరిభయమతశ్చ పాతాలేర్థాక్షీణోతిహి పంచమే ।
రిపుగృహగతశ్చ కుర్యాద్విత్తం రుజంమదనస్థితశ్చ॥ ౩౧౩ ॥

శ్లో॥ జనయతినిధనస్థశ్శత్రుబాధాంధరాజో ।
దిశతినవమసంస్థం కాయపీడామతీవ ॥
శుభమఖిదశమస్థోలాభ గోభూరిలాభం ।
వ్యయభవనగతోసౌవ్యాధ్య నర్థార్థనాశం ॥ ౩౧౪ ॥

తా॥ అంగారకుండు జన్మరాశ్యాదిగా; ౧ శత్రుభయమును, ౨ ధనక్షయమును, ౩ ధనలాభమును, ౪ శత్రుభయమును, ౫ ధనహానిని, ౬ ధనలాభమును, ౭ రోగమును, ౮ శత్రుబాధను, ౯ దేహసంకటమును, ౧౦ శుభమును, ౧౧ మిక్కిలి లాభమును, ౧౨ రోగకష్టనష్టంబులను కలుగ జేయుచుండును.

౧౪౦. బుధద్వాదశభావచారఫలము.

శ్లో॥ బుధధీప్రథమగోభయం దిశతిబంధమర్థేధనే ।
ధనంరిపుభయాన్వితం సహజగశ్చతుర్థోర్థదం ॥
అనివ్యక్తికరోభవే త్తనయగోరిగం స్థానదం ।
కరోతిమదనస్థితో బహువిధాంశరీరవ్యథాం ॥ 3౧౪ ॥

శ్లో॥ అష్టమేశశిసుతేధనవృద్ధిం ।
ధర్మగస్తుమహతీం తనుపీడాం ॥
కర్మగస్సుఖమథాయగ తార్థం ।
ద్వాదశోభవతి వి త్తవినాశం ॥ 3౧౬ ॥

తా॥ బుధుడు జన్మరాశ్యాదిగా; ౧ భయమును, ౨ బంధనమును, ౩ శత్రుభయముతోచేరిన ధనమును, ౪ ధనలాభమును, ౫ సుఖములేకయుండుటను, ౬ స్థానలాభమును, ౭ అనేకవిధశరీరబాధలను, ౮ ధనవృద్ధిని, ౯ మిక్కిలిదేహపీడను, ౧౦ సుఖమును, ౧౧ ధనమును, ౧౨ ధననాశనమును వరుసగా కలుగ జేయుచుండును.

౧౪౧. గురుద్వాదశభావ చారఫలము.

శ్లో॥ భయంజన్మన్యార్థ్యోజనయతి ధనస్థోర్థమతులం ।
తృతీయేంగక్లేశం దిశతిచ చతుర్థేర్థవిలయం ॥
సుఖంపుత్రస్థానేసుజమపిచ కుర్యాదరిగృహే ।
గురుమూర్త్యనేపూజాం ధననిచయనాశంచనిధనే ॥3౧౭ ॥

శ్లో॥ ధర్మగతోక్షనవృద్ధికర స్సూర్య ।
ద్వితృతీయోదశమేఽమరపూజ్యకరి ।
స్థానధనానిదదాతిసచాయే ।
ద్వాదశగ స్తను మానసపీడాం ॥ 3౧౯ ॥

తా॥ గురుండు జన్మరాశ్యాదిగా; ౧ భయమును, ౩ విశేషధనలాభమును, 3 దేహకష్టమును, ౪ ధననాశనమును, ౫ సౌఖ్యమును, ౬ రోగమును, ౭ పూజ్యతను, ౮ ధననాశనమును, ౯ ధనవృద్ధిని, ౧౦ ధననాశనమును, ౧౧ సుఖవసతిని ధనలాభమునుకూడ, ౧౨ మనోదేహపీడను, ఫలనగా కలుగజేయుచుండును.

౧౪_౨. శుక్రద్వాదశ భావసంచార ఫలము.

శ్లో॥ జన్మన్యర్థక్షయకరో భృగుర్ద్యూనస్థదోర్థే ।
దుశ్చిక్యగస్సుఖకరో ధనదశ్చతుర్థే ॥
స్యాత్పుత్రద స్తనయగోఽరిగతోరివృద్ధిం
శోకప్రదోమదనగోనిధనేర్థదాతా ॥ 3౧౯ ॥

శ్లో॥ జనయతివివిధాంబరాణిధర్మే ।
నస్సుఖకరోదశమస్థితస్తుశుక్రః ॥
ధననిచయకరస్సలాభసంస్థో ।
వ్యయభవనే విధనాగమంకరోతి ॥ 3_౨౦ ॥

తా॥ శుక్రుండు జన్మరాశ్యాదిగా; ౧ శత్రుక్షయమును, ౨ధనలాభమును, 3 సౌఖ్యమును, ౪ ధనలాభమును, ౫ సంతానలాభమును, ౬ శత్రువృద్ధిని, ౭ దుఃఖమును, ౮ ధనలాభమును, ౯ మంచిస్త్రీలాభమును, ౧౦ సౌఖ్యనష్టమును, ౧౧ ధనలాభమును, ౧౨ ధనలాభమును, వరుసగా కలుగజేయుచుండును.

౧౨3. శన్యాదిద్వాదశ భావసంచారము.

శ్లో॥ విత్తభ్రంశంరుగాప్తిం దినకరతనయే జన్మరాశింప్రపన్నే।
విత్తక్లేశంద్వితీయేధనహరణకృతిం విత్తలాభంతృతీయే।
పాతాలేశేత్రుపుష్టింసుఖవనగతిరిపుత్రభృత్యార్థనాశం।
షష్ఠేస్థానేర్థలాభం జనయతిమదనేదోషసం ఘూతమూ
ర్ధ్ని॥ 3_౭౧ ॥ శరీరపీడాం నిధనేచధర్మే ।
ధనక్షయం కర్మణిదోమనస్యం ।
ఉపాంత్యగోవిత్తమనర్థమంత్యే ।
శనిర్దశాహ్నీత్య వదద్వసిష్ఠః ॥ 3_౭౨ ॥

తా॥ శనైశ్చరుండు జన్మరాశ్యాదిగా, ౧ రోగప్రాప్తిని ధననాశమును, ౨ ద్రవ్యకష్టమును, 3 పోగొట్టుబడిన ద్రవ్యలాభమును; ౪ శత్రువృద్ధిని, ౫ పుత్రుల భృత్యుల ధనములు యొక్కకష్టమును, ౬ ధనలాభమును, ౭ అనేకదోషములను, ౮ దేహపీడనమును, ౯ ధనక్షయమును, ౧౦ చింతాసంతాపమును, ౧౧ ధనలాభమును, ౧౨ ధననష్టమును; వరుసగా కలుగజేయును.

సంపత్ కుమార్ మేడవరపు

౧౪౪. రాహుద్వాదశభావ సంచారము.

శ్లో॥ రాహుర్జన్మగతోభయం చకలహంసౌభాగ్యమానక్షయం।
విత్తభ్రంశమహాసుఖంనృపభయం చార్థక్షయంయచ్ఛతి॥
సంతాపంకలహంచవిత్తమధికం శీఘ్రంవినాశంనృణాం।
కేతుస్తత్ఫలమేవరాశిషుభవే చ్ఛ్రంసంతిగర్గాదయః॥

తా॥ రాహువు జన్మరాశ్యాదిగా; ౧ భయమును, ౨ కలహమును, 3 సౌభాగ్యమును, ౪ గౌరవహానిని, ౫ ధనక్షయమును, ౬ మిక్కిలిసుఖమును, ౭ రాజభయమును, ౮ ధనక్షయమును, ౯ సంతాపమును, ౧౦ కలహమును, ౧౧ అధికధనలాభమును, ౧౨ హానిని; వరుసగా కలుగంజేయుచుండును. కేతువుకూడ రాహువువలెనే ఫలము నిచ్చువాడుగా నుండునని యిట్లు నవగ్రహములకును గోచారఫలంబులు వసిష్ఠగర్గాదులచే చెప్పంబడినవి.

౧౪౫. గ్రహఫల పరిపాకసీయమము.

శ్లో॥ ఋక్షసంధిగతాశ్చేట్టా రాశిసంధిగతాగ్రహాః॥
ఏష్యరాశేః ఫలందద్యుః వక్రీ తద్విపరీతగం ॥ 3-౧౪॥

తా॥ సామాన్యముగాగ్రహములు నక్షత్రసంధిని రాశిసంధిని పొందినపుడు పోబోవురాశియొక్క ఫలమునే కలుగ జేయుచుందురు. అయిన వక్రాచారమునందిన గ్రహము వెనుకటి (పూర్వ) రాశిఫలమునే ఇచ్చునని కమలాసన వచనము.

౧౪౬. గోచారబలము చాలనపుడు వర్జ్యములు.

శ్లో॥ అకాలచర్యాం మృగయాంచసాహసం ।
సుదూరయానంగజవాజివాహనం ॥
గృహేపరేషాంగమనంవివర్జయే ।
ద్గ్రహేషురాజ్ఞావిషమస్థితేషుహి ॥ 3-౫౫ ॥

REGISTERED MADRAS.

తా॥ కాలోచితముకాని పనులను, వేటను. సాహసకార్యములను, దూరప్రయాణమును, అశ్వగజాది వాహనములను, ఇంటికి అన్యులరాకపోకలను, అనగా వివాహోపనాయనాద్యుత్సవంబులను మొదలగువాటిని గోచారగ్రహ బలము చాలనప్పుడు చేయరాదని శ్రీపత్యాచార్యవచనము.

౧౪౭ గోచారగ్రహబలము చాలనపుడు శాంతిముఖ్యము.

శ్లో॥ గ్రహేషువిషమస్థేషు యశ్శాంతింనకరోతినరః ।
అర్థహానించమరణం చాశ్నుతేసర్వసంకటం ॥ 3-౫౬ ॥
మాసిమాస్యయనేవైవ చంద్రసూర్యగ్రహేపివా ।
విషువత్త్రికసంక్రాంతౌ వ్యతీపాతే దినక్షయే॥ 3-౫౭ ॥

తా॥ గోచారబలము చాలనపుడు అనగా ప్రాగుక్తంబులైన శుభేతరస్థానంబులలో గ్రహములు సంచరించునపుడు ఎవడు శాంతినిచేయక మానునో, వాఁడు ధనక్షయమును లేక మరణమునందును. ఆశాంతిని ప్రతిమాసమువచ్చు నయనప్రవేశకాలంబులలోనైనను, సూర్యచంద్రగ్రహణ కాలంబు

లలోనైనను, మేపాడినసంక్రమణ కాలంబులలోను, వ్యతిపాత యోగములు వానిను, అపమతిథిలోసు శాంతిచేసి కొనినగునని వసిష్ఠవచనంబులు.

౧౪౮. శాంత్యనావశ్యక సూచనలు.

శ్లో॥ సౌమ్యేక్షితేనిష్టఫలఠి శుభదఠి పాపవీక్షితఠి ।
నిష్ఫలాతౌగ్రహాస్వేనశత్రుణాచ్చావలోకితఃఽ ॥3_౨౮॥
నీచరాశిగతస్స్వస్యశత్రుక్షేత్రగతోపివా ।
శుభాశుభఫలంనైవ దద్యాద స్తంగతేపివా ॥ 3_౨౯ ॥

తా॥ అనిష్టఫలము నిచ్చుగ్రహము, శుభగ్రహముచేత చూడబడినను, శుభమునుచేయుగ్రహము అశుభగ్రహముచేత చూడబడినను, గ్రహము తన శత్రుగ్రహము చేదృష్టుడైనను, నీచరాశిగతుండైనను శత్రుక్షేత్రమనందుండినను, అస్తంగతుండైనను, ఆగ్రహము శుభమును గాని అశుభమునుగాని ఫలమునుచేయజాలనివాడు (కావున నట్టిగ్రహమునకు శాంతియనావశ్యకమని తానుగానేర్పడును.) అనివసిష్ఠ వచనంబులు.

౧౪౯. రాహుగోచరఫలవిశేషము.

శ్లో॥ జన్మక్షే నిధనంగ్రహేజనిభతోఘాతఠి క్షతిఠిశ్రీర్వ్యథ్యా ।
చింతాసౌఖ్యకలత్రదౌష్ట్యమృతయఠిస్యుర్మానసాశ
స్సుఖం ॥ లాభోపాయ ఇతిక్రమాత్తదశుభధ్వస్త్యైజప

స్వర్ణగో । దానంశాంతిరథోగ్రహం త్వశుభదంనోవీర్య్యమూహుడి పరే ॥ 330 ॥

తా॥ గోచార ప్రస్తావమువలన గ్రహనక్షత్రఫలమును, గ్రహణీయరాహుగోచరఫలమును, గ్రహణాశుభ ప్రతీకారమును, దుష్టగ్రహణదర్శననిషేధమును, ముహూర్తచింతామణికారులిట్లు చెప్పియున్నారు—జన్మనక్షత్రమున గ్రహణముసంభవించితే ఆనక్షత్రమువారికి మరణభయము. ''యస్యైవజన్మనక్షత్రేగ్రస్యేతే శశిభాస్కరా । తజ్జాతానాం భవేత్పీడాయేన రాశ్శాంతివర్జితాః'' అనివసిష్ఠవచనము గానదానికిశాంతిచేసినా భయము లేదు. (ఇచ్చటవిశేషము—''యస్యరాజ్యస్యనక్షత్రే స్వర్భానురుపరజ్యతే। రాజ్యభంగంసు హృన్నాశంమరణం చాత్రనిర్దిశేత్॥'' అనిభార్గవీయ వచనముగాఉన రాజ్యాభిషేకమయిన నక్షత్రమున గ్రహణముసంభవించిన నప్పుడుతప్పక శాంతికార్యమును చక్కగాచేయించవలయును. లేనిచో రాజ్యమునకు రాజునకును హానిసంభవించునుగాన రాజపురోహితులకది జ్ఞప్తియుండదగినవిషయము.) ఇక జన్మరాశిలోగ్రహణము సంభవించితే భూతమనగా శరీరపీడనము. ౨ వరాశిలో ద్రవ్యనాశము. 3లో సంపద, ౪లో దేహపీడ. ౫లో చింత, పుత్రాదులకు తొందరయును. ౬ సౌఖ్యము. ౭ కళత్రదుఃఖము(స్త్రీమరణము. ౮లో అపమృత్యుభయము. ౯లో మానహాని. ౧౦లో సుఖము. ౧౧లో లాభము. ౧౨ లో మృత్యుభయము. '' అర్కశశినోష్ణాన్నాసమధ్యేగ్రహే'' అనిదైవజ్ఞమనోహర వచ

నమగావున ఈ రాశిఫలములు ఒ మాసములవరకు ననువర్తించుచుండునని యెఱుంగనగును. ఇక దీనికై "సువర్ణనిర్మితంనాగం సత్రిలంతా మ్రభాజనం । సదక్షిణంసవస్త్రంచశ్రోత్రియాయ నివేదయేత్ । సౌవర్ణంరాజతంవాపి బింబంకృత్వాస్వశక్తితః। ఉపరాగోద్భవ క్లేశచ్ఛిదేవి ప్రాయకల్పయేత్ ॥ దానమంత్రస్తు ॥ తమోమయ మహాభీమసోమసూర్య విమర్దన । హేమనాగప్రదానేన మమ శాంతిప్రదోభవ" అనిదైవజ్ఞమునోహర ప్రమాణముగావున యభోక్త శాంతిచేత సుఖేమముగల్గును. మఱియు "గోదానంభూ మిదానంచస్వ ర్ణదానంవిశేషతః। గ్రహణేక్లేశనాశాయ దైవజ్ఞాయనివేదయే త్" అనిస్కాందవచనము. మఱియునిచ్చట దేశవిశేషమునుగాని పాత్రవి శేషమునుగాని ద్రవ్యవిశేషమునుగాని అపేక్షించవలసినదిలేదు. "సర్వం గంగాసమంతోయం నక్షేత్రబ్రహ్మసమాద్విజాః। సర్వభూమిఃకురు క్షేత్రం గ్రహణే చంద్రసూర్యయోః" అనివ్యాసవచనము. ఇచ్చ టకొందఱు గ్రహణము మేఘాచ్ఛాదితమై కనుబడకపోయినను, గ్రుడ్డివా రికిని, బాలవృద్ధాతురులకును శాంత్యాదికమకర్తరాదందుఱు. ఫలితాంశమే మునిన నేవిధముగానైనను రాహుపీడగాన పరిహరించుకొనుట శ్రేయస్కర ము. ఇట్టివిషయంబులు జ్యోతిషికులకు సగ్రాహ్యము.

౧౫౦. చంద్రబలమున విశేషము.

శ్లో॥ పాపగ్రహేణసంయుక్తం పాపజామిత్రసంస్థితం ।
పాపద్వయమధ్యగతశ్శుభోప్యశుభదశ్శశీ ॥ 330 ॥
అనిష్టస్థానసంస్థోపిభవేచ్ఛుభకరశ్శశీ ॥
సౌమ్యభాగేధిమిత్రాంశే గురుణావాపివీక్షితే ॥ 33౧ ॥

తా॥ గోచరవర్తిచంద్రునికి విశేషముచెప్పబడినది. ఎట్లనిన, ఆచంద్రుడు శుభుడుగానుండినను, వానితోపాపగ్రహము చేరియుండినను, వానికిస్థమమున పాపగ్రహముండినను, ఇరుగెలంకులలో పాపగ్రహమున్నను, అట్టిచంద్రుడు తానియ్యవలసిన శుభఫలము నప్పుడివ్వడు. గోచరవశమున ననిష్టస్థానగతుడైన చంద్రుండును సౌమ్యభాగలలోనుండినను అధిమిత్రాంశలోనుండినను గురునిచేతచూడంబడియున్నను అప్పుడనిష్టఫలమునివ్వక శుభఫలప్రదుండైయుండును. అని రాజమార్తండవచనము.

౧౫౧. పక్షానుసారము చంద్రునిఫలము.

శ్లో॥ మాసాదీందుశ్శుభోయస్య తత్పక్షస్తస్యశోభనం ।
కృష్ణాదించాత్వశుభదేశుభంతద్వ్యత్యయేన్యథా॥333॥

తా॥ శుక్లపక్షప్రతిపదలో చంద్రుడు శుభుండుగానుండిన నాపక్షమంతయును శుభమే. కృష్ణప్రతిపదలో చంద్రుడశుభుడుగానుండిన నాపక్షమంతయును శుభండగానేయుండును. దీనికి వ్యత్యస్తమైనచో ఫలవ్యత్యా

సమనగా, శుక్లాదినీ అశుభుడైన నాపత్యమంతయును అశుభుండు. కృష్ణాదిని శుభుడైన చోనాపత్యమంతయును అశుభుండైయుండును కావున ప్రతిపత్తిథిలోను చంద్రబలమునెతింగికొని కాలబలమును కని పెట్టనగును.

౧౫౬. గ్రహపీడానివారక రత్నధారణము.

శ్లో॥ సూర్యాదీనాంచసంతుష్ట్యైమాణిక్యం మౌక్తికంతథా ।
సువిద్రుమంమరకతం పుష్పరాగంచవజ్రకం ॥ 33౪ ॥
నీలగోమేధవైదూర్యంధార్యం స్వస్వదృఢక్రమాత్ ।
తదశక్తౌతుసంధార్యంతత్తదోషధిమూలికాం ॥ 33౫ ॥

తా॥ సూర్యాదిగ్రహములు దుష్టస్థానగతులైయున్నపుడు వారికిప్రీత్యర్థముగా; ర. మాణిక్యము; చ-ముత్తెము; కు-పగడము; బు-పచ్చ; గు-పుష్యరాగము; శు-వజ్రము; శ-నీలము; రా-గోమేధికము; కే-వైడూర్యము; ఈరత్నములుసంధార్యములు గానుండును. దానికిగతిలేక పోయినత శ్శ్రద్ధిహములకు చెవ్వంబడియుండు మూలికలనైనను ధరింపవచ్చును. అనికశ్యపవచనము.

౧౫౩. చంద్రతారాబల విచారము.

శ్లో॥ జన్మసంపద్విపత్ క్షేమప్రత్యరిస్సాధనోవధరి ।
మిత్రంపరమమిత్రం తుజన్మభాచ్చపునఃపునః ॥ 33౬ ॥

తా॥ తనజన్మనక్షత్రము మొదలు పంచాంగదిననక్షత్రమువరకు నెంచిన సంఖ్యలో ౧ జన్మతార; ౨ సంపత్తార; 3 విపత్తార; ౪ క్షేమతార; ౫

ప్రత్యక్తార; ఓ సాధనతార; ఏ నైధనతార; ఠ మిత్రతార; ఓ పరమమిత్ర తార; మరలనిట్లే; అటువెనుకనిట్లే; వెరసి ఆ ఏ శక్రక్షత్రములు. అనినారద వచనము.

౧౫౪. ఉత్తమాధమతారలు.

శ్లో॥ జన్మతారాద్వితీయాచషష్ఠీచైవచతుర్థికా ।
అష్టమీనవమీచైవషట్-తారాశ్శుభావహా ॥ 332 ॥

తా॥ పైనచెప్పిన ఓ తారలలో ఁ జన్మతార; ఆ సంపత్తార; ఠ క్షేమతార; ఓ సాధనతార; ఠ మిత్రతార; ఓ పరమమిత్రతార; ఇవి యాఱును మంచివనియెఱుంగ వలెనని నారదవచనము.

౧౫౫. తారాబలచంద్ర బలవిచారము.

శ్లో॥ ఋక్షేపక్షేశీతరశ్మిర్బలీయాన్ ।
నప్రాధాన్యంతారకాయాస్తుతత్ర ॥
శక్త్యాయుక్తేవిద్యమానేపికాంతే ।
నస్వాతంత్ర్యంయోషితఃకిన్వాపిదృష్టం ॥ 333 ॥

తా॥ ఋక్షపక్షమునందు చంద్రుడు బలవంతుడు; అట్టిసమయమున తారాబలము ప్రధానము కాదు. శక్తియుక్తుండైన పతియుండగా పతికొకప్పుడును స్వాతంత్ర్యములేదుగదా? అని రత్నమాలావచనము.

శ్లో॥ నఖలుబలయుతేపక్షేశీతరశ్మేఃప్రభావం ।
కథితమిహహితారావీర్యమార్యైఃప్రధానం ।

అతివికలశరీరేప్రేయసిప్రోషితేవా ।
ప్రభవతిఖలుకర్తుం సర్వకార్యాణియోషా ॥ 33 ॥

తా॥ తనచెనిమిటి వికలాంగుండైనపుడును మార్గాయాసమునందుండునపుడును సమస్తకార్యంబులను స్వాతంత్ర్యముతో జరుపుటకు ఇల్లాలు ఎట్లు శక్తురాలో అట్లు; కృష్ణపక్షమునందు చంద్రబలముకన్నను తారాబలము ప్రధానమని రత్నమాలావచనము. ఈవచనంబులకు "కృష్ణేబలవతీతారా శుక్లపక్షేబలీశశీ" అనునారదవచనాధారముగలదు.

౧౫౬. దుష్టతారా పరిహారకశాంతి.

శ్లో॥ ప్రత్యరేలవణందద్యాచ్చాకందద్యాత్తృతీ జన్మసు ।
విపత్తారేగుడందద్యాన్నిధనే తిలకాంచనం ॥ 34౦ ॥

తా॥ 2వ ప్రత్యక్తారయందు లవణదానము; ౧-౧౦-౧౯వ జన్మతారలు 3టియందు శాకదానము; 3వ విపత్తారలో బెల్లముదానము; 8వనైధనతారలో తిలదానము కాంచనదానము; చెడ్డతారలలో నావశ్యకముగా కార్యము నేరవేర్చవలసి వచ్చినపుడు పైదానముల నాచరించి చేయవలయునని భావము.

౧౫౭. తారలలోనంశాది విచారము.

శ్లో॥ పర్యాయేప్రథమేవర్జ్యావిపత్ప్రత్యరినైధనాః ।
ద్వితీయేత్వంశకావర్జ్యాస్తృతీయేత్వృక్షలాశ్శుభాః॥ 34౧॥

ఆద్యాంశేవిపదిత్యాజ్యఃప్రత్యరేచరమోఽశుభరిః ।
వధేత్యాజ్యస్తృతీయోంశశ్శేషా అంశాస్తు శోభానారిః॥

తా॥ తారాబలముచూచుటలో ౯-౯నక్షత్రములు పర్యాయసంకేతములు. వీటిలోమొదటి ౯ ప్రథమపర్యాయంబనబడును. అందులో విపత్తార ప్రత్యక్తార నైధనతారలు వర్జ్యములు రెండవ ౯ నక్షత్రములు ద్వితీయపర్యాయము అందులో చెడ్డతారలలోని అంశములును వదలవలయును. మూడవ ౯ నక్షత్రములు తృతీయపర్యాయమనబడు అందులో నన్నియును శుభములునుగానే భావించవచ్చును. నక్షత్రప్రమాణముయొక్క నాల్గవభాగము అంశమనబడును. విపత్తారయందు ప్రథమాంశత్యాజ్యము. ప్రత్యక్తారయందు కడపటి నాల్గవఅంశము త్యాజ్యము. నైధనతారయందు తృతీయాంశమత్యాజ్యము. తక్కిన అంశలు శుభప్రదంబులు. అనిజగన్మోహనగ్రంథస్థ గురువచనంబులు.

౧౫౮. చంద్రుని ద్వాదశావస్థలు.

శ్లో॥ చంద్రస్యద్వాదశావస్థారాశౌరాశౌయథాక్రమాత్ ।
యాత్రోద్వాహాదికేకార్యేసంజ్ఞాతుల్యఫలప్రదాః 3౪3
షష్టిఘ్నంచంద్రనక్షత్రంతత్కలఘటికాన్వితం ।
వేదఘ్నమిషువేదాప్తమవస్థాభానుభాజితాః ॥ 3౪౪ ॥

తా॥ ప్రతిరాశిలలోను చంద్రునికి ౧౨ అవస్థలుచెప్పంబడినవి. అవి వాటిపేళ్లకుతగినట్లుఫలమిచ్చునట్టివి. వాటినికనిపెట్టుట యెట్లనిన — ప్రతిరా-

శిలోను గతనక్షత్రములకు ౬౦ గడియలమానము చొప్పున గడియలనైత్తికొని వర్తమాననక్షత్రమున ఘాను పెట్టెడు ముహూర్తమునకు అగుగడియలను చేర్చి రతో గుణించి ౪౫ చేత భాగించినదానిని ౧౨తో భాగించిన ఇన్ని యవయవస్థనుయని తెలియవచ్చును. వివాహప్రయాణాది కార్యంబులకు పేటినియుఖ్యముగా చూచికొన తగియున్నదని నారదవచనంబులు.

శ్లో॥ ప్రవాసనష్టాచమృతాజయాహాస్యారతిర్ముదా ।
సుప్తాభుక్తాజ్వరాకంపాసుస్థితిర్నామసన్ని భాఽ ॥ 3౪౫ ॥

తా॥ ౧ ప్రవాసావస్థా=దీనిలోప్రయాణక్లేశము. ౨ నష్టావస్థ=స్వత్వనష్టమగును. 3 మృతావస్థా=ఇదియప మృత్యువునిచ్చును. ౪ జయావస్థా=ఇంటు గెల్పుగలదు. ౫ హాస్యావస్థ=పరిహాసమునందును. ౬రతిః=కామసుఖదంబు. ౭ ముదావస్థా=సంతోషమబ్బును. ౮ సుప్తా=ఆలస్యముమగును. ౯ భుక్తా=భోజనసౌఖ్యము. ౧౦ జ్వరావస్థ=రోగమువచ్చును ౧౧ కంపావస్థ=భయముగల్గును. ౧౨ సుస్థితి=ఇందులో సౌఖ్యముగనుండునని ౧౨ శేష్లును కశ్యపవచనము. తెలుపుచున్నది.

౧౫౯. విధిలేనప్పుడు దుర్దోషపరిహారశాంతి.

శ్లో॥ ధేనుం శంఖంర క్తవృషం హేమపీ తాంబరద్వయం ।
శ్వేతాశ్వంకృష్ణధేనుంచకృష్ణలోహమజంక్రమాత్
స్వర్ణేనవాససీకృత్యదాతవ్యాదక్షిణాతతః ।
ఆచార్యార్థంజాపకేభ్యోబ్రాహ్మణేభ్యోథశక్తితః ॥3౪౬॥

ఏవంయశికురుతేసమ్యగ్గ్రహాయజ్ఞంనృపోత్తమ।
సర్వాన్కామానవాప్నోతిశుభస్థానఫలంలభేత్ ॥ 3౮౮॥

తా॥ (ఇచ్చట శాంతివిధానాదికము విస్తారముగా గ్రంథాంతరమునం దెఱుంగగనుము. అంతటిని వ్రాయవలయునన్న విస్తరమగును. సంగ్రహముగావ సిష్టోక్త దక్షిణాది విధినిమాత్రము చూపియున్నాను.) రవికి ఆవు, చంద్రునికి శంఖము, కుజునికి ఎఱ్ఱయెద్దు,బుధునికిసువర్ణము, గురునకు పసుపువస్త్రములు, శుక్రునికి ధవళ తురగము, శనికినల్లవావు, రాహువున కు ఇనుము, కేతువునకుమేక, ఇవిక్రమముగా దక్షిణగానునచి శాస్త్రోక్తవిధానముగా శాంతినాచరించిన నశుభస్థానగత గ్రహదోషము నివారణమగును. మఱియు మేలుగలదు.

౧౬౦. రవ్యాదులు ఫలకరులగుకాలము.

శ్లో॥ సూర్యర్శిపంచదినం శశీత్రిఘటికంభౌమోష్టవై వాసరా।
న్సప్తాహానిభృగుస్ససోమతనయోమాసద్వయంవై గురు
ష్ణాసాత్పురతోపిసూర్యతన యోరాహుశ్చమాసత్ర
యం। కేతుశ్చైవదదాతిభావిస కలంగంతవ్యరాశేఫలం॥

తా॥ గోచరఫలములను ఏగ్రహమైనను ఎప్పటినుండి యిచ్చునని రాశిప్రవేశము చేయుటకు మునుపే పూర్వరాశియందుండగా, రవి ౫దినము లు, చంద్రుడు 3 గడియలు అంగారకుండు ౮ దినములు, బుధశుక్రులు ౭

దినములు, గురుడు ౨ నెలలు, శని ౬ నెలలు, రాహుకేతువులు 3 నెలలు, ము మున్ముందే ప్రకాశించ బోవురాశిఫలము నిచ్చుట కారంభించెదరని చెప్పంబడి నది.

శ్లో॥ ఆదిత్యాదిగ్రహాదభ్యర్ణగ్నే వాగోచరేపివా ।
నక్షత్రవిశంతిభాగోర్ధ్వంపరరాశిఫలంఖలు ॥ 3౫౦ ॥

తా॥ సూర్యాది గ్రహంబులందయును లగ్నమునగాని గోచరంబున గాని ౨౫ భాగలు గడిచినపిదప, ప్రవేశించ బోవునట్టి పరరాశిఫలమునిచ్చు చుందురని జగన్మోహన వచనము.

౧౬౧. పంచాంగదోషశాంతి విచారము.

శ్లో॥ యోగస్యహేమకరణస్యచధాన్యమిందోః ।
శంఖంచతండులమణీ తిథివారయోశ్చ ॥
తారాబలాయ లవణాన్యథగాంచరాశే ।
ర్దద్యాద్ద్విజాయకనకంశుచినాడికాయాం ॥ 3౫౧ ॥

తా॥ తిథివారనక్షత్రాదులలో దోషమున్నప్పుడు విధిలేకముహూర్త మును సాధింపవలసిన, తద్దోషపరిహారార్థముగాని; అవిశుభములుగానుండిన నాశుభము అతిశయించిఫలించుటకుగాని; చెప్పబోవు దానంబులనుచేయుట మిక్కిలిశ్రేయస్కరము- ఎట్లనిన;— వారదోషమునకు రత్నదానము. తిథి దోషమునకు తండులదానము. నక్షత్రదోషమునకు లవణదానము. యోగదో షమునకు బంగారుదానము. కరణదోషములకు ధాన్య దానము. రాశిదోషము

నకు గోదానము. ఈ దానంబులను మంచిగడియ నెఱింగిచేయవలయును. అనిదీపికావచనము.

౧౬౯. గోచరరాశిలో ఫలపరిపాకకాలము.

శ్లో॥ దినకరరథిరాప్రవేశకాలే । గురుభృగుజౌ భవనస్యమధ్యయాతౌ ॥ రవిసుతశశినౌ వినిర్గమస్థే । శశితనయరిఫలదస్తుసర్వకాలం ॥ ౩౫-౨ ॥

తా॥ గ్రహములు ఏరాశిలోనున్నను ఆరాశిఫలమును, రవ్యంగారకులైనచో ప్రవేశకాలమునగాని, గురుశుక్రులైనచో మధ్యకాలమున, చంద్రశనులు రాశ్యంతము నందును, బుధుడు నిరంతరమును శుభాశుభఫల దాతలయ్యుందురని వరాహవచనము.

ఇట్లు ముహూర్తరత్నావళిలో గోచరప్రకరణము.

—నాల్గవది ముగిసెను—

ముహూర్తరత్నావళీగ్రంథమున

శివ-సంస్కారప్రకరణము.

ఆవతారిక—ఈ ముహూర్తరత్నావళిలో సంస్కారప్రకరణము చెప్పంబడుచున్నది. శ్రౌతకర్మచేతగాని స్మార్తకర్మచేతగానిపురుషుడు సం

స్కరింపంబడుటకు సంస్కారమనిపేరు. లక్షణచేత తదర్థోక్త దినశుద్ధ్యాది కంబిచ్చట సంస్కారశబ్దము చేత గ్రాహ్యంబు. కావున సంస్కారప్రకరణము ముహూర్తగ్రంథమున నావశ్యకంబైనది. ఆ సంస్కారంబులు నలువది యొనిమిది. దానిని గౌతమముహర్షి యిట్లుచూపియున్నారు;—

౧౬3. సంస్కార విచారము.

సూత్రం—"గర్భాధానం పుంసవనంసీమంతోన్నయనం జాతకర్మ నామకరణాన్నప్రాశన చౌలోపనయనం చత్వారివేదవ్రతాని స్నానం సహధర్మచారిణీ సంయోగం పంచానాంయజ్ఞానామనుష్ఠాన మష్టకా పార్వణశ్రాద్ధం శ్రావణ్యాగ్రహాయణీ చైత్రాశ్వయుజీతి సప్తపాకసంస్థా అగ్న్యాధాన మగ్నిహోత్రం దర్శపూర్ణమాసౌ చాతుర్మాస్యా న్యాగ్రయణేష్టి నిరూఢపశుబంధ సౌత్రామణీతి సప్తహవిర్యజ్ఞసంస్థా అగ్నిష్టోమోత్యగ్న్యిష్టోమ ఉక్థ ష్షోడశీవాజపేయోతిరాత్రాప్తోర్యామఇతిసప్తసోమయజ్ఞసంస్థా ఇత్యేతే చత్వారింశత్సంస్కారాః।అష్టావాత్మగుణాః దయాసర్వభూతేషు క్షాంతిరనసూయా శౌచమనాయాసో మాంగల్యమకార్పణ్యమస్పృహేతి।యస్యైతే చత్వారింశత్సంస్కారాః అష్టావాత్మ గుణాంశ్చ సబ్రాహ్మణాః సాయుజ్యమాప్నోతి" ఇతి ॥ 3౫3 ॥

తా॥ ౧ గర్భాధానంబు. (ఆహా! కలికాలమహిమయెట్టిదో? మొదటిసంస్కారమగు దీనినొక్కటిని మరువలేదుగానీ తక్కినవి ధర్మశాస్త్రములలోజీర్ణంబులగుచువచ్చె.) ౨ పుంసవనము, ౩ సీమంతోన్నయనంబు. ౪ జాతకర్మ. ౫ నామకరణము. ౬ అన్నప్రాశనము. ౭ చౌలము. ౮ ఉపనయనము. ౯-౧౦-౧౧-౧౨ నాల్గువేదవ్రతములు. ౧౩ స్నాతకవ్రతము, ౧౪ సహధర్మచారిణీ సంయోగము. ౧౫ దేవయజ్ఞము. ౧౬. పితృయజ్ఞము. ౧౭ భూతయజ్ఞము. ౧౮. మనుష్యయజ్ఞము. ౧౯ బ్రహ్మయజ్ఞము. ఇవి (౧౯)న్నీ; అష్టకాదిసప్త పాకసంస్థలు (౭) ను; అగ్న్యాధానాది సప్తహవిర్యజ్ఞసంస్థలు (౭)ను; అగ్నిష్టోమాదిసప్తసోమయజ్ఞ సంస్థలు (౭)ను; వెరసి ౪౦ సంస్కారంబులు. వీటితోడ ౧ సర్వభూతదయ; ౨ క్షాంతి; ౩ నిరసూయ; ౪ శౌచము; ౫ అనాయాసము; ౬ మాంగల్యము; ౭ అకార్పణ్యము; ౮ నైస్పృహ్యము; అసుఁ ఆత్మగుణంబులు వెరసి (౪౮) అయినది. ఇవన్నియునైవనికిగలదోవాఁడు బ్రాహ్మణుండనంబడును. అట్టిబ్రాహ్మణుడు సాయుజ్యమునందును, వాఁడుగదాఇహపరపూజ్యుండు. ఈపేళ్లనుకూడనరచియుండుమహాత్ములు కలికాలముయొక్కబ్రాహ్మణులు.

౧౬౪. సంతానమైహికాముష్మిక ఫలదంబు.

శ్లో॥ యదాగమవతఃపుంసో యదపత్యంప్రజాయతే ।
తత్తారయతిసంతత్యాపూర్వ్వేషాన్పితామహాన్ ॥
పున్నామ్నోనరకాద్యస్మాత్పితరంత్రాయతేసుతః ।
తస్మాత్పుత్రఇతిప్రోక్తఃస్వయమేవస్వయంభువా॥ ౩౫ ॥

ఇష్టందత్త మధీతంచయజ్ఞాశ్చబహుదక్షిణాః ।
సర్వం తదసత్యస్య కలాంనార్హంతిషోడశీం ॥ ౩౫ ॥
వ్రతోపవాసైర్బహుభిఃకృతంభవతిభీష్మయత్ ।
సర్వంతదనపత్యస్యమోఘుంభవతినిశ్చితం ॥ ౩౫౨ ॥

తా॥ పితృవులను తరింపజేయునది సంతానము. తండ్రిని పున్నామ నరకమునుండి తప్పించునది అపత్యంబు ఎంతచదివినా ఎంతద్రవ్యమున్నను ఎన్నివ్రతాదులను చేసినను సంతానములేకపోయినను వ్యర్థము. కావున ఆవశ్యమునకు సాటియైనది మఱియొకటి లేదుగావున సంతతికొఱకైగావా ఇష్యము శ్లాఘ్యంబని భారతము కావున గర్భాధానసంస్కార మావశ్యకంబ ని ఫలితార్థము.

౧౬౫. గర్భాధానకాలనిషేధము.

శ్లో॥ రజోదర్శనతఃపూర్వం నస్త్రీసంసర్గమాచరేత్ ।
సంసర్గంయదికుర్వీతనరకేపతిపచ్యతే ॥ ౩౫౮ ॥

తా॥ స్త్రీపుష్పిణికాకమునుపు సంసర్గమునింద్యము చేసినవానికి నరకయాతన తప్పదని భవిష్యత్పురాణవచనము (ఇహమున రాజదండన కావున సొంగములు పెట్టియాతురపడువారికి ఇదిఎచ్చరిక.)

౧౬౬. ప్రథమార్తవమానఫలంబులు.

శ్లో॥ వైద్యేస్యాత్ప్రథమర్తౌతు నారీవైధవ్యభాగినీ ।
వైశాఖేధనపుత్రాఢ్యా జ్యేష్ఠేరోగాన్వితాతథా ॥

శుచౌమృతప్రజాప్రోక్తా శ్రావణేధనధాన్యదా ।
నభస్యేదుర్భగాక్లిష్టా ఆశ్వినేచతపస్వినీ ॥ ౩౬౦ ॥
ఊర్జేప్యాయుష్మతీనారీ మార్గశీర్షేబహుప్రజా ।
పౌషేతుపుంశ్చలీనారీ మాఘేపుత్రసుఖాన్వితా ॥౩౬౧॥
ఫాల్గునేశ్రీమతీసాధ్వీ క్రమాన్నాసఫలంస్మృతం ।*॥

తా॥ తొలిసమర్త చైత్రమునందైన నామగువ విధవయగును, వైశాఖమునందైన ధనసుతసంపదగలదగును. జ్యేష్ఠమున రోగముగలదగును. ఆషాఢమున చచ్చుబిడ్డలుగలది. శ్రావణమున ధనధ్యాన్యములుగలది. భాద్రపదమున కష్టముగలదిమఱియుదుర్భగయగును. ఆశ్వయుజమున సదాచారసంపన్నురాగును. కార్తికమున నాయుస్సు గలది. మార్గశిరమున బహుపుత్రులుగలది. పుష్యమున జారిణియగును. మాఘమున పుత్రసుఖముగలది. ఫాల్గునమున పతివ్రతయయును సంపదగలదియనగునని స్మృతిచంద్రికా వచనంబులు. మఱియు నచ్చట నే;—

౧౬౭. ప్రథమార్తవ పక్షఫలము.

శ్లో॥ శుక్లపక్షేసుశీలాస్యా కృష్ణేసాకులటాభవేత్ ।
కృష్ణస్యదశమీమాయావన్మధ్యమంఫలమాదిశేత్ ॥౩౬౭॥

తా॥ తొలిసమర్త శుక్ల పక్షమునందైన నాస్త్రీ పతివ్రతయైయొప్పును. కృష్ణపక్షమున కులట యగును. కృష్ణ ౧౦కి లోపల మధ్యఫలంబని.

౧౬౮. ప్రథమార్తవ వారఫలంబులు.

శ్లో॥ రోగిణీరవివారేతు సోమవారేపతివ్రతా ।
దుఃఖితాభౌమవారేతు బుధేసౌభాగ్యసంయుతా ॥
శ్రీసంయుతాగురోర్వారే పతిభక్తాభృగోర్దినే ।
మలినామందవారేతు రాత్రావపిత్వథైవచ ॥ ౩౬౪ ॥

తా॥ తొలిసమర్తభానువారమునందైన రోగముగలదు. సోమవారమున పతివ్రత, మంగళవారమున దుఃఖపడును, బుధవారమున సౌభాగ్యముగలదు. గురువారమున ఐశ్వర్యవంతురాలు. శుక్రవారమున పతిభక్తిగలది. శనివారమున మరిరాత్రియందైనచో మలినయైయుండును.

౧౬౯. ప్రథమార్తవ లగ్నఫలములు.

శ్లో॥ మేషే సవ్యభిచారాస్యా ద్వృషభేపరభోగినీ ।
మిథునేధనభోగాఢ్యా కర్కటేవ్యభిచారిణీ ॥ ౩౬౫ ॥
పుత్రాఢ్యాసింహరాశౌతు కన్యాయాంశ్రీమతీభవేత్ ।
విచక్షణాతులాయాంచ వృశ్చికేతుపతివ్రతా ॥ ౩౬౬ ॥
దుశ్చారిణీధనుఃపూర్వే చాపరేహిపతివ్రతా ।
మకరేమానహీనాచ కుంభేనిర్ధనబంధుతా ॥ ౩౬౭ ॥
మీనేవిలక్షణాలగ్నే గ్రహసంస్థావివాహవత్ ॥ ౩౬౮ ॥

తా॥ మేషమున జారిణి. వృషభమున పరులకునుఖమిచ్చునది. మిథునమునధనభోగముగలది- కర్కాటకమున జారిణి. సింహమున పుత్రవతి. కన్యలో సంపదగలది, తులలోనేశ్వరి. వృశ్చికమున పతివ్రత. ధనురాదిని దుష్టురాలు. ధనురంతమున సుశీల. మకరమున మానహీనురాలు. కుంభమున బంధుదారిద్ర్యము. మీనమున నేశ్వరిగానుండు. మిగతగ్రహచారాదికమువివాహమునంచువలె చూడతగినదని దైవజ్ఞమనోహర వచనము.

౧౨౦. ప్రథమార్తవ శుభఫలాపవాగము.

శ్లో॥ అశుభమపిసమస్తం చార్తవంసంప్రభూతం ।
సురగురుసితయుక్తే వీక్షితేవాథలగ్నే ।
తిమిరమివకఠోరజ్యోతిరుత్పత్తికాలే ।
క్షయమఘసముపైతి ప్రాప్నుయాదీప్సితాని ॥ 3౬౯ ॥

తా॥ తొలిసమర్తులో నెన్నిదోషములున్నను లగ్నమునందు గురువుగాని శుక్రుడు కాని చేరినను; లగ్నమును చూచినను; సూర్యునియుదయముచేత చీకటినశించునట్లు సమస్తదోషంబులు పరిహారంబనిపసిష్ఠవచనము.

౧౨౧. ప్రథమార్తవకాల ఫలము.

శ్లో॥ ప్రాతఃకాలేతుసధనా సాయాహ్నేసర్వభోగినీ ।
మధ్యాహ్నేచభవేద్వేశ్యా నిశీథేవిధవాభవేత్ ॥320॥

తా॥ ప్రొద్దున తొలిసమర్తయైన ధనవంతురాలగును, సాయంకాలమున సమస్తభోగములుగలది. మధ్యాహ్నమున కులటయగును. అర్ధరాత్రిలో వైధవ్యమునంభవించునని స్మృతివచనము.

౧౭౨. ప్రథమార్తవ నక్షత్రఫలంబులు.

శ్లో॥ సుభగాచైవదుశ్శీలా వంధ్యాపుత్రసమన్వితా ।
ధర్మ్యయుక్తాప్రతఘ్నీచ పరసంతానమోదినీ ॥ 320 ॥
సుపుత్రాచైవదుష్పుత్రా పితృవేశ్మరతాసదా ।
దీనాప్రజ్ఞావతీచైవ పుత్రాఢ్యాచిత్రకారిణీ ॥ 321 ॥
సాధ్వీపతివ్రతానిత్యం సుపుత్రాకష్టచారిణీ ।
స్వకర్మనిరతాహింస్రా పుత్రపౌత్రాదిసంయుతా ॥322॥
నిత్యంధనకథాసక్తా పుత్రధాన్యసమన్వితా ।
మూర్ఖార్థాఢ్యాగుణవతీ దస్రక్షాదేఽక్రమాత్ఫలం ॥

ఇతిగర్గవచనాని.

తా॥ వరుసగా నశ్విన్యాది నక్షత్రంబులలో తొలిసమర్తు ఫలములు చెప్పంబడినవి॥ అ. క్షుద్రురాలు, భ. దుష్టస్వభావముగలది, కృ. గొడ్రాలు, రో. పుత్రవంతురాలు, మృ. ధర్మవతి, ఆర్ద్ర. వ్రతనాశని, పు. పరసంతానముచేసంతసించునది, పుష్య. సుపుత్రవతి, ఆశ్లే. దుష్పుత్రులుగలది, మ. పుట్టినింటనుండునది, పూఫ. దీనురాలు, ఉఫ. నేర్పరి, హ. పుత్రవతి, చి. చేతిపనులలోనేర్పరి, స్వా. పతివ్రత, విశా. పతివ్రత, అనూ. నత్పుత్రులుగలది, జ్యే. కష్టచారిణి, మూ. స్వధర్మాచారముగలది, పూషా. హింసించునది, ఉషా. పుత్రపౌత్రులుగలది, శ్ర. ధననంపదగలది, ధని. కుతూహలవంతు

రాలు, శత. సుతధాన్యసుఖముగలది, పూభా. భూర్భరాలు, ఊభా. ధనికురాలు, రే. గుణవతి, అవిగగవచనంబులు.

౧౮౩. ప్రథమార్తవ వస్త్రీఫలంబులు.

శ్లో॥ సుభగాశ్వేతవస్త్రీస్యా ద్దృఢవస్త్రీపతివ్రతా ।
క్షామవస్త్రీఽతీతశాస్యా న్నవవస్త్రీసుఖాన్వితా ॥౩౭॥
దుర్భగాజీర్ణవస్త్రీస్యా ద్రోగిణీరక్తవాసనా ।
నీలాంబరధరానారీ విధవాపుష్పితాయది ॥ ౩౮ ॥
మలినాంబరతోనారీ దరిద్రాస్యాద్రజస్వలా ॥ * ॥

తా॥ తొలిసమర్తలెల్లని వస్త్రీముతోనైన సుందరియగు. గట్టివలువల తోపతివ్రతయగు. పట్టువస్త్రీమున నేలగలదగు. నూతనవస్త్రీమున సుఖవంతురాలు. ప్రాతగుడ్డయైన దుర్భగయగును. ఎఱ్ఱవస్త్రీమున రోగిణియగును. నీలవస్త్రీమున్నో విధవయగును. మాసినగుడ్డలా దరిద్రురాలు. అనివసిష్ఠవచనము.

౧౮౪. ఆర్తవబిందు సంఖ్యాఫలము.

శ్లో॥ వస్త్రేఽస్మిన్విషమారక్త బిందవఃపుత్రమాప్నుయాత్ ।
సమాశ్చేత్కన్యకాచేతి ఫలంస్యాత్ప్రథమార్తవే ॥

తా॥ ప్రథమరజోదర్శనమున వస్త్రీమునంటిన బిందువులు విషమముగనుండిన పుత్రసంతానము మెండు. సమసంఖ్యగానుండిన స్త్రీసంతానము మెండు. అని వసిష్ఠవచనము.

౧౨౫. ప్రథమూర్తవ సమయవిశేషఫలము.

శ్లో॥ సంమర్దనంకాష్ఠతృణాగ్నిశూర్పాక ।
హస్తేదధానాకులటాతదాస్యాత్ ।
తల్పోపభోగైరహసిస్థితాచే ।
ద్దృష్టంరజోభాగ్యవతీతదాస్యాత్ ॥ ౩౭౮ ॥

తా॥ తొలిసమర్తయగునప్పుడు= పరక కట్టె కసవు నిప్పు చేట ఇట్టి వస్తువులనుచేత పట్టియుండిన నామగువ జారిణియగును. మంగళద్రవ్యములు గలదై పాన్పుపైయుండి రహస్యస్థలమున నయిన భాగ్యవతిగానుండును. ఆనివాసిష్ఠవచనము.

౧౨౬. నింద్యరజోదర్శనము.

శ్లో॥ అష్టమీషష్ఠ్యమారిక్తా ద్వాదశీసంక్రమేపివా ।
వైధృతౌన్యతిపాతేచ గ్రహణేచంద్రసూర్యయోరి ॥
విష్ట్యాంసంధ్యానునిద్రాయాం దుర్భగాప్రథమార్తవే ॥

తా॥ షష్ఠి, అష్టమి, అమావాస్య, చవితి, ఏకాదశి చతుర్దశి, సంక్రమణము, వైధృతి, వ్యతీపాత, సూర్యచంద్రగ్రహణములు, భద్రకరణము, సంజప్రొద్దులు, నిద్రలోను, (పరిఘయోగముయొక్క పూర్వార్ధము, ప్రతిపత్తుకూడపనికిరాదని నారదవచనము) వీటిలో తొలిసమర్తయైన నానారి దుర్భగయగునని కశ్యపవచనము.

౧౨౨. ఆర్తవస్థల విశేషఫలములు.

శ్లో॥ గ్రామాద్బహిఃపరగ్రామే వాచేత్స్యాద్వ్యభిచారిణీ।
పతివ్రతాపతిష్ఠానే సుశీలాగృహమధ్యమే ॥౩౮౧॥
గ్రామమధ్యేచవృద్ధిశ్చ విధవాచదిగంబరా।
ఉపరాగేచదుఃశీలా చాయుష్యంజలసన్నిధా॥ ౩౮౨॥
ధనమధ్యేతుకన్యాయాఃధనధాన్యసమృద్ధిదా।
శ్వేలాగ్రేదుఃఖినీభ్రష్టా తటాకేప్రథమార్తవే ॥౩౮౩॥

తా॥ తొలిసమర్త, ఊరిపెలుపటగానీ పరగ్రామమునగానీ అయిన చోజారిణి. మొగుడున్నచోటపతివ్రత. ఇంటిలోనడుమ సుశీల. గ్రామమధ్యమున నభివృద్ధిగలది, దిగంబరురాలైనవిధవ. గ్రహణసమయమున చెడునడతగలది. నీటివద్దనాయుష్యముగలది. ద్రవ్యములనడుమ ధనధాన్యవృద్ధిగలదు. కొండమీద దుఃఖముగలది. తటాకాదిజలమధ్యమున భ్రష్టురాలు. అనివసిష్ఠవచనము.

౧౨౪. రజోదర్శనా స్పృశ్యత్వము.

శ్లో॥ రజోదర్శనతోస్పృశ్యా నార్యోదినచతుష్టయం।
తతశ్శుద్ధాక్రియాస్నేతా స్సర్వావస్థాస్వియంవిధిః ॥

తా॥ సమస్తవర్ణములలోను రజోదర్శనమైన పిదప నాల్గుదినంబులు ఆస్త్రీ అస్పృశ్యయన బడును ఆమగువదేనిని అంటరాదు. పిదప పరిశుద్ధురాలు. అనినారదవచనము.

౧౭౯. అస్పృశ్యకారణ నిరూపణము.

శ్లో॥ ప్రథమేహనిచాండాలీ ద్వితీయేబ్రహ్మఘాతకీ ।
తృతీయేరజకీప్రోక్తా చతుర్థేహనిశుద్ధ్యతి ॥ ౩౮౫ ॥

తా॥ రజోదర్శనమైన దినమున నామగువ చండాలస్త్రీయనంబడును. రెండవనాడు బ్రహ్మ ఘాతుకరాలనబడు. మూడవనాడు చాకలిదనబడు. నాల్గవనాడుశుద్ధురాలగునని భరద్వాజవచనము.

౧౮౦. రజోవతికి కర్మాధికారము.

శ్లో॥ భర్తృస్పృశ్యాచతుర్థేహ్ని స్నానేనస్త్రీరజస్వలా ।
పంచమేహనియోగ్యాస్యా ద్దైవేపిత్రేచకర్మణి ॥

తా॥ స్త్రీఋతువైనపిదప నాల్గవనాడుస్నానానంతరము తనపతికి మాత్రము స్పృశ్యయనంబడి శుద్ధురాలు. ౫ వ నాడుస్నానానంతరము హవ్యకవ్యాదికర్మాధికారమునకు యోగ్యతగలదగునని ధర్మశాస్త్రవచనము.

౧౮౧. స్త్రీలకు ఋతుకాలావధి.

శ్లో॥ షోడశర్తుర్నిశాస్త్రీణాం తస్మిన్యుగ్మాసుసంవిశేత్ ।
యుగ్మాసుపుత్రాజాయంతే స్త్రియోఽయుగ్మాసురాత్రిషు ॥ ౩౮౭ ॥

తా॥ స్త్రీలు ఆర్తవమైనపిదప ౧౬ రాత్రులు ఋతురాత్రులనంబడుము. వాటిలో స్నానానంతరము సమదినములలో సంగమము సూక్తము. వి

మదినంబులలో పుంసంతానము. విషమదినంబులలో స్త్రీసంతానంబని యాజ్ఞవల్క్యవచనము.

౧౮౭. ప్రథమరజస్వలా స్నానమహూర్తము.

శ్లో॥ హస్తానిలాశ్వి మృగమైత్రవసుద్రువాఖై ర్యుతే ।
శక్రాన్వితైర్ధ్రువశుభతిథౌ శుభవాసరేచ ।
స్నాయాదథార్తవవతీ మృగపౌష్ణవాయు ।
హస్తాశ్విభూత్యభిరరం లభతేచగర్భం ॥ ౩౮౮ ॥

తా॥ హస్త, స్వాతి, అశ్విని, మృగశిర, అనూరాధ, ధనిష్ఠ, రోహిణి, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, జ్యేష్ఠ, శుభతిథులు, భద్రాదిసంక్రమాది వర్జితదినములు, శుభవారములనగా సోమబుధగురు శుక్రవారములు, ఇవి ప్రథమార్తవమున పతికి స్నానయోగ్యములు. ఇట్లుక్తకాలమున స్నానముచే సత్సంతానము అభివృద్ధినందును.

౧౮౩. దుష్టరజోదర్శనశాంతివిధానము.

శ్లో॥ ప్రభూతదోషం యదిదృశ్యతేత ।
త్ప్రుష్పంతతశ్శాంతికకర్మకార్యం ।
వివర్జయేదేవ తదైకశయ్యాం ।
యావద్రజో దర్శనమన్యథాస్రే ॥ ౩౮౯ ॥

శ్లో॥ ఈశానతోగోమయమండలేన ।
పరిస్తృతేగ్నా జుహుయాత్సదార్వాం ।

యుగ్మాంఘ్ర్యుక్తాక్తాంచ సమిత్పుష్పమాణాం ।
గాయత్రీకోంసాష్ట సహస్రసంఖ్యాం ॥ ౩౯౦ ॥

శ్లో॥ శతప్రమాణా మథవాఘహంత్రీం ।
శుభైర్యవైర్వ్యా హృతిభిస్తిలైశ్చ ।
తతస్సురానూభమి సురాన్పితౄంశ్చ ।
సంతర్పయేదన్న సువర్ణవస్త్రైరి ॥ ౩౯౧ ॥

తా॥ ఋతుకాలమున తిథ్యాది దోషములు పైనచెప్పంబడినవిసంభవించినప్పుడు, వీకశయ్యానువదలి, మంచిప్రొద్దులో మరలఋతువగునంతవరకు నిరీక్షించవలయును. ఋతుదోషమునకుశాంతి నాచరించవలయునని వసిష్ఠవచనంబులు.

౧౨౮. గర్భాధాన నిషేధకాలంబులు.

శ్లో॥ పౌష్ణద్వయేపిత్ర్యభయామ్యసార్ప ।
విష్ణుద్వయేనైధనజన్మభేషు ।
ఉత్పాతపాపగ్రహదూషితేషు ।
నకార్యమాధానమనిష్టలగ్నే ॥ ౩౯౨ ॥

శ్లో॥ ఉపప్లవేవైధృతపాతయోశ్చ ।
విష్టాకందివాపారిఘపూర్వభాగే ।
సంధ్యాసుపర్వస్వపిమాతృపిత్రో ।
ర్మృతేహ్నిపత్నీ గమనంవివర్జ్యం ॥ ౩౯౩ ॥

తా॥ జన్మనక్షత్రము, జన్మతారలు, నైధనతారలు, మూల, భరణి, ఆశ్విని, రేవతి, మఖ, ఆశ్లేష, శ్రవణధనిష్ఠలు, గ్రహణదినములు ఆనగా పూర్ణిమా అమావాస్యలు, వ్యతీపాతవైధృతులు, వ్యుత్పాతవైష్ణవులు, తలిదండ్రులు మృతినొందినతిథులు, పగలు, దివ్యాంతరిక్షోత్పాతంబులను ఉత్పాతంబులుగల్గిన దినములు, జననక్షత్రమునకుగాని జన్మరాశికిగాని జన్మలగ్నమునకుగాని చంద్ర లగ్నము, పరిఘయొక్కపూర్వార్ధము, భద్రకరణము, ఇవన్నియును పత్నీగమనమునకు తగవని వసిష్ఠవాక్యము.

౧౨౫. గర్భాధాన లగ్నవిచారము.

శ్లో॥ వృషమిథునకర్కసింహకన్యా ।
ధనుధరచాపరుషాశ్వభాభవంతి ।
యదిశుభపలశాలినోనుకూలా ।
నిధనవిశుద్ధియుతానిమేకకాలే ॥ ౩౯౪ ॥

శ్లో॥ కేంద్రాగ్నికోణేషు శుభాస్థితేషు ।
లగ్నేశశాంకేచశుభైస్సమేతే ।
పాపైస్త్రిలాభారిగతైశ్చయాయా ।
త్పుంజన్మయోగేషు చసంప్రయోగం ॥ ౩౯౫ ॥

శ్లో॥ అధానలగ్నే విషమాంశరాశౌ ।
జీవేందుజాభ్యాం యుతవీక్షితేవా ।

సంపత్ కుమార్ మేడవరపు

నానైశ్వర్యసుతస్త్వథపాపఖేచరైః ।
పాపీచమిశ్రైర్బలిభిశ్చమిశ్రరిః ॥ ౩౯-౬ ॥

శ్లో॥ ఓజర్క్షాంశేలగ్నగే వీర్యయుక్తే ।
జీవేంద్వోర్క్షోజరాశ్యంశసంస్థైరిః ।
పుంజన్మస్వామిద్వ్యత్యయేకన్యకాస్యా ।
న్మిశ్రైర్మిష్టండోద్వ్యంగగైర్ద్విత్రిజన్మ ॥ ౩౯-౭ ॥

తా॥ వృషభము, మిథునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, ధనుస్సు, మీనము, ఈలగ్నంబులు అష్టమస్థానమున గ్రహములులేక శుద్ధమైయుండిన తక్కిన గ్రహబలము లనుకూలంబుగానుండగా, నిమ్మొకమునకు ప్రశస్తంబులు. గ్రహానుకూలంబెట్లనిన;— ౧-౪-౭-౧౦-౯-౫లలో శుభగ్రహంబులును లగ్నమునచంద్రుడు శుభగ్రహయుతుడైయుండిన, పాపగ్రహములు 3-౬-౧౧లలో నుండగా. పుంజన్మయోగంబున నాధానముప్రశస్తము. పుంజన్మయోగంబెట్టిదనిన;— విషమాంశయనగా ఓజాంశలలో పులగ్నమున బుధగురుదృష్టముగాని యుతముగాని అయ్యుండగా, ఇతరపాపవీక్షణములేక యుండిన నదిపుత్రప్రదయోగము. ఓజరాశ్యంశలలోనుండెడు గురుచంద్రసూర్యులు చూచియోచేరియో బలవంతులైయుండగా, లగ్నమోజయైన పురుషప్రజాహేతువుగా నుండుననియును; అంతయును యుగ్మమైన స్త్రీప్రజాహేతువనియును; మిశ్రముపలన నపుంసకసంతానమనియును; ద్వ్యంగగ్రహబలముచేత నమడబిడ్డలయత్పత్తియని యెఱుంగనగునని వసిష్ఠవచనంబులు.

౧౪౬. విహితనక్షత్రము లనుకూలించనిచో మధ్యమ నక్షత్రములు.

శ్లో॥ చిత్రా దిత్యేతథాతిష్య తురగాచేతిమధ్యమాని ।
శేషాణ్యృక్షాణిదుష్టాని స్యుర్నిషేకాద్యకర్మణి ॥

తా॥ ప్రథమసంగ్రహమునందు—చిత్ర, పునర్వసు, పుష్యమి, అశ్విని-ఘనిష్ఠాల్లును మధ్యమంబులని బృహస్పతివచనము.

౧౪౭. సీమంతోన్నయన సంస్కారముహూర్తము.

శ్లో॥ చతుర్థేగర్భమాసేస్యా ల్సీమంతోన్నయనక్రియా ।
షష్ఠేష్టమేవాకుర్వీత సూత్రాంతరవిధానతః ॥ ౩౯ ॥

తా॥ గర్భధారణమైనపిదప ౪-౬-రావనెలలలో సీమంతోన్నయనంబు సంస్కారము కర్తవ్యముగానుండునని శౌనకవచనము.

శ్లో॥ పురుషగ్రహవారాస్యు శ్శుభాస్సీమంతకర్మణి ।
మధ్యాస్స్త్రీగ్రహవారాస్తు వర్జయేత్తునపుంసకా ॥౪౦౦॥

తా॥ సీమంతసంస్కారమునకు రవి కుజ గురు వారంబులు త్తమంబులు. చంద్రశుక్రవారంబులు మధ్యమంబులు. బుధశనివారంబులు పనికిరావని వ్యాసవచనము.

శ్లో॥ పక్షచ్ఛిద్రాంచరిక్తాంచ వినాపంచదశీంశుభాం ।
చతుర్దశీచతుర్థీచకదాచిత్తుశుభప్రదే ॥ ౪౦౧ ॥

శుభసంస్థేన్దుశానాథే చతుర్థీచచతుర్దశీ ।
పౌష్ణమాసీంప్రశంసంతి కేచిత్సీమంతకర్మణి ॥ ౪౦-౨ ॥

తా॥ ౧-౪-౧౧-౧౪-౧౫-౩౦ ఈతిథులు సీమంతమునకుపనికిరావు. తక్కినతిథులు మంచివి. చంద్రుడు శుభుడైయుండగా చవితిచతుర్దశికూడ కావచ్చుననియను, పున్నమకూడ సరిపడుననియును గురువచనంబులుగ లవు.

శ్లో॥ పూర్వపక్షశ్శుభప్రోక్తం కృష్ణశ్చాంత్యత్రికంవినా ।
పూర్వాహ్ణపవత్రాపి నాపరాహ్ణేకథంచన ॥ ౪౦౩ ॥

తా॥ శుక్లపక్షంబును కృష్ణపక్షమునుఁ౩వరకును ఎన్నడైనను తొలిప గటిలో సీమంతముప్రశస్తంబు. అపరాహ్ణమున పనికిరాదని బృహస్పతి వచనము.

శ్లో॥ శ్రవణాస్సకరఃపునర్వసు ర్మిరుతిభంచసపుష్యకోమృగఃశిరా॥

తా॥ శ్రవణము, హస్త, పునర్వసు, మూల, పుష్యమి, మృగశిర, ఈనక్షత్రంబులు సీమంతమునకు ప్రశస్తంబని రత్నమూలావచనము.

శ్లో॥ యస్యమాసాధిపోరిక్తో నీచోవాస్తంగతోపివా ।
తస్మిన్మాసేతు యంయాతి ప్రసవాత్తాభవిష్యతి ॥౪౦౪॥

తా॥ స్త్రీలకుగర్భముగల్గియుండగా నామాసాధిపతి బలవర్జితుడైనను నీచుడైనను అస్తంగతుడైనను ఆనెలలో నామెతొయించును. లేక- ప్రసవమైపోవును- అనిగర్గవచనముగావున ॥ మాసేశ్వరె బలాఢ్యేతే

నా స్థగేనపరాజితే" మాసాధిపతి బలవంతుడై అస్తంగతుండును అపజయమునందిన వాడును కానపుడు సీమంతసంస్కారము కర్తవ్యమని నారద వచనముగలదు.

శ్లో॥ కేంద్రత్రికోణోపగతైశ్చసౌమ్యై ।
దుశ్చిక్యలాభారిగతైశ్చపాపైరి ।
షడష్టలగ్నాత్యవివర్జితేందౌ ।
సీమంతకార్యం శుభదంతథైవ ॥ ౪౦౬ ॥

తా॥ ౧-౪-౭-౧౦-౫-౯లో శుభగ్రహంబులును, 3-౬-౧౧లో పాపగ్రహంబులును, ౬-౮-౧-౧౨లో చంద్రుడు లేకపోవుటయును, సీమంతకార్యమునకు ప్రశస్తంబని వసిష్ఠవచనము.

శ్లో॥ సీమంతలగ్నాదేకోపిక్రూరరి పంచాష్టరిష్ఫగరి ।
హంతిసీమంతినీంసోపి తద్గర్భంవాసంశయరి ॥ ౪౦౭ ॥

తా॥ సీమంతలగ్నమునకు ౫-౮-౧౨స్థానములలో నొకక్రూరగ్రహమున్నను ఆస్త్రీనిగాని తద్గర్భమునుగాని నశింపజేయునని కశ్యపవచనము.

శ్లో॥ లగ్నాదష్టమరాశీశరికేంద్రగశ్శుభవీక్షితరి ।
యద్యప్యష్టమభస్యోక్తం దోషమాశువ్యపోహతి ॥

తా॥ ఒకవేళనష్టమశుద్ధిలేక దోషముగల్గియున్న, నాయష్టమేశుడు కేంద్రమునందుండి శుభగ్రహదృష్టుడైనచో నాదోషమును పరిహరించునని నృసింహవచనము.

శ్లో॥ సీమంతోన్నయనంకార్యం శుభాంశేశుభలగ్నగే ।
కులీరమృగకన్యాశ్చ వర్జ్యాశ్శేషాశ్చశోభనాః ॥ ౪౦॥

తా॥ కర్కాటకమకరకన్యా లగ్నములుతప్పతక్కిన శుభలగ్నంబులలో శుభాంశలు సీమంతయోగ్యములని గగవచనము.

శ్లో॥ రోహిణ్యైంద్రవమాదిత్యం పుష్యహస్తోత్తరాత్రయం ।
పౌష్ణంవైష్ణవభంచైవ సీమంతాదిషుసంమతం ॥౪౧॥

తా॥ రోహిణి, మృగశిర,అనూరాధా, పుష్యమి, హస్త, ఉత్తర, ఉషా, ఉభా, రేవతీ, శ్రవణంబులుకూడ సీమంతయోగ్యంబులని గురువచనము గలదు.

౧౮౮. సీమంతాదులకు శుక్రాస్తమలమాస దోషములులేవు.

శ్లో॥ సీమంతజాతకాదీని ప్రాశనాంతానియానివై ।
న దోషో మలమాసస్యనూఢ్యస్యగురుశుక్రయోః॥౪౧

తా॥ సీమంతజాతకర్మాన్నప్రాశనాదులకు గుర్వస్తశుక్రాస్తమలమాస దోషములు లేవని బృహస్పతి వచనము.

౧౮౯. గర్భిణీదశమాసాధీశ్వరులు.

శ్లో॥ సితావనేయామరపూజ్యసూర్య ।
చంద్రారికసౌమ్యా దయపేందుసూర్యాః ।
మాసాధిపాస్స్యుఃక్రమశోదశైతే ।
నిపీడితోనాశయతిస్వమాసి ॥ ౪౨॥

తా॥ గర్భధారణమైనదిమొదలు మొదటినెల్లనుండి ౧౦వ-ప్రసూతి మాసపర్యంతము చెప్పబడెడువారు మాసాధీశ్వరులన్నంబడియెదరు ౧ శుక్రుడు. ౨ అంగారకుండు. 3 గురుండు. ౪ సూర్యుండు ౫ చంద్రుడు. ౬ శనైశ్చరుండు. ౭ బుధుండు. ౮ గర్భాధానలగ్నాధిపతి. ౯ చంద్రుడు. ౧౦ సూర్యుండు. ''కలలఘునాంకురాస్థి చర్మాంగజ చేతనాద్యాక్రమశోగదితా భవంతి శుభాశుభంచమాసాంధి పతేస్సదృశం''=శుక్లశోణితసన్నిపాతము, పిండము, మొలక, ఎముక, చర్మము, వెంట్రుకలు, మెదడు. మొదలగువాటియొక్క శుభాశుభంబు మాసేశ్వర బలాబలంబుననుసరించి తత్సదృశంబై యుండునని వరాహ వచనముగలదు.

౧౯౦. పుగ్ంసవనముహూర్తము.

శ్లో॥ సీమంతోన్నయనస్యోక్త తిథివాసరరాశిషు ।
పుంసవంకారయేద్విద్వాన్ సహైవేకదినేథవా ॥౪౧3॥

తా॥ సీమంతోన్నయనమునకు చెప్పంబడిన తిథివాసరాది శుద్ధలగ్నమున పుంసవన సంస్కారంబును చేయదగును. లేక సీమంతపుంసవనముల రెంటినొక్కమారే చేయవచ్చును. అని నృసింహవచనము.

౧౯౧. పుంసవనవారఫలంబులు.

శ్లో॥ సౌమ్యేమృతప్రజామందే మృత్యుర్వంధ్యాచభార్గవే ।
సోమేబుద్ధివిహీనాస్యాత్సేపాస్సర్వార్థసిద్ధిదాఽ ॥ ౪౧౪ ॥

తా॥ ఏగర్భిణికి పుగ్ంసవన సంస్కారము చేయబడునో, నాడు బుధవారమైతే ఆస్త్రీకచ్చు బిడ్డలుగలదగును. శనివారమైతే ఆమెకుమృత్యు భయము. శుక్రవారమైతే గొడ్రాలగును. సోమవారమైతే పాలులేనిదగును తక్కినవారంబులు మంచివి.

౧౯. పుగ్ంసవన ద్వైకాక్షణాంశఫలంబు.

శ్లో॥ గురుశుక్రబుధేందూనాం ద్రైకాక్షణదివసాంశకారి ।
తేషాముదయశ్చోరాశ్చ పుంసవేతిశుభావహాఃి॥౪౧॥

తా॥ పుంసవనమునందు, గురుశుక్రబుధ చంద్రులయొక్క ద్రైకాక్షణంబులును నవాంశలును హోరలును మిక్కిలి శుభప్రదంబులైయుండునని బృహస్పతివచనంబు.

౧౯3. పుంసవనమున నక్షత్రవిశేషఫలము.

శ్లో॥ హస్తార్ద్రాతిష్యమూలాని సౌమ్యేవిష్ణౌ పునర్వసుఃి ।
ప్రోష్ఠపదాద్వయంప్రోక్తమాషాఢద్వయమేవచ ॥౪౧౬
శ్రేష్ఠానికథితాన్యేవధిష్ణ్యాన్యైక్యకాదశేవతు ।
స్వాతౌతథాపుష్యాయాంచ రేవత్యాంపల్గునీద్వయే॥౪౧౭॥
అశ్విన్యాం చైవనక్షత్రే యదాపుంసవనంభవేత్ ।
నరస్సంపద్యతేదైవాద్యదాస్యాద్గురుతల్పగాఃి ॥౪౧౮ ॥
లుబ్ధోప్రస్వతనుఃిక్రూరో నారీచేష్టాలటాభవేత్ ।
శేషాణిదశధిష్ణ్యాని నిందితాని విశేషతఃి ॥ ౪౧౯ ॥

తా॥ హస్త, ఆర్ద్ర, పుష్యమి, మూల, శ్రవణము, పునర్వసు, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ;—ఇవి ౧౧నక్షత్రములు పుంసవనమునకు ప్రశస్తనక్షత్రంబులు. ఇఁక స్వాతి, మఖ, రేవతి, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని, అశ్విని;—ఈ నక్షత్రంబులలో పుంగ్సవనసంస్కారముజరిగి దైవవశమున శిశుజనించితే, ఆపురుషుడైనచో గురుతల్పగామియగును. స్త్రీయైనచో జారిణియగును. మఱియునాపురుషశిశు లుబ్ధుండును పొట్టివాడును, క్రూరుండునగును. తక్కిన ౧౦ నక్షత్రంబులు మిక్కిలి నింద్యంబులు. అని ఋషీశ్చయ వచనంబులు.

౧౯౪. గర్భరక్షార్థ విష్ణుపూజాముహూర్తాదికము.

శ్లో॥ మాస్యష్టమేచగర్భస్య కుర్యాద్విష్ణుబలిక్రియాం ।
శ్రవణేచైవరోహిణ్యాం పుష్యేచైవప్రశస్యతే ॥౪౦॥
ద్వితీయాన వమీచైవ ద్వాదశీచశుభాతిథిః ।
శుభగ్రహోదయాశ్చస్యా స్తేషాంచదివసాఅపి ॥౪౧॥
పాపాస్త్యర్యారిగాశ్చేష్టా నేష్టాసర్వేష్టమేష్టితాః ।
రంధ్రేశరిస్వాంశగస్సోమ్యేచ్ఛే స్వక్షేత్రోపచయర్క్షగః ॥
లగ్నాష్టమేశయోర్నైక్షత్రే లగ్నే శేబలసంయుతే ।
అస్తగేనిధనేశేచ నిధనేపిశుభగ్రహే ॥ ౪౨ ॥

తా॥ గర్భమునకు రావ నెలలో విష్ణుబలిక్రియను చేయనగును. దానికి శుభ కాలమును చూచికొనదగినది. అందుకుశ్రవణరోహిణీ పుష్యమీనక్షత్రం

బులును, ద్వితీయా సప్తమీద్వాదశీతిథులును, శుభగ్రహముదయించి యుండులగ్నంబులును, ప్రశస్తంబులు. అష్టమమునగ్రహమును ఉండరాదు. 3-౬-౧౧లోపాపగ్రహము లుండవలయును. అనివసిష్ఠవచనము. అష్టమాధిపతి తనయుచ్చక్షేత్రమునందుగాని తనయంశలోగాని ఉపచయర్క్షమందుగాని ఉండిన నాదోషములేదని గురువచనము. లగ్నాధిపతికిని అష్టమాధిపతికిగాని మిత్రత్వముండినను, లగ్నపతిబలిష్ఠుడైనను, అష్టమేశుడు సప్తమంబునన్నను, అష్టమమున శుభుడున్నను దోషములేదని నారదవచనము.

౧౯౫. వాసిష్ఠసంహితోక్తతత్పూజావిధి.

శ్లో॥ పీతాంబరం కృష్ణవర్ణం శంఖచక్రగదాంబుజం।
వైకుంఠవాసినంవిష్ణుం మృత్కుంభేస్థాపయేత్తతః ॥

శ్లో॥ విష్ణోస్స్వరూపంకనకేన కృత్వాతల్లింగమంపై రథగం
ధపుష్పైఃం ॥ వస్త్రైక్షతైర్గుగ్గులు ధూపదీపైర్నైవేద్య
తాంబూల ఫలైశ్చసమ్యక్ ॥ ౪౩౫ ॥

శ్లో॥ విష్ణుంస్వదేవతాపూజాం గర్భాణాంరక్షణాయచ ।
బ్రాహ్మణాయప్రదాతవ్యా ప్రతిమావస్త్రసంయుతా ॥

తా॥ నూతనకుంభమున సువర్ణ విష్ణుప్రతిమనునిచి కులదేవతతో విధ్యుక్తముగా పూజించి గర్భరక్షణార్థముగా బ్రాహ్మణునికి దానమునొసంగవలయుననివసిష్ఠసంహితా వచనంబులు.

౧౯౬ జాతకర్మ విధానకాలము.

శ్లో॥ శ్రుత్వాజాతంపితాపుత్రం సచైలంస్నానమాచరేత్ ।
ఉత్తరాభిముఖోభూత్వా నద్యాంవా దేవఖాతకే ॥

తా॥ తండ్రికొడుకుపుట్టెనను మాటనువినినవెంటనే ఉత్తరాభిముఖుండై నదిలోగాని దేవఖాతమునగా గుంటలోగాని సచేలావగాహన స్నానమును చేయవలెనని వసిష్ఠవచనము.

శ్లో॥ యస్మిన్ముహూర్తేజనితఃకుమార ।
తస్మిన్విధేయం ఖలుజాతకర్మ ।
సంతర్ప్యదేవాన్సపితౄన్ద్విజాంశ్చ ।
సువర్ణగోభూతిల కాంస్యవస్త్రైః ॥ ౪౨౮ ॥

తా॥ ఏముహూర్తమున జననమో ఆముహూర్తమునందు జాతకర్మ సంస్కారమును చేయవలయుననియును వసిష్ఠవచనము. అదియెందువల్లనని:—

శ్లో॥ యావన్నోచ్ఛిద్యతేనాలం తావన్నాప్నోతిసూతకం ।
ప్రాజ్ఞాభివర్ధనాత్పుంసోజాతకర్మవిధీయతె ॥ ౪౨౯ ॥

తా॥ బొడ్డుకోయువరకు పురుడను సూతకములేదు గావున, బొడ్డుకోయుటకుమునుపే జాతకర్మసంస్కారమును చేయవలయునని జైమినివచనము.

శ్లో॥ తస్మిన్ జన్మముహూర్తేతు సూతకాంతేతథాశిశోః ।
జాతకర్మచకర్తవ్యం పిత్రృపూజనపూర్వకం ॥ ౪౩౦ ॥

తా॥ జననకాలమున తప్పిపోయిన, పురుడువెళ్లిన పిదపయైనను తప్పక పిత్రృపూజాపురస్సరంబుగా జాతకర్మసంస్కారమును జరిగించితీరవలయునని నారదసంహితావచనము.

౧౯౭. జాతకర్మ ప్రయోజనము.

శ్లో॥ జాతకర్మక్రియాంకుర్యా త్పుత్రాయుశ్శ్రీవివృద్ధయే ।
గ్రహదోషవినాశాయ సూతికాఽశుభవిచ్ఛిదే ।
కుమారగ్రహనాశాయపుంసాం సత్త్వవివృద్ధయే ॥

తా॥ పుత్రునికి ఆయుస్సుపచయాభివృద్ధియగుటకును, గ్రహదోషములు పరిహారంబగుటకును సూతికాదిపీడలు తొలగుటకును. పుంస్త్వసంపాదనమునకును. జాతకర్మసంస్కారము ముఖ్యంబయ్యె.

౧౯౮. నామకరణవిధాన ముహూర్తకాలము.

శ్లో॥ ఏకాదశేహ్ని విప్రాణాంక్షత్రియాణాంత్రయోదశే ॥
వైశ్యానాంషోడశేనామమాసాంతేశూద్రజన్మనః॥ ౪౩౧॥

తా॥ బ్రాహ్మణులకు ౧౧ వ-నాడు; క్షత్రియులకు ౧౩ వ-నాడు వైశ్యులకు ౧౬ వ-నాడు; శూద్రులకు 30 దినములైన పిదప-నామకరణసంస్కారము నియతంబని సారసంగ్రహవచనము.

శ్లో॥ నామధేయందశమ్యాంతుద్వాదశ్యాంచాస్యకారయేత్।
పుణ్యేతిథౌముహూర్తేవానక్షత్రేవాగుణాన్వితే॥౪33॥

తా॥ ౧౧ వ-నాడుగాని ౧౩ వ నాడుగాని శుభతిథి ముహూర్తము నందు గుణయుక్తనక్షత్రమున నామకరణంబు కర్తవ్యంబని మనువచనము. (ఇదిబ్రాహ్మణమాత్రవిషయము).

౧౯౯. నామకర్మ విశేషవిచారము.

శ్లో॥ ఉక్తకాలేప్రకర్తవ్యాద్విజా నామఖిలాఃక్రియాఃగ।
అతితేషుచకాలేషుకర్తవ్యాశ్చోత్తరాయణే ॥ ౪3౪ ॥
సురేజ్యేష్యసురేజ్యేవానాస్తగేనచవార్ధకే ।
శుభలగ్నేశుభాంశేచశుభేహ్నిశుభవాసరే ॥ ౪3౫ ॥
చంద్రతారాబలోపేతేనైధనోదయవర్జితే।
పూర్వాస్త్రేషుత్రిపక్షర్క్షచరస్థిరమృదూడుషు ॥ ౪3౬ ॥
నామమంగలఘోషైశ్చరహస్యందక్షిణశ్రుతౌ ॥

తా॥ ఉక్తకాలాతిక్రమణంబున, గురుశుక్రాస్తాది దోషంబులులేక, చంద్రతారాబలయుక్తంబగు శుభవార తిథ్యాదులనెఱింగి, చరస్థిరమృదుసంజ్ఞానక్షత్రంబులలో నామకరణము కావలసియుండునని కశ్యపవచనము.

౧౯౦. నామకరణ ప్రయోజనంబు.

శ్లో॥ నామాఖిలస్యవ్యవహారహేతుఃి।
శుభావహంకర్మసుభాగ్యహేతుఃి ॥

నామైన్నవకీర్తిం లభతేమనుష్య ।
స్తతద్విప్రశస్తం ఖలునామకర్మ ॥ ౮౩౭ ॥

తా॥ సమస్తలోకవ్యవహారంబులకును కారణంబును, భాగ్యమును, శుభమును కలుగజేయునదియును, మనుష్యుడుకీర్తినందుటకు హేతువును, అగునది నామకరణంబు. అనిగురువచనము.

౨౦౧. జన్మనక్షత్రానుగుణ నామకరణంబు విహితంబు

శ్లో॥ చూచేచోలాపదేప్వాద్యేలీలూలేలోయమస్యభే ।
ఆ ఈ ఉ ఏ ఇమేగ్నేభే ఓ వావీవ్రుతథాకభే ॥౮౩౮॥
వెవ్రోకాకీమ్యగేఖ్యాతారి కూఘుంజచ్ఛాస్తుచాద్రభే ।
కేకోహాహీత్యదితిభేహూహేహూఢాచపుష్యభే ॥౮౩౯॥
డీడూడేడో ఇమేసార్పేమామీమూమే మఖాభిదే ।
మోటాటీటూతథాభాగ్యేటోటోపాప్యర్యమర్క్షగే ॥
పూషణాడాతథాహస్తేనేపోరారీతిచిత్రభే ।
రూరేరోతాతథాస్వాతౌతీతూతై తోద్వైద్వభే ॥ ౮౪౦ ॥
నానీనూనేక్రమాన్మైత్రేనోయాయీయూతథేంద్రభే ।
యేయోబాబీతిమూలాఖ్యేభూధాఫాఢాజలస్యభే ॥౮౪౧॥
భేభోజాజీతివిశ్వఖ్యేజూజేజోభాభ్యజిద్భవేత్ ।
ఖేఖూఖేఖో శ్రుతౌజ్ఞేయూగాగీగూగే చవాసవే ॥ ౮౪౩ ॥

గో సాసీసూజలేశశ్శ్రేకనేసో దాదీష్ట్యజాంఘ్రిభే ।
దూరుఇథాతథోపాంత్యే దేదోచాచీతిహృష్ణభే ॥ ౪౪౪ ॥
ఇతిప్రోక్తాఇమేపద్యేవర్ణానామాదిజాఃస్ఫుటాఃి ।
జ్ఞేయామేషాదిరాశీనాం నవభిర్నవభిఃి పదైఃి ॥ ౪౪౫ ॥

తా॥ వరుసగాశ్వన్యాదులకు "చూచేచోలా" అశ్వినికి, అనియిట్లు నక్షత్రమునొక్కొక్కనాల్గుపాదంబులకు నాల్గేసి అక్షరంబులు చెప్పంబడినవి. దీనిచేత "చూడామణి-చేరమరాజు-చొక్కనాథం-లావణ్యేశ"- ఇత్యాదినామంబులను తత్తన్నక్షత్ర పాదంబులలో జనించినవారికి నక్షత్రనామంబులని పెట్టతగినదియని ఫలితాంశము. ఇదిశతపదచక్రోద్ధారక్రమము. "తదక్షరాదికంనామ యస్మిన్ధిష్ణ్యేతదక్షరం" అనిప్రోక్తంబైనది.

౨౦౨. మాసనామకరణంబు.

శ్లో॥ చైత్రాదిమాసనామానివైకుంఠోథజనార్దనఃి
ఉపేంద్రోయజ్ఞపురుషోవాసుదేవస్త్రివిక్రమఃి ॥ ౪౪౬ ॥
యోగీశఃపుండరీకాక్షఃి కృష్ణోనంతోచ్యుతస్తథా ।
చక్రధారీతిచైత్రాదిక్రమాదాహుర్మనీషిణఃి ॥ ౪౪౭ ॥

తా॥ చైత్రవైశాఖాది మాసంబులలో జనించినవారికి వరుసగా వైకుంఠజనార్దనాది నామంబులు వసిష్ఠోక్తంబులైయున్నవి. ఈనక్షత్రమాస

నామంబులు ఈముహూర్తప్రకరణంబు నందేలయని శకింపవలదు. ప్రమాచారదోష శాంత్యాదివి చారంబులలో నావశ్యకంబైవచ్చును.

౨౦౩. ప్రసూతాస్నాన ముహూర్తము.

శ్లో॥ ఉత్తరాత్రయరోహిణ్యాఃసౌమ్యర్క్షపవనరేవతీ।
ప్రసూతావనితాస్నాయాద్ధస్తమైత్రాశ్వినీషుచ ॥౨౨౮॥

స్నాతాప్రసూతాప్యనుతాబుధేన।
స్నాతాచమధ్యాభృగునందనేన॥
సారేమృతిఃక్షీరహతిశ్చసోమే।
పుత్రార్థలాభోరవిజీవభౌమే॥ ౨౨౯ ॥

తా॥ ఉత్తర- ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, మృగశిర, స్వాతి, రేవతి, హస్త అనూరాధ, అశ్విని, ఈనక్షత్రంబులలో ప్రసూతాస్నానము ప్రశస్తము. బుధవారమున స్నానముచేసిన నసుతయగు. శుక్రవారస్నానము వంధ్యాత్వమునిచ్చును. శనివారము. మృతినిచ్చును సోమవారమున పాలుక్షీణించును, కావున భానుమంగళ గురువారంబులు ప్రసూతాస్నానమునకు ప్రశస్తంబులని వైద్యవల్లభవచనంబులు.

౨౦౪. ప్రసూతాస్నాననిషిద్ధ నక్షత్రములు.

శ్లో॥ భరణీకృత్తికామూలమార్ద్రాపుష్యాశ్లిపునర్వసుః।
మఘాచిత్రావిశాఖాచశ్రవణోదశమస్థా ॥ ౨౩౦ ॥

ఏషుమందేబుధేవారే సూతస్నానంనకారయేత్ ।
యదిస్నానంప్రకుర్వీత పునస్నానంతిర్నవిద్యతే ॥ ౪౫౧ ॥

తా॥ కృత్తిక, భరణి, ఆర్ద్రి, పునర్వసు, పుష్యము, చిత్ర, విశాఖ, మూల, శ్రవణ, నక్షత్రంబులును దశమనక్షత్రంమన జన్మనక్షత్రమునకు ౧౦-వ నక్షత్రంబును;—పనికిరావు, వీట్లలో స్నానముచేసిన మరలకానుపు లరుదుగనగునని దైవజ్ఞులనోహార వచనంబులు.

౨౦౫. బాలక స్తన్యపాన ముహూర్తము.

శ్లో॥ రిక్తాంభామంపరిత్యజ్యవిష్టింపాతం సవైధృతిం ।
మృదుధ్రువక్షిప్రభేషు స్తన్యపానంహితంశిశోరి॥ ౪౬౨ ॥

తా॥ చవితి, ఏకాదశి, చతుర్దశి తిథులను; భద్రకరణమును; వైధృతి వ్యతీపాతలనువదలి— మృదుధ్రువక్షిప్రనక్షత్రంబులలో ప్రథమస్తన్య పానము చేయింపనగును. అని గోవింద పండితీయ వచనము.

౨౦౬. దంతజనన ఫలవిచారము.

శ్లో॥ ప్రథమేదంతజననాత్స్వయమేవవినశ్యతి ।
ద్వితీయేభ్రాతరంహంతితృతీయేభగినీంతథా ॥ ౪౫౩ ॥
చతుర్థేమాతరంహంతిపంచమేచాత్మనోగ్రజం।
షష్ఠేచమంత్రజీవీస్యాత్సప్తమేపితృసౌఖ్యదం ॥ ౪౫౪ ॥
అష్టమేపుష్టిజనకోనవమేలభతేధనం ।
లభతేదశమేమాంసిసౌఖ్యమేకాదశేపివా ॥ ౪౫౫ ॥

ద్వాదశేభనవస్థంప త్రిర్దంతానాంజననేఫలం ।
తత్రశాంతిర్విపక్తవ్యాపాద్యోక్తాశుభలిప్సునా॥౪౫౬ ॥

తా॥ పుట్టినబిడ్డకు జననాదిగా మొదటినెలలోనే పండ్లుపుట్టిన నాశి శుజీవించదు. ౩వ-నెలలోభ్రాతృహాని. మూడవనెలలో అకాలమృహాని, ౪వ నెలలోతల్లినిచంపును. ౫వనెలలోపెద్దన్నకుకష్టము, ౬వనెలలో మంత్రాలోచనతోబ్రతుకును. ౭వనెలలో తండ్రికిమంచిది. ౮వనెల దేహపుష్టినిచ్చును. ౯వ నెల-ధనలాభమగును. ౧౦వనెలలోసౌఖ్యము. ౧౧వది యునశ్లో. ౧౨ వది-సంపదనొదవించును. కావున ౫ నెలలలోపుగా దంతజననమైన చో పద్మపురాణోక్తశాంతిని శ్రేయస్కాములు చేయనగును. అని చండేశ్వరవచనంబులు.

౨౦౭. డోలారోపణమునకు డోలాచక్రము.

శ్లో॥ సూర్యభాచ్చంద్రభంయావత్పంచపంచచతుర్దిశం ॥
మధ్యేతుసప్తదేయానిదోలికాచక్రఉత్తమే ॥ ౪౫౭ ॥
పూర్వభాగేనిరోగత్వం దక్షిణేమరణంధ్రువం ।
పశ్చిమేతుక్షయోబాలఉత్తరేవ్యాధిసంభవం ॥ ౪౫౮ ॥
శేషేషుసప్తధిష్ణ్యేషుబాలకస్యసుఖంభవేత్ ।
డోలాచక్రమిదంజ్ఞేయంమునిభిః పరికల్పితం ॥ ౪౫౯ ॥

తా॥ డోలాస్థాపనమనగా తొట్లపెట్టుటలో;— సూర్యుడుండెడు నక్షత్రమునుండి నాడుచంద్రుడుండెడు నక్షత్రమువరకు గణనముచేసి;—

నాల్గుదికుల-లకును అయిదేసినక్షత్రములనుడుమ ఒనక్షత్రంబులను చూచికొనునది. అందు మొదటి ౫ పూర్వనక్షత్రములు వాటిలోచంద్రుడుండిన నాశిశువుకారోగ్యము. పిదప ౫ దక్షిణనక్షత్రములు వాటిలో శిశుమరణము. పశ్చిమనక్షత్రములు ౫ టిలో బాలకుడుకృశించును. ఉత్తరనక్షత్రములు ౫, వాటిలో రోగసంభవము. తక్కిన ౭ నక్షత్రంబులు శిశువుకు సుఖదంబులు కావున నీనారదోక్త చక్రమునను సరించి తొట్లపెట్టించుట శ్రేయస్కరము.

౩౮. అవసరప్రాప్తమగు డోలాముహూర్తము.

శ్లో॥ డోలారోహస్తుకర్తవ్యోదశమేద్వాదశేపివా ।
షోడశేదివసేవాపిద్వాత్రింశద్దివసేపివా ॥ ౪౬ ॥

తా॥ జననాదిగా ౧౧, ౧౩, ౧౬, 3౨ వ-దినములనాడు యథాసంభవముగా డోలారోహణము కావచ్చునని గురువచము. అనగానివి సముచితోక్తకాలంబులు.

శ్లో॥ ఉగ్రేంద్రమూలాహిశివాగ్నివజ్ర్యం ।
శస్తేందునాయుక్తితిలగ్నయోగే ।
విష్ణ్వంబుమాపుత్రయమాహవజ్ర్యం ।
మాందోలికారోహణమత్రశస్తం ॥ ౪౬-౧ ॥

తా॥ ఉగ్రనక్షత్రంబులు, ఆశ్లేష, ఆర్ద్ర, కృత్తిక, మూల, జ్యేష్ఠ, వీట్లనువదలి తక్కిన నక్షత్రంబులలో శుభచంద్రయుక్త తిథిలగ్నయోగం

బులలోను;— భద్ర, మంగళ, శనివారములుఁవిడిచి తక్కిన వారంబులలోను డోలాగోహణము ప్రశస్తంబని దీపికావచనము.

౨౦౯. నిష్క్రమణ ముహూర్తము.

శ్లో॥ గృహాన్నిష్క్రమణంసూనోశ్చతుర్థేమాసికారయేత్ ।
యాత్రోక్తేసమయేమాసితృతీయేద్వాదశేహని॥౧౬౩॥

తా॥ గృహనిష్క్రమణమనగా పుట్టిన బిడ్డను ఇంటినుండి మఱియొక మంచితావుకు తీసికొనివెడలుట. దీనికి ౪ వ నెల ప్రశస్తమని "చతుర్థే మాసికర్తవ్యంశిశోర్నిష్క్రమణంగృహాత్" అనిమనుపచనంబు నుగలదు. ౧౩ వ దినము, ౩ వ నెల, ౪ వ నెల, ప్రయాణప్రకరణోక్త శుభతిథివారనక్షత్ర లగ్నశుద్ధిగల సమయము ప్రశస్తంబగునని గురుపచనము.

శ్లో॥ మైత్రమాదిత్యపుష్యోచరోహిణీచశుభావహా ।
ఋషాళిమేషావర్జాస్యుస్తథైవాధోముఖానిచ ॥౧౬౪॥
సతాంతువారవర్గాశ్చశుభదాస్తూదయాస్తథా ।
కేంద్రత్రికోణగాస్యాన్మాంద్యపాపాష్టమత్రిలాభగారి॥

తా॥ అధోముఖనక్షత్రంబులు, కూడదు, అనూరాధ, పుష్యమి, రోహిణి, పునర్వసు, ఈనక్షత్రంబులు నుత్తమంబులు, మీనమేషవృశ్చిక లగ్నంబులుకూడదు. తక్కినవి మేలు, శుభవారములలో శుభలగ్నమునకేంద్ర త్రికోణంబులలో శుభగ్రహంబులును 3-౬-౧౧లో పాపగ్రహంబులునుండగా ప్రథమనిష్క్రమణమునకు ప్రశస్తంబని ముహూర్తసంగ్రహవచనము.

అచ్చటనే "ఉపనిష్క్రమణేశస్తామాత్తులోవాహయేచ్ఛిశుం"-మేనమామ బిడ్డనెత్తుకొని యింటినుండి వెడలుట ప్రశస్త మనియున్నది.

శ్లో॥ అథనిష్క్రమణంనామగృహోత్పత్తిమనిర్దమం ।
అకృతాయాంక్రియాయాంస్యాదాయుశ్శ్రీనాశనంశిశోః।
కృతేసంపద్వివృద్ధిస్స్యాదాయుర్వర్ధనమేవచ ॥ ౪౬౨ ॥

తా॥ ఈయింటినుండి ప్రథమనిర్గమనమనునది ఉక్తకాలమున చేయకపోయినను అనుక్తకాలమున చేసినను బిడ్డకు ఆయుస్సంపదలు క్షీణించును. కావున నుక్తకాలమున చేసి ఆయుస్సంపదలనందదగునని బృహస్పతి వచనము.

౨౧౦. శిశువుకు సూర్యచంద్రాగ్నులను కాన్పించుట.

శ్లో॥ తృతీయేమాసికర్తవ్యంశిశోస్సూర్యస్యదర్శనం ।
చతుర్థేమాసికర్తవ్యమగ్నేశ్చంద్రస్యదర్శనం ॥ ౪౬౩ ॥

తా॥ పుట్టినబిడ్డకు మూడవనెలలో సూర్యునిని, నాలవనెలలో చంద్రాగ్నులను చూపించవలయునని యమవచనము.

౨౧౧. సూతికాజలపూజా ముహూర్తము.

శ్లో॥ ఏకత్రింశేవాసరేవాద్వితీయే ।
జన్మర్క్షేవాశుద్ధలగ్నేసుకూలే ॥
శంఖేక్షీరంసంనిదధ్యాచ్ఛిశూనాం ।
వక్ష్యేధాత్రీపూజ్యపూజాంవిధాయ ॥ ౪౬౪ ॥

తా॥ ౫౧వ దినమునందుగాని ౫౩వ దినమునందుగాని బాలింతయైన ది, జన్మనక్షత్రమునందైనను; శుభలగ్నాదిశుద్ధియనుకూలముగానుండెడువేళ లో జలపూజను పెద్దలకు మ్రొక్కుటను ఆచరించి శంఖమునందు పాలు నింపి బిడ్డకు పోయనగును.

౨౧౨. అన్నప్రాశనమునకు కాలము.

శ్లో॥ యుగ్మేషుమాసేషుచషష్ఠమాసా ।
తన్మవత్సరేవానియతంశిశూనాం ।
అయుగ్మమాసేషుచకన్యకానాం ।
నవాన్నసంప్రాశనమిష్టమేతత్ ॥ ౫౬౭ ॥

తా॥ మొగబిడ్డలకు ౬ వ నెలమొదలు సమమాసములలోనన గా ౬-౮-౧౦-౧౨ వ నెలలోను; ఆడబిడ్డలకు ౫-౭-౯-౧౧ వ నెలలలోను; అన్నప్రాశనకు నకాలము గానుండునని వసిష్ఠవచనము—

౨౧౩. అన్నప్రాశనకు ముహూర్తము.

శ్లో॥ దశమేశుద్ధినయుక్తేశుభలగ్నేశుభాంశకే ।
శుక్లపక్షేచపూర్వాహ్ణేసౌమ్యయుక్తనిరీక్షితే ॥౫౬౮॥
స్థిరస్థలాభగైరిపావైరికేంద్రధీధర్మగైశ్శుభైరి।
వ్యంత్యారినిధనస్థేన చంద్రేణప్రాశనంశుభం ॥౫౬౯॥

తా॥ అన్నప్రాశనకు శుభలగ్నము, శుభాంశ, పూర్వాహ్ణము, శుభ్రగ్రహయోగము, శుభగ్రహదృష్టి:— లగ్నమునకు ౧-౪-౪ లోను ౯-౫లోను శుభగ్రహంబులును. ౩-౬-౧౧లో పాపగ్రహంబులు నుండవలయును, ౧౦వ యిటిలో నేగ్రహమునుఁడుండకు శుద్ధముగా నుండనగును. (“చరస్థిరమృదు క్షిప్రనక్షత్రేషుశుభేదినే ”=అనుకశ్యపవచనమునను సరించి చరస్థిరమృదు క్షిప్రనక్షత్రంబులలో నన్నప్రాశనముప్రశస్తము.) ఇట్లు నారద వచనం బులుగలవు.

౧౧౪. అన్నప్రాశనశుజన్మనక్షత్ర ప్రాశస్త్యము.

శ్లో॥ పట్టబంధనచౌలాన్నప్రాశనేచోపనాయనే ।
శుభదంజన్మనక్షత్రమశుభంత్వన్యకర్మణి ॥ ౪౭౦ ॥

తా॥ పట్టాభిషేకము, చౌలము, అన్నప్రాశనము, ఉపనయనము;— వీట్లలోజన్మనక్షత్రముప్రశస్తంబైనది. తక్కినవాట్లలోనశుభము. అనినారద వచనముగలదు. అయినను, జన్మతారయేప్రశస్తముగాని జన్మనక్షత్రము తగదని లల్లవాక్యముగలదు ఎట్లనిన;—

శ్లో॥ హిత్వైకంజన్మఋక్షంద్వితారేజన్మసంజ్ఞితేశుభదే ।
ఉద్వాహోపనయేయాత్రాయామన్నభోజనేక్రూరే
కార్యే ॥ ౪౭౧ ॥

తా॥ జన్మనక్షత్రమువదలి, జన్మనంజ్ఞగల శుభకరమగు రెండుతారల నగా ౧౦-౧౯ వ నక్షత్రములలో వివాహోపనయనయాత్రాన్న భోజ

నాదులు కావచ్చును. అన్న ప్రాశనాన్న భోజనశబ్దములకు సాధారణముగానే కార్థమని పీయూషసుధాకర కారునిమతము. కొండఱువాపి కనవాన్న భోజనమనకే అన్నభోజనమనివివరించెదరు.

శ్లో॥ జన్మర్క్షైకమనక్షత్రతేఆధానర్క్షైచవర్జయేత్ ।
కర్ణవేధంతథాయానంక్షురకర్మాన్న భోజనం ॥ ౪౭-౨ ॥

తా॥ జన్మనక్షత్రమునందును ౧౦ యవనక్షత్రమునందును ఆధాననక్షత్రమునందును కర్ణవేధను ప్రయాణమును క్షౌరమును అన్నభోజనమును చేయరాదని గురువచనము. ఇచ్చటవాపికనవాన్న భోజనమనియర్థము వ్యాఖ్యాన కారులమతము.

౧౧౫. అన్నప్రాశనలగ్నప్రవాస్థితిఫలము.

శ్లో॥ కుష్ఠిలగ్నగతేసూర్యేక్షీణ చంద్రేచభిక్షుకరి ।
సత్రదరిపూర్ణచంద్రేస్యాత్కుజేపి త్రరుజార్తిదం ॥ ౪౭౩॥
బుధేజ్ఞానీగురౌభోగీదీర్ఘాయుర్భాగ్యవాన్నిశే ।
వాతరోగీశనౌరాహౌకేతౌచాన్నవివర్జితం ॥ ౪౭౪ ॥

తా॥ లగ్నమున, సూర్యుడున్న కుష్ఠరోగము, క్షీణచంద్రుడున్న భిక్షు మెత్తును; పూర్ణచంద్రుడున్న శత్రుభయంచును. కుజుడున్న పిత్తరోగియగును జ్ఞుడున్న జ్ఞానియగును; గురుడున్న భోగియగును; శుక్రుడున్నభాగ్యయుర్యోగవంతుడగును; శని రాహువులున్న వాతరోగియగును; కేతువున్న అన్న ములేనివాడగును. అనివసిష్ఠవచనములు.

౨౧౬. సందర్భవశమున పూర్ణచంద్రలక్షణము.

శ్లో॥ సంపూర్ణేందూభయాష్టమ్యోరిమధ్యేందుపూర్ణసంజ్ఞకః।
విన్యస్తేందూభయాష్టమ్యోర్మధ్యే సౌక్షీణసంజ్ఞకః॥౪౭॥

తా॥ శుక్లాష్టమిమొదలు కృష్ణాష్టమివరకు చంద్రుడు పూర్ణచంద్రుండనియును; కృష్ణాష్టమిమొదలు శుక్లాష్టమివరకు క్షీణచంద్రుండనియును సంకేతము గల్గియుండునని వసిష్ఠవచనము.

౨౧౭. భూమ్యుపవేశన ముహూర్తము.

శ్లో॥ పంచమేచతథామాసిభూమూతముపవేశయేత్ ।
తత్రసర్వ్వేగ్రహాశ్శస్తాభౌమోరామవిశేషతః ॥ ౪౮ ॥
తిథించవర్జయేద్రిక్తాం శస్తానిశ్రుణుభానిమే ।
ఉత్తరాత్రితయంసౌమ్యంపుష్యఋక్షంశక్రదైవతం॥౪౯
ప్రాజాపత్యంచహస్తంచశస్తమాశ్వినమిత్రభం ।
వరాహంపూజయేద్దేవంపృథివీంచతథాగ్రహాన్ ॥ ౫౦॥

తా॥ పుట్టినబాలకునిని ౫-వ నెలలో నేలమీఁదకూర్చుండ బెట్టవలయును. అప్పుడు గ్రహములు బలవంతులుగ నుండవలయు. ముఖ్యముగా నంగారకుఁడు బలిష్ఠుడైయుండగా, రిక్తాతిథియనగా ౪-౧౧-౧౪ తిథులుతప్ప తక్కిన శుభతిథులలో రోహిణి ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర మృగశిర జ్యేష్ఠ అనూరాధ అశ్విని పుష్యమిహస్తయను ౧౦ నక్షత్రంబుల

లో శుభముహూర్తమున్నడుముకు పట్టుదారముకట్టి వస్త్రముచుట్టి, పరాహస్వామిని భూదేవతను నవగ్రహములను పూజించి, బిడ్డను భూమిమీద కూర్చుండ బెట్టవలయును. అనిపద్మ పురాణవచనములు. అచ్చటనే తన్మంత్రంబులను చెప్పంబడినవి. ఎట్లనిన;—

శ్లో॥ రక్షైనంవసుధేదేవి సదాసర్వగతంశుభే ।
ఆయుష్కరమాణం నిఖిలం నిక్షిపస్వహరిప్రియే ॥ ౪౭ ॥
అచిరాదాయుష స్తస్యయేకే చిత్పరిపంథినఃి ।
జీవితారోగ్యవి త్తేషునిర్దహస్వాచిరేణతాన్ ॥ ౪౮ ॥
ధారిణ్యశేషభూతానాం మాత స్త్వమధికాస్యసి ।
కుమారంపాహిమాత స్త్వంబ్రహ్మతదనుమన్యతాం ॥
తస్యోపవేశనం కృత్వాభూమౌబ్రాహ్మణ భోజనం ।
తతఃకృత్వాతతఃకార్యముత్సవంపూర్వవద్ద్విజ॥ ౪౯ ॥

తా॥ పైమంత్ర శ్లోకములతో భూదేవతను పూజించి, ప్రార్థనచేసి బిడ్డను నేలమీద కూర్చుండబెట్టి, బ్రాహ్మణ సమారాధనజేసినపిదప నారతి మొదలగు నుత్సవములను చేయునగును.

౧౧౮. అసమయమున జీవికాపరీక్షణము.

శ్లో॥ తస్మిన్కాలేస్థాపయే త్తత్పురస్తాత్ ।
వస్త్రం శస్త్రం పుస్తకంలేఖనీంచ ।

స్వర్ణం రూప్యంయచ్చగృహ్ణాతిబాలఃతై
తైరాజీవేత్తస్య వృత్తిర్విధిష్టా ॥ ౪౮ 3॥

తా॥ బిడ్డను నేలమీద కూర్చుండబెట్టి నపుడు, బిడ్డ యెదుట వస్త్రమును ఆయుధమును పుస్తకమును కలమును బంగారును వెండిని పెట్టవలయును. వాట్లలో నాబాలకుడు దేనినిచేతిదీసి కొనునో వానిజీవనవృత్తి తన్మూలకంబుగా పరిణమించునని యెఱుంగనగునని ముహూర్త చింతామణి వచనము. సామాన్యముగా నీజీవికాపరీక్షణంబును అన్నప్రాశన సమయమునే చేయుట శిష్టాచారంబుగానున్నదని పీయూషధారకారుల నయభిప్రాయము.

౩౧౯. శిశువుకు తాంబూలభక్షణ ముహూర్తము.

శ్లో॥ మూలాదితిద్రవిణతిష్యకరోత్తరాసు ।
పౌష్ణాశ్వివిష్ణురజనీకరశక్రభేషు ॥
వారేషుసూర్యశశిజీవసితేందుజానాం ।
తాంబూలభక్షణవిధిఃకథితశ్శిశూనాం ॥ ౪౮౪ ॥

తా॥ "సార్ధమాస వ్యత్యేపూగం తాంబూలం వాశిసోర్హితం" పుట్టినబిడ్డకు ౭౫ నెలలో వక్కాగాని తాంబూలముగాని హితకరమైనది?, అనుచందేశ్వర వచనానుసారముగా; దీపి కాగ్రంథమున నాయాచారము గలవారికిట్లు కాలము విధింపబడుచున్నది—

౨౨౧, కర్ణవేధ ముహూర్తము.

శ్లో॥ యోజన్మమాసే క్షురకర్మయాత్రాం ।
కర్ణస్యవేధం కురుతేహిమోహాత్ ॥
మూఢస్సరోగీధన పుత్రనాశం ।
ప్రాప్నోతిగూఢం నిధనంతదాశు ॥ ౧౪౫ ॥

తా॥ ఎవడుజన్మ మాసమునందు క్షౌరకర్మను ప్రయాణమును చెవులు కుట్టుటను చేయునో వాడురోగియగును, ధనపుత్రహానిగల్గును, మఱియు గుట్టుగా మృతినందునని వ్యాసవచనము.

శ్లో॥ నజన్మమాసేనచనైత్రభేమే ।
నజన్మతారాసు హరౌప్రసుప్తే ॥
తిథావరిక్తే నచవిష్టిదుష్టే
కర్ణస్యవేధో నసమానవమే ॥ ౧౪౬ ॥

తా॥ చెవులుకుట్టుటకు ఈచెప్పబోవు కాలములుతగవు. ఏవియనిన-- జన్మమాసము, చైత్రము, పుష్యమాసము, జన్మనక్షత్రము ౧౦-౧౯వ తారలును, ఆషాఢశుక్ల ౧౧ మొదలు కార్తికశుక్ల ౧౩ వరకును, రిక్తాతిథులును, భద్రకరణము, సరియేండ్లనగా ౨-౪-౬ ఇట్టివయుస్సు వత్సరంబులును తగవు. అనిపద్యవహారసముచ్చయ వచనము.

శ్లో॥ కార్తికేపౌషమాసేవా చైత్రేవాఫాల్గునేపివా ।
కర్ణవేధంప్రశంసంతి శుక్లేపక్షేశుభేహని ॥ ౧౪౭ ॥

తా॥ కార్తికమున, పుష్యమున, చైత్రమున, ఫాల్గునమునకూడ. శుక్ల పక్షశుభదినమున కర్ణవేధకావచ్చునని వ్యాసవచనము. చైవచనమునకు విరోధము గానున్నచైనను; ఇచ్చట మేషచైత్రము కావచ్చును. మకరపుష్యము గ్రాహ్యము; కార్తిక శుక్ల ౧౩ మొదలు గ్రాహ్యము; అనియెఱుంగనగును.

శ్లో॥ పుష్యేధనిష్ఠాస్వదితౌహరీందు ।
శ్వాట్వైత్రికరేజ్యేతిసృషూత్తరాసు ॥
దస్రేసమైత్రేప్యథకర్ణవేధో ।
నేష్టాశ్చనర్వోష్టమరాశిసంస్థే ॥ ౪౮ ॥

తా॥ శ్రవణము, ధనిష్ఠ, పునర్వసు, పుష్యమి, చిత్ర, అనూరాధ, మృగశిర, రేవతి, అశ్విని, హస్త, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలు నను; చెవులుకుట్టుటకు తగిననక్షత్రంబులు. తక్కినవిపనికిరావనుట. మఱియు, తత్తారల లగ్నమునకు ఆ వయింటిలో నేగ్రహము లేకశుద్ధముగా నుండవలయునని గగవచనము.

శ్లో॥ కర్ణవేధోవినిర్దేశ్యో లగ్నసంస్థేబృహస్పతౌ ।
తదభావేన్యకేంద్రస్థేతదభావేత్రికోణగే ॥ ౪౯ ॥

తా॥ చెవులుకుట్టునపుడు తత్తారలలగ్నమున గురుడుండుట మిక్కిలిమంచిది. అదిసంభవించనిచో ౪-౭-౧౦-వ యిండ్లలో నైనయుండవలె అట్లు లేకపోయిన ౩-౬-లలో నైనయుమంచిది. ముఖ్యముగా గురుబలము ప్రశస్తమయినదని గురువచనము.

౨౨౧. కర్ణవేధలో విశేషములు.

శ్లో॥ కర్ణరంధ్రోరవిచ్ఛాయానవిశేదగ్రజన్మనరి ।
తందృష్ట్వావిలయంయాంతిపుణ్యోఘుశ్చపురాతనరి॥౪౯౦

తా॥ జ్యేష్ఠపుత్రునికి చెవులుకుట్టిన నారంధ్రములు చిన్నవిగనుండనగును. అనినదానిలో సూర్యరశ్మి దూరిపడరాదు. అట్లు పడినయెడల వెనుకటి పుణ్యంబులు నశించునని దేవలవచనము.

శ్లో॥ అవిద్ధకర్ణైర్యద్భుక్తం లంబకర్ణైస్తథైవచ ।
దగ్ధకర్ణైశ్చయద్భుక్తంతద్వైరక్షాంసి గచ్ఛతి ౪౯౧ ॥

తా॥ చెవులుకుట్టు కొననివారును, ప్రేలాడు చేవులవారును, కాలిన చెవులవారును, భుజించినది రాక్షసులనుచేరును. అనిన దైవారాధనకు వీరుత గరని భావము. అని సాలంకాయనవచనము.

౨౨౨. అబ్దపూర్తి విచారము.

శ్లో॥ అబ్దేనసౌరేణశిశోస్సమాంతే ।
బాలంసుసంస్నాప్యచ జన్మధిష్ణ్యే ॥
కృత్వాయుషోవృద్ధి కరంచకర్మ ॥
తంధారయేద్వస్త్ర సువర్ణసూత్రం ॥ ౪౯౨ ॥

తా॥ బిడ్డకుసౌరమానమును పట్టిసంవత్సరాంతమున వచ్చెడు జన్మనక్షత్రమునాడు బాలకునికిమంగళస్నాన మునుచేయించి ఆయుర్వృద్ధికరంబగు

నాయుస్సూక్తహోమాది కర్మను చేయించి బంగారుమొలత్రాడు మొదలగు నాభరణంబులచేతను నూతనవస్త్రములచేతను అలంకరించి యాశీర్వదించనగునని విధిరత్నవచనము.

శ్లో॥ ఉదయవ్యాపిజన్మర్క్షం తస్మాద్గ్రాహ్యంతుజన్మతః ।
సంగవ్యాపిని ఖండర్క్షే తత్రజన్మకరంశుభం ॥ ౪౯-3 ॥

తా॥ జన్మకాలమునుండి ఉదయవ్యాపియైన జన్మనక్షత్రమెద్దియో ఆనక్షత్రమును గ్రహించవలయును; మఱియును, ఆనక్షత్రము సంగమకాలవ్యాపిగానున్నపుడు జన్మోత్సవము చేయనగునని ఖండనక్షత్రవిచారము గగవచనము తెలుపుచున్నది

౨౨3. ఇకచౌలకర్మ విచారము.

౨౨౪. శుభకర్మకు ధూమకేతూదయముతగదు.

శ్లో॥ కేతోరస్తదినాదూర్ధ్వంసప్తాహంమంగళంత్యజేత్ ।
యావత్కేతూదయస్తావదశుద్ధస్సమయోహిసః ॥ ౪౯-౪ ॥

తా॥ కేతువుదయించిన దినములన్నియును అశుద్ధసమయంబని, యాకేతూదయ సమయంబును, అస్తమించినపిదప ౭ దినములయందు మంగళకార్యముల నాచరించరాదు. అనిచండేశ్వరవచనము. (ఈచౌల ప్రకరణమునాదిలో నీవిచారము చేయబడును. ఇట్లేసకలశుభకర్మలను చేయరాదని భావము.) కేతువనగ బ్రహ్మదండమని యెఱుంగనగు నెట్లనిన:—

శ్లో॥ చూడాకర్మద్విజాతీనాంసర్వేషామేవధర్మతః
ప్రథమేబ్దేద్వితీయేవాకర్తవ్యంశ్రుతిచోదనాత్ ॥ ౪౯-౫ ॥

తా॥ జుట్టువిడిపించుటయును కర్ణభ్రాహ్మణులకు మతీయునందతీకిని ప్రథమవత్సరమున కెండపంటినా మూడవయెటను, చేయవలెనని శ్రుతిగల దుగావున ముఖ్యమైయున్నదని మనువచనముగలదు. ఇట్లుచెప్పియుండునది బహుకాలములుగావున స్వకులాచార పద్ధతి ననుసరించనగును.

౨౨౫. కేతువనిన బ్రహ్మదండము తల్లక్షణంబును.

శ్లో॥ త్రిశిఖస్త్రివర్ణయుక్తో బ్రహ్మసుతోబ్రహ్మదండనిభరిః।
అనియతదిక్ప్రభవోసౌ కాంతికరోబ్రహ్మదండాఖ్యరిః॥

తా॥ ఈకేతుననువాడు;— మూడుమోములుగల, మూడురంగులుగల, బ్రహ్మపుత్రుడైన, బ్రహ్మదండమువలె వెల్లుచుండు, ఇచ్చవచ్చినట్లు ఏదిక్కునందైనను జనించునట్టి, మనోహరకరుడైన; బ్రహ్మదండమను పేరుగలవాడు. అనివసిష్ఠవచనము.

శ్లో॥ త్రిశిఖాఖిశ్చత్రిరాత్రాశ్చరక్తాలోహితరశ్మయరిః।
ప్రాయశస్తూత్తరామాశాం సేవంతేనిత్యమేవతే ॥౪౯౭॥
లోహితాంగాత్మజాజ్ఞేయాగ్రహాష్టష్టిస్సమాసతరిః ।
నామతరికోంకుమాజ్ఞేయారాజ్ఞాసంగ్రామకారకారిః॥
కృష్ణాభారికృష్ణపర్యంతాఃసంకులారికృష్ణరశ్మయరిః।
రావాఖుత్రాస్త్రియస్త్రింశత్కలాశ్చాతిదారుణారిః॥

తా॥ ఈధూమకేతువులు అనగా; వీర్లలో కొందఱు త్రిశిఖులు త్రిరాత్రులు దయించియుండువారును, ఎఱ్ఱని కాంతులుగలవారును, ఎఱ్ఱనివారు

ను, ప్రాయికముగా నుత్తరదిక్కు నాశ్రయించి యుండువారును, గానుండరు; వీరలు లోహితాంగాత్మజులని యెఱుంగునది, వీరలు ౬౦ మంది, వీరిపేరు కాంకుములని యెఱుంగనగును. వీరు రాజులకు కలహమునిచ్చువారలు; నల్లనివారు. నల్లనికాంతులుగలవారు, సంకులులు, రాహుపుత్రులు వీరు 33 కోట్లుగలరు. అనియిట్లు ధూమకేతులక్షణాదులు గర్గవచనము లచే నెఱుంగనగును.

౨౨౬. గురుశుక్రమౌఢ్యములు చౌలాదులకు తగవు.

శ్లో॥ పశ్చాత్పాగుదితశ్శుక్రో దశత్రిదివసంశిశుః ।
వృద్ధశిపంచదినంపక్షం గురుశిపక్షంచవర్జయేత్ ॥ ౫౦౦ ॥

తా॥ శుక్రుడు పశ్చాదుదయంబును ప్రాగుదయంబు నందుచుండును. అస్తమించుటకు మునుపే బాలుడనంబడును. ఉదయించిన పిమ్మట వృద్ధుడనంబడును. అస్తమించుటకు మునుపే ౧౦ దినములు బాలుడనియును, ఉదయించిన పిదప ౫౫ దినములు వృద్ధుడని యెఱుంగనగును. గురువు అస్తమించుటకు మునుపు ౧౫ దినములు బాలుండు. ఉదయించిన పిదప ౧౫ దినములు వృద్ధుడు. అని నారదవచనము.

శ్లో॥ శుక్రోగురుశ్ప్రాక్పరతశ్చబాలో వింశ్యేద్దశావంతిషు స
ప్తరాత్రం । వంగేషుహూణేషు చషట్పంచ శేషేషు
దేశేత్రిదినంవదంతి ॥ ౫౦౧ ॥

తా॥ గురుశుక్రులు లిరువురును అస్తసమయమునకు ఇరుగెలంకులలోను అపంతిదేశము వారికి ౧౦ దినములు, వంగదేశమువారికి ౭ దినంలు, మాగాణులకు ౬-౫ దినంబులును, తక్కినదేశములవారికి 3 దినంబులును వేధనిచ్చువారలయి యుందురని గగ్గవచనము గలదు. కాపున చౌలాది శుభకర్మలకు తత్కాలము పనికిరాదని ఈసందర్భమున చెప్పంబడియున్నది. నందర్భానుసారముగా చంద్రునికి అస్తదోషము గలదు.*ఆదియొట్లనిన;—

౨౨. చంద్రబాల్యవృద్ధ నిర్ణయము.

శ్లో॥ వృద్ధత్వమిందోస్త్రిదినందినార్ధం బాల్యత్వమస్తత్వ మహర్ద్వయంచ । అస్తేవిధోర్మృత్యు ముపైతికన్యా బాల్యేన్యసక్తా విధవాచవృద్ధే ॥ ౫౦౨ ॥

తా॥ చంద్రునికి అస్తమధ్యకాలము అస్తకాలము. అస్తమునకు మొదట మూడుదినములు లేక ౧౫ దినము బాలత్వము. అస్తమయిన పిదప ౨ దినములు వృద్ధత్వము. ఇవి దోషయుక్తములని యెఱుంగనగును. కన్యకకు అస్తసమయమున శుభకర్మ మృత్యుప్రదము, బాల్యమున వ్యభిచారమునిచ్చును. వృద్ధత్వమున వైధవ్యము గలుగునని వసిష్ఠవచనము గలదు.

శ్లో॥ వృద్ధచంద్ర స్త్రియంహంతి పతింహంత్యస్తమాగతః । యతోస్యామృతరశ్మిత్వా ద్బాలోపిశుభదశ్శశీ ॥౫౦3॥

తా॥ వృద్ధచంద్రుడు స్త్రీనిచంపును, అస్తచంద్రుడు పతినిచంపును. చంద్రుడు అమృతకిరణుండై యుండుటచేత బాలుడైయున్నను శుభప్రదుఁ

డే అగునని కశ్యపవచనము గలదు. ఇట్లు నిషిద్ధకాలములను సూచించి, ఇంక చౌలముహూర్తము చెప్పంబడుచున్నవి.

౨౨. చౌల ముహూర్తము.

శ్లో॥ పంచమీసప్తమీచైవ దశమ్యేకాదశీతథా ।
త్రయోదశీతృతీయాచ శుభకర్మశుభావహం ॥ ౫౦౮ ॥

జా॥ చౌలమునకు శుక్ల 3, ౫, ౭, ౧౦, ౧౧, ౧౩ కృష్ణ 3, ౫, ౭ యును ప్రశస్తతిథులుగా నుండునని వసిష్ఠవచనము.

శ్లో॥ సితేజ్యసౌమ్యవారేషు హ్యౌరంపక్షద్వయేహితం ।
ఇందువారస్సితేపక్షే వారాశ్చేషానశోభనాఃి ॥౫౦౯॥

తా॥ బుధగురు శుక్రవారంబులు శుక్లకృష్ణపక్షంబులు రెంటిలోను; సోమవారము శుక్లపక్షమునందు మాత్రము; చౌలమునకు ప్రశస్తంబులు. తక్కినవారములు అశుభకరంబులని పరాశరవచనము.

౨౩. చౌలమున పాపవారంబుల కపవాదము.

శ్లో॥ పాపగ్రహాణాంవారేపి విప్రాణాంతుశుభోరవిః ।
క్షత్రియాణాంతుభూసూనుః వైశ్యానాంశనిశ్శుభఃి॥

తా॥ చౌలకర్మలో బ్రాహ్మణునికి భానువారంబును, క్షత్రియునికి మంగళవారంబును, వైశ్యశూద్రులకు శనివారంబును శుభకరంబగునని ద్రయోగ పారిజాత వచనము.

సంపత్ కుమార్ మేడవరపు

శ్లో॥ దార్శేందర్వగ్నిపుష్యేంద్ర భేషుహస్తత్రయేపిచ ।
విష్ణుత్రయేచపౌష్ణర్క్షే చౌలకర్మశుభప్రదం ॥ ౫౦౭ ॥

తా॥ అశ్విని. మృగశిర, పుష్యమి, జ్యేష్ఠ, హస్త, చిత్ర, స్వాతి, శ్రవణ, ధనిష్ఠ, శతతార, పునర్వసు, రేవతి;— ఈనక్షత్రంబులు చౌలమునకు ప్రశస్త నక్షత్రంబులని కశ్యపవచనంబు,

౨౩౦. చౌలలగ్న నిర్ణయము.

శ్లో॥ అష్టమస్థాగ్రహాస్సర్వే నేష్టాశ్శుక్రవివర్జితాం ।
శుక్రశ్చనిధనేక్షోరే సర్వసంపత్కరశ్శిశోం ॥ ౫౦౮ ॥

తా॥ చౌలలగ్నమునకు వ ఇంటిలో శుక్రుడు తప్ప తక్కినగ్రహములుండరాదు, శుక్రుడు మాత్రమున్నయెడల బాలకునికి సంపత్కరంబుగా నుండునని పరాశరవచనము.

శ్లో॥ క్షౌరక్షేషుస్వకులవిధినా చౌలమాహుర్మునీంద్రాం ।
కేంద్రంయాతైర్గురు భృగుబుధై స్తత్రసూర్యే జ్వరస్స్యాత్ ॥ శస్తాన్నాశోధరణి తనయేపంగు తాచార్కపుత్రే । శీతజ్యోతిష్య పచితతనౌనిశ్చితంనాకమేతి॥

తా॥ తనకుల విధిప్రకారముగా క్షౌరమునకు ఉక్తంబులయిన నక్షత్రంబులలో చౌలకర్మ చేయింపవలయునని మునీంద్రులు చెప్పియున్నారు గురుబుధ శుక్రులు కేంద్రంబు లనగా ౧-౪-౭-౧౦ లో నుండవలయును. అట్టికేంద్రంబులలో రవియుండినచో నాబాలునికి జ్వరమువచ్చును. కుజు

డున్నచో ఆయుఃధగడము కల్గును. శనియుండిన్నచో కుంటివాడగును. క్షీణ చంద్రుడున్నచో తప్పక నాశముగల్గునని రత్నమ్మాలయందు చెప్పంబడినది. మతియు నచ్చటనే కేంద్రవ్యతిరిక్త స్థానఫలంబుకూడ చెప్పంబడినది యెట్లనిన:—

శ్లో॥ ధనవ్యయత్రికోణగై రసర్క్షగైశ్చ మృత్యవపి ।
క్రూరక్రియానశోభనా శుభై స్తుపుష్టికారిణీ ॥ ౫౧౦ ॥

తా॥ ౧-౫-౯-౩-౧౦ లగ్నమునకు ఈయిండ్లలో క్షీణ చంద్ర కుజ శనులున్నచో, చౌలమునందును మృతియందును అశుభకరంబు. అచ్చోట శుభులున్నచో పుష్టిప్రదము. అనినసీ స్థానములలోను శుభులుశుభులనుట.

౨౩. చౌలమునందుతారాబలము ముఖ్యము.

శ్లో॥ వివాహేసవితాశస్తోవ్రతబంధేబృహస్పతిః ।
క్షౌరేతారావిశుద్ధిశ్చ శేషేచంద్రబలంబలం ॥ ౫౧౧ ॥

తా॥ పెండ్లిలోసూర్యుడు శుభస్థానమున బలవంతుడై యుండనగును. ఉపనయనమున గురుడుబలవంతుడై యుండనగును. చౌలమున తారాబలము ముఖ్యమైనది. తక్కినశుభకర్మలలో చంద్రబలము అత్యంత శ్లాఘ్యంబైనదియని జ్యోతిర్నిబంధవచనము.

౨౩. చౌల ప్రయోజనము.

శ్లో॥ సర్వేషామేవవర్ణానాంచూడాకర్మవిధీయతే ।
కేశమూలంపితాజ్ఞేయంకే శాగ్రంజననీతథా ॥ ౫౧౨ ॥

చౌలేనైవాయుషోవృద్ధిశ్చౌలెనైవాయుషఃక్షయః ।
తస్మాచ్చౌలంప్రయత్నేన కారయేద్బుద్ధిమాన్నరః ॥

తా॥ అన్నిజాతులవారికిని చౌలముముఖ్యమైన విధిగానున్నది. ఎందువల్లనగనే పెంట్రుకల మూలమతండ్రి, పెంట్రుకలకొనలుతల్లి, కావున చౌలముచేతనాయుస్సు వృద్ధినందును, మఱియు చౌలమువలననే ఆయుస్సుక్షయించును. కావున మంచిదైన యథోక్తకాలమున చౌలమును చేయించుట ముఖ్యమని వసిష్ఠులవారి వచనంబులుగలవు. కావున చౌలముమూర్తమును తగినట్లుచూచి కొనుటమంచిది.

౨౩3. క్షౌరచౌల భేదజ్ఞాపకము.

శ్లో॥ చంద్రశుద్ధిర్యదానాస్తితారాయాశ్చవిశేషతః ।
అక్షౌరభేషికర్తవ్యంవారేణబుధసోమయోః ॥ ౫౧౪ ॥

తా॥ చంద్రబలముకేక పోయినను తారాబలంబును లేకపోయినను, అనుక్తనక్షత్రమునందును కూడ బుధసోమవారంబులు ప్రశస్తంబులని కొందఱివచనమున్నదిగాని, యిదిసామాన్యక్షౌర విషయము. దీనింబట్టి చౌలకర్మవిధియందు నిర్ణయించరాదు.

౨౩౪. తల్లిగర్భిణియైన చూచౌలముతగదు.

శ్లో॥ పుత్రచూడాకృతౌమాతాగర్భిణీయదివాభవేత్ ।
విపద్యతేగురుశ్చైవ దంపతీశిశురబ్దతః ॥ ౫౧౫ ॥
గర్భేమాతుఃకుమారస్య నకుర్యాచ్చౌలకర్మచ।
పంచమాసాదధఃకుర్యాత్తతఊర్ధ్వంనకారయేత్ ॥౫౧౬॥

తా॥ తల్లిగర్భిణిగా నుండునపుడు బాలకునికి చౌలము చేయించినచో తలిదండ్రులిరువురికిని విపత్తు సంభవించును. అయిచే ౫ మాసములకు లోపుగానున్న చౌలముకావచ్చును. పిదపపనికిరాదని వసిష్ఠవచనము.

శ్లో॥ సూనోర్మాతరిగర్భిణ్యాంచూడాకర్మనకారయేత్ ।
పంచమాబ్దాత్పరిగతోర్ధ్వంగర్భిణ్యామపికారయేత్ ॥

తా॥ బిడ్డతల్లి గర్భిణిగానుండినచో చౌలముతగదైనను, చౌలవటువు ౫ ఏడ్లనుండియుండినచో తల్లిగర్భిణిగా నున్నప్పుడును చౌలముకావచ్చునని నారదవచనము.

౩౩. చౌలమునందు దుష్టతారాపవాదము.

శ్లో॥ సౌమ్యసుహృన్నిజవర్గే, చంద్రేతుంగత్రికోణగేవాపి ॥
క్షౌరాదికోపకరణే, తారాదోషోనదోషయతే ॥ ౫౧౮ ॥

తా॥ చౌలమునందును ఆదిశబ్దముచే యాత్రయందును చంద్రుడు చ్చుంజై త్రికోణములలోనుండి శుభమిత్రవర్గలనంది యుండినచో నప్పుడు దుష్టతారయైనను కావచ్చునని జ్యోతిస్తంత్రవచనము. అయినను "విపత్తారాగుడందద్యా" దిత్యాది పూర్వోక్త శాంతిక ర్తవ్యంబుగానుండు.

౩౪. చౌలాదికృత్యములయందు కాలవిశేషనిషేధము.

శ్లో॥ యస్యమాంగలికంకృత్యంతస్యమాతారజస్వలా ।
వైధవ్యంజాయతేతత్రనృనారోగ్యంపాణిపీడనే ॥ ౫౧౯ ॥

తా॥ చౌలాదిమంగళ కార్యములు జరుగునప్పుడు చిన్నవానితల్లి

ముతుముతియైయుండినచ్చో వైధవ్యముచెప్పంబడినది. అనిప్రచేత మునివచనంబు.

౩౨. జ్యేష్ఠమార్గ శిరమాసములు చౌలమునకుతగవు.

శ్లో॥ మార్గేమాసితథాజ్యేష్ఠేవివాహంచౌలమేవచ ।
జ్యేష్ఠపుత్రదుహిత్రోశ్చ నకుర్వీత్వ్రతంతథా ॥ ౫౦ ॥

తా॥ మార్గశిరమాసంబునను జ్యేష్ఠమాసమునందును, పెద్దకొడుకుకు చౌలము ఉపనయనము కూతునకు వివాహంబును తగదని వాత్స్యవచనము.

౩౩. సామాన్యక్షౌరాది ముహూర్తవిచారము.

శ్లో॥ హస్తత్రయే పుష్య పునర్వసౌచ ।
శశాంకవిష్ణు త్రితయే శ్వినేషు ।
పౌష్ణేంద్రధిష్ణ్యేఽసురకర్మశస్తం ।
వ్యర్కారశన్యంశకవారలగ్నే ॥ ౫౧ ॥

తా॥ హస్త, చిత్ర, స్వాతి, పునర్వసు, పుష్యమి, మృగశిర, శ్రవణ, ధనిష్ఠ శతతార, అశ్విని, రేవతి, జ్యేష్ఠ—వీట్లలో రవికుజశన్యంశలును వారములును లేక శుద్ధిలగ్నమున క్షౌరము కల్యాణప్రదమని వసిష్ఠవచనంబు

౩౪. క్షౌరవారఫలంబులు.

శ్లో॥ భానురాయుఃశిశుపయతిమాసం సప్తశనైశ్చరః ।
భామోమాసాష్టకంహంతిజ్ఞోయచ్ఛేత్పంచమాసకం

సప్తమాసాత్పదాత్పింధుర సురేజ్యోదశమాసకం ।
ఏకాదశకవిద్యాత్కృతేతుక్షౌరకర్మణి ॥ ౫౨౩॥

తా॥ క్షౌరముచేసికొన్నప్పుడు భానువారమైన ౧నెల, శనివారమైన ౩నెలలు, అంగారక వారమైన ౬నెలలు, ఆయుస్సుక్షయించును. బుధవారమయిన ౯ నెలలు, సోమవారమైన ౭ నెలలు, గురువారమైన ౧౦ నెలలు, శుక్రవారమయిన ౧౧ నెలలు, ఆయువృద్ధి గల్గునని గగ్గవచనంబులు.

శ్లో॥ ఆదిత్యభౌమార్కదినేషుధీమా ।
న్నదంతకాష్ఠక్షురకర్మకార్యం ।
కుర్వన్న వాప్నోతిఫలంసమగ్రం ।
శస్త్రేణసమ్యక్ స్వశరీరఘాతం ॥ ౫౨౪ ॥

తా॥ ఆదిత్యమంగళ శనివారంబులలో బుద్ధిశాలియైనవాడు పుల్ల తోపండ్లుతోమరాదు. క్షౌరమునుచేయించికొనరాదు. అట్లు వినకచేయించు కొనువారికి దేహమున నాయుధముతో దెబ్బతగులునని వసిష్ఠవచనము.

౨౪౦. నిషేధకాలమున క్షౌరము అలక్ష్మీకరము.

శ్లో॥ చతుర్థంచైవషష్ఠీచ అష్టమీంచ చతుర్దశం ।
తథాపంచదశంచైవ బ్రహ్మచారీ భవేత్సదా ॥ ౫౨౫ ॥
శ్మశ్రుకర్మ శిరోభ్యంగ దంతధావన మైథునం ।
జంతుశ్చైతానియఃకుర్యాల్లక్ష్మీస్తస్యతతిష్ఠతి॥ ౫౨౬ ॥

తా॥ చవితి, షష్ఠి, అష్టమి. చతుర్దశి, పున్నమ, వీట్లలో బ్రహ్మచర్యము నండియుండనగును. మఱియును వీట్లలో తలంటు, క్షౌరము, పుల్ల తోపండ్లు తోముట, సంగమము, పీట్లను ఆచరించువాని వద్దసంపద నిలువదని మహర్షివచనములుగలవు. "యేషుయేషు ప్రశంసంతిక్షుర కర్మమహర్షయః। తేషుతేషు ప్రశంసంతి నఖవంతవిలేఖనం"— అనియును గ్రాహ్యంబు.

౨౪౧. క్షౌరమునకు తగని కాలములు.

శ్లో॥ శన్యారరవివారేషురాత్రౌపాతే వ్రతేహని।
శ్రాద్ధాహేప్రతిపద్రిక్తాభద్రాక్షౌరేవివర్జయేత్ ॥ ౫౨ ॥

తా॥ రవికుజశని వారంబులలోను, రాత్రియును, వ్యతీపాతనాడును, వ్రతదినములలోను, శ్రాద్ధమునాడును, పాడ్యమినాడును, ౪-౯-౧౪ తిథులలోను, భద్రాకరణమునను, క్షౌరముతగదని వృద్ధగర్గవచనము.

౨౪౨. అఖిలవారర్క్షతిథులలో క్షౌరము.

శ్లో॥ నృపవిప్రాజ్ఞయాయజ్ఞేనరణే బంధమోక్షణే।
ఉద్వాహేఖిలతారర్క్షతిథిషు క్షౌరమిష్టదం ॥ ౫౩ ॥

తా॥ రాజాజ్ఞగల్గినప్పుడును, ప్రాయశ్చిత్తముగా బ్రాహ్మణాజ్ఞగల్గినప్పుడును, యజ్ఞంబునను మాతాపిత్రాది మరణంబులలోను, చెరవిడిచివచ్చినప్పుడును, వివాహంబునను;— తిథివారనక్షత్రాదులను చూడకక్షౌరము కావచ్చునని నారదవచనము. మఱియును;—

శ్లో॥ గంగాయాంభాస్కరేక్షేత్రేమాతాష్టిర్మ్రియతేహని ॥
ఆధానేసోమపానేచమట్సుక్షౌరం విధీయతే ॥ ౫౯ ॥

తా॥ క్రొత్తగా గంగాతీరమునకు పోయినప్పుడును, భాస్కరక్షేత్రంబునను, తలిదండ్రులు చచ్చినవాడును, ఆధానముచేయ నప్పుడును, యజ్ఞంబునను;— ఈ ఐదిటిలో క్షౌరము విధ్యుక్తంబులైనవి యని ధర్మశాస్త్రవచనము.

౭౪౩. గర్భిణీపతికి క్షౌరముతగదు.

శ్లో॥ వపనంమైథునంతీర్థంవర్జయేద్గర్భిణీపతిం ।
శ్రాద్ధంచసప్తమాన్మాసాదూర్ధ్వంనాన్యత్రవేదవిత్ ॥

తా॥ క్షౌరమును, సంగమమును, తీర్థాటనమును, తీర్థకార్యశ్రాద్ధములను;— గర్భిణీపతి యేడవనెలనుండి విడువవలయును, చేయరాదని నారదవచనము.

౭౪౪. శోభాకర ముఖక్షౌరవిధి.

శ్లో॥ మహీభ్భ్రతాం పంచమ పంచమేహ్ని ।
క్షౌరంచకార్యం హితముక్తభేషు ॥
నలభ్యతేచేచ్ఛతదుక్త ధిష్ణ్యం ।
తదోద్భవేవా నిఖిలం విధేయం ॥ ౫౯ ॥

తా॥ రాజులయినవారు (భూపతులు) ౫-౫ ఐదేసిదినంబుల కొకమారు హితకరంబుగాను క్తనక్షత్రంబులలో క్షౌరమును చేసికొననగును.

అట్లు ఉక్తకాలము దొరకక పోయినప్పుడు ముఖక్షౌరమును చేసికొనుచుండి సకాలములో సర్వాంగక్షౌరమనందవచ్చును. అనివసిష్ఠవచనమున్నది. (ఇది పూర్వికహిందూరాజుల పద్ధతిగానుండె. ఇప్పుడికక్కలిలో నందఱును రాజులై ముఖక్షౌరములను చేసికొనకయుండువారే అరుదైరి.)

౨౪౫. తీర్థక్షౌరమునకు తగనివారు.

శ్లో॥ రాజాయోగీపురంధ్రీచ మాతాపిత్రోస్తుజీవతోరిః ।
ముండనంసర్వతీర్థేషునకుర్యాద్గర్భిణీపతిః ॥ ౫౩ ॥

తా॥ తీర్థస్థలములకు బోయినపుడు, రాజులును, యోగులును, తలిదండ్రులు బ్రదికియుండువారును, గర్భిణీపతులును క్షౌరమును చేసికొనరాదు. అని స్మృతివచనము.

౨౪౬. శుభవారము లభించనిచో నాహ్నికారముఖ్యము.

శ్లో॥ యస్యక్షౌటస్యయత్కర్మవారేప్రోక్తంవిధీయతే ।
గ్రహస్యక్షుణవారేపితస్య తత్కర్మసర్వదా ॥ ౫౩ ॥

తా॥ ఏగ్రహవారమున నేకర్మ చెప్పంబడినదో నాడుదానినిచేయుటమేలు. ఒకవేళనదిసంభవించనపుడు, దొరకినవారమున నాగ్రహముయొక్క కాలహోర యందైనను ఆకర్మనాచరించ వలయునని నారదవచనము

౨౪౭. క్షౌరమునందు మరణసూచన.

శ్లో॥ అష్టాబ్జర్క్షేపితృపంచకశ్చ ।
షడ్వహ్నిధిష్ణ్యశ్చతురర్యమర్క్షేః ।

త్రిమైత్రభగి పద్మజసంనిభోపి ।
క్షౌరీనరోఽబ్దాన్నిధనంగతస్సగి ॥ ౩౪ ॥

తా॥ రోహిణినక్షత్రమునందు ఎనిమిదిమార్లును మఖానక్షత్రమునందు ౫ మార్లు; కృత్తికానక్షత్రమున ౬ మార్లును; ఉత్తరలో ౪ మార్లును; అనూరాధలో మూడుమార్లును; విడువకవరుసగా క్షౌరముచేసికొన్నవాడు, సంవత్సరమునకు లోపల మరణమునందునని వసిష్ఠవచనము.

౩౫. అక్షరాభ్యాస ముహూర్తము.

శ్లో॥ ఉదగ్గతేభాస్వతిపంచమేఽబ్దే ।
ప్రాప్తేఽక్షరస్వీకరణం శిశూనాం ॥
సరస్వతీం విఘ్నవినాయకంచ ।
గురూదనాద్యై రభిపూజ్యకుర్యాత్ ॥ ౩౫ ॥

తా॥ బాలకునికి ౫-వ సంవత్సరమునందు, ఉత్తరాయణమునందు గణేశసరస్వతీదేవతలను పూజించి అక్షరస్వీకరణము చేయించవలయునని వసిష్ఠవచనము.

శ్లో॥ హస్తాదిత్యసమీరమిత్ర పురజిత్పౌష్ణాశ్విచిత్రాచ్యుతే ॥
ష్వారార్క్యంశయినో దయాదిరహితే లగ్నే స్థిరేచో
భయే ॥ పక్షేపూర్ణనిశాకరే ప్రతిపదంరిక్తాం విహాయా
ష్టమీం । షష్ఠీమష్టమశుద్ధిభాజిభవనేప్రోక్తాక్షరస్వీకృతిగి॥

తా॥ హస్త, పునర్వసు, స్వాతి, అనూరాధ, ఆర్ద్రి, రేవతి, అశ్విని, చిత్ర, శ్రవణము. ఈనక్షత్రంబులలోను. కుజశన్యంశలు వదలిన, స్థిరద్విస్వభావలగ్నంబులనగా మేషకర్కాటక తులామకరములను వదలి తక్కిన లగ్నంబులలోను, శుక్లపక్షమునందు ౧-౪-౯-౧౪-౮-౬ ఈతిథులను వదలి తక్కిన తిథులలోను, లగ్నమునకు రవ యింటిలో నేగ్రహము లేక శుద్ధముగానుండగా బాలకునికి అక్షరాభ్యాసము శుభప్రదంబై యుండునని ప్రయోగపారిజాతము చెప్పుచున్నది.

౨౮. విద్యారంభముహూర్తము.

శ్లో॥ పూర్వాత్రయే మూలమృగాదిపంచకే।
తథాశ్వినీషు త్రితయేచ హస్తాత్ ।
సవిష్ణుధిష్ణ్యేష్వభసర్వవిద్యా ।
ప్రారంభ ఇష్టశ్శుభవాసరేషు ॥ ౫౩౮ ॥

తా॥ అక్షరస్వీకారమైన పిదప నాయక్షరజ్ఞానంబు దృఢమైన పిమ్మట; విద్యారంభమును చేయించవలయును. అందుకు, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, మూల, మృగశిర, ఆర్ద్రి, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, అశ్విని, హస్త, చిత్ర, స్వాతి, శ్రవణము; వీటిలో సకలవిద్యల నారంభించుటకును శుభదినమున శుభకరంబని వసిష్ఠవచనము.

శ్లో॥ విద్యారంభేగురుశ్శస్తోమధ్యమశ్శుక్రభాస్కరౌ ।
మరణంశనిసోమాభ్యామవిద్యాబుధసోమయోరిహ ॥ ౫౩౯ ॥

తా॥ విద్యారంభమునకు గురువారము ప్రశస్తంబు. భానుశుక్రవారంబులు మధ్యనుంబులు. శనివారంబును కృష్ణపక్షసోమవారంబును మరణప్రదము. బుధవారము శుక్ల పక్షసోమవారంబును అజ్ఞానప్రదము. అనివారష్ణంబు భోజప్రోక్తముగా నున్నది.

౨౫౦. విద్యారంభమున గ్రహబలము.

శ్లో॥ శుభారిపాపాశ్చేరంధ్రస్థస్సర్వేనేష్టాస్సదాగ్రహాః ।
భ్రాతృపుత్రాయకర్మస్థాపాపాస్సర్వేశుభావహాః॥ ౪౩౯
శుభారికేంద్రత్రికోణస్థాధనభ్రాతృగతాశ్శుభాః ।
సర్వేలాభేప్రశస్తాస్స్యురష్టరగ్రహణేశిశోః ॥ ౫౪౦ ॥

తా॥ విద్యారంభకాలమున లగ్నమునకు ౮-లో నేగ్రహమును శుభుడుకాడు. ౩-౬-౧౦-౧౧-లో పాపగ్రహములుండిన వారుశుభప్రదులు. ౧-౪-౭-౧౦ ౪-౯లో శుభగ్రహంబులుండినవారు శుభకరులు. ౧౧-లో నుండెడు ఏగ్రహంబైనను శుభఫలదాయకుండగునని నృసింహపచనములు.

౨౫౧. అంకురార్పణ ముహూర్త విచారము.

శ్లో॥ ఆధానంగర్భనంస్కారంజాతకర్మచనామచ ।
హిత్వాన్యత్రవిధాతవ్యంమంగళాంకుర వాపనం ॥౪౪౧॥
ప్రదోషకాలేకుర్వీతపూర్వాహ్ణేవాన రాత్రిషు ।
వాస్తుకర్మణికార్యేచస్యాద్దివైవాంకురార్పణం ॥ ౪౪౨ ॥

సంపత్ కుమార్ మేడవరపు

తా॥ గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మ, నామకరణము:— ఇవితప్పకిక్కిన శుభశోభన ప్రస్తుతంబులలో మంగళకరంబుగా నంకురార్పణమును చేయనగును. దానిని రాత్రిచేయరాదు. సాయంతనమున, ప్రొద్దున పూర్వాహ్ణమునచేయునగును. వాస్తుకర్మయందును చేయనగు. ఇగటి కాలము ప్రశస్తంబని శౌనకవచనము;

౫౫. అంకురార్పణ విధానము.

శ్లో॥ కర్తవ్యమంగళస్యాదౌమంగళాయాంకురార్పణం ।
నవమేసప్తమేవాపి పంచమేదివసేషివా ॥ ౫౪౩ ॥
తృతీయేబీజనక్షత్రే శుభవారే శుభోదయే ।
సమ్యగ్గృహానలంకృత్యవితానధ్వజతోరణైః ॥ ౫౪౪ ॥
ఆశిషోవాచనంకార్యందివ్యైర్ద్విజైఃపుణ్యాంగనాదిభిః ।
సహవాదిత్రనృత్తాద్యైర్గత్వాప్రాగుత్తరాందిశం ౫౪౫
తత్రమృత్సికతంశ్లక్ష్ణంగృహీత్వాపునరాగతైః ।
మృణ్మయేషృథవాసమ్యగ్వేణుపాత్రేషుపూరయేత్ ॥

తా॥ చౌలవివాహోపనయనాది మంగళకార్యంబులలో మొదట 3-౫-౭-౯ దినములకు మునుపు బీజావాపనక్షత్రమునందు శుభతిథివారలగ్నంబులలో, చక్కగామందిరము నలంకరించి తోరణాకదళస్తంబులచే, స్వస్తిపుణ్యావాచమును బ్రాహ్మణులతోడ నాచరించి, మంగళవాద్యంబులతోడ తూర్పుకుగాని యుత్తరంబునకుగాని వెడలి, ఆచ్చట శుద్ధమృత్తికను ఇసుక

నుగ్రహించికొని వచ్చినట్టిపాత్రలలోగాని వెదురుపాత్రలలోగాని నింపి అనేకబీజసంయుక్తంబుగను తోయపుష్పోపశోభితంబుగను చేసి బ్రాహ్మణ సువాసిన్యాశీర్వాదంబు నందవలయునని నారదవచనంబులు.

౫౫3. అంకురార్పణ ముహూర్తము.

శ్లో॥ హస్తస్వాతీవిరించాసురపితృసుర జిన్మైత్రపౌష్ణార్యసార్పే
పాథోనాథోత్తరాసు క్రియయువతిధనుర్వృశ్చికే కామరిక్తే।
హిత్వాపర్వాసురేజ్యామరగురుశశివిద్వారలగ్నాం
శకేస్యా। దుష్టక్షేబీజవాపశశినిశుభయుతేచాష్టమే
శుద్ధియుక్తే ॥ ౫౪౭ ॥

తా॥ హస్త, స్వాతి, రోహిణి, మూల, మఖ, శ్రవణము, అనూరాధ, రేవతి, పుష్యమి, ఆశ్లేష, శతతార, ఉత్తర ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర;—వీట్లలో, మేషవృశ్చికకన్యాధనుర్లగ్నంబులలో; శ-ద-గు-గు-౧౫-౧౫-౧౫-30 తిథులనువదలి, చంద్ర బుధగురుశుక్ర వారంబులలోను మతితల్లగ్నంశలలోను, అష్టమశుద్ధిం జూచికొని అంకురార్పణమును చేయనగునని కాశ్యపకాల విధాననచనంబు.

౫౫౮. ఉపనయనవయస్సి కాలవిచారము.

శ్లో॥ ఆధానాదష్టమేవర్షేజన్మతోవాగ్రజన్మనాం।
రాజ్ఞామేకాదశేమాంజీబంధనంద్వాదశేవిశాం ॥ ౫౫౮ ॥

తా॥ గర్భాధానకాలమునుండి ౮-వ యేట బ్రాహ్మణులకును, ౧౧వ యేటక్షత్రియులకును, ౧౨-వ యేటవైశ్యులకు నుపనయనకాలంబు విధ్యుక్తంబని నారదవచనము.

శ్లో॥ బ్రహ్మవర్చసకామస్య కార్యంవిప్రస్యపంచమే ।
రాజ్ఞోబలార్థినష్షష్ఠేవైశ్యస్యార్థార్థినోష్టమే ॥ ౩౬ ॥

తా॥ బ్రహ్మతేజస్సు నపేక్షించు బ్రాహ్మణునికి ౫-వ సంవత్సరమునను, బలమునుగోరురాజునకు ౬-వ సంవత్సరమునను, ధనాపేక్షగల వైశ్యునికి ౮-వ సంవత్సరమునను; ఉపనయనము సముచితంబనిమనువచనము.

సూత్రం—పంచమేవిద్యాకామష్షష్ఠేపుత్రకామస్సప్తమేబ్రహ్మవర్చసకామోష్టమేత్వాయుష్కామోనవమే తేజస్కామో దశమేన్నాద్యకామ ఏకాదశేఇంద్రియకామో ద్వాదశే పశుకామస్త్రయోదశే జయకామశ్చతుర్దశే పౌరుషకామఃపంచదశే పూర్ణకామష్షోడశేరాజ్యకామఃఁ॥

తా॥ ౫-వ ఏట విద్యాకాముండు, ౬ పుత్రకుతుండు, ౭ బ్రహ్మవర్చస్కాముండు, ౮ ఆయుష్కాముండు, ౯ తేజస్కాముడు, ౧౦ అన్నసుఖకాముడు, ౧౧ ఇంద్రియభోగాపేక్షగలవాడు, ౧౨ పశుకాముండు, ౧౩ జయాపేక్షగలవాడు, ౧౪ పౌరుషకాముండు, ౧౫ పూర్ణకాముండు ౧౬ రాజ్యకాముండునై,బాలునికి ఉపనయనము చేయందగునని ఆపస్తంబమని వచనంబు.

శ్లో॥ ఆషోడశాద్బ్రహ్మణస్యసావిత్రీనాతివర్తతే ।
ఆద్వావింశాద్బ్రహ్మబంధోరాచతుర్వింశతేర్విశః॥౫౫౧॥

తా॥ ౧౬ సంవత్సరములవరకు బ్రాహ్మణుని, ౨౨ వరకుక్షత్రియుని, ౨౪ వరకు వైశ్యుని, సావిత్రీదేవత యుపనయనము చేయుదురా నేనభిముఖురాలై వర్ణాశ్రమధర్మ జ్ఞానంబునొసంగుదునే యని ప్రతీక్షించుచుండునని మనువచనము—

౫౫౨. ఉపనయన కర్తవ్యకాలము.

శ్లో॥ విప్రాణాముపనయనంవసం తసమయే భరాధినాథానాం।
గ్రీష్మతో౽శరదివిశాంమాసాస్సాధారణాశ్చమాఖాద్యాది

తా॥ వసంతఋతువులో బ్రాహ్మణులకును, గ్రీష్మర్తువులో క్షత్రియులకును, శరద్రుతువులో వైశ్యులకును. సామాన్యముగ మాఖాదిపంచకమునందతికిని ప్రశస్తంబని వసిష్ఠవచనము.

శ్లో॥ మాఖేద్రవిణశీలాఢ్యాఫాల్గునేచ దృఢవ్రతాఁ ।
చైత్రేభవతిమేధావీవైశాఖే కోవిదోభవేత్ ॥ ౫౫౩ ॥
జ్యేష్ఠేతుగృహనీతిజ్ఞ ఆషాఢేక్రతుభాగ్భవేత్ ।
మార్గశీర్షేభవేద్భిష్ట శ్శ్రేష్ఠమంఖిమవాప్నుయాత్ ॥

తా॥ ఉపనీతవటు— మాఖమునందు ధనశీలములుగల్గియుండును. ఫాల్గునమునందు దృఢముగావ్రతాచరణములంజేయును. చైత్రమునందు బుద్ధిశాలియగును, వైశాఖంబున పండితుండగును. జ్యేష్ఠమునందు గృహకృత్యని

పుణుండగును. ఆషాఢమునందు యజ్ఞయాగంబులనందును (ఆషాఢము వర్జ్యమయ్యెనని శంకించవలదు. మిథునాషాఢముగనుండవలె - మఱి ఈక్ల ౧౩ కిలోపల యనిభావము;) మార్గశిరంబునందు భ్రష్టుండగును. తక్కిన మాసంబులలో చుకిఖించువాఁడగునని చండేశ్వరవచనంబులచే మాసఫలంబుల నెఱుంగునది.

౩౬. ఉపనయన నక్షత్రంబులు.

శ్లో॥ ప్రాజాపత్యాదిషడ్భే భగర్క్షాదిషు పంచసు ।
మూలాదిదశకేచైవ సమైత్రేవ్రత బంధనం ॥ ౩౬ ॥

తా॥ భరణీకృత్తికా మఖావిశాఖా జ్యేష్ఠలుతప్ప తక్కినానక్షత్రంబులు ఉపనయనయోగ్యంబులని సామాన్యవచనంబు చెప్పంబడినది.

శ్లో॥ హస్తత్రయేచశ్రవణత్రయేచ, ధాతుద్వయేత్యుత్తరమైత్రభేషు ।
పౌష్ణద్వయేచాదితిభద్వయేచ, శస్తం ద్విజానాంఖలుమౌంజికర్మ ॥ ౩౭ ॥

తా॥ ఈవసిష్ఠవచనము ననుసరించియే ౧౬ నక్షత్రంబులు ముఖ్యంబులని గురువచనముగలదు. అదియేదియనిన;—

శ్లో॥ కృత్తికాభరణీమూలజ్యేష్ఠార్ద్రాసువిశాఖయోరపి ।
పూర్వాత్రయేచసార్పర్క్షే నకుర్యాదుపనాయనం ॥

తా॥ కృ, భ, మూ, జ్యే, ఆర్ద్ర, విశాఖ, పూష, పూషా, పూభా ఆశ్లే, చకారముచే మఖయును; ఈ ౧౧ నక్షత్రంబులు ఉపనయనమునకు తగవనిభావము. తక్కినవి కావచ్చునని గురువసిష్ఠులొప్పి యున్నారు.

౫౫౨. శాఖాభేదముచే నక్షత్రనిర్ణయము.

శ్లో॥ మూలేహస్తత్రయేసాఙ్గైవపూర్వాత్రయేతథా ।
ఋగ్వేదాధ్యాయినాంకార్యంమేఖలాబంధనంబుధైః ॥
పుష్యేపునర్వసౌపాణ్మేహస్తేమైత్రేశశాంకభే ।
ధ్రువేషుచప్రశస్తం స్యాద్యజుషాంమౌంజిబంధనం ॥
పుష్యవాసవహస్తాశ్వినికర్ణోత్తరాత్రయం ।
ప్రశస్తంమేఖలాబంధేవటూనాంసామగాయినాం ॥
మృగమైత్రాశ్వినీహస్తశ్రవత్వాదితివాసవం ।
అథర్వపాఠినాంశస్తోభగణోయంవ్రతార్పణే ॥ ౫౬౧ ॥

తా॥ ఋగ్వేదులలో - మూ - హ స్త-చిత్ర-స్వాతి-ఆర్ద్ర-పూష-పూషా - పూభా - ఇవియును; యజుర్వేదులలో - పుష్య - పున్న - రేవ - హస్త-అనూ-మృగ-ధ్రువనక్షత్రములు, ఇవియును; సామవేదులలో - పుష్య - జ్యేష్ఠ-హస్త-అనూ-అశ్వి- ఆర్ద్ర- శ్రవ- ఊష- ఊషా- ఊభా- ఇవియును; అథర్వవేదులలో- మృగ, అనూ- అశ్వి-హస్త-రేవ-పున-జ్యేష్ఠ-ఇవియును; ఉపనయనమునకు ప్రశస్తంబులని శాఖాభేదముంబట్టి నక్షత్రంబులు జ్యోతిర్నిబంధమున చెప్పంబడినవి.

౫౫౩. ఉపనయన నక్షత్రంబులకు వేధయుండరాదు.

శ్లో॥ కర్ణవేధేవివాహేచవ్రతేపుంసవనేతథా ।
ప్రాశనేచాద్యచూడాయాంవిద్ధమృక్షంపరిత్యజేత్ ॥

తా॥ చెవులుకుట్టునపుడు, పెండ్లిలో, ఉపనయనమునందు, పుంసవనమున, అన్నప్రాశనమున, చౌలమునందును; పాపగ్రహవేధగల్గిన నక్షత్రంబులను విడువవలయును. అనిదీపికావచనము. (ఈవేధ-పంచాంగములలో కువే - శవే - రావే - కేవే - యనివేయబడుచుండును. ఇది పంచశలాకావేధయనియును సప్తశలాకావేధయనియును రెండు తెరంగులుగానుండును. అందువివాహమునకు పంచశలాకావేధ పనికిరాదు. తక్కినవాటికి సప్తశలాకావేధతగదని వసిష్ఠవచనముగలదు.)

౨౫౯. పంచశలాకావేధాచక్రము.

శ్లో॥ తిర్యగూర్ధ్వగతారేఖాంకిత పంచాంశ్చలిఖేద్బుధ:।
కృత్తికాదీనిభాన్యత్రసాభిజిత్తిక్రమేణచ ॥ ౫౬3 ॥

తా॥ నిడుపుగానడ్డముగాను వీడెసిగీతిలను వ్రాయునది, వాటిమొనలలో కృత్తికాదిగా వరుసగా నభిజిత్తునకలిపి ౨౮ నక్షత్రములను వ్రాయునది. అందులో నిత్యచంద్రనక్షత్రమునకు సమరేఖలలో పాపగ్రహముండెడు నక్షత్రము చేరియుండరాదు. అట్లు చేరియుండినచో నానిత్యనక్షత్రము వేధగల్గినదని యర్థము.

౨౬౦. పాపగ్రహాక్రాంతల త్తలును పనికిరావు.

శ్లో॥ నిహితంత్రివిధోత్పాతై:, క్రూరాక్రాంతంచ విద్ధభంత్వఖిలం। త్యాజ్యంతచ్ఛుభకర్మణి,నపాదతరిపాతధిష్ణ్యంచ॥

తా॥ మూడుతెఱంగులగునుత్పా తంబులు గలసినదియును, క్రూరగ్రహములుండెడు నక్షత్రంబును, పాపవిద్ధయగు నక్షత్రంబును, పాపగ్రహ

పాదతాడితంబనిన లత్తానక్షత్రంబును శుభకర్మలలో త్యాజ్యంబులై యుండునని వసిష్ఠవచనము.

౨౬౧. ఉపనయన యోగ్యవారంబులు.

శ్లో॥ ఆచార్య కావ్యసౌమ్యానాంవారాశ్చస్తాశ్చశీనయోరిః
వారాత్రౌమధ్యఫలదౌనింది తావితరౌవ్రతే ॥ ౬౨ ॥

తా॥ ఉపనయనమున బుధ గురుశుక్రవారంబులుప్రశస్తంబులు, భానుసోమవారంబులు మధ్యమంబులు, కుజశనివారంబులు నింద్యంబులని నారద వచనము.

౨౬౨. శాఖాధిప వారాదిప్రాశస్త్యము.

శ్లో॥ శాఖాధిపతివారశ్చ శాఖాధిపబలంశిశోరిః
శాఖాధిపతిలగ్నంచ త్రితయం దుర్లభంవ్రతే ॥ ౬౩ ॥

తా॥ ఎవరు ఏవేదశాఖవారో ఆవేదాధీశగ్రహవారంబును ఆగ్రహబలంబును ఆగ్రహాధిపత్యలగ్నంబును వారికి దుర్లభంబనిన ప్రశస్తంబని భావము. కావున సామవేదులకు తచ్ఛాఖాధీశ మంగళవారాదులు మంగలప్రదంబని యెఱుంగనగును. (౨౬౯లో చూడుడు.)

౨౬౩. ఉపనయనతిథిఫలంబులు.

శ్లో॥ ప్రతిపదిమదిరాసక్తిశ్రుతిధరమేధాధికోద్వితీయాయాం।
నీతిజ్ఞోమేధావీజితసకలారిస్తృతీయాయాం ॥ ౬౪ ॥

సంపత్ కుమార్ మేడవరపు

మందధియాహృతచిత్తోఽధీతశ్చపలశ్చతుర్థ్యాంస్యాత్ ।
పంచమ్యాంబహువిత్తఃపూర్ణాయుర్ధనపశుర్మతిమాన్ ॥
షష్ట్యామశుచిస్తతంనష్టమ్యాంహ్యధినంతపరిః ।
అల్పాయురథాష్టమ్యాంనవమేధనవర్జితస్సదాపురుషః ॥
దశమ్యామర్థసంపత్తిరేకాదశ్యాంగుణాన్వితః ।
ద్వాదశ్యాంనీతిశాస్త్రజ్ఞోనిధనాయత్రయోదశీ ॥౫౯॥
చతుర్దశ్యాంభవేన్నాశఃపంచదశ్యాంతుయోభవేత్ ।
అమాయాంపరమభ్రష్టఃక్రతేమాంజీవతేసతి ॥ ౫౯౦ ॥

తా॥ ఉపనయన సమయమునందలి తిథిఫలంబులు వరుసగా నిట్లు బాదరాయణ వచనంబులచే తెలియవచ్చుచున్నయవి— ౧ మద్యపాయియగును. ౨ విన్నదానిని ధారణచేయునట్టి బుద్ధిశాలియగును. ౩ నీతిమంతుడును మతిమంతుడునై పగతులను గెల్చువాడునగును. ౪ చపలుండును నీచసహవాసముగల్గి మందబుద్ధి యునగును. ౫ ధనసుఖము గలవాడై బుద్ధిశాలియునగును ౬ దురాచారుండగును. ౭ ఎల్లప్పుడును రోగిగానుండును. ౮ అల్పాయుస్సులవాడగును. ౯ నిర్ధనుండగును. ౧౦ ధనికుండగును. ౧౧ గుణవంతుడగును. ౧౨ నీతిశాస్త్రవేత్తయగును. ౧౩ మరణముగల్గును, ౧౪ నాశమగును. ౧౫ క్షయముగల్గును, 30 నాశపరమభ్రష్టుండగునని భావము తిథిఫలముగానున్నది.

౨౬౪. గళగ్రహతిథుల్లు.

శ్లో॥ కృష్ణపక్షే చతుర్థీతిస ప్తమ్యాదిదినత్రయం ।
చతుర్దశీచతుష్కంచఅష్టావేతేగలగ్రహాఃి ॥ ౫౭౨ ॥

తా॥ కృష్ణపక్షమున ౪-౭-౮-౯-౧౪-౧౫-౧- 30 ఇవిగళగ్రహతిథులని యెఱుంగనగును. కృష్ణపక్షమునునది చవితికిమాత్ర మన్వయము. వీట్లలో నుపనయనంబుతగదనో వసిష్ఠవచనము.

౨౬౫. ఉపనయన దినసమయము.

శ్లో॥ సర్వదేశేషుపూర్వాహ్ణేముఖ్యంస్యాదుపనాయనం ।
మధ్యాహ్నే మధ్యమంప్రోక్తమపరాహ్ణంతుగర్హితం ॥

తా॥ పగలు ౧౦ గడియలుకులోపుగా నుపనయనమునకు ముఖ్యకాలము. ౩౦ గడియలవరకును సామాన్యము. పిదప సాయంకాలము వరకు నింద్యమని మనువచనము.

౨౬౬. ఉనయన లగ్నఫలవిచారము.

శ్లో॥ మేషేభవతివాక్కుంభోవిత్తవిద్యాయుతోవృషే ।
యుగ్మేవేదాంతదర్శీస్యాత్కుళీరేచషడంగవిత్ ॥ ౫౭౪ ॥
వటుశ్శిల్పకరస్సింహేకన్యేభవతిపండితఃి ।
తులాయాంవణిజప్రాప్తికాండపృష్ఠశ్చవృశ్చికే॥ ౫౭౫ ॥
సర్వత్రపూజితశ్చాపేశూద్రవృత్తిర్మృగేతథా ।
రాజప్రేక్షూభవేత్కుంభేమీనేవేదాంతపారగఃి ॥ ౫౭౬ ॥

శ్లో॥ లగ్నాయసౌమ్యగ్రహరాశయోయే ।
గ్రాహ్యోనపాపగ్రహరాశయోయే ॥
గ్రాహ్యశ్చ తేపి ప్రబలైశ్చ సౌమ్యై ।
రధిష్ఠితాశ్చాపి నిరీక్షితావా ॥ ౫౭౭ ॥

తా॥ ఉపనయనలగ్నము మేషమైతేవటువు మాటాడచాలని వాడగును. వృషభమయితే విద్యాధనంబులు గల్గియుండును. మిథునమయితే వేదాంతశాస్త్రము నెఱుంగును. కర్కాటకమయితే షట్శాస్త్రి వేత్తయగును. సింహమయిన చోళిల్వవిదుండగును. కన్యయైనచో పండితుండగును. తులయైన చోవక్తకుండగును. వృశ్చికమయినచో శస్త్రజీవియగును. ధనుస్సయినచో నంతటపూజింపబడును. మకరమయినచో శూద్రవృత్తినందును. కుంభమయినచో రాజవాల్లభ్యమునందును. మీనమైనచో వేదాంతపారంగతుండగును. (ఇచ్చటఉక్తమాసంబులలో పగటిలోనుక్తకాలంబున నన్నిలగ్నములు నుఘటిల్లవే, వసిష్ఠులవారీ ఫలంబుల నేలచెప్పిరని శంకింపవలదు. ఎందుకనిన, గతిలేనిదిక్కుమాలిన వటువునెవరో ఎచ్చటనోఉపనీతునించేయు సందర్భంబులు పోగనును. మతియును, ఏలగ్నమయినను, తన్నవాంఛలకు నీఫలంబులనూహింపవలయునని భావము. కావునసే) సామాన్యముగా శుభగ్రహరాసులేగ్రాహ్యంబులు. పాపగ్రహరాసులు అగ్రాహ్యంబులు. ఆపాపగ్రహరాసులుగూడ ప్రబలులైన శుభగ్రహములచే యుక్తంబులై యున్నను దృష్టంబులైయున్నను పరిగ్రాహ్యంబులుగానుండును. అనివసిష్ఠవచనంబులు.

౨౬౬. ఉపనయన లగ్నగ్రహ బల్వవిచారము.

శ్లో॥ త్రిషడాయగతైఃపాపైఃషడష్టాంత్యేవివర్జితైఃశశీ ।
శుభైఃషష్ఠాష్టలగ్నాంత్యవర్జితేనహిమాంశునా ॥ ౪౭౮ ॥

తా॥ 3-౬-౧౧లలో పాపగ్రహములుండవలయును, ౬-౮-౧౨ లలో శుభగ్రహములుండరాదు. ౬-౮-౧-౧౨లలో చంద్రుడుండరాదు. అని నారదవచనము.

శ్లో॥ చంద్రక్రూరాస్తనానేష్టాఃసక్షేరంధ్రేవ్యయేకవిఃశ ।
సితేందులగ్నపాషష్ఠేవటోరిప్రాణాపహారకాఃశ ॥ ౪౭౯ ॥

తా॥ లగ్నమున చంద్రుడుమతి క్రూరగ్రహములు; రలలో ఏగ్రహమైనను; ౧౨లలో శుక్రుడు, ౬లలో శుక్రచంద్రులగ్నాధిపతులు; ఉండినచో వటువుకు ప్రాణహానియని యొకవచనమున్నదిగాని యిదియంతగా ముఖ్యమనంబడదు. ఎందువల్లనగా దీనిలోనికొన్నిటికి విరుద్ధప్రబల ప్రసిద్ధవచనంబులుగలవు చూడుడు—

శ్లో॥ సర్వత్ర శుభదశ్శుక్రష్షష్ఠ సప్తాష్టమంవినా = ౬-౭-౮ తప్పతక్కిన చోట్లలో నంతట శుక్రుండు శుభఫల ప్రదుండని కశ్యపవచనముగలదు గావున ౧౨లలో శుక్రుడు చెడుఫలమనిచ్చునను వైవచనమునకు విరోధముగల్గినది.

శ్లో॥ ద్వాదశస్థంరవింభౌమంపశ్యన్నాచార్యనేత్రహా ।
బలినంబలవాన్నూనమచిరాన్నాత్రసంశయఃశ ॥ ౪౮౦ ॥

సర్వేగ్రహాశ్చాష్టమగానిధనాధనశోకదారి ।
వినాస్వతుంగస్వక్షేత్రమిత్రగాశ్శుభవర్గగారి ॥ ౪౮ ॥
ఆచార్యమశుభాఘ్నంతిశిష్యంఘ్నంత్యశుభేతరారి ।

తా॥ ౧౨లోనుండురవిని కుజుడుచూచుచుండెనాబ్రహ్మోపదేశకునికి కండ్లుగ్రుడ్డియగును ఆగ్రహములు బలిష్ఠులుగానుండినచో నిందుకుసందేహమేలేదు. అన్నిగ్రహంబులను ౮లో వృతిదారిద్ర్య శోకంబులనిచ్చెదరు. మతివారు తమయుచ్చ స్వక్షేత్ర మిత్రక్షేత్రగతు లనబడినచో కొంతమేలు. ఆట్లు లేకున్న పాపగ్రహములు ఉపదేశముచేసినవానిని, శుభగ్రహములు వటువును నాశముజేయుదురని వసిష్ఠవచనము.

౩౬౭. చంద్రలగ్న శుభయోగబలము.

శ్లో॥ చంద్రాత్ స్మరారిరంధ్రేషుయద్యే కస్మిన్ శుభగ్రహే ।
స్థితేథియోగేసంజ్ఞాస్యాచ్ఛుభయోగోద్విజన్మనాం ౪౮౨
క్రేంద్రత్రికోణగే జీవేభానుశ్శుక్రోథవావ్యయే ।
ద్వితీయేజ్ఞేశుభేయోగే ద్విజానాముపనాయనం ॥౪౮౩॥

తా॥ చంద్రునికి ౭-౮-౧౨ స్థానంబులలో నేదైన నొకగ్రహంబుండిన నధియోగంబనంబడును. ద్విజులకిది మిక్కిలి శుభప్రదము. మఱియు చంద్రకేంద్రంబులలోగాని త్రికోణంబులలోగాని గురుడున్నను, ౧౦లో రవిగాని శుక్రుడుగాని యుండినను, ౨ లో బుధుడున్నను, ఉండుట, ద్విజుల యుపనయనంబున శుభయోగంబనబడును. కావున

చంద్రునింబట్టి యిట్టి శుభగ్రహసంస్థను ముహూర్తసమయమునందు ఏర్ప రచికొనుట ముఖ్యంబు. అని వసిష్ఠవచనములు.

౩౬౮. లగ్నచంద్ర విశేషఫలము.

శ్లో॥ వర్ధమానోపివాచంద్రః పూర్ణోవాయదితుంగగః ।
నిస్వంకరోతిక్షత్తినం లగ్నగశ్చియరోగిణం ॥ ౫౮౪ ॥

తా॥ లగ్నమునందుండు చంద్రుడు వృద్ధిచంద్రుడైనను, పూర్ణచంద్రుడైనను, ఉచ్చగతుండైనను సకలైశ్వర్యోపేతవంతుని దరిద్రునిగాను క్షయరోగినిగాను చేయును. కావున నుపనయన లగ్నమున చంద్రుండు తగడని కశ్యపవచనము.

౩౬౯. వేదశాఖాధీశులు, తద్బలంబును.

శ్లో॥ ఋగ్యజుస్సామశాఖేశాగురుశుక్రధరాత్మజాః ।
అథర్వణస్య వేదస్య శాఖేశశ్చంద్రనందనః ॥ ౫౮౫ ॥

తా॥ ఋగ్వేదమునకు గురుండు, యజుర్వేదమునకు శుక్రుండు, సామవేదమునకుజుండు, అథర్వణ వేదమునకు బుధుండు; శాఖాధీశులనం బడెదరని వసిష్ఠవచనము.

౩౭౦. గురుశుక్ర శాఖాధీశుల బలానుసారముఫలము.

శ్లో॥ స్వోచ్చసంస్థేతదంశేవాస్వరాశౌవా తదంశకే ।
శాఖేశేవాగురౌశుక్రే వేదవేదాంగపారగః ॥ ౫౮౬ ॥

పరమోచ్చగతే జీవేశాఖేశేవాథవాసితే ।
వ్రతీశిశుర్ధనాఢ్యస్స్యా ద్వేదవేదాంగపారగః ॥ ౫౮ ॥
మిత్రరాశిగతేజీవే తదంశేవాస్వశాఖసే ।
శుక్రేవాచార్యసంయుక్తేతదాత్రవ్రతీశిశుః ॥ ౫౯ ॥
స్వాధిమిత్రగృహస్థేవాతస్యోచ్చస్థేతదంశకే ।
గురౌభృగుర్వాశాఖేశే విద్యాధనసమన్వితః ॥ ౬౦ ॥

తా॥ శాఖాధీశగ్రహముగాని, గురుడుగాని, శుక్రుండుగాని - వారి వారి యుచ్చరాశులలో నున్నను ఉచ్చాంశలలోనున్నను, స్వక్షేత్రముల యందున్నను, స్వాంశలలోనున్నను, అట్టికాలమున నుపనీతుడైనవటువు వేదములను వేదాంగంబులను తెలిసినవాడగును. మఱియు, గురుడుగాని శుక్రుడుగాని శాఖాధిపతిగాని వరమోచ్చభాగలలో నున్నయెడల నావటువు వేదవేదాంగంబుల నెఱింగి ధనవంతుండునగును. వీరు ఇష్టేమిత్రక్షేత్రమునందినను స్వాధిమిత్ర క్షేత్రమునందినను విద్యా ధన సమన్వితుండగును అనగా శాఖాధిపతి గురుడు శుక్రుడు వీరయువ్వురను బలిష్ఠులగుట వటువు కు శ్రేయస్కరము. దుర్బలులగుట నీచఫలదంబు. అని నారదవచనం బులు.

౨౭౧. గ్రహబలములలో విశేషము.

శ్లో॥ పితుస్సూర్యబలం శ్రేష్ఠం శాఖావశ్శేయోర్వటోః ।
సర్వేషాంగురుచంద్రార్కబలంశ్రేష్ఠంవ్రతాదిషు॥ ౬౧॥

తా॥ తండ్రికి సూర్యబలంబును, వటువుకు శాఖేశవర్ణేశబలంబును అందరికినిగురుచంద్ర సూర్యబలంబులునుముఖ్యంబనిరాజమార్తండవచనము.

౨౭౨. బ్రహ్మక్షత్ర వైశ్యులకు గ్రహబలము.

శ్లో॥ విప్రాణాంగురుసితయో ।
రాజ్ఞాంరవిభౌమయోర్బలం శస్తం ।
ఇందోర్వైశాంరవీందు ।
త్రిదశేజ్యబలేఖిలానాంతు ॥ ౪౯౧ ॥

తా॥ బ్రాహ్మణులకు గురు శుక్రబలంబులును, క్షత్రియులకు రవికుజబలంబులును, వైశ్యులకు చంద్రబలంబును, అందఱికిని రవిచంద్ర గురుబలంబులు ప్రశస్తంబయినవి. అని భీమపరాక్రమ వచనము.

౨౭౩. శాఖేశాదులకు అస్తదోషముతగదు.

శ్లో॥ శాఖేశగురుశుక్రాణాంమౌఢ్యేబాల్యేచవార్ధకే ।
నైవోపనయనంకార్యం వర్ణేశేదుబలేసతి ॥ ౪౯౨ ॥

తా॥ శాఖాధిపతి, వర్ణాధిపతి, గురుడు, శుక్రుడు;—వీరలలో నైవం డైనను అస్తంగతుడైయున్నను బాల్యవార్ధక దోషంగతుడైయున్నను ఉపనయనము తగదని వసిష్ఠవచనము.

౨౭౪. జ్యేష్ఠపుత్రునికి జన్మమాసాదులు తగవు.

శ్లో॥ నజన్మమాసే జన్మర్క్షే నజన్మదివసేపివా ।
ఆద్యగర్భసుతస్యాథదుహితుర్వాకరగ్రహం ॥

తా॥ ప్రథమగర్భమునపుట్టిన చిన్నవానికి వాడుపుట్టిననెలలోనును నక్షత్రమునను జన్మదినమునను (మతీయు తల్లగ్నమునను) ఉపనయము తగదు, తొలియాండుబిడ్డకు పెండ్లియును తగదని నారదవచనము.

౨౨౫. అబ్దబలము గురుబలము కన్ననుముఖ్యము.

శ్లో॥ ఉక్తేపివర్షేనబలీగురుశ్చేచ్ఛాంత్యాప్రశస్తం వ్రతబంధ కర్మ । అనుక్తవర్షేపిబలప్రదోపి నైవంతథోర్బ్దబలం బలీయః ॥ ౫౯ ॥

తా॥ గర్భాష్టమాద్యుక్త సంవత్సరమున నుపనయము ప్రశస్తము. అపుడు గురుబలము లేకపోయినను తచ్ఛాంతిం జేసిన మేలగును. అనుక్తకాలమున గురుబలమున్నను ప్రశస్తము కాదు. కావున గురుబల కాలబలంబులలో నబ్దబలమే ప్రబలంబని వసిష్ఠవచనము.

౨౨౬. గోచారబలముకన్ననుఅష్టకవర్గ విశుద్ధిముఖ్యము.

శ్లో॥ అష్టవర్గవిశుద్ధేషుగురుశీతాంశుభానుషు । వ్రతోద్వాహాచకర్తవ్యాగోచరేణకదాపిన ॥ ౫౯ ॥

తా॥ అష్టకవర్గవేసి, దానిలో రవిచంద్రగురువులు శుద్ధులుగానుండు కాలమున నుపనయన వివాహాదులు ప్రశస్తంబుగానుండునుగాని, సామాన్య గోచరబలము తగదని రాజమార్తాండవచనము.

౨౨౭. ఉపనయనమునందు వర్జ్యతిథ్యాదులు.

శ్లో॥ వ్రతేహ్నిపూర్వసంధ్యాయాంవారిదోయదిగర్జతి । తద్దినంస్యాదనధ్యాయంవ్రతంతత్రవివర్జయేత్ ॥ ౫౯ ॥

తా॥ ఉపనయన దినమున ప్రొద్దున మేఘమునుగర్జించిన యెడల నాదినంబు అనధ్యాయంబబనడును. నాడును; కృష్ణపక్షమునందలి చవితియును, రెండుపక్ష-ములలోను ౭-౮-౯, ౧౩-౧౪-౧౫-౧౫-౧ (30) యును చేరి ౮ దినంబులుగళ గ్రహంబులనబడును; ఆగళగ్రహ దినములనాడును; ఉపనయనము తగదని వసిష్ఠవచనము.

౫౭౮. ఉపనయనలగ్నమునందురవ్యాద్యంశఫలము.

శ్లో॥ క్రూరోజడోభవేత్సాపోవటుష్షట్కర్మకృత్పటుఃి ।
యజ్ఞార్థభాక్తథామూర్ఖోరవ్యాద్యంశేతనా క్రమాత్ ॥

తా॥ ఉపనయన లగ్నమున పటుండు ఉపనీతుడైనపుడు రవియంశగానున్న క్రూరుండగును; చంద్రాంశగానున్న జడుడగును; కుజాంశగానున్న పాపియగును; బుధాంశగానున్న నేర్పరియగును; గురువంశగానున్న; షట్కర్మవేత్తయగును; శుక్రాంశగానున్న యజ్ఞధనమునందును; శన్యంశగానున్న మూర్ఖుండగును; కావున లగ్నమును బుధ గురు శుక్రాంశలలోనగా వృషభమిథున కన్యాతులాధనుర్మీనాంశలలో పెట్టవలయునని భావము. అని చింతామణివచనము.

౫౭౯. రవ్యాద్యంశలలోనున్న చంద్రునిఫలములు.

శ్లో॥ సూర్యాంశకగతే చంద్రేమహాపాతకకృద్భవేత్ ।
పణ్యోపసేవీసాంశస్థేనిచేనిస్స్వఖిలోభవేత్ ॥౫౯౨॥
కుజాంశకగతేచంద్రేశస్త్రజీవీఖిలోభవేత్ ।
బుధాంశకగతేచంద్రేవేదవేదీభవేద్ధ్రువంి ॥ ౫౯౩ ॥

జీవాంశకగతేయజ్వాసాంగవేద విశారదః ।
శుక్రాంశకేభనీదాతా విద్యావిత్తవిశారదః ॥ ౬౦౦ ॥
కీర్ప్రోద్వాహోయజ్ఞకృత్సాత్యత్స త్రదోభోగవాఁభవేత్ । సౌరాంశకగతేచంద్రేసదాచాండాలసేవకః॥౬౦౧

తా॥ ఉపనయకాలమున, చంద్రుడు స్వీహాంశలోనుండిన ఫలము మహాపాపియగును; కర్కాటకాంశలోనున్న క్రయవిక్రయ జీవియగును; మేషవృశ్చికాంశలలోనున్న శస్త్రజీవియగును; మిథునకన్యాంశలలోనున్న వేదవేత్తయగును; ధనుర్మీనాంశలలోనున్న సాంగవేదవిదుడై యాజకుండగును; వృషతులాంశలలోనున్న త్వరగా పెండ్లియగును, యజ్ఞముంజేయును, సత్రముచేయించును, సుఖవంతుఁడు నగును; మఱియు ధనవంతుడగును, దాతనైయుండును; మకరకుంభాంశలలోనున్న సంతతము చండాలసేవకుండైయుండును. అని వసిష్ఠవచనంబులు గావున చంద్రునిశుభాంశ నైటంగి యుపనయనముహూర్తము నేర్పరుప వలయును.

శ్లో॥ శ్రవణాదితి నక్షత్రేకర్కాంశస్థేనిశాకరే।
తదాప్రతీవేదశాస్త్రధనధాన్యసమృద్ధిమాన్ ॥ ౬౦౨ ॥

తా॥ (పైవచనంబులలో స్వాంశాపవాదముగా నారదవచనము.) శ్రవణ నక్షత్రము ౪ వ పాదమునగాని, పునర్వసు ౪ వ పాదమునగాని చంద్రుడున్న, నదికర్కాటక స్వాంశయగునప్పుడు మాత్రము దోషములేదు. ఫలపు ధనధాన్యవేదశాస్త్ర సంపన్నుండగును.

౨౮౦. కేంద్రంబులలో పాపగ్రహ నిషేధములు.

శ్లో॥ స్ఫూర్జితంకేంద్రగే భానౌ వ్రతినో వంశనాశనం।
కూజితంకేంద్రగేభౌమేశిష్యాచార్యవినాశనం ॥ ౬౦౩ ॥
కరోతిరుదితంకేంద్రేసంస్థేమందేమహాగదం।
లగ్నకేంద్రగశ్చేరాహుశ్చారంభేమాతృవినాశనం ॥౬౦౪॥
ఉగ్రంకేంద్రగతేకేతౌ వ్రతివిత్తవినాశనం।
సర్వశాఖాధిపంభానుంకేచిదూచుర్మహర్షయః ॥౬౦౫॥
తస్మాద్దర్త్యం తరాభావే కేంద్రస్థోర్కఃప్రశస్యతే।
జ్ఞేజ్యశుక్రాస్తుకేంద్రస్థాఃజ్ఞానవిద్యార్థదాయకాః॥౬౦౬

తా॥ ఉపనయకాలమున కేంద్రములలోనగా ౧-౪-౭-౧౦ ఇం ట్లలో రవియుండిన స్ఫూర్జితంబను దోషము, దీనిచే వటువుకు వంశనాశనము. కుజుడున్నచో కూజితమను దోషము, దీనిచే వటువుకును మంత్రోపదేశకునకును హాని. శనియున్నచో రుదితమను దోషము, దీనిచే మహావ్యాధిగల్గును. కేంద్రములేకాక ఆ లోగూడ రాహువున్నయెడల తల్లికిహాని. కేతువున్నచో ఉగ్రమనుదోషము, వటువుకు దారిద్ర్యమునిచ్చును. అయితే త్రయీమూర్తియగు సూర్యుని, సర్వశాఖలకును అధిపతినిగా మహామును లెంచినందున గత్యంతరాభావమున కేంద్రగతరవి ప్రశస్తుండగునుగాని తక్కినవారు తగరు. కేంద్రంబులలోనుండు బుధ గురు శుక్రులు జ్ఞానమును విద్యను ద్రవ్యమును ఇచ్చువారులై యుందురు.

౨౮౧. గుణాధిక్యముగ్రాహ్యము.

శ్లో॥ లగ్నంసర్వగుణోపేతంల భ్యతేర్షినైర్నతత్ ।
దోషాల్పత్వంగుణాధిక్యంబహుసంమతమిష్యతే ॥

తా॥ (ఏకవింశత్యుపాదోష వర్జితేసుముహూర్తము సంభవించనిచోనే మిచేయనగునని నారదవచనమిట్లున్నది.) సమస్తగుణంబులు నమరినలగ్న ముదొరకకపోయిన, గుణాధిక్యంబును దోషములుకొద్ది గాగలదియును అగు లగ్నము బహుసమ్మతంబుగా గ్రాహ్యంబైయుండును.

౨౮౨. దోషమునకు దుష్టత్వముప్రబలము.

శ్లో॥ దోషోప్యేకోగుణాన్హంతి తద్విరోధీగుణోనచేత్ ।
పంచగవ్యమయంపూర్ణకుంభంమద్యలవోయథా ॥

తా॥ ఒక్కదోషమున్నను అనేకగుణంబులను చెరుచును. కావున తద్దోషపరిహారకంబైన గుణంబును సంపాదించికొనుటమేలు. ఎట్లనగా. పంచగవ్యపూర్ణకుంభమును మద్యముచుక్కచెరచదా? యనివసిష్ఠవచనము.

౨౮౩. ఉపనయనమున మాతృరజోదోషము.

శ్లో॥ వివాహవ్రతచూడాసు యదిమాతారజస్వలా ।
తదానతత్ర్పకర్తవ్యమాయుర్హ్రీయకరంయతః ॥

తా॥ పెండ్లి, వడుగు, చౌలము, వీట్లలో తల్లిరజస్వలయైనచోనప్పుడు; నాకార్యముచేయకూడదు. ఎందువల్లనగనిన నప్పుడు కార్యముజరిపితే ఆయుస్సుక్షయించును. అనివృద్ధమనువచనము.

శ్లో॥ వైధవ్యంచవివాహేస్యా జ్జడత్వంవ్రతబంధనే ।
చూడాయాంచ శిశోర్మృత్యుర్విఘ్నం యాత్రాప్రవేశయోరి ॥

తా॥ పెండ్లిలోనముట్టదోషము వైధవ్యమునిచ్చును; పడుగులోమార్ధ్యమునిచ్చును; చౌలములోబాలకునికిమృత్యువు; ప్రయాణమునను గృహప్రవేశంబునను విఘ్నప్రదంబులైయుండును.

౨౮౪. అట్టినమయమునముహూర్తము నారకనిచోకర్తవ్యము.

శ్లో॥ అలాభేసుముహూర్తస్యరజోదోషేహ్యుపస్థితే ।
శ్రియంసంపూజ్య విధివత్తతోమంగళమాచరేత్ ॥
హైమీంమాషమితాంపద్మాం శ్రీసూక్తవిధినార్చయేత్
ప్రత్యృచంపాయసంహుత్వాభిషిచ్యహితమాచరేత్ ।
ఉపవాసేనశుద్ధ్యంతినార్యస్సద్యోరజస్వలాపి ।
ఏకాకిన్యోవివాహాదౌదేశభంగేషుచాపది ॥ ౬౧౩ ॥

తా॥ సుముహూర్తమును పెట్టుకొని యార్తికముగానప్పుడు రజోదోషము సంభవించినచో; అదియాపత్కాలముగానుండినయెడల, మఱియేరోకసుముహూర్తముదొరకనిచోనప్పుడురజస్వల యైనవారులు ఉపవాసముచేతశుద్ధురాండ్రయిరనుకొని; లక్ష్మీదేవినిపూజించి ఆసుముహూర్తమునసే నైరవేర్పవచ్చును. ఆశాంతిక్రమమెట్టులనిన—మినపగింజంతబంగారుతో

శ్రీదేవీప్రతిమను శ్రీసూక్తవిధిచేపూజించి ప్రతిబుకుతోను సాయసహోమముచేసి, కలశోదకమ్ముచేనభిషేకించి మంగళకార్యముల నాచరింపనగును. అనివాక్యసారవచనములు.

౨౮౫. చూరికాబంధనముహూర్తము.

శ్లో॥ చూరికాబంధనంవక్ష్యేనృపాణాంప్రాక్కరగ్రహాత్ ।
వివాహోక్తేషుమాసేషుశుక్లపక్షేప్యనస్తగే ॥ ౬౧౪ ॥
జీవశుక్రేచభూపుత్రే చంద్రతారాబలాన్వితే ।
మౌంజీబంధనబుక్షేషుభౌమవర్జితవాసరే ॥ ౬౧౫ ॥
ప్రతలగ్నోదయేకస్తుర్పమోదయవర్జితే ।
ధనత్రికోణగైస్సౌమ్యైరిపాపైర్భవరిపుత్రిగైః ॥ ౬౧౬ ॥
అర్చయేచ్చూరికాంసద్మదేవతానాంచసన్నిధౌ ।
చూరికాబంధనంకార్యమర్చయిత్వాసురాన్వితైః ॥

తా॥ క్షత్రియులకు వివాహమునకు మునుపుకత్తికట్టడమును శుభకర్మయొకటిగలదు, అందుకా, వివాహోక్తమాసములు; శుక్లపక్షము, కుజగురుశుక్రులస్తంగతులుకాకయుండుట, చంద్రతారాబలము కలిగియుండుట; ఉపనయనసూత్రము; అంగారకవారముతప్ప తక్కినవారములు; అష్టమశుద్ధి; ఉపనయనమునకు చెప్పినలగ్నశుద్ధి; ౨-౧౦-౫-౯లో శుభగ్రహములు; ౩-౬-౧౧లో పాపులు; ఇట్టికాలమున కత్తినిపూజించి కులదేవతా సన్నిధానమునందు; దేవబ్రాహ్మణులనుపూజించి నడుముకుకత్తికట్టవలయును. దీనికిచూరికాబంధనమను శుభకర్మయనిపేరు. అనినారదవచనంబులుగలవు.

౨౮౬. సమావర్తనముహూర్తము.

శ్లో॥ విభామభానుజేవారేనక్షత్రేచవ్రతోచితే ।
చంద్రతారాదిశుద్ధౌ చస్యాత్సమావర్తనక్రియా ॥

తా॥ శనిమంగళవారములు తప్పతక్కినవారంబులలోను, చంద్రతారాబలయుక్తదినమునందును ఉపనయనోక్తనక్షత్రంబులలోను, సమావర్తనశుభకర్మనుజరుపనగునని. సురేశ్వరవచనము.

౨౮౭. మరలవివాహకాలనిర్ణయము.

శ్లో॥ ప్రమదామృతివానరాదితఃపునరుద్వాహవిధివ్రతస్యచ
వివమేపరివత్సరే భవేద్యుగళంచైనమృతిప్రదంభవేత్ ॥

తా॥ పత్నీవియోగమైనదినముమొదలు బేసిసంవత్సరమున నగా ౧-౩-౫ సంవత్సరములలో మరలపెండ్లిచేసికొనఁదగును, అట్లుగాక సరివత్సరములలో చేసికొనిన మరలమరణమునిచ్చును. అనిసంగ్రహవచనము.

ఇట్లుమహూర్తరత్నావళిలో సంస్కారప్రకరణము నవది ముగిసెను.

ప్రథమభాగము సంపూర్ణము. శుభమస్తు

సంపత్ కుమార్ మేడవరపు

ముహూర్తరత్నావళి లో.

ఉత్తర భాగము.

(ఇవ- వివాహ ప్రకరణము.)



౧. వివాహలగ్నశుద్ధి ప్రాముఖ్యము.

శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామి గృహస్థాశ్రమముత్తమం ।
యఆధారోఽన్యాశ్రమాణాంభూతానాంప్రాణినాంతథా॥
ఋణత్రయచ్ఛేదకారి ధర్మకామార్థసిద్ధిదం ।
ఏతత్సర్వంస్థితంస్త్రీషు శీలవృత్తాన్వితాసుచ ॥ 2 ॥
తచ్ఛీలవృత్తలబ్ధిస్తు సులగ్నవశతోభవేత్ ।
తస్మాత్సమ్యగ్లగ్నశుద్ధిం ప్రవక్ష్యామ్యనుపూర్వశః ॥ 3 ॥

తా॥ ఇంక గృహస్థాశ్రమంబుత్తమంబని చెప్పబడుచున్నది. ఎందువల్లనగనిన తక్కిన యాశ్రమంబుల కన్నిటికిని ఆశ్రే సమస్త ప్రాణులకును ఇది యాధారంబైనది. మఱియు దేవఋణ పితృఋణ ఋషిఋణంబులను త్రివిధఋణంబులను నశింపజేయునది. దీనివల్లనే ధర్మంబు కామంబు అర్థంబును సిద్ధించుచున్నది. ఇంతయును స్త్రీలలో నిలచియున్నది. ఆస్త్రీ

లు సుశీలముచేతను సద్వర్తనముచేతను బరగుచుండ నగును. అట్టి శీలవ్రత్త వతి యగు భార్యాలాభంబన్నచో మంచిలగ్నముచేతనే లభించును. కావున వివాహవిషయమై చక్కగా లగ్నశుద్ధి చెప్పంబడ్డచున్నది. అని కశ్యపవచనము.

౨. వివాహంబులు అష్టవిధంబులు.

శ్లో॥ బ్రాహ్మోవివాహ ఆహూయదీయతే శక్త్యలంకృతా।
తజ్జఃపునాత్యుభయతః పురుషానేకవింశతిం ॥ ౪ ॥
యజ్ఞస్థఋత్విజేదైవ ఆదాయార్షస్తుగోద్వయం ।
చతుర్దశప్రథమజాఃపునాత్యుత్తరజశ్చషట్ ॥ ౫ ॥
ఇత్యుక్తావిచరతాంధర్మం సహ యాదీయతేఽగ్నే ।
సకాయఃపావయేత్తజ్జాఃషట్ షట్ వంశ్యాన్సహాత్మనా॥
ఆసురోద్రవిణాదానాదాం ధర్వస్సమయాన్మిథఃి ।
రాక్షసోయుద్ధహరణాత్పైశాచఃి కన్యకాచ్ఛలాత్ ॥ ౭॥

తా। యథాశక్తిగా కన్యక నలంకరించి వరునింబిలిచికొనివచ్చి కన్యాదానముచేసిన నది బ్రాహ్మ వివాహంబు. ఇది పెనుకు ముందు ౨౧ తరములను తరింపజేయును. యజ్ఞమునందు ఋత్విక్కు కిచ్చునట్టిది దైవవివాహము. ఇది ౧౪ తరములను తరింపజేయును. రెండావులను తీసికొని కన్యాదానముం జేసిన నది ఆర్షంబనబడును ; ఇది ౬ తరంబుల నుద్ధరించును. ధర్మార్థ కామంబులలో నీసహధర్మిణి నతిక్రమింప వలదని వచ్చిన వరు

ముహూర్త రత్నాపళియందు.

నికి కన్యనిచ్చునది ప్రాజాపత్య వివాహంబు. ఇది తనతోడ ముందు వెనుక నారుతరంబుల నుద్ధరించును. డబ్బు తీసికొని యమ్మునది యాసురం బనబడును. కన్యానరులు ఒప్పందము మీద చేసికొనునది గాంధర్వము. యుద్ధమునం దపహరించునది రాక్షస వివాహము. మోసముచే కన్యనపహరించునది పైశాచము పరమనింద్యము. అని యాజ్ఞవల్క్య వచనంబులు.

3. ఉక్తకాలమునసే వివాహముకర్తవ్యము

శ్లో॥ ప్రాజాపత్యబ్రాహ్మదైవ వివాహాబుషిసంజ్ఞకారి ।
ఉక్తకాలేషుకర్తవ్యాశ్చత్వారఃి ఫలదాయకాఃి ॥ ౯ ॥

తా॥ ప్రాజాపత్యము, బ్రాహ్మము, దైవము, ఆర్షము, అను నీ నాల్గు వివాహంబులును ఉక్తకాలంబులలోనే చేయఁదగినవి. ఎందువల్లనినినివి ఫలముల నిచ్చునవి. అని నారదవచనము. (ఇచ్చట తక్కిన గాంధర్వాసుర పైశాచ రాక్షసంబులు కామకారంబులు ఫలకారులు కావనియును వీటికి కాలనిర్బంధము లేదనియును గ్రాహ్యము.)

౪. ప్రశ్నలగ్నముచే వివాహయోగము.

శ్లో॥ లగ్నాత్తి పంచా స్తదశాయగస్తు ।
హిమద్యుతిర్జవనిరీక్షితశ్చే ॥
తదోస్తసంబంధకర స్తదానిం ।
నార్కాంశులుప్తో నచనీచగశ్చేత్ ॥ ౯ ॥

తా॥ ఈకన్యక నీ వరునకు చేయవచ్చునాయని దైవజ్ఞుని దగ్గరికి వచ్చినప్పుడు ; తత్కాల లగ్నమునకు 3-ఫి-౭-౧౦-౧౧ లో సెచ్చటనైనను చంద్రుడుండి గురువుచేత చూడబడి, ఆ చంద్రుడు కృష్ణపక్షాంత్య భాగము వాడు కాకయున్నను, నీచరాశిగతుడు కాకయున్నను, ఆకన్యా వరులకు వివాహము పొసగునని భావింప వలసినది. అని వసిష్ఠవచనంబు. (ఇట్లే. ప్రశ్నయోగంబు లెన్నియో గలవుగాని యిక్కాలమున నట్టిదైవజ్ఞ భక్తితో ప్రవర్తించు వారరుదుగాన నావిషయమింతతో వివరింపం బడియున్నది.)

శ్లో॥ యదిలగ్నగతఃక్రూరస్తస్మాత్సప్తమగఃకుజః।
విజ్ఞేయంమరణంపుంసఃసప్తమాబ్దాంతరేయది ॥ ౧౦॥

తా॥ ప్రశ్నలగ్నమున క్రూరగ్రహముండి, ౭వ యింటిలో నంగారకుడుండిన నాపొంతనము చేసినట్లయితే ౭ ఏండ్లలోగా వరునికి మరణ యోగంబని నారదవచనము. (ఇట్లుండగా, పొడితీసి వేసికొనునంత మర్యాదతో జ్యోశ్యుని నడిగెడు వారు, దాక్షిణ్య శ్రాద్ధముగా జెప్పెడు జ్యోశ్యులు ; పిదప వారే మంచిలగ్నమునసే ముహూర్తము చేసితిమే, ముండమోసెనని మ్రొత్తుకొనుట ; చివరకు జ్యోతిష మబద్ధమని కొందఱు ; ఇట్లునోటికి తోచినట్లు మాటలు. కావున ;—ఎంతెంత భక్తి శ్రద్ధలతో శాస్త్రమును పాటింతురోవారికి అంతంత ఫలించును. శాస్త్రమర్యాద తెలియని వారికిం జెప్పుట దుస్తరంబు - అనుసంగతిని సూచించుటకై ఈవిషయము వ్రాయబడె. తెలిసికొను విషయంబులు - పెక్కుగలవు. గ్రంథవిస్తర భీతిచే నింత

తో నిలుపుదము.) వివాహ ప్రశ్నమునందలి వంధ్యామృత పత్యాది లక్ష్మ ణతంబులను ఇచ్చే ఎఱింగెడు సదుపాయంబులు గలవు.

౫. అంగారక దోషవిచారము.

శ్లో॥ ధనేవ్యయేచపాతాలే జామిత్రేచాష్టమేకుజే ।
స్త్రీణాంభర్తృవినాశస్స్యా త్పుంసాంభార్యావినాశనం॥

తా॥ ౨-౧౨-౪-౭-౮ ఈ యైదుస్థానంబులలో నంగారకుండుండెడు స్త్రీజాతకమునకు వైధవ్యయోగంబును, పురుషజాతకంబునకు అపత్నీయోగంబును, అగస్త్యసంహితా వచనము చెప్పుచున్నది.

శ్లో॥ లగ్నేవ్యయేచ పాతాలేజామిత్రేచాష్టమేకుజే ।
కన్యాభర్తుర్వినాశాయ భర్తాకన్యావినాశదం ॥ ౧౨ ॥

తా॥ లగ్నమున ర-౧౨-౪-౭-౮ ఈయైదుస్థానంబులలోను జాతకమున కుజుడున్న నాకన్యకపని భ్వంనము చేయుననియును, పతికి అట్లుండిన పత్ని నిధ్వంసము చేయుననియును కేరళీయ వచనంబు.

శ్లో॥ అరోగ్నిక్రూరదృగ్వక్రీకుజం పాపఫలప్రదం ॥
స్వాధిష్ఠితంస్వదృష్టంచ భావంనాశయతిధ్రువం ॥ ౧౩ ॥
అర్కేందుక్షేత్రజా తానాంకుజదోషోనవిద్యతే ।
స్వోచ్చమిత్రభజాతానాం పీడకోనభవేత్కుజ ॥ ౧౪ ॥

తా॥ కుజుండు అగ్నిస్వయాపుండును క్రూరదృక్కుగలవాడును వక్రుండును రౌద్రుండునగుటచేత పాపఫలము నిచ్చువాడు. తానుచేరిన

మతీదానుచూచిన భావంబును నాశముచేయును. కావున ఒక ఇల్లు భార్య కుభర్తృస్థానం బనియును తెలిసి, అందలో కుజుడు లేనట్లును కుజుడు దానిని చూడనట్లును జాతకమున్న నంగారదోషము లేదనియును, అట్లున్న నంగారకదోషము గలదనియును తెలియవలయును. అయ్యంగారకుని యుచ్చక్షేత్రమగు మకరలగ్న జాతకము వారికిని, వాని స్వక్షేత్రములయిన మేషవృశ్చికములలో పుట్టినవారికిని, వాని మిత్రులగు రవిగురు చంద్రక్షేత్రములనగా కర్కాటకసింహధనుర్మీనలగ్నముల వారికిని కుజదోషము చూడనక్కర లేదనియును సామాన్యవచనంబులు గలవుగాని ; రెండు జాతకంబులలోను అంగారకదోషమును సమానముగా చూచి యాదాంపత్యమును కలుగించుటలో మేలని భావము.

శ్లో॥ దంపత్యోర్జన్మకాలేవ్యయధనహిబుకేన స్తమేరంధ్రలగ్నే
లగ్నాచ్చంద్రాచ్ఛుక్రాద పిఖలునివసన్ భూమిపుత్రస్తయోశ్చ ॥ దాంపత్యందీర్ఘకాలంసుతధన బహుళంపు
త్రలాభంచసౌఖ్యం ! దద్యాదేకత్రహీనోమృతిరఖిల
భయంపుత్రనాశంకరోతి ॥ ౧౫ ॥

తా॥ దంపతులకు రెండుజాతకంబులలోను ; లగ్నమునుండియును చంద్రుని నుండియును, శుక్రునినుండియు, ౧-౨-౪-౭-౮-౧౨ ఈ ఇ స్థానంబులలో నంగారకుండుండిన యెడల నాదాంపత్యము దీర్ఘకాలము సుఖించును. బిడ్డలు సంపదగల్గియుండును కావున కుజదోషముగల వరునికి

కుజదోషముగల కన్యనిచ్చి పెండ్లిచేయవలయును. అటుగాక నొక్క జాతక మున కుజదోషముండి మఱియొకచోట లేకయుండినచో పుత్రనాశంబు, మరణము, భయము గల్గును. అనునది సిద్ధాంత వచనము.

విశేషసూచన—లగ్నముకన్నను చంద్రుడు, చంద్రునికన్నను శుక్రుండు; దోషము తక్కువగాన, రెండు జాతకంబులలోను - దీనిలో లగ్నకుజదోషమన్నది దానిలోను లగ్న కుజదోషము; దీనిలో చంద్రకుజ దోషమన్నది దానిలోను చంద్రకుజదోషము; దీనిలో శుక్రకుజదోషమన్న దానిలోను శుక్రకుజదోషము; ఇట్లుండవలయును. అయితే అట్లు తటస్థించ నపుడు, ఒకటిలో లగ్నమునకు కుజదోషముండి మఱియొకటిలో చంద్రశుక్రకుజదోషములు మాత్రమున్నను కావచ్చును.

౬. జాతకీయవైధవ్యయోగ పరిహారోపాయంబులు.

శ్లో॥ యోయోభావస్స్వామి దృష్టోయుతోవా ।
సౌమ్యైర్వాస్యాత్తస్య తస్యాభివృద్ధిః ॥
పాపైరేవంతస్యభావస్యహాని ।
ర్నిర్దేష్టవ్యాపృచ్ఛతాం జన్మతోవా ॥ ౧౬ ॥

తా॥ అనుభట్టోత్పల వచనమంబట్టి సప్తమస్థానమును సప్తమాధిపతిగాని పూర్ణచంద్ర బుధగురు శుక్రులుగాని చూచియో చేరియో ఉండినయెడల, మఱియు ౧౦వ యింటిలో శుభగ్రహములున్నయెడల వైధవ్యరిష్టయోగము పరిహారంబని పీయూషసుధాకర టీకాకారుని మతముగా నున్నది. ఇదియును గాక-

శ్లో॥ సావిత్ర్యాదివ్రతాదీని భక్త్యాకుర్వంతియాస్త్రియః ।
సౌభాగ్యంచసుహృత్వంచ భవేత్తాసాంసుసంతతిః ॥

తా॥ భక్తితోడనే స్త్రీలు సావిత్రీవ్రతాదులను చేయుదురో వారికి సంపదయును దాంపత్యసుఖంబును సంతానంబును గల్గియుండునని వ్రత ఖండలో చెప్పంబడినది.

శ్లో॥ అవైధవ్యకరైర్యోగైర్వివాహపటలోదితైః ।
వరాయాయుష్మతేదేయా కన్యావైధవ్యయోగజా ॥

తా॥ వివాహ పటలమునందు చెప్పంబడిన వైధవ్య యోగములు లేనట్లుగా నాయుష్మంతుండగు వరునికి, వైధవ్య యోగంబునందు పుట్టిన కన్యకను ఇచ్చి పెండ్లిచేయవలయును. అని సంహితా సారవచనంబు. అట్టి వైధవ్యము నివ్వని యోగంబు లేవియనిన కుంభ వివాహము, అశ్వత్థ వివాహము, మొదలగునవి ధర్మశాస్త్ర విహితంబులు.

౭. సామాన్యముగా వరనిశ్చయమున శుభాశుభ నిమిత్తంబులు.

శ్లో॥ వాదిత్రతూర్యఘోషోవీణావేణుప్రగీతశబ్దాశ్చ ।
శంఖధ్వనిరిప్రశస్తఃపృచ్ఛాకాలేకుమారీణాం ॥
కృకలాసవానరోరగగదభసంశ్లేషణంమిథోపిభవేత్ ।
వైవజ్జ్యపృచ్ఛకానాం కన్యైకత్రసంరమతే ॥ ౭౦ ॥

భిద్యతియస్యాదకుంభశ్శయ్యా సనపాదుకాదిభంగోవా।
ప్రశ్నసమయేపియస్యా స్తస్యావైధవ్యమాదేశ్యం ॥

తా॥ ఏకన్యను గురించి ప్రశ్నచేయునందురో; అప్పుడు మంగళ వాద్యములు వీణ వేణు మృదంగంబులు శంఖము, వీట్లధ్వని మంగళకరంబులు. మఱియడిగెడు వారికి చెప్పెడువారికిని నడ్డుమ లొండ కోతి పాము గాడిదె వీటిసంశ్లేషణంబు గలేనేని యకన్యకయొకచోట ముడిబడును. కుండపగిలినను పరుపుచినిగినను ఆసనము విరిగినను పాదుకలు పగిలినను ప్రశ్న సమయంబున నిటులయినచో నాకన్యకకు వైధవ్యమును చెప్పవలయును. అని శౌనకవచనంబులు.

ఠ. ఉపశ్రుతి విచారము.

శ్లో॥ ఆరోప్యాక్షత పూరితేగణపతింప్రస్థాదిపాత్రేశనై ర్ధి।
సమ్మార్జన్యధివేష్టితేయువతయ స్తిస్రస్సకన్యానిశి ॥
నిర్యాతారజకాదివేశ్మసు కకేకృత్వాతమభ్యర్చితం।
యాంవాచంశ్రుణుయు స్తదర్థసదృశీలోకేకిలోపశ్రుతిరి॥

తా॥ తూము మొదలగు కొలిచెడు పాత్రలో బియ్యముపోసి, అందలో గణపతి ప్రతిమనునుంచి, దానికిచుట్టు పరకలనుకట్టి, దానిని షోడశోపచారంబులతో పూజించి, ముప్పురు ముత్తయిదువలు దానించేత దీసికొని కన్యకతోడ రాత్రిలో చాకల వాడలో పోవునప్పుడు, ఆర్థికముగా నకర్ణ ప్రస్తావవశముగా వినబడునట్టి వాక్యమే ఉపశ్రుతి యనంబడును.

అని వివాహబృందా వనమునందు చెప్పఁబడినది. ఆవాక్యానుగుణంబుగా వరలాభాది ఫలమూహ్యంబు. అచ్చటనే " ఉపశ్రుతి మహాదేవి చండాల గృహవాసిని । యథార్థం బ్రూహి దేవిత్వం శక్రకార్య ప్రవర్తిని " అని ఉపశ్రుతి ప్రార్థనా మంత్రము గూడ గలదు.

౯. కన్యావరణము హూర్తము.

శ్లో॥ పంచాంగ శుద్ధిదివసే చంద్రతారాబలాన్వితే।
వివాహో క్తేషుబుజ్జేషుకు జవర్జితవాసరే ॥ ౨౩ ॥

మాసాద్య దివసంరిక్తామష్టమీంనవ మీంతిథిం ।
త్యక్త్వాన్యదివసే గంధప్రక్తాంబూలఫలాన్వితైరి ॥ ౨౪ ॥
త్రిషడాయగ తైఃపాపైరి కేంద్రకోణగ తైశ్శుభై రి।
సహవృద్ధద్వి జగ ణైరి వరయేత్క-న్యకాంసతీం॥ ౨౫ ॥

తా॥ పంచాంగమునందు శుద్ధమగు తిథి వారనక్షత్రంబులలో చంద్రతారా బలంబులను చూచికొని వివాహమునకు చెప్పిన నక్షత్రంబులలో మంగళవారము తప్ప తక్కిన వారంబులలో పాడ్యమి చవతి ఏకాదశి చతుర్దశి అష్టమి వీట్లను వదలి తక్కిన తిథులలోలగ్నమునకు ౧-౪-౭-౧౦ లో శుభులను 3-౬-౧౧లో పాపులుగల లగ్నములో వృద్ధబ్రాహ్మణులతోడ కన్యను వరించుటకై జననగును. అని కళ్యపవచనంబులు.

౧౦. వరణ ముహూర్తము.

శ్లో॥ పూర్వాత్రితయమాగ్నేయ ముత్తరాత్రితయంతథా।
రోహిణీతత్రవరణే భగణశ్శస్యతేసదా ॥ ౨౬ ॥

ఉపవీతఫలంపుష్పం వాసాంసివివిధానిచ
దేయంవరాయ వరణేకన్యాభ్రాత్రాద్విజేనవా॥ ౨౭ ॥

తా॥ పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, ఈ నక్షత్రంబులలో వస్త్రోపవీత ఫలపుష్పంబులను కన్యా సోదరుని చేతనైనను వృద్ధబ్రాహ్మణుని చేతనైనను ఇప్పించి వరునిని వరించవలయునని చండేశ్వర వచనంబు.

౧౧. రజస్వలాకాకమునుపే కన్యాదానము.

శ్లో॥ రజోహిదృష్టంయదికన్యకాయాంతు
కులద్వయందుర్గతిమేతితస్యాం ॥
తస్మాన్నితాంతంచ తదుక్తకాలం ।
నోల్లంఘ్యపాణిగ్రహణంవిధేయం॥ ౨౮ ॥

తా॥ వివాహము కాకమునుపు కన్యకకు అంటుకనబడి నట్టయితే, ఆకన్యకయొక్క రెండు కులములవారును నరకమునందెదరు. కావున రజస్వల కాకమునుపే కాలాతిక్రమణము కానట్లు వివాహమును చేయనగునని వసిష్ఠవచనము.

౧౨. కన్యావరులకు వివాహనయది ఫలము.

శ్లో॥ వివాహోజన్మతరి స్త్రీణాంయుగ్మేబ్దేపుత్రపౌత్రదరి।
అయుగ్మేశ్రీప్రదరిపుంసాంవిపరీతేతుమృత్యుదరి ।౨౯॥

తా॥ స్త్రీకి సరి సంవత్సరంబులలో వివాహము పుత్ర పౌత్రుల నిచ్చును. పురుషునికి బేసి సంవత్సరంబులలో పెండ్లి సంపత్కరంబు. అట్లు గాక స్త్రీకి బెసిసంవత్సరమునను పురుషునికి సరి సంవత్సరమున వివాహము చేసిన నది మృత్యుప్రదము. అని కశ్యపవచనంబు.

శ్లో॥ మూసత్రయాదూర్ధ్వమయుగ్మవత్సరే ।
యుగ్మే తుమూసత్రయమేనవత్సరే ॥
వివాహశుద్ధింప్రవదంతి సంతో
వాత్స్యాదయోగర్గనరాహముఖ్యాః ॥ ౩౦ ॥

తా॥ (స్త్రీకివ - పయస్సు రోహిణి యనబడు, అందు వివాహము యుక్తమయ్యె, అది సరి యేడు కాదని యాజ్ఞేపము రానట్లు వచనము చెప్పంబడును.) ఏయేటిలో పెండ్లియైనను సరి సంవత్సరములలో రవ నెలనుండి ౯ నెలలును, బేసివత్సంబులలో ౧ నుండి మూడు నెలలును వివాహమునకు ప్రశస్తంబులని గర్గవాత్స్యాదులు చెప్పుచున్నారని శ్రీపతి నిబంధము.

౧౩. వివాహమునగురు శుద్ధి ముఖ్యము.

శ్లో॥ స్త్రీణాంగురు బలేనైవ వివాహశ్శోభనస్స్మృతః ।
వరస్యార్క బలంప్రాహ్య మైందవంతూభయోరపి॥

తా॥ స్త్రీలకు గురుబలము ముఖ్యము. వరునికిసూర్యబలము ముఖ్యము ఇరువురికిని చంద్రబలము ముఖ్యము. వారివారి రాసులనుండి గోచర మిట్లుండిన మంగళప్రదమని గురువచనము.

శ్లో॥ గోచరం వేధజం చాష్టవర్గజంరూపజంబలం ।
యథో త్తరంబలాధి క్యంస్థూలంగోచరమూర్ధజం ॥ 32॥

తా॥ జన్మరాశికి బలాబలము చూచుట నాల్గు తెరంగులుగా నున్నది. వాటిలో నందలు చూచుచుండు గోచార బలముకన్నను వేధజబలము ప్రబలమని, దానికన్నను అష్టకవర్గబలము ప్రబలము, (ఇచట రూపజమనగా వయసు పరిమాణమును బట్టివచ్చుబలమని యభిప్రాయము. "శ్లో॥ దశవర్ష వ్యతి క్రాంతతాకన్యా శుద్ధివివర్జితా । తస్యాస్తా రెండులగ్నానాం శుద్ధోపాణిగ్రహోమతః', అనువ్యాసవచనముంబట్టి కాలాతిక్రమణమైన కన్యకకు గురుబలాదులను పరిపాటింపక పెండ్లికావలయునని భావము, దానికన్నను షడ్బలసాధనలో తేలెడురూపజ బలము ప్రబలము. కావున గోచరబలము స్థూలమని నారదవచనముకావున నందఱకి సులభ సాధ్యమైన అష్టక వర్గబలమును చూచికొనుటకు మేలుగానుండు.

౧౪. వివాహ యోగ్యమాసములు.

శ్లో॥ ఉ త్తరాయణగేభానౌమీన చైత్రంచవర్జయేత్ ।
అజగోద్వంద్వకుం భాళిమృగరాశిగతేరవౌ ।
ముఖ్యంకరగ్రహంత్వన్య రాశిగేనకదాచన ॥ 33 ॥

తా॥ సూర్యుడు త్త రాయణము నందియుండగా, మీన చైత్రము పనికిరాదు. రవి మేష వృషభ మిథునవృశ్చిక మకరముల నెక్కియుండగా వివాహము కావచ్చును. తక్కిన మాసములు తగవని కశ్యపవచనము.

శ్లో॥ దినాధిపేమేష వృషాళికుంభ ।
న్యయుగ్మనక్రాఖ్య ఘటక్ష్ణసంస్థే ।
మాఘద్వయేమాధవశుక్లయోశ్చ ।
ముఖ్యోథసా కార్తికసౌమ్యయోశ్చ ॥ 3౮ ॥

తా॥ రవి మేషవృషభ వృశ్చిక కుంభమిథున మకరతులలలో నుండగా నగా, మేషచైత్రము వైశాఖము, జ్యేష్ఠము, తులాశ్వయుజము, మార్గశిరము, మాఘము, కుంభఫాల్గునము, ఇవి వివాహమునకు ప్రశస్తంబులని వసిష్ఠ వచనంబులు.

౧౫. వివాహమునకు జన్మమాసాదులనిషేధము.

శ్లో॥ జాతందినం దూషయతేవసిష్ఠరి ।
పంచైవగర్గరి త్రిదినంతథాత్రిరి ॥
తజ్జన్మపక్షంకిలభాగురిశ్చ ।
వ్రతేవివాహేగమనే క్షురేచ ॥ 3౫ ॥

తా॥ వివాహోపనయన చౌలాదులకు జన్మతిథి పనికిరాదని వసిష్ఠుల మతము, అవి మొదలు ౫ దినములు కూడదని గర్గమతము. 3 దినములు కూడదని అత్రిమతము. ఆపక్షమే తగదని భాగురిమతము. (ఆనెల పనికిరాదని ఈవరకే ఉపనయన ప్రకరణమున చెప్పఁబడినది.) ఇట్లు జగన్మోహన వచనము.

శ్లో॥ జన్మర్క్షే జన్మమాసే వా తారాయామథజన్మని।
జన్మలగ్నేభవేదూఢా వృద్ధాసంతతిసాఖ్యభాక్ ॥

తా॥ జన్మనక్షత్రంబున, జన్మమాసమున, జన్మతారలలో; జన్మలగ్నంబునను; పెండ్లియాడిన యిల్లాలు ముసలదగునంతవరకు సంతాన సౌఖ్యంబులతో రంజిల్లునని చండేశ్వర వచనము గలదు కావున; (జన్మమాసాదులు ఆద్యగర్భంబులకు కూడదనియునూ ద్వితీయగర్భాది జాతులకు కావచ్చునని యనుగ్రాహ్యంబు.)

౧౬. వివాహమున జ్యేష్ఠము జ్యేష్ఠులకుతగదు.

శ్లో॥ ద్వా జ్యేష్ఠౌమధ్యమా ప్రోక్తావేకజ్యేష్ఠశ్శుభావహః ।
జ్యేష్ఠత్రయంనకుర్వీత వివాహేసర్వసంమతం ॥ 32 ॥

తా॥ తొలిచూలి వరుడు, తొలిచూలు కన్యక, జ్యేష్ఠమాసము, వీటికి మూటికిని త్రిజ్యేష్ఠమనిపేరు. వీట్లలో నొకజ్యేష్ఠము పెండ్లిలో శుభకరము. రెండు జ్యేష్ఠములు మధ్యమము, మూడు జ్యేష్ఠములు హానినిచ్చును. అని వరాహవచనము.

శ్లో॥ జ్యేష్ఠాయాఃకన్యకాయాశ్చ జ్యేష్ఠపుత్రస్యవైమిథః ।
వివాహోయానైనకర్తవ్యోయదిస్యాన్నిధనంతయోః ॥

తా॥ తొలిచూలువరునికి తొలిచూలు కన్యకను ఇచ్చిపెండ్లిచేయుటలో వారికి హానియని గర్గవచనము కలదు. కావుననె యైనవరాహ వచనము ఇట్టి పెండ్లిని మధ్యమంబనె. దీనిలోను జ్యేష్ఠమానము తగదని భావము కావుననే;—

॥ 33 ॥

శ్లో॥ అజ్యేష్ఠాకన్యకాయత్ర జ్యేష్ఠరిపుత్రోవరోయది ।
వ్యత్యయోవాతత స్తత్ర జ్యేష్ఠమాసశ్శుభావహ: ॥౩౯॥

తా॥ తొలివరుడు ద్వితీయాదిగర్భజాతయగు కన్యకను, తొలికన్యక ద్వితీయాది గర్భజాతుడగు వరునిని, పెండ్లాడునపుడు జ్యేష్ఠమాసము శుభకరంబని పరాశర వచనము గలదు. కావున ముఖ్యముగా త్రిజ్యేష్ఠము సుతరాం కూడదని ఫలితార్థము. (శ్లేషార్ద్రశిర మాసంబుకూడ వివాహాదులలో జ్యేష్ఠ కన్యావరులకు తగదని ఈవర కే ఉపనయన ప్రకరణమున చెప్పంబడినది.)

౧౭. ఏకగర్భజాతులకు ఒకటేసంవత్సరమున వివాహాదులుతగవు.

శ్లో॥ స్త్రీవివాహాది కులే నిర్గమ: కథ్యతే ।
పుంవివాహాది ప్రవేశో వసిష్ఠాదిభి: ॥
నిర్గమా దాదితో నప్రవేశో హిత ।
స్తత్ర సంవత్సరాంత్యోవధి: కీర్తితం ॥ ౪౦ ॥

తా॥ ఆడబిడ్డ పెండ్లి నిర్గమంబనియును, మొగబిడ్డ పెండ్లికి ప్రవేశంబనియును, వసిష్ఠాది ముని మతమున సంకేత నామంబులు. మొదట యింటిలో ప్రవేశమును జరిపి, అది మొదలు సంవత్సరమగు నంతలో నిర్గమము తగదని యనగా కొడుకును పెండ్లియైన వత్సరమున కూతురికి పెండ్లి తగదని భావము అని వాత్స్యవచనము.

శ్లో॥ కులేబుుతుత్రయాదర్వాగ్గండనాన్నతుముండనం ।
ముండనాన్నరడనం కార్యంముండనాన్నైనముండనం ॥

తా॥ తనకులమున మూడుబుుతువులనిన నారుమాసంబులకు లోపు గా పెండ్లియైన వెనుక నుపనయన సమానకర్తనాదులు చేయరాదు. మొదట నుపనయన సమావర్త నాదులను జరిపి పిదప నాడుబిడ్డ పెండ్లిని చేయవ చ్చును. చేసిన నారుమాసముల నైనను నిడువవలెనని అత్రి నారదవచనా ర్థంబులు గలవు.

శ్లో॥ పుత్రీవివాహాత్పర తస్యనైవ ।
శుభప్రదం పుత్రవివాహకర్మ ॥ ౪౨ ॥

తా॥ మొదట కూతురికి పెండ్లిచేసి, పిమ్మట పుత్రవివాహము జేయు ట శుభప్రదంబని వసిష్ఠ వచనముగలదు. ఇదియును సైవాత్స్యవమునను ననుసరించి చూచిన, ఓ నెలలు తాళిన పిదప యనిభావము, అనగా కన్యా చానము మొదట మంచిది. పిదప కన్యా ప్రతిగ్రహము శ్రేయస్కరంబని యెఱుంగనగును.

శ్లో॥ ఏకమాతృజయో రేకవత్సరేపురుషస్త్రీయోరి ।
నసమానక్రియాంకుర్యా న్మాతృభేదేవిధీయతే ॥ ౪౩ ॥

తా॥ ఒకతల్లి బిడ్డలలో కూతురిపెండ్లికొడుకుకును పెండ్లివడుగు మొ దలైనది ఒకవత్సరమునసే కారాదు. మారుతల్లిబిడ్డలగా నుండిన కావచ్చు నని వృద్ధమను వచనము. (ఈ విషయమును సంవత్సర మెందుకు ఓ నెలలు చాలునని నారదాభి ప్రాయము).

శ్లో॥ ఏకోదరప్రసూతా నామేకస్మిన్వత్సరేయది ।
పాణిగ్రహోభవేన్నా నంతతై ర్వికావిధవాభవేత్ ॥

తా॥ ఒకతల్లి బిడ్డలగు నక్క-చెల్లెండ్రకు ఒకసంవత్సరమునసే పెండ్లిచేయుట యనుచితంబు. అట్లుచేసినచో, నొకతె వితంతవ యగునని పరాశర వచనంబు గలదు గావున నక్క-చెల్లెండ్ర వివాహంబు కూడ ఏకకాలమున చేయుట యశాస్త్రీయము.

శ్లో॥ పుత్రీపరిణ యాదూర్ధ్వంయావద్దిన చతుష్టయం ।
పుత్ర్యంతరస్యకుర్వీతనో ద్వాహమితిసూరయః ॥ ౪౫ ॥

తా॥ ఒకకూతురిపెండ్లిచేసి పిదపనాల్గు దినములలోగా నింకొకకూతురిపెండ్లి చేయరాదు. అనిగగ్గ వచనముగలదు. ఇంతమాత్రముచే నేకకాలంబుననే అక్క-చెల్లెండ్రకు నేకలగ్నమునకూడ పెండ్లిచేయుచున్నారుగాని యిదితగదు. ఈవచనము ఒకతండ్రిబిడ్డలలో తల్లులువేరుగానుండు వారివిషయము. వారికిని ౪ దినములు అంతరముగల్గి యుండవలెనని భావము.

శ్లో॥ ఆదౌచౌలంతతోపనాంజీవివాహాశ్చ శుభప్రదః ।
మాతృభేదేబుధైరుక్తోమాతురై క్యేనకర్హిచిత్ ॥ ౪౬ ॥

తా॥ మొదటచౌలము, పిదప ఉపనయనము, ఆపైనుక పెండ్లి, యిట్లు ఒకసంవత్సరమునసే భిన్నోదరులుగా నుండెడువారికి కావచ్చును. ఒకతల్లి బిడ్డలకైనను కూడదని చ్యవనవచనము.

శ్లో॥ ఏకస్మిన్వత్సరే ప్రాప్తే కుర్యాద్యమళ జాతయోరి ।
క్షౌరంచైవ వివాహంచ మౌంజీబంధనమేవచ ॥ ౮౭ ॥

తా॥ ఆమడబిడ్డలగా పుట్టినవారికి ఈయేకసంవత్సర నిర్బంధము లేక చౌలోపనయన వివాహాదులు కావచ్చునని పరాశరవచనంబు గలదు. (ఈవిషయమున నింకయునుత్సర్గాపవాదంబులు విచారించిన గలదుగాసి యింతతోచాలును.)

౧౮. మంగళకార్యానంతరము అమంగళకార్యముతగదు.

శ్లో॥ కృతేవాజ్నిశ్చయే పశ్చాన్మృత్యుర్భవతిగోత్రిణరి ।
తదా నమంగళం కార్యంనారీ వైధవ్యదంధ్రువం ॥ ౮౮ ॥

తా॥ ఇట్లు శుభముహూర్తమున ఇకవన్య నీవరునికిచ్చి పెండ్లిజరుప వలయునని వాజ్నిశ్చయము చేసికొన్నపిదప, వాకన్యాగోత్రజులనగా పితృపితామహులు పినతండ్రులు అన్నదమ్ములు మొదలగువారిలో నొకరికిమరణము సంభవించినచో నప్పుడు ఆవివాహమును చేయరాదు. అట్లుచేసిచేని కన్యకకు వైధవ్యము సంభవించునని స్మృతిచంద్రికా వచనంబుగలదు.

శ్లో॥ వాగ్దానానంతరం యత్రకులయోరి కస్యచిన్మృతిః ।
తదాసంవత్సరాదూర్ధ్వంవివాహశ్శుభదోభవేత్ ॥ ౮౯ ॥
పితురాశౌచమబ్దంస్యా త్తదర్ధం మాతురేవహి ।
మాసత్రయంచభార్యాయా స్తదర్ధంభ్రాతృపుత్రయోరి ॥

తా॥ వాఙ్నిశ్చయమైనపిదప, వరునిపక్కంగాని కన్యపక్కంగాని యేదైనయొకమరణము సంభవించినచో నాసంత్సరము కడచినపిదప వివాహ ముజరుపవలయును. అపుడావివాహము మంగళప్రదమగును. అయితే; కన్యా వరులలో నెవరికైనను తండ్రిగతించిన యొకవత్సరమును; తల్లిగతించిన నారు మాసంబులును; అన్నదమ్ములుగతించిన ౧౫ నెలలును, వరునికి పత్నిగతిం చిన ౩ నెలలును; వదలివివాహము శుభదంబని మాండవ్యవచనము.

శ్లో॥ ప్రతికూలేపికర్తవ్యో వివాహోఽమాసమంతరా ।
శాంతింవిధాయగాందత్వావాగ్దానాదిచకేచిద్బుధాః ॥ ౫౧॥

తా॥ వాఙ్నిశ్చయమైనపిదప మరణవిఘ్నములిట్లు తటస్థించినను, ఆశౌచానంతరమున. ఒకనెలలో పలనైనను విధిలేకచేయవలసినట్లు సందర్భిం చిన పక్షమునందు శాంతినిజేసిగోదానముంజేసి వివాహమును చేయవచ్చును. అని జ్యోతిఃప్రకాశ వచనంబుగలదు.

౧౯. ఆరుమాసములలోనైనను అబ్దభేదము ముఖ్యము.

శ్లో॥ ఫాల్గునేచైత్రమాసేతుపుత్రోద్వాహోపనాయనే ।
భేదాదబ్దస్యకుర్వీత నర్తుత్రయ విలంఘనం ॥ ౫౨ ॥

తా॥ ఈవత్సరమున ఫాల్గునములో కొడుకుపెండ్లి; రాగలసంవత్సర మున చైత్రములో మఱియొకకొడుకుకు చౌలము; ఇట్లు చేయుటతగదు ఎందువల్లనగనిన ఋతుత్రయమనిన మాఘమాసములవిధిని దాటరాదు అనిన కడనెలలో తొలినెలలో నిట్లుచేయరాదు. ఈవత్సరమున మాఘములో, రాగల

వత్సరమున వైశాఖములో చేయుట నిర్వివాదము. అపుడు అబ్దభేదమయిన దనిబుుతుత్రయలంఘన దోషము రాజాలదనిభావము. ఇది సారావళీవచనము.

౨౦. మూలాశ్లేష్మాజాత కన్యావరుల విచారము.

శ్లో॥ నైబుుత్యభోద్భూత సుతస్సతావా ।
శ్వశ్రూపదవశ్యం శ్వశురం నిహంతి ॥
తదంత్య పాదే జనితోసి హంతి ।
నైవోత్క్రమేణాహిభవది కళత్రం ॥ ౫౩ ॥

తా॥ మూలనక్షత్రమున పుట్టినవరుడైనను కన్యయైనను మామనుచం పెడువారు. ఆయిననానక్షత్రమున ఆమూలలో నాల్గవపాతజాతులైయున్న నీదోషములేదు. కావున అట్టివారికి వివాహముచేయునప్పుడు మామచని పోయి యుండునట్లు సంబంధము చేయనగునని భావము అశ్లే ఆశ్లేషానక్షత్రమున పుట్టిన వరుడైనను కన్యయైనను అత్తనుచంపెడువారు. అయినను, మొదటిపాదజాతులైయున్న నీదోషములేదు. కావున నట్టివారికి వివాహము చేయునప్పుడు అత్తచనిపోయి యుండునట్లు సంభంధము చేయనగునని భావము. ఇదివసిష్ఠవచనము.

౨౧. విశాఖాజ్యేష్ఠానక్షత్రజాతకన్యా విచారము.

శ్లో॥ సుశేశతారా జనితా ధవాగ్రజం ।
ద్విదైవతారా జనితాతుదేవరం ।
నిహంతికన్యాకిల వృశ్చికోద్భవా ।
దుష్టా విశాఖాసుగుణాతులాఢ్యా ॥ ౫౪ ॥

తా॥ జ్యేష్ఠానక్షత్రమున పుట్టినకన్య మొగునియున్నను చంపునుగాన, దానిని అన్నలేనివరునికిచ్చి పెండ్లిచేయనగును. విశాఖానక్షత్రమున జనించిన కన్యపెనిమిటి తమ్ములనికి చెడుగుచేయునుగాన తమ్ములు లేనివరునికి ఆకన్యక నీయందగును, అయిన "నహంతిదేవరం కన్యాతులామి శ్రేద్విజైవజా। చతుర్థపాదజాత్యా జ్యాదుస్తావృశ్చిక పుచ్ఛవత్" అనునారదవచానుసారముగా విశాఖానాల్గవ పాదము చెడ్డదిగాని; మొదటి మూడుపాదములు మంచిదే, అందుజనించిన కన్య తమ్ములుగల వానికితగును. అనివసిష్ఠవచనము.

౨౨. దశకూట ఘటితార్థము.

శ్లో॥ దినంగణం చమాహేంద్రం స్త్రీదీర్ఘం యోనిరేవచ।
రాశిరాశ్యధిపౌరజ్జుర్వశ్యం వేధోదశస్మృతాః ॥ ౫౫ ॥

తా॥ కూటములనిన పొంతనములు. ఇవి పదితెఱంగులుగా నున్నవని నారదవచనంబుగలదు. అందు ౧. దినకూటము; ౨ గణకూటము; ౩ మాహేంద్రకూటము; ౪ స్త్రీదీర్ఘకూటము; ౫ యోనికూటము; ౬ రాశికూటము; ౭ రాశీశ్వరకూటము; ౮ రజ్జుకూటము; ౯ వశ్యకూటము; ౧౦ వేధాకూటము; అనియున్నది.

౨౩. గగ్గమతమున ౧౮ కూటంబులు.

శ్లో॥ మాహేంద్రం గణకూటంచ దినకూటంచ యోనిజం।
స్త్రీదీర్ఘంరజ్జుకూటంచవశ్యం వర్ణాఖ్యకూటకం ॥ ౫౬ ॥

రాశిరాశ్య ధిపాఖ్యేచవేధో నాడ్యాఖ్యకూటకం ।
భూతలింగాఖ్యకూటంచజాత్యాఖ్యంపక్షికూటకం ॥౧౭॥
యోగినీగోత్రకూటంచ కూటాన్యష్టాదశైవతు ।
దంపత్యోర్వృద్ధికారిణి యత్నాచ్చింత్యానిశాస్త్రతరి ॥

తా॥ పైనచెప్పిన ౧౦ కూటములుగాక; ౧౧ వర్ణకూటము; ౧౨ నాడీకూటము; ౧౩ భూతకూటము; ౧౪ లింగకూటము; ౧౫ జాతికూటము; ౧౬ పక్షికూటము; ౧౭ యోగినీకూటము; ౧౮ గోత్రకూటము; అని గర్గాచార్యులవారిమతము. (ఇట్లు; మునిమతంబులు పలుతెఱంగులు. అంతట సుప్రసిద్ధంబులు ర కూటంబులు గ్రాహ్యంబులు. ఎట్లనిన;—

౨౮. ప్రసిద్ధకూటంబు లెన్నిది, వాటి గుణసంఖ్య.

శ్లో॥ నాడీభేదేగుణా అష్టౌస ప్తసద్రాశికూటకే ।
షడ్గుణాగణమైత్ర్యాంచసాహార్శేపంచఖేటయోకి ॥ ౧౯॥
యోనిమైత్ర్యాం చచత్వారస్త్రయ స్తారాబలేగుణాకి ।
వశ్యత్వేద్వౌగుణౌప్రోక్తా వర్ణఏకఃప్రకీర్తితరి ॥ ౬౦ ॥

తా॥ ఉక్తలక్షణంబులంబట్టి; భిన్ననాడిగానున్నచో దానిగుణంబులు ౮; రాశికూటము భాగుగానుండిన దానిగుణంబులు ౭; గణకూటము పొసగినదానిగుణంబులు ౬; గ్రహమైత్రి కూడివచ్చినదానిగుణంబులు ౫; యోనికూటము ౪ గుణంబులుగలది; దినమునకు 3 గుణంబులు; వశ్యకూటమునకు ౨ గుణంబులు; వర్ణకూటమున ౧ గుణము; అనిదైవజ్ఞమనోహర వచనము.

౬౫. వర్ణకూట విచారము.

శ్లో॥ ఋషాళికర్కటావిప్రా స్తదూర్ధ్వాశ్చ క్షత్రియాదయశ్చ ।
పుంవర్ణరాశౌ స్త్రీరాశౌ సమేహీనేతథాశుభం ॥ ౬౦ ॥

వర్ణజ్యేష్ఠాతుయానారీవర్ణహీనస్తుయం పుమాన్ ।
వివాహంయదికుర్వీతతస్యాభర్తావినశ్యతి ॥ ౬౧ ॥

తా॥ కర్కాటకవృశ్చిక మీనములు, బ్రాహ్మణవర్ణము; మేషసింహధనుస్సులుక్షత్రియవర్ణము; వృషకన్యామకరములు వైశ్యవర్ణము; మిథునతులాకుంభములు శూద్రవర్ణము; — ఇట్లుండ వధూవరుల జాతకంబులలో చంద్రుడుండెడు రాసులనెఱింగి. వాట్లలోనొండును సమాన వర్ణంబులైనను. లేకపురుషరాశికన్నను స్త్రీరాశి తక్కువవర్ణంబైనను శుభప్రదంబు. అటుగాక పురుష రాశివర్ణముకన్నను స్త్రీరాశివర్ణము శ్రేష్ఠంబైనచో నాపాంతనము చేసినపెనిమిటికి హానిగల్గునని నారదవచనంబులు.

శ్లో॥ ఏకోగుణస్సదృగ్వర్ణేతథావర్ణోత్తమేవరే ।
హీనవర్ణేవరేశూన్యంకేప్యాహుస్సదృశేదళం ॥ ౬౨ ॥

తా॥ ఇట్లు స్త్రీపురుషులు సమానవర్ణరాశి జాతులైనను, వరుడుత్తమవర్ణరాశి జాతుండైనను ఒక్కగుణముగలదనియు, అటుగాక స్త్రీకన్నను వరుడు హీనవర్ణరాశి జాతుడైనచో సొన్నయునియు నెఱుంగనసనని వైష్ణవ మనోహర వచనము.

౨౬. వశ్యకూట విచారము.

శ్లో॥ వశ్యా స్వక్తా స్వా రాశయోఽన్యే నృభానాం ।
సింహం తస్యాశ్చైక మన్యే విధేయాఃి ॥
కీటంత్యక్తాల్లోక తోన్యత్ప్రసిద్ధం ।
వశ్యావశ్యంనైవ తోయాలయాశ్చ ॥ ౬౮ ॥

తా॥ మిథునకన్యాతులా రాసులు నరరాసులనంబడును. వీట్లకు సింహముతప్ప తక్కిన నవన్ని రాసులును వశ్యంబులు. ఆసింహమునకు వృశ్చికమొకటితప్ప తక్కినవన్ని రాసులును వశ్యంబులు. ఆవృశ్చికమునకును జలచరరాసులకును వశ్యావశ్యములేదు. అని వసిష్ఠవచనము. ఇచ్చటనరరాసులకు జలజరాసులనగా కర్కాటకము మకరకుంభమీనములు భక్ష్యంబులు. తక్కిన చతుష్పాద్రాసులకును జలచలరాసులకును చతుష్పద జలచరరాసులకును పరస్పరవశ్యంబులనియు నెఱుంగనగును.

శ్లో॥ సఖ్యంవైరంచభక్ష్యంచవశ్యమావాస్త్రీధాబుధాఃి ।
వైరేభక్ష్యేగుణాభావోధ్వయోస్సఖ్యేగుణద్వయం॥ ౬౯ ॥

తా॥ ఈవశ్యకూటమునకు చెప్పంబడిన గుణంబులు రెండు. వాటిలో వధూరాశికిని వరరాశికిని వైరత్వముగాని భక్ష్యత్వముగాని యుండిన గుణమేలేదు. రెండురాసులకును పరస్పరముగా వశ్యముండిన రెండుగుణంబులుగల్గి యుండునని దైవజ్ఞమనోహర వచనంబు.

32. దినకూట విచారము. ఇదియెతారాకూటము.

శ్లో॥ స్త్రీభమారభ్య గణనేనవపర్యాయతఃక్రమాత్ ।
జన్మత్రిపంచసప్తస్థం పుంభంస్యాద్వరనాశనం ॥ ౬౬ ॥
పుంభమారభ్య గణనేస్త్రీభం జన్మాదికేష్టలే ।
స్త్రీవినాశోభవేత్తస్మాద్దిన కూటంవివర్జయేత్ ॥ ౬౭ ॥

తా॥ కన్యానక్షత్రము మొదలుకొని ౯ వరకు మూడుపర్యాయములు లెక్కింపగా ౧-3-౫-7లోపల వరనక్షత్రముండిన వరునికిహాని. అట్లే వరనక్షత్రము మొదలులెక్కింప ౧-3-౫-7 స్త్రీనక్షత్రమున్న స్త్రీహాని. కావున దినకూటము ననుసరించి యీ దోషమును పరిహరింపనగునని నారదవచనంబులు.

శ్లో॥ ఏకతోలభ్యతేతారాశుభాచైవాశుభాన్యతః ।
తదాసాస్తోగుణశ్చైవతారాశుద్ధ్యామిథఃస్త్రియాః॥ ౬౮॥

తా॥ స్త్రీతారకు పుంతారశుభముగానున్న ౧౫ గుణము; పుంతార స్త్రీతారశుభకరమైన ౧౫ గుణము; రెండునుశుభకరమైన 3 గుణంబులు; రెంటను శుభముకానిచో గుణముసున్నయని దైవజ్ఞమనోహర వచనము.

33. యోనికూట విచారము.

శ్లో॥ అశ్వేభమేషభుజగద్వ్యయకుక్కురౌతు ।
మేషోతుమూషకమథోందురు గోలులాయూ ।

శార్దూల వ్యాఘ్రహయగవారి మృగద్వయంశ్వా ।
కీశోథబభ్రుయుగకీశగవాశ్వసింహారి ॥ ౬౯ ॥

తా॥ అశ్వినీశతతారలు గుఱ్ఱములు; భరణీరేవతులు ఏనుగులు; కృత్తికాపుష్యములు మేకలు; రోహిణీమృగశిరలు సర్పములు; ఆర్ద్రామూలలు, కుక్కలు; పునర్వసు ఆశ్లేషలు పిల్లులు; మఖాపూర్వాషాల్గునులు యెలుకలు; హస్తస్వాతులు ఎనుములు; చిత్రవిశాఖలు పులులు; అనూరాధజ్యేష్ఠలు తేళ్లు ఉత్తరషాల్గున్యుత్తరా భాద్రలు గోవులు; అభిజిదుత్తరాషాఢలు ముంగిసలు; ధనిష్ఠాపూర్వాభాద్రలు సింహములు; పూర్వాషాఢాశ్రవణములు కోతులు; ఇవినక్షత్రములకు చెప్పంబడిన జంతువులు. వీట్లలో వక్రూపరనక్షత్రములు గోవ్యాఘ్రములుగాను- గజసింహములుగాను- అశ్వమహిషంబులుగాను; జింకకుక్కలగాను, పాముముంగిసెలుగాను, ఇట్లేపరస్పర వైరనక్షత్రంబులుగా నుండరాదు అని వసిష్ఠవచనము.

శ్లో॥ అష్టావింశతితారాణాంయోనయస్తుచతుర్దశ ।
మైత్రంచైవాతిమైత్రంచవివాహేనరయోమితోరి ॥ ౭౦॥
మహద్వైరంచవైరంచస్వభావేచయథాక్రమం ।
మైత్రేనైవాతిమైత్రేచఖేందు ద్విత్రిచతుర్గుణారి ॥ ౭౧ ॥

తా॥ ౨౭ నక్షత్రంబులకు ౧౪ యోనులుచెప్పంబడినవి. వీట్లలో అత్యంతవిరోధ యోనులుగా వక్రూరులయొక్క నక్షత్రంబులున్నచో గుణమునున్న. విరోధయోనులుగానున్న గుణమొకటి, స్వాభావికంబుగా వాటి

నంతి యవి యుండిన గుణము రెండు. మిత్రయోనిగ్గానున్న గుణముమూడు. పరమ మిత్రత్వమునగా నేకయోనియైనచో నాల్గుగుణంబులు నున్నచెలిమింగ వలననియు దైవజ్ఞ మనోహరవచనంబు.

౨౯. గ్రహమైత్రియిదియేరాశీశ్వర కూటము.

శ్లో॥ రవేస్సమోజ్ఞో మిత్రాణి చంద్రాకేజ్యాఃపరావరీ ।
ఇందోర్నశత్రవోమిత్రేరవిజ్ఞావితరేసమాఃశి ॥ ౭౨ ॥
సమాకుజస్యశుక్రార్కీ బుధోరిస్సుహృదఃపరే ।
జ్ఞస్యచంద్రోరిపుర్మిత్రే శుక్రార్కీ ఇతరేసమాం ॥23 ॥
గురోరారేందవ్ నామిత్రాణ్యార్కీ మధ్యఃపరావరీ ।
భృగోస్సమావీజ్యకుజౌ మిత్రేజ్ఞార్కీ పక్షారిపూ ॥ ౭౪ ॥
శనేర్గురుస్స మోమిత్రే శుక్రజ్ఞా శత్రవఃపరే।
(ఇతికశ్యపమహర్షివచనాని) ॥ ౭౫ ॥

తా॥ రవికి— బుధుడుసముడు, చంద్ర కుజగురువులు మిత్రులు, శుక్రశనులు శత్రువులు, చంద్రునికి—శత్రువులులేరు.రవిబుధులు మిత్రులు; కుజగురు శుక్రశనులు సములు; కుజునికి— రవిశుక్రులు సములు, బుధుడు శత్రువు, చంద్రగురు శనులుమిత్రులు. బుధునికి — చంద్రుడు శత్రువు, శనిశుక్రులు మిత్రులు, కుజగురు సూర్యులు సములు; గురునికి — శనిసముడు, రవికుజ చంద్రులు మిత్రులు; బుధశుక్రులు శత్రువులు; శుక్రునికి —

శనిబుధులు మిత్రులు, రవిచంద్రులు శత్రువులు, గురుకుజులు సములు; శనికి —గురుడు సముడు, బుధకుజులు మిత్రులు, రవిచంద్రకుజులు శత్రువులు, సముడుగురుడు. పొంత్తనముచూచునపుడు వధూవరులయొక్క జాతకమున చంద్రుడుండెడు రాశికధిపతులెవ్వరో వారినిగ్రహించి, వారికిశత్రుమిత్ర భావమును తెలియవలయును.

శ్లో॥ గ్రహమైత్రం సప్తవిధంగుణారి-పంచప్రకీర్తితారి।
చత్వారస్సమమిత్రత్వేద్వయోస్సామ్యేత్రయోగుణారి ॥
సమవైరేగుణైకంస్యాత్ మిత్రవైరేగుణద్వయం।
పరస్పరంఖేటవైరేగుణశూన్యంవినిర్దిశేత్ ॥ ౭౭ ॥

తా॥ గ్రహమైత్రి పొంతనమున, ఏకాధిపత్యమనగా మకరకుంభములు, ధనుర్మీనములు, మేషవృశ్చికములు, తులావృషభములు, కన్యామిథునములు, ఇట్లు వధూవరరాసులుండినచో దానికిసంపూర్ణముగా నైదుగుణంబులు. వధూవరరాసులు పరస్పరముగా సమశత్రుత్వమైతే నాల్గుగుణంబులు. సమసమంబైతే మూడుగుణంబులు. మిత్రవైరమున రెండు గుణంబులు సమశత్రుత్వమైతే గుణమొక్కటి. శత్రుశత్రుభావమైన పక్షమున గుణము సున్నయని గ్రహించవలయునని దైవజ్ఞమనోహార వచనము.

శ్లో॥ అన్యోన్యమిత్రం శస్తంస్యాత్సమమిత్రం తుమధ్యమం।
ఉదాసీనంకనిష్ఠంస్యాన్మైత్రిదంశాత్రవంస్మృతం ॥౭౮॥
శత్రుమిత్రం చవిజ్ఞేయందండతోర్యోగకలహప్రదం।
అన్యోన్యసమశత్రుత్వం కంపతోర్యోగవిరహప్రదం ॥ ౭౯ ॥

తా॥ పరస్పరముగా వశ్యవరరాశ్యధి పతులుమిత్రులగుట మంచిది. సములగుట కనిష్ఠము. శత్రువులగుట మరణప్రదము. శత్రుమిత్రత్వమైనచో శలహామునిచ్చునని; వసిష్ఠవచములు ఫలముచెప్పెను.

శ్లో॥ రాశినాథేవిరుద్ధే పిసబలావంశకోధిపౌ ।
తన్నైత్రత్వేపిచకర్తవ్యం దంపత్యోర్భశ్యభమిచ్ఛతా ॥ ౮౦॥

తా॥ ఒకవేళరాశీశ్వరులు విరుద్ధులుగానున్నను నవాంశచక్రమున చంద్రనవాంశాధిపతులు బలవన్మిత్రులుగానుండుట నైననుచూచికొని, దాంపత్యక్షేమమువాంఛించువారు వివాహఘటితార్థమును పొసగింపవలయునని వసిష్ఠవచనంబు.

30. గణకూట విచారము.

శ్లో॥ రక్షోగణపితృత్వాష్ట్రదివ్యైవత్యేంద్రతారకాః;
వసువారీశమూలాహిర్బుధ్న్యతాస్తతరిం ॥ ౮౧ ॥
తిస్రఃపూర్వోత్తరాధాతృయమమాహేశతారకాః ।
ఇతిమర్త్యగణాజ్ఞేయాస్స్వదమర్త్యగణాఃపరే ॥ ౮౨॥
హయాదిత్యార్కవాయ్వంత్యమిత్రాశ్విజ్యేందుతారకాః
(ఇతి నారద వచనాని) ॥ ౮౩ ॥

తా॥ పున. పుష్య, స్వాతి, హస్త, శ్రవ, రేవ, అనూ, మృగ, అశ్వి:—ఇది దేవగణ నక్షత్రంబులు. రోహి, పూర్వ, పూషా, పూర్వా, భర, ఆర్ద్ర, ఉత్త, ఉషా, ఉభా; —ఇవి మనుష్యగణ నక్షత్రంబులు- కృత్తి,

ఆశ్లే, మఖ, చిత్త, విశాఖ, జ్యే, మూ, ధని, శత;—ఇవి రాక్షసగణ నక్ష త్రంబులని నారదవచనంబులు.

శ్లో॥ స్వగణేచో త్తమాప్రీతిర్ మధ్యమాఽమరమర్త్యయోః ।
మర్త్యరాక్షసయోర్ వైరమసురాసురయోరపి ॥౮౪॥

తా॥ వసూవరనక్షత్రంబులేకగణంబుగానుండినన్యుత్తమంబు. దేవమానుషంబైనచో మధ్యముఁ బు. మానుషరాక్షసంబైనచో శత్రుత్వము, రాక్షసరాక్షసంబైనసుకలహంబే అని కశ్యపవచనము.

శ్లో॥ రక్షోగణాః పుమాంస్యాచ్చేత్కన్యా భవతిమానవీ ।
కేప్పీచ్ఛంతిత్తదోద్వాహంవ్యస్తంకోపీహనేచ్ఛతి ॥ ౮౫ ॥

తా॥ స్త్రీ మానుషగణము, పురుషుడు రాక్షసగణము, ఇట్లుండినసుకొం దరుపీనిని సంమతించెదరు. స్త్రీరాక్షసగణము, పురుషుడు మానుషగణమైన, దాని నెవరును సంమతించరని శాండ్లీయవచనము.

శ్లో॥ షడ్గుణాగుణ సాదృశ్యేపంచస్యుస్సుర మానుషే।
నార్యాదేవోనరరిపుంసశ్చత్వారోఽగుణాస్త్రియఃి॥౮౬॥

దేవరాక్ష సయోశ్శూన్యం తత్థైవనరరక్షసోఃి ।
పుంసోరక్షోగణోయత్రనార్యాదేవోథవానరఃి ॥ ౮౭ ॥

గుణాదాక్రమత శ్చైకోగుణోగ్రాహ్యో న్యథానహి॥
(ఇతిదైవజ్ఞ మనోహరవచనాని) ॥ ౮౮ ॥

తా॥ వధూవరనక్షత్రంబులు ఏకగణంబుగా నుండినయెడల (౬) గుణంబులు ; కన్యదిమానుషము వరునిది దైవముగానుండిన ౫ గుణంబులు ; స్త్రీ దేవగణము వరునిది మానుషమైతే ౪ గుణంబులు ; లేక 3 గుణంబులనంబగును. స్త్రీ రాక్షసంబైన పురుషుడు దైవమైనను మానుషంబైనను సున్నయినను గుణములేదు; పురుషుడు రాక్షసమై స్త్రీ దైవమైన ౩ గుణంబులు, మానుషంబైన ౧ గుణంబు ;

౩౧. గణకూటాపవాదంబు.

శ్లో॥ రాశీశయోస్సుహృద్భావో మిత్రత్వేనాంశనాథయోరి ।
గణాదిదోష్యేపుద్వాహే పుత్రపౌత్రప్రవర్ధనమి॥ ౮౯॥

తా॥ గ్రహమైత్రీకూటము రాశితరి లేకఅంశతరి అన్యోన్యమైత్రిగానమరియండినపక్షమున, గణకూటాదులు దోషయుక్తములుగానున్నను పుత్రపౌత్రాభివృద్ధినిచ్చుననిన చేయవచ్చునని అత్రివచనము.

౩౨. ఏకాధిపత్యప్రాశస్త్యము.

శ్లో॥ ద్విర్ద్వాదశేవాసుఖకర్మశేవా షష్టాష్టకేరాక్షసయోపి
తోవా । ఏకాధిపత్యేభవనేశమైత్ర్యో శుభాయపాణిగ్ర
హణంవిధేయం ॥ ౯౦ ॥

తా॥ రాశికూటమున ౨-౧౨గానుండినను, ౮-౬ గానుండినను, స్త్రీ రాక్షసంబైనను, గ్రహమైత్రిలోనేకాధిపత్యముగానుండిన పక్షమున వివాహమునుమంగళకరంబుగాచేయవచ్చునని వశిష్ఠవచనము.

33, రాశికూట విచారము.

శ్లో॥ ద్వికేద్వాదశకేమృత్యుర్ద్వాదశేద్వికే ।
తృతీయైకాదశేదుఃఖంసుఖమేకాదశత్రికే ॥ ౯౧ ॥
చతుర్థదశకేనిస్స్వంధనందశచకుర్థకే ।
అశుభంపంచనవమే శుభంస్యాన్నవపంచమే ॥ ౯౨ ॥
షష్ఠాష్టకేపుత్రనాశేపుత్రలాభోష్టషష్ఠకే ।
సమసప్తేతుమాంగల్యందంపత్యోఃప్రీతివర్ధనం ॥ ౯౩ ॥

తా॥ స్త్రీరాశినుండి చూచికొనునది. స్త్రీరాశికిపురుషరాశిఅయితే మృత్యువు; ౧౨ అయితే ఆయువృద్ధి; ౩ అయితేదుఃఖము; ౧౧ అయితే సుఖము; ౪ అయినదారిద్ర్యము; ౧౦ అయినధనము; ౫ అయితే అమంగళము; ౯ అయిన మంగళకరము; ౬ అయిన పుత్రనాశనము; ౮ అయిన పుత్రలాభము; ౭ వయిల్లయినచోమికిఁలి శుభకరమైదంపతులకు ప్రీతినిచ్చునని గర్గవచనంబులు-

శ్లో॥ మీనాళిభ్యాం యుతే కీటేకుంభే మిథునసంయుతే ।
మకరేకన్యకాయుక్తే నకుర్యాన్నవపంచమే ॥ ౯౪ ॥

తా॥ వగ్గూవరరాసులు కర్కి–వృశ్చికమీనంబులైనపుడును, మిథునకుంభములయినపుడును. మకరకన్యలయినపుడును; నవపంచక రాశికూటముకూడి రాదని శుక్రపననము.

శ్లో॥ ద్వ్యేద్వ్యాదశం శుభంప్రోక్తం మీనాదాయుగరాశిషు ।
మేషాదాయుగ్మరా శౌతునిర్ధనత్వంనసంశయం ॥ ౯౫॥

శ్లో॥ ఆయుష్యసంప త్సుతభోగసంప ।
త్పుత్రార్థసంప త్పతిసౌఖ్యసంపత్ ।
సౌభాగ్యసంపద్ధన ధాన్యసంప ।
ఋపాదియుగ్మే క్రమతరి ఫలాని ॥౯౬॥
అజాదియుగ్మే క్రమతరి ఫలాని ।
వైధవ్యమృత్యుర్వధబంధనాని ।
వియోగసంతాప మతీవదుఃఖం।
వసిష్ఠగర్గప్రముఖైరి స్మృతాని ॥ ౯౭ ॥

తా॥ మీనముమొదలు రెండురెండు రాసులలో వధూవరులకు ద్వి ర్ద్వాదశరాశికూటంబై యుండినపక్షమున శుభంబు. మేషాదిగారెండేసి రా శులలో నశుభంబు. మతీయ,మీనమేషములయితే ఆయుస్సంపద; వృషమి థునములు పుత్రభోగసంపద; కర్కటసింహములు పుత్రధనసంపద; కన్యా తులలు పతి సౌఖ్యసంపద; వృశ్చికధనుస్సులు సౌభాగ్యసంపద;మకరకుం భములుధనధాన్యసంపదనిచ్చుచుండును. అట్లె మేషవృషభములు వైధవ్య మును,మిథునకర్కటములు మృత్యువును- సింహకన్యలువధను, తులావృశ్చి కములు బంధనమును, ధనుర్మకరములు వియోగసంతాపంబును, కుంభమీన ములు మిక్కిలిదుఃఖమునిచ్చునని ఫలవిశేషంబును గర్గవశిష్ఠవచనంబులు పలుకుచున్నవి.

3వ. నాడీకూట విచారము.

శ్లో॥ నాడీకూటంతుసంగ్రాహ్యంకూటానాంతుశిరోనుణిం ।
బ్రహ్మణాకన్యకాకంఠసూత్రత్వేనవినిర్మితం ॥ ౯౮॥

తా॥ బ్రహ్మచేతకన్యకకు మాంగల్యబలంబును చూపునట్లు చెప్పంబడిన నాడీకూటమును చక్కగాపరిశీలించ వలయునని గగవచనంబు.

శ్లో॥ చతుర్థపత్యన్యకాబుక్తుం గణయే దశ్వినాదికం ।
త్రిభంసవ్యాపసవ్యేన భిన్నంపర్వసుఖావహం ॥ ౯౯ ॥
కన్యకర్క్షంత్రిపాచ్ఛేత్స్యాద్గణయే త్కృత్తికాదికం ।
చతుర్థిపర్వాభిస్తద్వదభిజిత్తారకాన్వితం ॥ ౧౦౦॥
కన్యకర్క్షంద్విపాచ్ఛేత్స్యాద్గణయేత్సౌమ్యభాదికం ।
పంచభిస్త్వవరోహేతు పంచమాంగుళివర్జితే ॥ ౧౦౧ ॥

శ్లో॥ సంశ్లిష్టామధ్యనాడీతుపురుషంహంతివేగతరి ।
సంశ్లిష్టాపార్శ్వనాడీతు కన్యకాంహంత్యసంశయం ॥

తా॥ స్త్రీపురుష నక్షత్రంబులు మధ్యనాడిలో చేరియుండిన పురుషు నింజంపును. పార్శ్వనాడిలో చేరియుండిన కన్యకను చంపును. అని గర్గ వచనములు. ఆనాడీభేదము నెఱుంగునది యెట్లనిన;—నక్షత్రములు మూడు తెఱంగులుగా నుండును. (౧) అశ్విని, భరణి, రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, హస్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వా

పూర్వ, శ్రవణ, శతతార, ఉత్తరాభాద్ర, రేవతి, - ఈ ౧౮ నక్షత్రంబులును చతుష్పాద నక్షత్రంబు లనంబడును. వీట్లలో పుట్టిన కన్యకకు అశ్వినిమొదలుగా మూడేసి నవ్యాపసవ్యముగా నెంచుచు వచ్చిన నడిప్రేలిలో వధూవరుల నక్షత్రంబులు రెండును చేరితే మధ్యేకనాడి యనియును ప్రక్కప్రేళ్లలో చేరిన పార్శ్వనాడి యనియును, వెన్వేఁయుగానుండిన శుభకరంబనియును, ఎంతేంగనగును. (౨). కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉత్తరాషాఢ,అభిజిత్తు,పూర్వాభాద్ర;—ఈ౭నక్షత్రంబులు త్రిపాద నక్షత్రంబులు ; వీట్లలో పుట్టిన కన్యకకు, అభిజిత్తును కూడ కలుపుకొని నాల్గేసి నక్షత్రంబులుగా కృత్తిక మొదలుకొని నవ్యాపసవ్యముగా నెంచుచు రావలయును ; దీనిలోను భిన్ననాడిగా నుండిన మంచిది. (3) మృగశిర, చిత్ర, ధనిష్ఠ ;—ఇవి మూడును ద్విపాన్నక్షత్రంబు లనంబడును. వీట్లలో పుట్టిన కన్యకకు ఐదేసి నక్షత్రంబులుగా మృగశిర మొదలుకొని యెంచుచు వెనుకఁ దిఱుగునపుడు అయిదవ వేలునువదలుచు నెంచిన ౨౭ నక్షత్రంబులు సరిబోవును ; దీనిలోను భిన్ననాడి శుభకరము.

3౫. నాడులకు దేశభేదవ్యవస్థ.

శ్లో॥ చతుర్నాడీక్వహల్యాయాం పాంచాలేపంచనాడికా ।
త్రినాడీసర్వదేశేషు వర్జనీయాఽప్రయత్నతః ॥ ౧౦3 ॥

తా॥ అహల్యాదేశమున చతుర్నాడికా ప్రభేదమును ; పాంచాల దేశమున పంచనాడికా ప్రభేదమును ; అంతట నన్నిదేశంబులలోను త్రినాడికా ప్రభేదమును అనుసరించి పార్శ్వైకనాడులను వదలి భిన్ననాడీకూట

ము స్వీకరించ నగునని నారదవచనము. కావున, సర్వత్రత్రినాడీ ముఖ్యము. అశ్వి, ఆర్ద్ర, పున, ఉఫ, హ, జ్యే, మూ. శత, పూభా;—ఇదియొక పాశ్వనాడియొక్క వరుస. కృ, రో, ఆశ్లే, మఖ, స్వాతి, విశా, ఉపా, శ్రవ, రేవ;—ఇదియొక పార్శ్వనాడియొక్క వరుస. భర, మృగ, పుష్య, ఫూఫ, చిత్ర, అనూ, పూషా, ధని, ఉభా;—ఇది మధ్యనాడియొక్క వరుస. వీటిలో నొకటేవరుసలో వధూవర నక్షత్రంబులు చేరియుండరాదని భావము.

3౬. నాడీకూట పవాదము.

శ్లో॥ దంపత్యోర్జన్మనక్షత్రే ఏకనాడీగతేయది ।
తదోరిష్టగస్వరం నిత్యమత్యంతకలహోభవేత్ ॥
దంపత్యో రేకరాశిత్వేభిన్న మృక్షంభవేద్యది ।
నక్షత్రైక్యేభిన్నరా శౌనాడీదోషోనవిద్యతే ॥ ౧౦౫॥

తా॥ దంపతుల నక్షత్రంబులు ఏకనాడిలో చేరియుండిన వారికి సంతతము కలహముగా నుండును. (మరణ భయము చెప్పబడలేదు.) మఱియు, దంపతుల నక్షత్రమొకటే అయి రాశిభేదమున్నను ; రాశియొకటియై నక్షత్రభేదమున్నను ; ఈనాడీ దోషవిచార మక్కరలేదనియును - ఇంకయును; —

శ్లో॥ కరగహేపృష్ఠనాడ్యా ననింద్యేఇతియద్వచో ।
తత్ ఋక్షాదివిషయం గౌతమ్యాయామ్యత స్థథా ॥

తా॥ వివాహమున సూర్య్వనాడీ నింద్యముకాదను మాట బ్రాహ్మణేతరులకు క్షత్రియాదులలో పాటింపనగును. మఱియు, నీనాడీదోషము గోదావరికి దక్షిణమునందు వారికి నక్కరలేదు. అని జ్యోతిర్నిబంధ జ్యోతిఃప్రకాశవచనంబులు.

32. నాడీకూటవేధ, తత్ఫలంబును.

శ్లో॥ ఏకనాడీస్థితాయ త్రగురుమంత్రాశ్చదేవతాఃి ।
తత్రద్వేషంరుజం మృత్యుంక్రమేణఫలమాదిశేత్ ॥
ప్రభుఃపణ్యాంగనామిత్రం దేశంగ్రామంపురంగృహం ।
ఏకనాడీస్థితంభవ్యం విపద్ధంవేధవర్జితం ॥ ౧౦౮ ॥
ఆద్యాంశేనచతుర్థాంశంచతుర్థాంశేనచాదిమం ।
ద్వితీయేనతృతీయంతు తృతీయేనద్వితీయకం ॥ ౧౦౯ ॥
ఏపంభాంశవ్యధోయెషాం జాయతేవరకన్యయోఃి।
తేషాంమృత్యుర్నసందేహఃి శేషాంశాఃిస్వల్పదోషదాఃి॥

తా॥ ఈ నాడీదోషము నంతట చూడదగినది, ఎట్లనిన గురుశిష్య నక్షత్రంబు లేక నాడిలోనుండిన ద్వేషమును కలిగించును. మంత్ర మంత్ర జాపకులలోనుండిన రోగములుగల్గును. దేవతోపాసకులలో నుండిన మృత్యువు నిచ్చును. ప్రభు సేవకులలో వైరమునిచ్చును; మిత్రులలో కల హప్రదము; లంజరికమున ననర్థప్రదము; ఇల్లే దేశోపాసమునకు, గ్రామవా

సమునకు, పురనివాసమునకు, గృహమునకు నాడీదోష మావశ్యకము. దీనిలో సంశయవేధగలదు. అనిన నిరువురి నక్షత్రంబులలో పుట్టిన పాదంబులనైతింగి చూచికొనునది. ౧-౪; ౪-౧; ౨-౩; ౩-౨; పాదములుగా నుండిన నాకన్యావరులకు మృత్యుప్రదము. అని స్వరోదయ గ్రంథమున చెప్పంబడియున్నది. ఈపాదవేధను వేధలను చెప్పెడు స్థలములయందంతట గ్రహించవలయుననునది సూచనము.

౩౮. నాడీదోష పరిహారకశాంతి.

శ్లో॥ దోషాపనుత్తయేనాడ్యా మృత్యుంజయజపాదికం ।
విధాయ బ్రాహ్మణాంశ్చైవతర్ప యేత్కాంచనాదినా ॥
హిరణ్మయీందక్షిణాంచ దద్యాద్వర్ణాదికూటకే ।
గావోన్నంవసనంహేమ సర్వదోషాపహారకం ॥ ౧౧౭॥

తా॥ నాడీదోష పరిహారమునకై మృత్యుంజయజపంబు, గోదానము వస్త్రదానము అన్నదానము సువర్ణదానము ప్రశస్తము. ఇవి సమస్తదోషంబులను పరిహరించును. అని గురువచనంబులు.

తా॥ ఈవరకు దైవజ్ఞమనోహర కారాదులు వాడిన అష్టకూటవిచారంబైనది. వీటిలో గుణాధిక్యముం జూచికొని వధూవర ఘటితార్థము గ్రాహ్యంబైయుండును. ఇంక మునిమత భేదముల ననుసరించి తక్కిన కూటంబులు చెప్పంబడి యున్నవి. ఎట్లనిన;—

3౯. మూహేంద్రకూట విచారము.

శ్లో॥ మూహేంద్రస్తుచతుస్స్థ దశమా నిత్ర యోదశ ।
షోడశై కోనవింశతో ర్ద్వావింశతి పంచవింశతిః ॥ ౧౧౩॥
వధ్వాదివరనక్షత్ర మేతత్సంఖ్యాకము త్తమం ।
దినకూటే ప్రశస్తేతు నాయందోషోనబాధకః ॥ ౧౧౪ ॥

తా॥ వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము ౪-౭-౧౦-౧౩-౧౬-౧౯-౨౨-౨౫ వదిగానుండిన మూహేంద్ర కూటము కూడి వచ్చినట్లు; ఇది యుత్తమ ఫలదంబు. దినకూటము మిక్కిలి ప్రశస్తముగా నుండినదీని దోషములేదు.

౪౦, రజ్జుకూట విచారము.

శ్లో॥ అశ్వీసార్పమఖాజ్యేష్ఠా మూలాంత్యా పాదరజ్జుగాఁ ।
యామ్యైజ్యభగమైత్రాపో త్తరాభాద్రాశ్చజానుగాఁ ॥
వహ్న్యదితార్యర్యమేం ద్రాగ్న విశ్వపూర్వాస్తునాభిగాఁ
బ్రాహ్మరుద్రకరస్వాతీ శ్రోణావారుణకంఠగాఁ ॥ ౧౧౬॥
వసుచిత్రేందుతారా స్తుజ్ఞే యాపస్తకరజ్జుగాఁ ।
శిరోరజ్జుఃపతింహంతి కంఠరజ్జుఃస్త్రియంహరేత్ ॥
నాభ్యోసంతానభంగశ్చ జానోరోగాదిపీడనం ।
పాదేవియోగదుఃఖచిన్నరజ్జు శ్శుభావహాః ॥ ౧౧౭ ॥

తా॥ దంపతుల నక్షత్రంబులు ఒక్కేరజ్జువునందుండరాదు. భిన్న రజ్జువుగానుండిన శుభఫలదంబు. అశ్వి, ఆర్ద్రే, మఖ, జ్యే, మూ, రేవ;—ఇవి పాదరజ్జు నక్షత్రములు. దంపతులకు విరహదుఃఖము నిచ్చును. భర, పుష్య, పూఫ, అనూ, పూషా, ఉభా;—ఇవి జానురజ్జువు; ఇది రోగప్రదము. కృ కా, పున, ఉఫ, విశా, ఉషా, పూభా;—ఇవి నాభిరజ్జువు, ఇది సంతానభంగమునిచ్చును. రో, ఆర్ద్రి, హస్త, స్వాతి, శ్రవ, శత;—ఇవి కంఠరజ్జువు; ఇది కన్యకకు హానినిచ్చును. మృ, చి, ధని;—ఇవి శిరోరజ్జు ఇది వరునికిని హాని నిచ్చును.

౪౧. రజ్జుకూటా పవాదము.

శ్లో॥ దినమాహేంద్రరాశీశరాశివర్గాశ్చభాయది ।
రజ్జువర్గస్వభావోపినాయందోషోనబాధకం ॥ ౧౧౯ ॥

తా॥ దినకూటము, మాహేంద్రకూటము, గ్రహమైత్రి, రాశికూటము;—ఇవి కూడి వచ్చియుండినచో, రజ్జుకూటమున నేకరజ్జువైనను దోషములేదు. చెడుగు చేయదు

౪౨. వేధాకూట విచారము.

శ్లో॥ అశ్వినీజ్యేష్ఠయోర్వేదా భరణీమైత్రయోస్థథా ।
విశాఖాకృత్తికావిద్ధా రోహిణీస్వాతివేధకృత్ ॥ ౧౨౦॥
మృగశీర్షోత్తరాషాఢాం పూర్వాషాఢాచకాద్రభం ।
వేధోమూలపునర్వస్వోర్ పుష్యమిశతతారయోరి ॥

ధనిష్ఠాశ్రేషయోర్వేధో మఖాశ్రవణయోస్తథా ।
పూర్వఫల్గున్యభిజితోర్వేధస్స్యాదర్యమాంత్యయోః।
హస్తాహిబుధ్న్యయోశ్చిత్ర ప్రోష్ఠపద్యోరితిక్రమాత్ ॥
దంపత్యోర్విద్ధనక్షత్రే విష్ఠవేపరస్పరం ॥ ౧౨3 ॥

తా॥ అశ్వినికి జ్యేష్ఠ ; భరణికి అనూరాధ ; కృత్తిక విశాఖలు ; రోహిణీ స్వాతులు ; మృగశిరో త్తరాషాఢలు ; ఆర్ద్ర పూర్వాషాఢలు ; మూల పునర్వసువులు ; పుష్య మీ శతతారలు ; ధనిష్ఠాశ్రేషలు ; మఖాశ్రవణములు ; అభిజిత్పూర్వఫల్గునీలు ; ఉత్తరఫల్గునీరేవతులు ; హస్తోత్తరాద్రలు ; చిత్రజ్యేష్ఠలు ; ఇవి పరస్పర వేధగల్గిన నక్షత్రములు. ఈవేధ గల నక్షత్రంబులు దంపతుల నక్షత్రములుగా నుండిన వారును పరస్పర వేధల నందెదరని భావము.

౮3. స్త్రీదీర్ఘ కూటము.

శ్లో॥ వధూనక్షత్రమారభ్య నవభాదూర్ధ్వసంస్థితం ।
వరణంశుభగంప్రోక్త మితిద్వైవిదాంవరైః ॥ ౧౨౪ ॥

తా॥ వధూ నక్షత్రమునుండి వరుని నక్షత్రమువరకు నెంచిన తొమ్మిది నక్షత్రములు దాటి యుండిన నాపాంతనము శుభకరము.

౮౮. మహేంద్రాదులకు దేశవ్యవస్థ.

శ్లో॥ మహేంద్రంగౌడదేశేచ మాళవేరజ్జుసంజ్ఞకం ।
వేధావర్గస్తుగాంధారేస్త్రీదీర్ఘంకేరళేమతం ॥ ౧౨౫॥

తా॥ దేశాచారముంబట్టి—గౌడదేశమున మాహేంద్రకూటమును, మాళవదేశమున రజ్జుకూటమును, గాంధారదేశమున వేధాకూటమును ; కేరళదేశమున స్త్రీదీర్ఘమును ; ముఖ్యముగా భావించి పాటింతురనుట.

౪౫. ప్రకారాంతరముగా గుణపరిజ్ఞానము.

శ్లో॥ మాహేంద్రవేధావర్ణానాం గుణాదద్యాదినవశ్యయోనిం ।
గణస్త్రీదీర్ఘరాశినామయోనేశ్చాథత్రయోగుణాన్ ॥
చత్వారోరజ్జుకూటస్య నాడ్యాంపంచగుణాన్స్మృతాన్ ।
షడ్గుణాగ్రహమైత్ర్యస్తు సప్తత్రింశద్గుణాన్స్మృతాన్ ॥
సద్భావేముఖ్యకూటస్యాత్రి గుణాధిక్యమాప్నుయాత్ ।
తావంతఏవదోషా అప్యశీతిగుణదోషకే ॥ ౧౨౮ ॥
దోషాధిక్యంనకుర్వంతి గుణాధిక్యంశుభంస్మృతం ।
చతుర్వింశతిసంఖ్యాకా దృశ్యంతేయదితద్గుణాన్ ॥
ఉక్తమంవింశతేర్న్యూనంవివాహంనైవకారయేత్ ।
ఘటితార్థవిచారే స్యాదిత్థందైవజ్ఞసంమతం ॥ ౧౩౦ ॥

తా॥ మాహేంద్రము ౨ ; వేధా ౨ ; వర్ణము ౨ ; దినము ౨ ; వశ్యము ౨; గణము 3 ; స్త్రీదీర్ఘము 3 ; రాశి 3; యోని 3; రజ్జు ౪; నాడీ ౫; గ్రహమైత్రి ౬ ; పెరసి 3౭ గుణంబులు. వీట్లలో ప్రధానకూటములు పొసగియుండిన 3 గుణములు చేర్వవలయును ; పెరసి ౪౦ గుణములు ; అంత

యే దోషములు ; ఈ గుణదోషములు రం-లో తెర్ గుణంబులకన్నను అధికముగా గుణములు వచ్చిన పక్షమున వివాహము శుభదంబు. ఏం గుణములకన్నను తక్కువగా గుణములు వచ్చిన నావివాహమును చేయరాదు. ఇది జ్యోతిర్వేత్తలకు సంమతంబైనది. ఆని యీవిరకు ప్రాచీనాచార్య సూక్తులు.

౮౬. వర్గకూట విచారము.

శ్లో॥ అకచటతపయశవర్గాః। ఖగేశమార్జారసింహశునాం ॥
సర్పాఖుమృగవీనాం। నిజపంచమవైరిణామష్టౌ॥౧౩౧॥

తా॥ నామకరణప్రకరణమున చెప్పియుండు చూ-చే-చో-లా-అశ్వినీ త్యాదిక్రమమున వధూవరులకు నామనక్షత్ర వర్ణములను గ్రహించుచున్నది. అంగు, ఆకారాది స్వరములు అవర్గము, కచట తపలు ఏ దేసి వర్ణములు కవర్గలు, యరలవలు యవర్గ, శషసహాలు శవర్గము, ఇట్లు రవర్గలుగా గ్రహించునది. వధూవర నామంబులు ఏవర్గలోనున్నది తెలియును. పిదప, అనర్గ గరుడుడు ; కవర్గ పిల్లి ; చవర్గ సింహము, టవర్గ కుక్క ; తవర్గ సర్పము ; పవర్గ యెలుక ; యవర్గ జింక ; శవర్గ మేక ; అని వర్గ యోనుల నెఱుంగవలయును. వీటిలో ఏవర్గకైనను వరుసగా నయిదవ వర్గ వైరము, అనగా గరుడ సర్పములకును, మార్జార మూషకంబులకును, సింహ మృగంబులకును, కుక్క మేకలకును, పరస్పర శత్రుత్వము. వధూవర నామంబులు వైరివర్గలలో నుండరాదు. ఈ వర్గకూటమును పురగ్రామ గృహమిత్ర సేవక స్వామి ప్రభు గురువులు మొదలగు నన్నిటియందును చూచి కొనవచ్చును. ఇది ముహూర్త చింతామణివచనము.

సంపత్ కుమార్ మేడవరపు

౮౭. పొంతనమున నామనక్షత్రగ్రహణము.

శ్లో॥ అవిజ్ఞాతేతుజన్మర్క్షే నామర్క్షాదపిగణ్యతాం ।
స్త్రీయస్తునామభిర్ పుంసోజన్మర్క్షంశుభమేవహి ॥
పుంసోనామస్త్రీయోజన్మ నయోగ్యంగణనాదిషు ।
ఉభయోర్నామనక్షత్రంశుభంవయసిచోత్తరే ॥౧౩౩॥

తా॥ జన్మనక్షత్రములు తెలియక పోయినపుడు నామనక్షత్రముల నుండియె పొంతనములను చూచి కొననగును. స్త్రీకి నామనక్షత్రము పురుషునికి జన్మనక్షత్రమైనను శుభదంబే. స్త్రీకి జన్మనక్షత్రము పురుషునికి నామనక్షత్రము గణనకు తగదు. వయస్సుచెల్లిన, వారికి నామ నక్షత్రంబుల్ సర్వోత్తమంబులు. ఇంక '' ఉభయోర్జన్మ నక్షత్రం సర్వోత్తమము దామ్యతం '' ఇరువురిది జన్మనక్షత్రంబులే అయినచో ఉత్తమోత్తమంబని భావము.

శ్లో॥ కుర్యాత్షోడశకర్మాణి జన్మరాశౌబలాన్వితే ।
సర్వాణ్యన్యానికర్మాణి నామరాశౌబలాన్వితే ॥౧౩౪॥

తా॥ గర్భాధానాది షోడశకర్మలయందును జన్మనక్షత్రముమీద బలా బలంబులు. తక్కిన సమస్త వ్యవహారంబులలోను నామనక్షత్రము మీద బలాబలంబులు గ్రాహ్యంబని వసిష్ఠవచనంబు.

౪౮. వధూవరనక్షత్ర రాశైక్యవిచారము.

శ్లో॥ ఏకరాశౌపృథగ్భిన్నైర్దంపత్యోరపి పాణిపీడనం ।
ఉత్తమంమధ్యమం భిన్నరాశ్యేకర్క్షగయోస్తయోః॥

తా॥ దంపతుల నక్షత్రములు వేరుగానుండి రాశి యొకటియైనను; నక్షత్రమొకటియై రాశిభేదము గల్గియుండినను, ఆవివాహము కావచ్చునని నారదవచనము. "ఏకర్క్షేనైక రాశౌచ వివాహఃప్రాణ హానిదః" ఒకేరాశిలో నొకటేనక్షత్రముగా నుండిన నావివాహము ప్రాణహాని నిచ్చునని యు నారదవచనము.

శ్లో॥ ఏకగృహసంభవానాం ।
భవతివివాహ స్సుతార్థసంపత్తై ర్య ॥
యద్యుభయోరేకర్క్షం ।
భవతియదాచాం శకోభిన్నరి ॥ ౧౩౬ ॥

తా॥ వధూవరనక్షత్రంబులు ఏకరాశిలో నుండినను, ఒకవేళ యిరువురి నక్షత్రంబు నొకటేయైనను వారు జనించిన నక్షత్రపాదంబులైనను వేర్వేరుగానుండినచో నావివాహంబు సుతార్థ సంపత్ప్రదంబుగా నుండునని వసిష్ఠవాక్యము.

శ్లో॥ విశాఖకార్ద్రాశ్రవణప్రజేశ ।
తిష్యాంత్యతత్పూర్వమఘాప్రశస్తాః ॥

స్త్రీపుంసత్వాద్వైక్య పరిగ్రహేతు ।
శేషావివర్జ్యా ఇతిసంగిరంతి ॥ ౧౩౭ ॥

తా॥ విశా, ఆర్ద్ర, శ్రవణ, రోహి, పుష్య, రేవతి, ఉత్తరాభాద్ర, మఖ;—ఈ ఠ నక్షత్రంబులలో జనించిన వధూవరులకు ఏకనక్షత్రంబైనను వివాహము శుభదంబు. తక్కినవి పనికి రావు.—అని విధి రత్నావచనము.

౪౯. ఏకవింశన్మహా దోషంబులు.

శ్లో॥ ఏకవింశతిదోషాణాం నామరూపఫలానిచ ।
పితామహోక్తం సంవీక్ష్యతానివక్ష్యేసమాసతః ॥
పంచాంగశుద్ధిరహితోదోషస్త్వద్యోప్రకీర్తితః ।
ఉదయాస్తశుద్ధి హీనోద్వితీయస్సూర్యసంక్రమః ॥
తృతీయఃపాపషడ్వర్గో భృగుష్టమకుజోష్టమః ।
గండాంతంకర్తరీ రిష్ఫషడష్టేందుశ్చసంగ్రహాః ॥
దంష్టయోర్వ్యతీపాతమంలగ్నంరాశిర్విషటీతథా ।
దుర్ముహూర్తోవారదోషః ఖార్జూకసమాంఘ్రిభం ॥
గ్రహణోత్పాతభంక్రూరవిద్ధర్క్షం క్రూరసంయుతం ।
కునవాంశోమహాపాతోవైధృతిశ్చైకవింశతిః ॥౧౩౯॥

తా॥ ఇరువదియొక మహాదోషంబులు నామంబులకు తగినట్లు ఫల ప్రదంబులు. బ్రహ్మప్రోక్తంబులైన వాటి నెటింగి చెప్పుచున్నాను. ౧ పం చాంగశుద్ధిలేకపోవుట ; ౨ గ్రహోదయాస్త శుద్ధిలేకపోవుట ; ౩ సూర్యసం క్రమణంబు ; ౪ పాపగ్రహ షడ్వర్గగల్గుట ; ౫ భృగుషట్కము ; ౬ కు జాష్టమము ; ౭ గండాంతము ; ౮ కర్తరీయోగము ; ౯ చంద్రుడు లగ్నము నకు ౬-౮-౧౨లో నుండుట్చయు, సంగ్రహదోషంబును; ౧౦ దంపతులు జన్మ లగ్నమునకు వివాహలగ్నము ఎన్మిదవచగుట ; ౧౧ లగ్నమునకు త్యాజ్య సంపర్కము ; ౧౨ దుర్ముహూర్తము ; ౧౩ వారదోషమునిన కుళికాదులు ; ౧౪ ఖార్జూరయోగము ; ౧౫ ఉపగ్రహదోషము ; ౧౬ ఉత్పాత నక్షత్రము ; ౧౭ క్రూరగ్రహ వేధగల్గిన నక్షత్రము ; ౧౮ క్రూరగ్రహయుతలగ్నము ; ౧౯ క్రూరగ్రహయుతన వాంశ ; ౨౦ మహావ్యతీపాత ; ౨౧ మహావైధృతి ; ఇవి ౨౧ యును మహాదోషంబులని నారదవచనంబులు.

౨౦. ఏతన్మహాదోషయుక్తకాలమున ఫలవిశేషము.

శ్లో॥ ఏకవింశన్మహాదో షా స్తైర్వితేబ్రహ్మముఖోదితాఃశి ।
కదాచిన్నైవసీదంతి గుణానాంకోటికోటిభిః ॥ ౧౪౩ ॥
తస్మాదేతేషుదోషేషుకదా చిన్నాచరేచ్ఛుభం ।
వివాహేవిధవానారీ మరణంవ్రతబంధనే ॥ ౧౪౪ ॥
గ్రామనాశఃప్రతిష్ఠాయాం సీమంతేగర్భనాశనం ।
నవాన్నభోజనేమృత్యుః కృషౌతత్ఫలనాశనం ॥ ౧౪౫ ॥

కర్తుర్నాశోగృహారంభే ప్రవేశేపతినాశనం ।
యాత్రాయాంకర్తునాశస్స్యాద్యుద్ధయానేవిశేషతః ॥

తా॥ వసిష్ఠవచనంబులు వీట్లకు ఫలంబులను చెప్పుచున్నవి:—ఈ దోషంబులు బ్రహ్మముఖోదితంబులు; పరస్సహస్ర గుణంబులున్నను ఇవి తమ దోషఫలము నివ్వకమానవు. (అనిన గుణము లేక పోయినను దోషరాహిత్యముగ లగ్నమును కుదుర్చుకొని సాధింపవలయునని సూచనంబు.) కావున ఈ దోషయుక్తకాలంబులలో శుభము నాచరింపరాదు. ఏమనిన;—వివాహముచేసితే కన్యావిధవయగును; ఉపనయము చేసిన వటువుకుహాని గ్రామప్రతిష్ఠచేసిన గ్రామముపాడు; సీమంతముచేసిన గర్భనాశనము; అన్నప్రాశనమున మృత్యువు; వ్యవసాయమున పంటపాడు; ఇల్లుకట్టినకట్టించినవాడు చచ్చును; గృహప్రవేశము చేసితే యజమానుడు బ్రతుకడు; ప్రయాణముచేసిన వాడు నాశమునందును; యుద్ధమున హాని; కావున నివి తగవు. మతీయును "లభ్యతేసుమహాపుణ్యమేషు శ్రాద్ధాదికర్మభిః" =ఇట్టిదోషయుక్తకాలంబులలో శ్రాద్ధాదికర్మలం జేసినచో ననంతపుణ్యఫలదంబుగా నుండును. అనియును వసిష్ఠవచనము.

౫౧. మతాంతరమున దశదోషంబులు.

శ్లో॥ వేధశ్చలత్వాచ తథాచపాతః ।
ఖార్జూరయోగో దశయోగచక్రం ॥
యుతిశ్చజామిత్ర ముపగ్రహశ్చ ।
బాణాఖ్యవజ్రాదశచైవదోషాః ॥ ౧౪౭ ॥

తా॥ క్రూరగ్రహ వేధగల్గిన నక్షత్రము ; క్రూరగ్రహాలక్షత్తనందిన నక్షత్రము ; 3 మహాపాతలు ; ర ఖార్జూరయోగము, లనగానే కార్గళదోషము; ౫ దశయోగచక్రము ; ౬ క్రూరగ్రహసమాయోగము ; ౭ జామిత్రమనగా సప్తమ శుద్ధిలేకపోవుట; ౮ ఉపగ్రహంబులు; ౯పంచక దోషము;౧౦వర్జ దోషము ఇవి ౧౦ వివాహమున వర్జ్యములని వ్యవహార నముచ్చయ వచనము.

అవతారిక ॥ ఈపైనచెప్పిన ౨౧ మహాదోషంబులలో మొదటి మూడునుఈవరకే వెనుక చెప్పఁబడినవి. ఇఁక వరుసగా నాదోషవిచారము చేయంబడును ; ఎట్లనిన ;—

౫౩. షడ్వర్గ దోషవిచారము.

శ్లో॥ సింహస్యాధిపతిస్సూర్య శ్చంద్రకిర్కటకేశ్వరి ।
మేషవృశ్చికయో ర్భౌమకిన్యామిథునయోర్బుధ ॥
ధనుర్మీనయోర్దేవేజ్యకన్య తులేశ్వరి ।
శనిర్మకరకుంభేశ ఇత్యేతేరాశినాయకా ॥ ౧౮౯ ॥

తా॥ మేషాది ౧౨ రాసులకును, కుజ శుక్ర బుధ చంద్ర రవి బుధ శుక్ర కుజ గురు శని శని గురువులు నాయకులు. అని నారదవచనము. ఇది మొదటి వర్గకావున శుభగ్రహాలగ్నమైన శుభము.

శ్లో॥ నవమాంశామేషసింహ చాపమేషాదయఃక్రమాత్ ।
క్రమాద్గోమృగకన్యాసు జ్ఞేయాస్స్యుర్మకరాదయ ॥

తులామిథున కుంభేషు స్యుశ్చక్రమేణతులాదయశ్చ ।
అళికర్కటమీనేషుక్రమాత్స్యుశ్చికర్కటాదయశ్చ॥ ౧౫౧ ॥

తా॥ లగ్నమును తొమ్మిదిపాళ్లు చేసికొని ముహూర్త సమయమును శుభగ్రహాధిపత్యమగు భాగమున పెట్టవలయును. అందుచే, నాలుగు త్రికోణంబులనగా మేష సింహ ధనుస్సులు లగ్నమైన మేషాదిగా తొమ్మిదిపాళ్లు, వృష కన్యా మకరంబులయితే మకరమునుండి ౯ పాళ్లు, మిథున తులాకుంభములయితే తులనుండి ౯ పాళ్లు; కర్కీ-వృశ్చిక మీనంబులుగా నుండిన కర్కాటకమునుండి ౯ పాళ్లుపంచి, శుభగ్రహాధిపత్యనవాంశ వచ్చినట్లు లగ్నమును పెట్టవలయును. అటులేకున్న షడ్వర్గలో నిది రెండవవర్గ దోషమనంబడును, అని నారదవచనము.

శ్లో॥ సమగృహ మధ్యే । శశిరవిహోరా ॥
విషమభమధ్యే । రవిశశినోస్యా ॥ ౧౫౨॥

తా॥ "హోరాక్రాంద్వోరోజరాశౌ సమభేచంద్రసూర్యయోశ్చ" అను నారదవచనంబుం బట్టి, మేష, మిథున, సింహ, తులా, ధనుశ్చి, కుంభంబులను ఓజ రాశిగానుండిన రెండుపాళ్లు చేసి మొదటి పాలుకు సూర్యుడనియును రెండవ పాలుకు చంద్రుడనియును హోరానాథకుల నేర్పరచుకొనునది; తక్కిన ౬ రాసులు యుగ్మరాసులుగాన వాటిలో మొదటి సగమునకు చంద్రుడనియును పిదప సగమునకు సూర్యుడనియును తెలియవలయునని చింతామణివచనము. ఇది మూడవవర్గ.

శ్లో॥ కుజార్కి-జ్యుజ్ఞ శుక్రాణాం భాగేష్వష్టాద్రి మార్గణాత్ ।
భాగాస్స్యుర్వ్యేష మేతేతు సమరాశౌ విపర్యయాత్ ॥

తా॥ లగ్నమును 30 భాగములు చేసికొని వరుసగా-౫కు-౫ శని ౨ గురు, ౩ బుధుడు, × శుక్రుడు; ఇట్లు ఓజ రాసులలోను; అట్లే వరుసగా ౫ శుక్రుడు, ౩ బుధుడు, ౨ గురుడు, ౫ శని ౫ కుజుడు; ఇట్లు యుగ్మ రాసులలోను పంచివేసి శుభగ్రహ త్రింశాంశలలో ముహూర్తము గ్రాహ్య మైయుండును. అటుగాకున్న షడ్వర్గదోషమున నిది నాల్గవవర్గ దోషమనే బడును. ఇది నారదవచనము,

శ్లో॥ స్వ్యర్కేందు కాలగ్న పంచనవరాశీశ్వరాది క్రమాత్ ।
ఆరభ్యాలగ్న రాశేస్తుద్వాదశాంశేశ్వరాది క్రమాత్ ॥౧౫౮

తా॥ లగ్నమును 3 పాళ్లుచేసి మొదటిపాలుకు లగ్నేశుడు, రెండవదానికి ౫వ యింటి కధిపతి, మూడవ దానికి ౯ యింటి కధిపతి ప్రత్యేక నాయకులుగానుందురు. ఇది ద్వాదవవర్గ. లగ్నమును ౧౨ పాళ్లు చేసి వరుసగా లగ్నాదిగా ౧౨ రాసుల కధిపతులే ౧౨ పాళ్లుకును నాయకులని యెఱింగి శుభ ద్వాదశాంశను ముహూర్త సమయమునకు గ్రహించనగును ఇది యారవది. అని నారదవచనము.

౫౭. షడ్వర్గ ఫలవిచారము.

శ్లో॥ లగ్నంతదర్ధంచతత స్త్రిభాగో ।
నవాంశకశ్చ ద్వాదశాంశకశ్చ ॥

త్రింశాంశకశ్చేతి త్రివర్గషట్కం ।
శుభం శుభవ్యోమచరాధిపత్యం ॥ ౧౫౫ ॥
యది పాపషడ్వర్గభవేశిదోషం ।
పంచాంగ సౌమ్యగ్రహలగ్నజాతం ।
గుణోఘమంభోధి మమోఘబాణం ।
శుష్యత్యశేషం ఖలు రాఘవస్య ॥ ౧౫౬ ॥

తా॥ ఈవరకు చెప్పిన షడ్వర్గలలో శుభగ్రహ వర్గలే శుభఫల దంబులు. ఒకవేళ పాపవర్గలుండినను పంచాంగ సౌమ్యగ్రహ లగ్నశుద్ధి గుణముండినయెడల శ్రీరామ బాణము సముద్రమును శోషించినట్లు ఆషడ్వర్గదోషమును శోషించుచుండునని వసిష్ఠవచనము. కావున ౬ వర్గలలో 3 వర్గలైనను శుభవర్గలుగా నుండుట చాల మేలని యెఱుంగనగును.

౫౩. యోగినీ నక్షత్రంబులు సఫలములు.

శ్లో॥ పౌష్ణేశశాక్రార్కసూర్యనందా ।
పూర్వార్ధిమధ్యా పరభాగయుగ్మం ॥
భర్తాప్రియాః ప్రాగ్యుజిభేస్త్రియాదిస్యా ।
న్మధ్యేద్వయోఃప్రేమ పరేప్రియాస్త్రీ ॥ ౧౫౭ ॥

తా॥ రేవతి మొదలు ౬ నక్షత్రంబులు పూర్వార్ధ యోగినీ నక్షత్రంబులు, వీట్లలో పెండ్లి జరిగినయెడల కన్యకకు వరుడు ప్రియుడుగా నుం

డును. ఆర్ద్ర మొదలు ౧౭ నక్షత్రంబులు మధ్యభాగ యోగినీ నక్షత్రంబులనంబడును. వీట్లలో పెండ్లి జరిగితే వధూవరులు పరస్పర ప్రీతియుక్తులై యుందురు. జ్యేష్ఠ మొదలు ౯ నక్షత్రంబులు అపరభాగ యోగినీ నక్షత్రంబులనంబడును. వీట్లలో పెండ్లి జరిగిన వరునికి కన్యప్రియురాలుగా నుండునని చింతామణి వచనంబు.

౫౫. * గండాంతదోషవిచారము.

తా॥ గండాంతమనగా సంధివిశేషము. అది యనేక విధములు. నక్షత్రసంధి, తిథిసంధి, లగ్నసంధి, యోగసంధి, కరణసంధి, వర్షసంధి, అయనసంధి, ఋతుసంధి, మాససంధి, పక్షసంధి, దినసంధి, రాత్రిసంధి, మధ్యాహ్నసంధి ప్రాతస్సంధి, సాయంసంధి, నిశీథసంధి యనియును:—వీట్లలో కొన్నిటియిచ్చట చూపంబడుచున్నవి;—

శ్లో॥ సూర్యేంద్రపౌష్ణధిష్ణ్యాంతే షోడశాంశాభసంధయః ।
తదగ్రభేష్వాద్యజాతారిపాపాగండాంతసంజ్ఞకాః॥౧౫౪॥
ఉగ్రం సంధిత్రితయజం గండాంతత్రితయంమహత్ ।
మృత్యుదంజన్మయానాదివివాహ స్థాపనాదిషు ॥౧౫౫॥

తా॥ ఆశ్లేష జ్యేష్ఠ రేవతి యీమూడు నక్షత్రములలో నక్షత్రప్రమాణ ఘటికలలో ౧౬ లో నొకపాలు భసంధియనంబడును మఖ మూల అశ్విని యీమూడు నక్షత్రంబులలో నాది భాగము గండాంత సంజ్ఞగలది. ఈసంధిగండాంతముల నుండి పుట్టిన దోషము ఉగ్రం బనంబడును. జన్మప్ర

యాణ వివాహ ప్రతిష్ఠాసులలో నిది మృత్యుప్రదము. కావున నీఘటికలను వదలి ముహూర్తము గ్రాహ్యమని నారదవచనములు. ఇది నక్షత్రసంధి గండాంతము.

శ్లో॥ కుళీరసింహయోశ్చాపకీటయో ర్మీనమేషయోరి ।
గండాంతమంతరాళం తన్నాడికానిధనప్రదా ॥ ౧౬౦ ॥

తా॥ మీన కర్కాటక వృశ్చికంబులలో కడపటయును, మేష సింహ ధనూరాసులలో నాదిభాగమునను, చేరి ఒక్కొక గడియ గండాంతకాలంబనబడును. దానిని త్రోసి లగ్నము పెట్టికొనవలయును. ఇది లగ్న గండాంతం బనంబడును. అని కశ్యపవచనము.

శ్లో॥ పూర్ణానందాఖ్యయో స్తిథ్యోస్సంధిర్నాడీద్వయంసదా।
గండాంతంమృత్యుదం జన్మయాత్రోద్వాహవ్రతాదిషు॥

తా॥ పంచమీ దశమీ పూర్ణిమల కడపటను, ప్రతిపత్ షష్ఠీ యేకాదశీ తిథులలో నాదిలోను రెండేసి గడియలు తిథిగండాంతం బనంబడును. దీనిని తప్పించి ముహూర్తమునునుపనగును. అని నారదవచనము.

శ్లో॥ తత్తైవతిథిగండాంతం నాస్తిందాబలశాలిని ।
తత్తైవలగ్నగండాంతం నాస్తిజీవేబలాన్వితే ॥ ౧౬౧ ॥

తా॥ చంద్రుడు బలశాలిగానుండిన తిథిగండాంత దోషపరిహారము. గురుడు బలిష్ఠుడైయుండినచో లగ్నగండాంత దోషపరిహారంబని శాక ల్యసంహితా వచనంబు.

శ్లో॥ పక్షోబ్దసంధి స్త్రిదినంచమాస ।
సంధిస్త్రినాడ్యశ్చ తిలుసంధ్యయోశ్చ ॥
నాడ్యశ్చతస్రశ్చ స్థితి ఋక్షయోగం ।
సంధి స్తదర్ధం కరణస్యసంధిః ॥ ౧౬౩ ॥

తా॥ ఇట్లే, సంవత్సరసంధి, ౧౫ దినములు; మాససంధి 3 దినములు; సంధ్యాసంది 3 గడియలు; తిథిసంధి ౪ గడియలు; నక్షత్రసంధి ౪ గడియలు; యోగసంధి ౪ గడియలు; కరణసంధి ౨ గడియలనియు పసిష్ఠవచనము.

శ్లో॥ ఋక్షాంతేపుత్రనాశస్సా ద్యాసాంతేతుధనక్షయం ।
వర్షాంతేవర్గనాశస్సా ద్గ్రహణాత్సర్వనాశనం ॥౧౬౪॥

తా॥ నక్షత్రగండాంతము సంతాన హానినిచ్చును; మాసాంతగండాంతము ధనహానినిచ్చును; వర్షాంతకండాంతము స్వవర్గహానినిచ్చును; గ్రహణగండాంతము సమస్త విధములలో జెరుచును. అని గురువచనము. ఇట్లు సంధిగండాంత విచారమును తత్సలవిచారంబును అపారముగానున్నది. ఇంతతో చాలును.

౫౫. గండాంత దోషపరిహారము.

శ్లో॥ గండాంతదోష మఖిలంముహూర్తోభిజిదాహ్వయం ।
హంతియద్వన్మృగవ్యాధం పక్షీసంఘమివాఖిలం ॥

తా॥ అభిజన్ముహూర్తము గండాంత దోషమునంతటిని, వ్యగవ్యా ధుడు పశువుల గుమినిగొన్నట్లు లిపి నట్లు పరిహరించి రక్షించునని వసిష్ఠ వచనము. అనినచేమంచే, ఏదోగండాంతం పడెనని బహుగుణ యుక్తమగు అభిజన్ముహూర్తమును వదలరాదని భావము.

౫౬. కర్తరీదోష విచారము.

శ్లో॥ వ్యయేమార్గగతిరి క్రూరేవక్రీక్రూరో ధనేయది ।
తౌచలగ్నాంశతుల్యౌచ తదాఘోరాఖ్యకర్తరీ ॥ ౧౬౫॥

తా॥ వివాహలగ్నమునకు ౧౨లో ఋజుగతి క్రూరగ్రహము, ౨లో వక్రగతి కూరగ్రహము, గల్గియుండిన పక్షమున, మఱివారు లగ్నభాగలకు సమముగా నుండిన ఘోరమగు కర్తరీదోష మనంబడునని గర్గవచనము.

శ్లో॥ లగ్నస్యపృష్ఠా గ్రగయోరసాధీ ।
స్సాకర్తరీస్యా దృజువక్రగత్యోరి ॥
తావేవశీఘ్రోయదివక్రచారో ।
నకర్తరీచేతి పితామహోక్తిరి ॥ ౧౬౬ ॥

తా॥ అటుగాక ౧౨లో వక్రుడును, ౨లో ఋజుగతి క్రూరుడు నున్నను ఈకర్తరీదోషములేదు. అనగా క్రూరసంధి మధ్యలగ్నము కర్తరీ దోషముగలది. వారు శీఘ్రగతి గల గ్రహములైనను దోషములేదు. ఇట్లు బ్రహ్మవచనంబని వసిష్ఠ వచనంబుగలదు.

శ్లో॥ క్రూరగ్రహమధ్యగతే ।
లగ్నేచంద్రేథ వాకరగ్రహణం ॥
తేయమసవ నాభిముఖం ।
గమనంచేచ్ఛంతి కన్యాయాం ॥ ౧౯౭ ॥

తా॥ ఈక ర్తరీదోషయుక్త లగ్నంబునైనను, చంద్రుడు లగ్నమునం చుండునపుడైనను, వివాహము చేసినపక్షమున, నక్కన్యకకు మరణమును నిశ్చయించినట్లగునని వసిష్ఠవచనంబు.

౫౭. క్రూరసౌమ్య గ్రహనిర్ణయము.

శ్లో॥ సూర్యభౌమశని రాహుకేతవరి ।
పాపసంజ్ఞిక చరారిక్షయిచంద్రరి ॥
పూర్ణచంద్ర గురుశుక్రసోమజారి ।
సర్వకర్మసుహి సౌమ్యఖెచరారి ॥ ౧౯౮ ॥

తా॥ క్షీణచంద్ర రవి కుజ శని రాహు కేతువులు క్రూరులనియును ; పూర్ణచంద్ర బుధ గురు శుక్రులు సౌమ్యులనియును ; సమస్త శుభకర్మలయందును గ్రహింపనగును. అని వసిష్ఠవచనంబు.

౫౮. సంగ్రహదోష విచారము.

శ్లో॥ శశాంకేగ్రహసంయుక్తే దోషస్సంగ్రహసంజ్ఞకరి ।
సూర్యేణసంయుతే చంద్రేదారిద్ర్యంభవతిధ్రువం ॥

కుజేనమరణంవ్యాధి స్సౌమ్యేనత్వనపత్యతా
దౌర్భాగ్యంగురుణాయుక్తె సాపత్న్యంభార్గవేణతు ॥
ప్రవ్రజ్యాసూర్యపుత్రేణ రాహుణాకలహస్సదా ।
కేతునానయుతె చంద్రేనిత్యంకష్టందరిద్రతా ॥ ౧౭౧ ॥
తస్మిన్సంగ్రహదోషేతువివాహం నైవకారయేత్ ।
ఇతి నారదవచనాని ॥ ౧౭౨

తా। చంద్రునితోడ గ్రహముచేరి యుండుటకు సంగ్రహదోషమని పేరు. ఈసంగ్రహదోషమునందు సూర్యుడు చంద్రునితో చేరియుండిన దరిద్రము ; కుజుడుచేరిన మరణము ; బుధుడుచేరియుండిన సంతానము కలుగదు ; గురుడుచేరియుండిన దౌర్భాగ్యము ; శుక్రుడుచేరియుండిన సవతిగలుగును ; శనిచేరియుండిన సన్యాసము ; రాహువుతోచేరియుండిన కలహము ; కేతువుతోనుండిన నిత్యకష్టము ; ఇట్లు ఫలములుండును గాన సంగ్రహదోషముండునపుడు వివాహము చేయరాదు.

శ్లో॥ స్వక్షేత్రగస్స్వచ్చ గోవామిత్రక్షేత్రగతోవిధుః ।
యుతిదోషాయన భవేద్దంపత్యోరిశ్రేయసేతదా ॥౧౭౩॥

తా॥ చంద్రుడు స్వక్షేత్రమునందుండినను ఉచ్చుడైయుండినను మిత్రక్షేత్రమునందుండినను అట్టిసమయమున సంగ్రహదోషము శాంతముగనుండుననియును నారదవచనము.

౫౯. అష్టమలగ్న దోషవిచారము.

శ్లో॥ దంపత్యోరష్టమంలగ్నం త్వష్టమోరాశి రేవచ ।
యదిలగ్నగతస్సోపి దంపత్యోర్నిధనప్రదః ॥ ౧౭౪ ॥
సరాశిశ్శుభయుక్తోపి లగ్నంవాశుభసంయుతం ।
లగ్నంవివర్జయేద్ధీమా న్తద్దశాంశాంశ్చతదీశ్వరాన్ ॥

తా॥ దంపతులలో వారివారి జాతకములప్రకారము జన్మలగ్నములకును జన్మరాసులకును రావలగ్నము అష్టమలగ్నమనబడును. ఆలగ్నమును గాని ఆరాశిని గాని మరణఫలదం బగుటచేత నది శుభగ్రహయుక్తంబైయుండినను వర్జింపనగును. అట్లే తల్లగ్నతద్రాశ్యంశలను తదధిపతులను వదలనగును. అని నారదవచనంబులు.

౬౦. అష్టమలగ్న దోషాపవాదము.

శ్లో॥ జన్మేశాష్టమలగ్నేశౌమిథోమిత్రేవ్యవస్థితౌ ।
జన్మరాశ్యష్టమర్క్షత్థ దోషోనశ్యతిభావతరి ॥ ౧౭౬ ॥

తా॥ అయితే, వివాహలగ్న పతికిని వివాహకాల చంద్రాధిష్ఠిత రాశ్యధిపతికిని, జన్మలగ్నపతికిని జన్మరాశ్యధిపతికిని పరస్పరమైత్రియుండినచో నీయష్టమలగ్నదోషము బాధించదని కశ్యపవచనంబు.

శ్లో॥ లగ్నాదష్టమరాశీశశ్చే ద్కేంద్రగశ్శుభవీక్షితరి ।
యద్యష్టమగతస్యోక్త దోషమాశువ్యపోహతి ॥ ౧౭౭ ॥

రంధ్రేశస్వశుభాంశస్థస్తుం గస్వక్షేత్రమిత్రగరిః ।
అష్టమస్థానదోషో హివినశ్యతీన సంశయరిః ॥ ౧౭౮ ॥

తా॥ వివాహలగ్నమునకు అష్టమాధిపతి కేంద్రమందుండి శుభదృష్టి గలవాడైతే అష్టమగతదోషమును పరిహరించును. మఱియు నష్టమాధిపతి శుభాంశయందును స్వాంశయందును ఉచ్చయందును స్వక్షేత్రమునందును మిత్రక్షేత్రమునందు నుండినపక్షమున అష్టమస్థాన దోషంబునుగూడ పరిహరించునని గురువచనంబులు.

౬౧. ద్వాదశలగ్నదోషము.

శ్లో॥ తత్తైవద్వాదశేలగ్నేత దంశేవాతదీశ్వరే ।
వివాహేలగ్నగేనైస్వంనిత్యంస్యాత్కలహోద్వయోరిః ॥

తా॥ వివాహలగ్నము జన్మలగ్నమునకు ౧౨వ లగ్నమయినను, ౧౨వ అంశయైనను తదీశుడు వివాహ లగ్నమునందున్నను దారిద్ర్యము కలహము దంపతులకు తప్పదని కశ్యపవచనంబు.

౬౨. విషఘటీ దోషవిచారము.

శ్లో॥ వియద్బాణావేదదస్రారిఖరామా వ్యోనుసాగరారిః ॥
వేదచంద్రాశ్చంద్రదస్రారిఖరామ్యావ్యోమ్యభావరిః ॥
నేత్రాగ్నయోవ్యోమగుణాఃశూన్యదస్రాగజేందవరిః ॥
ఖ్న్యాభావాఃవియద్దస్రారిశక్రాశ్చంద్రాఖిభూమయరిః॥

వేదచంద్రా స్తర్క-బాణా వేదదస్రాఽఖిబాహవః ।
వ్యోమేందవోఽభ్యేనుచంద్రాఽధృతయ స్తర్క-భూమయఃి ॥
వేదాశ్వినఃఖిరామాస్సూర్యోదనక్షత్ర్ఘటికాఃక్రమాత్ ।
ఆభ్యఃిపరస్తాత్ర్నిమశఃి చతస్రోవిషనాడికాఃి ।
ఋక్షాద్యంతఘటీనిఘ్నాశిష్టభక్తాఃిస్ఫుటాఃిస్వాస్వతారాఃిః
విషనాడీదోషదుష్టం లగ్నంసర్వగుణాన్వితం ।
శుభైస్సర్వైశ్చసంయుక్తమపి పంచేష్టకంత్యజేత్ ॥

తా॥ నిత్యచంద్రనక్షత్ర ఘటికానూనంబునందు, రేవతీ పునర్వసు కృత్తికా మఖా నక్షత్రంబులకు ౩౦ ఘటికలకు పిమ్మటను ; రోహిణికి ౪౦ కి పిమ్మటను ; ఆశ్లేషకు ౩౨టికి పిమ్మటను ; అశ్వినికి ౫౦కి పిమ్మటను ; ఉత్తరఫల్గునీ పూర్వాషాఢలకు ౧౮కి పూర్వఫల్గునీ పుష్యమిచిత్రోత్తరాషాఢలకు ౨౦కి పిమ్మటను ; కృత్తికావిశాఖా మృగశీర్ష జ్యేష్ఠలకు ౨౬కు పిమ్మట ; హస్తార్ద్రి పూర్వాభాద్రలకు ౧౬కు పైనను ; ఉత్తరాభాద్ర పూర్వాషాఢ భరణులకు ౨౪కు పిమ్మటను ; శ్రవణ ధనిష్ఠా నూరాధలకు ౧౦కి పిమ్మటను ; మూలకు ౫౬కి పిమ్మటను ; ర ఘటికలు విషకాలమని యెఱుంగగగును. ఆయానక్షత్రముల యాద్యంత ఘటికలను పైనచెప్పిన వాటి ధ్రువకసంఖ్యచే గుణించి ౬౦ చే భాగించగా వచ్చిన ఘటికావిఘటికలు విషకాలమును సూచించుచున్నది. (దీనినే పంచాంగములలో దివి - రాత్రి -అని వేయుచున్నారుగాన నింతతొందరలేక సులభముగాచూచికొనవచ్చును)

శుభలగ్నమును పెట్టిన నాలగ్నమునకు ఈవిషనాడీ సంపకత్వముడరాదు. లగ్నమునకెన్ని శుభయోగంబులున్నను ఈవిషదోషము హరించుంనని కశ్యప వచనంబులు. (మూలకు ౨౦ ఘడియలకునుకూడ విషదోషమని విద్యామాధవీయాదిమతము.)

శ్లో॥ కుర్వంత్యుద్వాహితాంకన్యాంవిధవాంవత్సరత్రయాత్ ।
అన్యస్మిన్నంగలే తాశ్చనిధనంచాథనిర్ధనం ॥ ౧౮౫ ॥

తా॥ వివాహమున, లగ్నమునకు ఈవిషనాడులు చేరియుండిన నావధువు 3 సంవత్సరములలోగా వితంతువ యగును. తక్కిన శుభకార్యంబులలో మరణమును, లేక, నిత్యదారిద్ర్యము నిచ్చునని వసిష్ఠవచనంబులు.

౬౩. తిథులలో విషఘటికలు.

శ్లో॥ తిథీషునాగాద్రి గిరీషువారిధి ।
ర్గజాద్రిదిక్పావక విశ్వవాసవాః ॥
మునీభసంఖ్యా ప్రథమాతిథేరిక్రమా ।
త్పరంవిషంస్యాద్ఘటికాచతుష్టయం ॥ ౧౮౬ ॥

తా॥ పాడ్యమిలో ౧౫; విదియలో ౫; తదియలో ౮; చవితిలో ౭; పంచమిలో ౭; షష్ఠిలో ౫; సప్తమిలో ౪; అష్టమిలో ౮; నవమిలో ౭; దశమిలో ౧౦; ఏకాదశిలో 3; ద్వాదశిలో ౧3; త్రయోదశిలో౧౪; చతుర్దశిలో ౭; పున్నమిలో ౮; ఘటికలకు పిమ్మట ౪ ఘటికలు విషకాలమని తిథి విషఘటికలు దైవజ్ఞమనోహారగ్రంథమున గురువచనములు చెప్పబడున్నవి. కాన నవివర్జ్యములు.

౬౮. వారములలో విషఘటికలు.

శ్లో॥ నఖస్వయం ద్వాదశదిక్కశైలా ।
బాణాశ్చతత్త్వాన్యియథాక్రమేణ ॥
సూర్యాదివారేషు పంచతత్రసో ।
నాఢ్యోవిషం స్యాత్ఖలు వర్జనీయం ॥ ౧౮౭ ॥

తా॥ ఆదివారమున ౨౦; సోమవారమున ౯; మంగళవారమున ౧౨; బుధవారమున ౧౦ ; గురువారమున ౪ ; శుక్రవారమున ౫ ; శనివారమున ౩౫ ; ఘటికలకు పిమ్మట ౪ గడియలు వార విషకాలంబు. కావున నాఘటికలు వర్జ్యములనియును గురువచనము.

౬౯. విషఘటీదోషా పవాదము.

శ్లో॥ చంద్రోవిషఘటీదోషం హంతికేంద్రత్రికోణగః ।
లగ్నంవినాశుభైర్దృష్టం కేంద్రేవాలగ్నపస్థితా ॥

తా॥ వివాహలగ్నమునకు ౪-౫-౭-౯-౧౦లో నుండెడు చంద్రుడు, విషఘటీ దోషమును పరిహరించును. అట్లేలగ్నమును పాపగ్రహములు చేరక చూడకయుండి, లగ్నపతి ౧-౪-౭-౧౦లో నుండినను విషఘటీదోషము బాధించదని గురువచనంబు.

౭౦. దుర్ముహూర్తదోష విచారము.

శ్లో॥ అహ్నిపంచదశోభాగోముహూర్తోభతథానిశి ।
దివాముహూర్తాస్రద్రాహి మిత్రాంపితృవసూదకం ॥

విశ్వేవిధాతృబ్రహ్మేంద్రాఇంద్రాగ్న్యసురతోయపాఃి
అర్యమాభగసంజ్ఞశ్చ విజ్ఞేయాదశపంచచ ॥ ౧౯ం ॥
ఈశాజపాదహిర్బుధ్న్యపూపాశ్వి యమవహ్నాయఃి
ధాతృచంద్రాదితీజ్యాఖ్య విష్ణ్వర్కత్వష్టృవాయవఃి॥
యస్మిన్నృక్షేహియత్కర్మ కథితంనిఖిలంచయత్ ।
తద్దైవత్యేతన్ముహూర్తేకార్యంయాత్రాదికంసదా ॥
అర్యమారాక్షసాబ్రాహ్మపిత్ర్యాగ్నేయాతథాభిజిత్ ।
రక్షస్సార్పైబ్రహ్మపిత్ర్యేభాజంగేశావినాదిషు ॥ ౧౯ 3 ॥
వారేషువర్జనీయాస్తే ముహూర్తాశ్శుభకర్మణి ।
దుర్ముహూర్తేకృతంవ్యర్థం శుభకర్మనసంశయఃి ॥

తా॥ పగటిలో ౧౫ ముహూర్తములు ; రాత్రిలో నవ్వే ౧౫ ముహూర్తములు ; వరుసగా. ౧ శివ, ౨ సర్ప, ౩ సూర్య, ౪ పిత్ర్య, ౫ వసు, ౬ జల, ౭ విశ్వేదేవ, ౮ అభిజిత్తు, ౯ విధాతృ, ౧౦ ఇంద్ర, ౧౧ ఇంద్రాగ్ని, ౧౨ రాక్షస, ౧౩ వరుణ, ౧౪ అర్యమ ౧౫ భగ, సంజ్ఞలుగలవి ౧౫ను పగటిముహూర్తములు. ఇవ్వే వరుసగా ౧శివ, ౨ అజైకపాత్, ౩ అహిర్బుధ్న్య, ౪ పూష, ౫ అశ్వినీదేవ, ౬ యము, ౭ అగ్ని, ౮ బ్రహ్మ, ౯ చంద్ర, ౧౦ అదితి, ౧౧ గురు, ౧౨ విష్ణు, ౧౩ అర్క, ౧౪ విశ్వకర్మ, ౧౫ వాయు, సంజ్ఞలుగలవి ౧౫ను రాత్రిముహూర్తములు. అహోరాత్ర ప్రమాణముంబట్టి మారుచుండినను సామాన్యముగా ముహూర్తమునకు

రెండేసి గడియలని యెఱుంగనగును. ఏకనక్షత్రమునందు చెప్పబడిన కర్మ ఆముహూర్తమునందు చేయుట మేలు; అందులో, ఆదిత్యవారమున అర్య మరాక్షస ముహూర్తంబులు; సోమవారమున బ్రాహ్మముహూర్తములు; మంగళవారమున అగ్ని పిత్ర్యముహూర్తములు; బుధవారమున అభిజన్ముహూర్తము; గురువారమున రాక్షసవైష్ణవ ముహూర్తములు; శుక్రవారమున బ్రహ్మపిత్ర్య ముహూర్తములు; శనివారమున రుద్రసవైష్ణవముహూర్తములు; నభిజిత్సహితములైన చుమ్మహూర్తంబులనంబడును. వీట్లలోచేసిన శుభకర్మ వ్యర్థంబగునని నారదవచనంబులు.

౬౭. వేధదోషవిచారము.

శ్లో॥ చక్రేతస్మిన్నేకరే ఖాస్థితేన।
తద్విద్ధక్షక్షంఖేచరేణ ప్రదిష్టం ॥
క్రూరైర్విద్ధంసర్వధిష్ణ్యం వివర్జ్యం ।
సౌమ్యైర్విద్ధం నాఖిలంపాదపేవ ॥ ౧౯౫ ॥

తా॥ ఆ చక్రమునందు (అనగా పంచశలాకా సప్తశలాకా చక్రమునందు) ఏకరేఖయందుండు నక్షత్రములుపరస్పరవేధగల నక్షత్రంబులు. క్రూరగ్రహవేధ గల్గిన నక్షత్రమైనచో నానక్షత్రంబులను నవమ్రముగాను, శుభగ్రహవేధగల్గిన దైనచో నానక్షత్రపాదమును మాత్రము, వదలవలయునని గార్గేయ వచనము.

౬౮. అభిజిన్నక్షత్రమాన విచారము,

శ్లో॥ అభిజిద్భోగమేతద్వై ।
నైశ్వదేవాంత్య పాద మఖిలం తత్ ॥

ఆద్యచత స్రోనాడ్యో ।
హరిభస్యైతచ్చ రోహిణీ విద్ధం ॥ ౧౯౬ ॥

తా॥ ఉత్తరాషాఢానక్షత్ర నాల్గవపాదంబును శ్రవణనక్షత్రముయొక్క ౧౫వ భాగమునకు మొదటి నాల్గుగడియలును అభిజిన్నక్షత్రమని వ్యవహారముండును. అని వసిష్ఠవచనము.

౬౯. పంచశలాకా వేధచక్రము

శ్లో॥ తిర్యక్పంచోర్ధ్వగాశి పంచరేఖాద్వ్యేచ కోణయోశి ।
ద్వితీయశంభుకోణేగ్ని ధిష్ణ్యంచక్రేచవన్యసేత్ ॥ ౧౯౭ ॥
భాన్యతస్సాభిజిత్యే కేరేఖాకోణే చవిద్ధభం ॥
(ఇట్లు నారదీయ పంచశలాకా చక్రోద్ధారము.)

తా॥ నిడుపు రేఖలనైదును, వాటినిమిదనే అడ్డముగా నయిదు రేఖలను వ్రాసి, రెండు రెండు నక్షత్రములను కోణము మీది రేఖలలోను తక్కినవాటిలో నొకొక్క నక్షత్రమును వ్రాయవలయును, రెండవ కోణ రేఖమీదను కృత్తికాదిగా నక్షత్రములను అభిజిత్తు సహితముగా వీటిని వ్రాయనగును. ఒక రేఖమీదుగా నిలచిన నక్షత్రములు రెండును పరిస్పర వేధగల్గినవి యని యెఱుంగవలయును.

శ్లో॥ రోహిణ్యభిజితోర్మూలాదిత్యయోర్మృగవైశ్వయోశి ।
రేవత్యుత్తరభద్రల్లునోర్మఖాశ్రవణయోర్భవేత్ ॥ ౧౯౯ ॥
హస్తోత్తరాభాద్రపదోస్స్వాతీ వారుణయోర్మిథశి ।
అనూరాధాభరణ్యోశ్చ వేధోయంపంచరేఖజశి ॥ ౨౦౦ ॥

తా॥ అట్లు రేఖావిన్యాసాది కష్టములేకయే, వాచనికముగా చెప్ప బడియుండు వేధలెట్లనిన:—రోహిణ్యభి జిత్తులను, మూల పునర్వసువులు ను, మృగశిరోత్తరాసాఢలను, రేవత్యుత్తర ఫల్గునీలను, మఖాశ్రవణాంబు లును, హస్తోత్తరా భాద్రలను, స్వాతీశత తారలను, అనూరాధా భరణు లును; పరస్పరముగా వేధగల్గినవి. అనిన భరణిలో గ్రహముండినపుడు అనూరాధలోచంద్రుడున్నానాయనూరాధను ఆగ్రహము వేధించును. అనూ రాధలో గ్రహముండినపుడు, భరణీ నక్షత్రమును వేధించును, అని భావ ము. ఇట్లే గ్రహవేధలు నక్షత్రంబులకు గల్గినదాని నెఱింగి వేధగల్గిన నక్ష త్రమున శుభముహూర్తములను చేయరాదు.

౭౦. వెవ్వేరుగా గ్రహవేధలకు ఫలములు.

శ్లో॥ రవివేధేచవైధవ్యం పుత్రశోకోభవేత్కుజే।
బుధవేధేచవంధ్యాస్యాత్ ప్రవజ్యాజీవవేధకే ॥ ౭౦౧ ॥
శుక్రవేధేతు పుత్రీస్యాత్ దాసీస్యాన్మంద వేధకే।
రాహువేధేచంద్రవేధేశనివేధవ దీరితం ॥ ౭౦౨ ॥

తా॥ రవివేధవైధవ్యము నిచ్చును. కుజవేధచే పుత్రశోకము. బుధ వేధచే గొడ్రాలగును. గురువేధచే మగడుసన్యాసి. శుక్రవేధచే నాడు బిడ్డలు మాత్రముగల్గును. శనివేధచే బానిసయగును. చంద్రవేధచేతను రా హువేధచేతనుకూడ శనివేధవలె నెఱుంగనగును. అని వివాహపటల వచ నంబులు.

సంపత్ కుమార్ మేడవరపు

౭౧. గ్రహవేధలలో విశేష సూచనలు.

శ్లో॥ క్రూరవిద్ధంయుతంధిష్ణ్యంక్రూరాక్రాంతంచకృత్స్నభం ।
మణిహేమమయంహార్క్ష్యంభూతాక్రాంతమివత్యజేత్ ॥

తా॥ క్రూరగ్రహవేధగల్గిన, క్రూరగ్రహముతో క్రూడిన, మఱికూర గ్రహంబుండెడు నక్షత్రమును సంపూర్ణముగా పిశాచావిష్టంబైన బంగారుర త్నముల మేడను వదలినట్లు విడువవలయునని కశ్యపవచనంబు.

శ్లో॥ అతోంత్యపాదమాదిగో ద్వితీయగ స్తృతీయకం ।
తృతీయగోద్వితీయకం చతుర్థగస్తుచాదిమం ॥
భిన త్తివేధకృద్గ్రహోన చాన్యపాదమాదరాత్ ।
శుభగ్రహేతుపాదమేవ నమస్తమేవపాపగే ॥ ౭౦౪ ॥

తా॥ గ్రహము మొదటిపాదంబునసుండిన నక్షత్రముయొక్క నాల్గవపాదమును రెండవపాదమందుండిన మూడవపాదమును, మూడవపాదంబునసుండిన రెండవపాదంబును, నాల్గవపాదంబునసుండిన మొదటిపాదంబును వేధించును. కావున వేధించుగ్రహము శుభగ్రహమైతే ఆపాదమును మాత్రమును వదలియును; వేధించుగ్రహము పాపగ్రహమైతే ఆనక్షత్రమునంతయును వదలియును నుమూహూర్తమును నిర్ణయించనగును. అని వసిష్ఠ వచనంబు.

శ్లో॥ పంచశేలాకాచక్రే ।
పాణిగ్రహణే భవేధ విధిస్తర్క్ష ॥

శ్చప్తశ్శుభనిత్రక్కృతం ।
న ప్తశలాకాజ ఇతరత్ర ॥ ౨౦౫ ॥

తా॥ పెండ్లిలో పంచశలాకా వేధ గ్రాహ్యంబు. తక్కిన శుభకర్మ లలో నప్తశలాకా వేధ గ్రాహ్యంబుగానుండునని వసిష్ఠవచనంబు. అయినను, నప్తశలాకా చక్రవేధను అనేకులు వదలినందున నదియు నిచ్చట చెప్పబడుచున్నది ;—

౭౨. నప్తశలాకావేధనిర్ణయము.

శ్లో॥ నప్తన ప్తవినిపాత్యరేఖికా ।
స్తిర్యగూర్ధ్వమథకృత్తికాదికం ॥
లేఖయేదభిజితా సమన్వితం ।
చైకరేఖ ఖగమేన విధ్యతే ॥ ౨౦౬ ॥

తా॥ నిమురేఖలనేడును, వాటిమీదుగా నడ్డరేఖలనేడును వ్రాసి, మొదటికోణమునుండి వరుసగా అభిజిత్తుతోకూడ ఏనునక్షత్రంబులను వ్రాసి నానేక రేఖాగ నక్షత్రంబులు పరస్పర వేధగల్గినవియని యెఱుంగవలయును. అని వ్యవహార సముచ్చయ వచనము.

శ్లో॥ శక్రేజ్యేశతభానిలేజలశివే పౌష్ణార్యమఘ్నేవసు ।
ద్వ్యీశేవై శ్వసుధాంశుభే హయధగేసార్పానురాధేతథా॥
హస్తోపాంతిమభే విధాత్రవిధిభే మూలాదితీత్వాష్ట్రభా ।
జాంఘ్రీయామ్యమఖే కృశానుహరిభేవిద్ధేద్రిరేఖేమిథరి ॥

తా॥ సప్తశలాకా చక్రమునంఘు పుష్యమీ జ్యేష్ఠలును, స్వాతీ శతతారలును, ఆర్ద్రీ పూర్వాషాఢలును, ఉత్తర ఫల్గునీ రేవతులును, విశాఖ ధనిష్ఠలును, మృగశిరో త్తరాషాఢలును, పూర్వఫల్గున్యశ్వినీలును, అనూరా ధాశ్లేషలును, హస్తోత్తరాభాద్రలును, రోహిణ్యభిజిత్తులును, మూల పున ర్వసువులును, మఖా భరణులును, కృత్తికా శ్రవణంబులును, చిత్ర పూర్వా భాద్రలును; పరస్పర వేధగల్గినవిగా నుండునని ప్లైరేఖా విన్యాసము చేసి యీర్వరచ బడినవి.

శ్లో॥ యస్యాశ్వశీ సప్తశలాకభిన్నం ।
పాపైరపాపైర థవావివాహే ।
ఉద్వాహవస్త్రీణతు సంవృతాంగీ ।
శ్మశానభూమిం రుదతీప్రయాతి ॥ ౬౦౮ ॥

తా॥ వీకన్యా వివాహసమయమునందు చంద్రుడు పాపగ్రహముల చేతనైనను శుభగ్రహములచేతనైనను వేధగల్గినవాడైన పక్షమున నకన్యా కవివాహవస్త్రీయుతోడనే యేడ్చుచు శ్మశానభూమిని ప్రొక్కును. అని దీపి కావచనము.

శ్లో॥ నక్షత్రజముద్వాహే ।
ఫలమబ్దైస్తరకామిభైస్సదసత్ ॥ ౬౦౯ ॥

తా॥ వివాహమున నక్షత్రఫలము మంచిదికాని చెడ్డదికాని నక్ష త్రసంఖ్యా సంవత్సరంబులకు ఫలించునని వరాహ వచనము.

23. క్రూరాక్రాంతదోష విచారము.

శ్లో॥ భూక్షంభోగ్యంతథాక్రాంతం విద్ధంపాపగ్రహేణభం ।
మంగళేషుచకార్యేషు యత్నతఃపరివర్జయేత్ ॥ ౨౧౦॥

తా॥ క్రూరగ్రహముండి విడిచిన నక్షత్రమును, క్రూరగ్రహముండెడు నక్షత్రమును, క్రూరగ్రహము ప్రవేశించబోవు నక్షత్రమును, క్రూరగ్రహమే భగల్గిన నక్షత్రమునుకూడ, ప్రయత్న పురస్సరముగా విడువవలయునని వాత్స్యవచనము,

శ్లో॥ ఉత్పాతభంగ్రహణభంక్రూరవిద్ధస్థితంచయత్ ।
దహత్యేవశుభంకర్మరాఘు వాగ్నిశరోంబుధిం ॥ ౨౧౧ ॥

తా॥ ఉత్పాత నక్షత్రము, గ్రహణనక్షత్రము, క్రూరాక్రాంత నక్షత్రము, క్రూరవిద్ధ నక్షత్రముకూడ, రామబాణము సముద్రమును శోషించినట్లు శుభకర్మను దహించుచుండునని వసిష్ఠవచనము ఫలమునుచెప్పుచున్నది-

శ్లో ఉత్పాతపాప గ్రహదూషితంభం ।
యదీందురాక్రమ్యపునర్భునక్తి ॥
తదాతదర్క్షంకిల మంగళేషు ।
త్యజేత్సమాక్రాంత ధనూరవీంద్వోః ॥ ౨౧౨ ॥

తా॥ అట్టిదోష దూషితంబనబడు క్రూరాక్రాంత నక్షత్రమున చంద్రుడుండిన నానక్షత్రము శుభకర్మకు యోగ్యంబని కేశవార్క మతము.

అయితే, అది భుక్తభోగ్య విషయముగాని, ఆక్రాంతవిషయముకాదని వేరు వచనములు గలదు. ఎట్లనిన;—

శ్లో॥ యద్ధిష్ణ్యందోషసంయుక్తం స్యాత్తథాపీందుసంయుతం।
శుభకార్యేషుతత్త్యాజ్యమన్యకర్మసుసిద్ధిదం ॥ ౨౧౩ ॥

శ్లో॥ యథాహిచాండాల ధృతైకమాస్తో।
మజ్జన్నగాధేపి సరిత్పరివాహే ॥
భవేన్నపూత శ్శశిభోగతోపి।
తథానుశుద్ధ్యేదుడు పాపయుక్తం ॥ ౨౧౪ ॥

శ్లో॥ స్పష్టాస్వగతేతు చాండాలేశుద్ధిరాప్లవనాద్యథా ।
తథాభుక్తాస్వగతే క్రూరేచంద్రభోగాద్విశోధనం ॥ ౨౧౫ ॥

తా॥ ఏనక్షత్రము పాపాక్రాంతంబై యుండునో ఆనక్షత్రమును చంద్రుడను భవించుచుండినను అది శుభకర్మలలో వర్జ్యమనబడును తక్కిన కర్మలకు సిద్ధిప్రదంబు. ఎటులనిన;— జలప్రవాహము అగాధంబు. య్యుండినను చండాలుడు స్నానముచేయుచుండగా నదియెట్లు పరిశుద్ధము కాదో; అట్లే చంద్రుడుండినను పాపాక్రాంత నక్షత్రము శుద్ధముకాదు. మూలవాడు స్నానముచేసి వెడలిన పిదప నది యెట్లు స్నానార్హమో అట్లు పాపగ్రహము ముందుకు వెడలిన పిదప నానక్షత్రమున చంద్రుడున్న నది పరిగ్రాహ్యంబై యుండునని శాస్త్రీయ వచనము.

28. లగ్నాదోష విచారము.

శ్లో॥ సూర్యాద్ద్వాదశమృక్షం ।
షష్ఠం గురు రపనిజ స్తృతీయంతు ॥
సంలగ్నయతి దివాకర ।
పుత్రోఽష్టమ మ్యగతరి పాదైః ॥ 103 ॥
పశ్చాద్ద్వావింశతిభం ।
పౌర్ణమచంద్రస్తు పంచమం శుక్రకరి ॥
స్వర్భానురపిచ నవమం ॥
సప్తమమృక్షం శశాంకసుతరి ॥ 102 ॥

అ॥ రవి కుజ గురు శనులు అగ్రతః యనగా ముందుకు వరుసగా 12-3-6-10 నక్షత్రంబులను లగ్నజేయుచున్నారు. పూర్ణ చంద్ర బుధ శుక్ర రాహువులు వృష్ఠతః అనగా వెనుకకు, వరుసగా 21-8-9-5 నక్షత్రంబులను లగ్నజేయుచున్నారు. అనగా నశ్వినికి ఏయేగ్రహెండెందుండిన లగ్నంలని విచారింతము. అనూరాధలో సూర్యుడుండిన నశ్వినికి రవి లగ్నం; ఉత్తరాభాద్రలో కుజుడుండిన నశ్వినికి కుజలగ్నం; ధనిష్ఠలో గురుడుండిన నశ్వినికి గురులగ్నం; ఉత్తరాషాఢలో శనియుండిన నశ్వినికి శనిలగ్నం; ఇవి నాల్గును పురోలగ్నంలనబడును। శ్రవణమున చంద్రుడుండిన నశ్వినికి చంద్రలగ్నం; పునర్వసువులో బుధుడుండిన నశ్వినికి బుధలగ్నం; మృగశిరలో శుక్రుడుండిన నశ్వినికి బుధలగ్నం; పుష్యమిలో రాహువుండిన నశ్వినికి

రాహులత్త ; భవి రను పశ్చాల్లత్త లనబడును ; ఇట్లే ౨౭ నక్షత్రంబులకును లత్తాకాలంబులను ఎఱుంగనగును. అని వరాహ వచనము

౭౫. లత్తాదోష ఫలంబులు.

శ్లో॥ రవిలత్తా ధనహానిం ।
నిత్యం కాజీ తునిర్దిశే న్మరణం ।
చాంద్రీ నాశం కుర్యా ।
ద్బౌధీ నాశం వదత్యేవ ॥ ౩౧౮ ॥
సౌరీ మరణం కథయతి ।
బంధువినాశం బృహస్పతే ర్లత్తా ॥
మరణం లత్తాకాహూరి ।
కార్యవినాశం భృగో ర్వదంతీతి ॥ ౩౧౯ ॥

తా॥ వివాహకాల నక్షత్రమునకు ఏఁగవలత్తయును తగదు. ఎందువల్లనని;—రవిలత్తగల్గియుండిన మరణము ; చంద్రలత్త నాశము చేయును; కుజలత్త మరణప్రదము ; బుధలత్త నాశప్రదము ; గురులత్త బంధువినాశముంజేయును ; శుక్రలత్త కార్యహానిం గలుగజేయును ; శనిలత్త మృతిని చ్చును ; రాహులత్త మరణప్రదము ; కావున నీలత్తగల్గిన నక్షత్రంబులు తగవని వరాహవచనంబు.

శ్లో॥ ఇతిసతిమ్యసదామభిలత్తనే ;
యదనులత్తన ముక్తమృషివ్రజైః ॥

తదుడుపశ్చిమపూర్వ విభాగయో ।
రనధికాధిక దోషవివక్షయా ॥ ౨౬౦ ॥

తా॥ ఇట్లుమునీంద్రులచే చెప్పంబడిన లగ్నములలో పూర్వపశ్చిమ లగ్నములలో పరికల్పన స్వారస్యం బేమిచూచిన లగ్నమగ్గిన నక్షత్రంబులలో పూర్వ లగ్నమగ్గియున్నపుడు నక్షత్రముయొక్క ప్రథమార్ధము అధికానిష్ట ఫలదం బనియును, పశ్చాల్లగ్నమగ్గినపుడు ద్వితీయార్ధము అల్పానిష్ట ఫలదంబనియును పశ్చాల్లగ్న మగ్గియున్నప్పుడు పూర్వార్ధము అల్పానిష్ట ఫలదంబనియును, ఉత్తరార్ధము ప్రబలారిష్ట ఫలదంబనియును చూపుటకై యిట్లు చెప్పియున్నారని కేశవార్కవచనంబు.

౭౫. పాతదోష విచారము.

శ్లో॥ సాధ్యవ్యతీపాతశూలాని వైధృతివ్యతిపాతయోరి ।
షడ్భంగండస్యచాం తేస్యాత్తత్పాతేననిపాతితం ॥

తా॥ సాధ్యయోగము, హర్షణయోగము, శూలయోగము, వైధృతి యోగము, వ్యతీపాతయోగము, గండయోగము;—అనునీ ఆ యోగంబుల చివరభాగములలో చంద్రసూర్యక్రాంతి సామ్యముగల్గుటచేత పాతదోషము పుట్టుచున్నదని త్రివిక్రమాచార్య వచనము.

శ్లో॥ అయమపి పాతోదోష ।
శ్చండీశచండాయు ధాహ్వయోజ్జై యుః ॥
అఖిలేషుమంగళేష్వపి ।
వర్జ్యోయస్మా ద్వినాశదరికర్తుః ॥ ౨౬౧॥

తా॥ చండీశంబను చండాయుధంబును పేళ్లుగల యీపాతదోషంబు సమస్తసంగళ కార్యంబులలోను నజీర్ణంబడ తగినవి. ఎందువల్లనినిన కర్తకు హానింగలుగజేయును అని వసిష్ఠవచనంబు.

[సూచన—ఇంక దీని గణితంబును ఇచ్చట వివరించుట గ్రంథవిస్తరంబును, ముహూర్తికులకు దురూహంబు నగును. కావున విస్తరముగా నెఱుగవలసినవారు సిద్ధాంత శాస్త్రంబులలో నెఱుంగనగును. ఈ దోషంబులనే మహాపైధృతి ప్రవేశః, నిర్గమః; మహావ్యతీపాత ప్రవేశః, నిర్గమః; అని పంచాంగంబులలో గణించి ఆయాదినంబులలో వ్రాసియున్నారు, వ్రాయుచునున్నారు. తత్కాలంబులలో శుభకార్యంబులను చేయరాదని ఫలితాంశము.]

౭౬. భార్గవ దోషవిచారము.

శ్లో॥ వ్యాఘాతశూలపరిఘ పాతవ్యూర్వేషునత్ర్యపి ।
గండాతిగండకులిశ వైధృత్యానహితేషుచ ॥ ౨౨౩ ॥
అదితీందుమఘాహ్యాద్య మూలమైత్రేజ్యభానిచ ।
జ్ఞేయానినహిచిత్రా భిర్భార్గ్ధ్నిభానియథాక్రమం ॥
లిఖేదూర్ధ్వగతామేకాంతిర్యగ్రేఖాస్త్రయోదశ ।
తత్రభార్గవారికే చక్రేకథితంమూర్ధ్నిభంన్యసేత్ ॥
భాన్యేకరేఖాగతయోస్సూర్యచంద్రమసోర్మిథః ।
ఏకాగ్రలోదృష్టిపాతా చ్ఛాభిజిద్భార్గవాణివై ॥ ౨౨౬॥

తా॥ ఖర్జూరపత్రముపలె నూర్ధ్వరేఖ నొకటినివ్రాసి, ఆరేఖమీఁద ౧౩ అడ్డగీతలను గీచినట్లు యితే సప్తవింశతి రేఖోత్కమగనది ఖర్జూర చక్రమనంబఁబును. అందు శిరస్సున విష్కంభ యోగముగల్గిన నాడు అశ్వినిని శూలయోగమునాడు మృగశిరను, వ్యాఘాత యోగమునాడు పునర్వసువును, వజ్రయోగమునాడు పుష్యమిని, వ్యతీపాతనాడు ఆశ్లేషను, పరిఘయోగమునాడు మఖిసి, వైధృతియోగమునాడు చిత్రను, అతి గండ యోగమునాడు అనూరాధను, గండయోగమునాడు మూలను ; వ్రాసి కొని - అదిమొదలు ప్రదక్షిణముగా తక్కిన నక్షత్రములను వ్రాయవలయును. పిమ్మట నాడు సూర్యచంద్రు లిరువురువురు ఏకరేఖాగతులై యున్నారని తెలిసిననే కార్ధళదోషము సంభవించెనని గ్రహింపనగును. అని నారదవచనంబులు. ఇందులో సూర్యచంద్రులకు ఏకరేఖాగత నక్షత్రములయందున్న మాత్రమున నేపరస్పర వీక్షణము కలుగదు. మఱియేమనిన, వీరిలో నాల్గవపాదమున నొకగ్రహమును మొదటిపాదమున నొకగ్రహమును ఉండినను; రెండవపాదమున నొకగ్రహము మూడవ పాదమున నొకగ్రహ మున్నపుడును, ఈయేకార్గళ దోషముగల్గినదని యెఱుంగనగును. అట్లులేకున్న లేదు, అని ఈవరకే వెనుక చెప్పంబడియుండు వేధదోషవిచార ప్రకరణ సంగతి యిచ్చటను సంగ్రాహ్యము.

22. ఏకార్గళదోషజ్ఞానమున సులభోపాయము.

శ్లో॥ విరుద్ధనామయోగేషు సాభిజిద్విసమర్క్షగం ।
అర్కాదిందు స్తదాయోగోనింద్య ఏకార్గళాభిధం ॥

తా॥ మైనచెప్పిన నిషద్రంభాదిగా వివాహమునకు నిషిద్ధయోగముల నాడు సూర్యుడుండెడు నక్షత్రమునుండి చంద్రుడుండెడు నక్షత్రమువ రకు అభిజిన్నక్షత్రమును చేర్చుకొని లెక్కించగా సూర్యునినుండి చంద్రుడు బేసినక్షత్రమునసుండిన నీఖార్జూర దోషము గల్గినదని యక్కాలమున మం గళకార్యముల నాచరించ కూడదని త్రివిక్రమవచనము. సమసంఖ్యయైన దోషము లేదని భావము.

౭౮. ఉపగ్రహ దోషవిచారము.

శ్లో॥ భూకంపస్సూర్యభాత్స ప్త మష్టే విద్యుచ్చపంచమే ।
శూలోల్కమేచనవమే శనిరష్టాదశేతతిథి ॥ ౨౨ ॥
కేతుర్వింపంచదశే దండశ్చోల్కా ఏకోనవింశతిథి ।
నిర్ఘాతపాతసంజ్ఞశ్చ ద్వి యస్సనవపంచమే ॥ ౨౪ ॥
మోహానిర్ఘాతకంపాశ్చకులిశంపరివేషకం ।
విజ్ఞేయా శ్చైకవింశాఖ్యా దారభ్యచయథాక్రమం ॥
చంద్రయుక్తేషుభేష్వేషు శుభకర్మనకారయేత్ ।
(బాహ్లీకేకురుదేశేచవజ్ర యేద్భముపగ్రహాం) ॥

తా॥ సూర్యుడుండెడు నక్షత్రమునుండి చంద్రుడుండెడు నక్షత్రంబు ౭ వది భూకంపము ; ౮ వది విద్యుత్తు ; ౯ వది శూలము ; ౯ వది అశని ; ౧౦ వది కేతువు ; ౧౩ వది దండము, ౧౪ వది ఉల్క ; ౧౬ నిర్ఘాతపాత ము; ౨౧ వది మోహము ; ౨౨ వది నిర్ఘాతకంబు ; ౨౩ వది కంపము ;

౩రవది కులిశము ; ౨౫ వది పరివేషము ; ఈ ౧౩ తారలును ఉపగ్రహం బను దోషసంయుక్తంబులు గాన శుభకర్మలకు తగవని నారదవచనంబులు. బాహ్లీక దేశంబునను కురుదేశంబునను ఇవి వర్జ్యంబులు, తక్కిన దేశం బులలో శుభంబులని కశ్యపవచనము.

౭౯. ఉపగ్రహ దోషఫలము.

శ్లో॥ గృహప్రవేశే దారిద్ర్యం వివాహే మరణంభవేత్ ।
ప్రస్థానేషు పదభ్రష్టో క్తా ఉపగ్రహాదినేయది ॥ ౨౩౨ ॥

తా॥ ఉపగ్రహ దోషయుక్త దినమున గృహప్రవేశముచేసితే దారి ద్ర్యము ; వివాహముచేసితే మరణము ; ప్రయాణముచేసిన నాపదలును గల్గునని తత్ఫలంబు చెప్పంబడియున్నవి.

౮౦. వారదుర్ముహూర్తవిచారము.

శ్లో॥ అహని నిశి గజాంశాః స్వేదినేశాదికానాం ।
భవతితుగురు భౌమజ్ఞార్క్కకాలక్రమేణ ॥
ప్రభవతియమఘంటాః కంటకాఃకాలవేలా ।
కులికఇతివిరుద్ధస్తత్ప్రహార్ధం నిషిద్ధం ॥ ౨౩౩ ॥

తా॥ పగలు ౮ అంశలు, రాత్రి ౮ అంశలు ; గురు కుజ బుధ శని కాలక్రమము ననుసరించి వరుసగా యమఘంట కంటక కాలవేలా గుళిక కాలంబు లేర్పడుచున్నవి. అరజాముకాలము అవి దోషంబులు. తత్సమయం

మున శుభకర్మలుతగవు. అని దైవజ్ఞ మనోహర వచనము. అనగా నేడువా రంబులలో నడచేడు వారమెదియో దానికి శనివార మెన్నియవదో ఆసం ఖ్యను రెట్టించిననన్నియవ ముహూర్తము గుళికకాలము. ఇట్లై వర్తమాన వారమునకు బుధవారనిమెన్నియవదో దానిని రెట్టించిన నాముహూర్తమే అర్ధప్రహరమను కాలమేయగును. ఇట్లై గురువెన్నియవదో దానిని రెట్టించి న యమఘంటకకాలమగును. అట్లై కుజవారమెన్నియవదో దానిని రెట్టిం చిన నన్నియవ ముహూర్తమే కంటకమను దుర్ముహూర్త మనబడును అన గా భానువారమునాడు శనివార మేడపదిగాన 8ను రెట్టించి ౧౪ వది గు ళికమను దుర్ముహూర్తం బనబడెను. ఈ క్రమమున ముహూర్తమనగా పగ లుగాని రాత్రిగాని, ౧౬ పాళ్లలో నొక్కయంశయని యెఱుంగనగును. ఇట్లై చూచికొనుడు.

శ్లో॥ నవారదోషాఽ ప్రభవంతిరాత్రౌ ।
దేవేజ్యశైత్యేజ్య దివాకరాణాం ।
వినాశశాంకార్క జభూసుతానాం।
సర్వత్ర సిద్ధ్యై బుధవారదోషః ॥ ౨౩౪ ॥

తా॥ వారదుర్ముహూర్త దోషంబులు - గురు శుక్ర భానువారంబు లలో రాత్రియను; శని చంద్రాంగారక వారంబులలో పగలును లేవు. బుధవార దోషంబు మాత్రము పగలును రాత్రియును గలదు. అని జ్యోతి ర్నిబంధ వచనము.

శ్లో॥ మన్వర్క-దిగ్వ స్వృతు వేదపక్షై:।
రకా-న్ముహూర్తైః కులికాభవంతీ ॥
దివా నిశైకైరథ యామినీషు ।
తే గహిత-తాఽి కర్మసు శోభనేషు ॥ ౨౩౫ ॥

తా॥ భానువారాదిగా పగలు ర ౧౪, చ ౧౩, కు ౧౦, బు ౮, గు ౬, శు ౪, శ ౩; రాత్రిర ౧౩, చ ౧౧, కు ౯, బు ౭, గు ౫, శు ౩, శ ౧; ముహూర్తము కులిక కాలంబుగానుండునని సులభముగా శ్రీపత్యాచార్యుల వారు నిరూపించియున్నారు. (ఇట్లు దీని ఫలంబును కొంతవివరణంబు నీవరకే శుభాశుభ ప్రకరణంబున చెప్పంబడియున్నది.)

౮౧. పంచాగదోష విశేషము,

శ్లో॥ ఏకాంతరా దినపతౌ దివసేద్వితీయా ।
పూర్వాంత్యచాపధరయోర్ఘటగోక్షయోశ్చ ॥
కర్కా-జయోర్మిథున కన్యకయోశ్చ కీట ।
హార్యో స్తులామకరయోఽి ఖలుమానదగ్ధాఽి ॥ ౨౩౬ ॥

తా॥ కృష్ణ శుక్ల పక్షంబులలో రెంటిలోను ధనుర్మీనంబులలో రవియుండగా విదియయును; వృషపంభములలో రవియుండగా చవితియును; మేషకర్కాటకములలో రవియుండగా షష్ఠియును; కన్యామిథునములలో రవియుండగా నష్టమియును; సింహవృశ్చికములలో రవియుండగా దశమియును; తులామకరంబులలో రవియుండగా ద్వాదశియును; దగ్ధతిథియనంబడును.

ముహూర్త రత్నావళియందు.

శ్లో॥ మాసదగ్ధాసుతిథిషు కృతంయన్మంగళాదికం ।
తత్సర్వనాశమాయాతిగ్రీష్మే కుసరితోయథా ॥

తా॥ ఈ మాసదగ్ధంబులనబడు తిథులయందు చేయబడు మంగళకార్యంబులు గ్రీష్మఋతువు నందలి యేళ్లవలె సర్వనాశమైపోవునని వసిష్ఠవచనంబులు.

౮. జామిత్ర దోషవిచారము.

శ్లో॥ జామిత్రందివిధంప్రోక్తం గర్గగాలవగౌతమైరి ।
తస్మాల్లగ్నాచ్చచంద్రాచ్చ జామిత్రంపరివర్జయేత్ ॥

తా॥ జామిత్రమనగా నేడవయిల్లు. అది రెండు తెఱంగులగును. లగ్నమునుండియు చంద్రునినుండియు చూడనగునని గర్గగాల వాదిమునిమతము కావున, లగ్నసప్తమము చంద్రసప్తమము వివాహముహూర్తమున శుద్ధముగా నుండవలయును.

శ్లో॥ పాపాత్సప్తమగశ్శశీ యదిభవేత్పాపేనయుక్తోథవా ।
యత్నేనాపివివర్జయేన్మని మతేదోషోపిసంకథ్యతే ॥
ఉద్వాహేవిధవావ్రతేతుమరణంశూలంచపుంసర్గణా ।
యాత్రాయాంవిపదోగృహేషుదహనంరిక్తోరేపిరోగోమహాన్

తా॥ చంద్రుడు పాపగ్రహమునకు ఏడింటనుండినను పాపగ్రహముతో కూడియున్నను, అక్కాలమును వర్జింపనగును. ఎందువల్లనినిన—

పెండ్లిలో విధవయగును ; ఉపనయనమున మరణము ; పుంసవనమున శూల రోగము ; ప్రయాణమున విపత్తులు ; గృహప్రవేశమున నగ్నిభాధ ; క్షౌరం బున రోగము ; గల్గునని దోషము చెప్పంబడినది. .అని లల్లపవచనము.

శ్లో॥ చంద్రాత్సప్తమరాశిగేదిన కరేత్యక్తాధనైకన్యకా॥
భౌమేచప్రమదాప్రయాతివిలయం సౌరేణవంధ్యాసరుక్
జీవశుక్రశశాంకజౌశుభకరాశ్ కేచిద్వదంత్యక్రమా ।
దభర్తృప్రేప్సితదీక్షితా స్తభవనేనిత్యంప్రవాసాన్వితా ॥

తా॥ వివాహముహూర్తములో చంద్రునికేడింట రవియున్న నా పెండ్లి కూతురు దట్టదరిద్రురాలగును ; కుజుడున్న నాపిల్ల దీర్ఘకాలము బ్రతుకదు ; శనియున్న రోగము గలదియును గొడ్రాలునగును. గురు బుధ శుక్రులుండిన శుభకరులని కొందఆందురుగాని, గురుడున్న పతిహతయగును ; శుక్రుడున్న దీక్షాబద్ధయగును ; బుధుడున్న నిత్యప్రయాణము గలదగును. అని భుజబల వచనము. ఇది యాలోచించితే జామిత్రదోషమను నది పెండ్లికూతురికనిష్టకరమైనది.

౮3. జామిత్ర దోషాపవాదము.

శ్లో॥ తుంగత్రికోణభవనే భవనే నిజేవా ।
సౌమ్యాధిమిత్రగృహ గోపితదీక్షితోవా ।
జామిత్రవేధజనితా నపహృత్య దోషా ।
న్దోషాకర స్సుఖ మనేకవిధం విధత్తే ॥౨౯॥

తా॥ పైన చెప్పిన జామిత్రదోషమున్నను, ఆచంద్రుడు తనయింటిలో గాని తన యుచ్చలోగాని మిత్రక్షేత్రగృహమునగాని అట్టి గ్రహము చేత చూడబడియున్నను, సకలదోషంబులను పరిహరించి పలుతెఱంగులుగా సౌఖ్యమనిచ్చు వాడగునని రాజమార్తాండ వచనము.

శ్లో॥ ఏకార్గలో పగ్రహపాతలత్తా ।
జామిత్రక ర్తర్యు దయా స్తదోషాఃి ॥
నశ్యంతిచంద్రారక బలోపపన్నే ।
లగ్నేయథారాక్ష్యుదయేతు దోషా ॥ ౨౪౩ ॥

తా॥ వివాహలగ్నమున సూర్యచంద్రులు బలవంతులైయున్నయెడల సూర్యోదయమున రాత్రిదోషము తెల్లవారినట్లు ; ఏకార్గళము, ఉపగ్రహము, పాత, లత్త, జామిత్రము, కర్తరి, ఉదయాస్తదోషము ; అంతయును పారిపోవునని వసిష్ఠవచనంబు.

శ్లో॥ గురుశ్చంద్రశ్చ జామిత్రేతిథ్యేద్యదిబలాన్వితఃి ।
ధనసౌభాగ్యపుత్రాంశ్చ లభతేనాత్రసంశయఃి ॥ ౨౪౩ ॥
శోభితాతుసదాతిథ్యే స్గురుణాపి నిరీక్షితే ।
సాతుభర్తృప్రియానిత్యం బుధేచంద్రస్యసప్తమే ॥

తా॥ వివాహలగ్నమునకు ౭లో గురుచంద్రులున్నయెడల వారు బలాన్వితులైయుండిన నిస్సందేహముగా నాదంపతులు ధన భాగ్యవంతులై

పుత్రులను కనిసుఖించెదరు. చంద్రుడు గురువుచే చూడబడియున్నను పెం
డ్లికూతురు భాగ్యముచేప్రకాశించును. చంద్రునికొఱఁతలో బుధుడున్న పతికి
హితురాలై యొప్పుచుండునని వాత్స్యాయన ప్రచనంబులు.

౮౪. దశయోగచక్ర దోషవిచారము.

శ్లో॥ యస్మిన్న ృక్షేరవి స్తిష్ఠేద్యస్మిన్న ృక్షేశశీతథా ।
ద్వయోర్యోగహృతేధిష్ణ్యే శేషస్సాత్సాదితోదశ ॥
శూన్యవేదర్తు రూపాణి దిగ్రుద్రతిథయో ధృతిః ।
ఊనవింశానఖాశ్చేతిదశయోగాశ్ప్రకీర్తితాః ॥ ౨౯౬ ॥

తా॥ ఏనక్షత్రమున సూర్యుడుండునో ఆనక్షత్రసంఖ్యను, చేర్చి ౨౭
ట భాగించగా వచ్చినశేషము ౦-౧-౪-౬-౧౦-౧౧-౧౫-౧౭-౧౯-౨౦
వచ్చినయెడల ఈ ౧౦ టికిని దశయోగసంజ్ఞ గల్గియున్నట్లు చెప్పంబడినవి.

శ్లో॥ మరున్మేఘాగ్ని భూపాలచౌరమృత్యుర్రుజో శనిరి ।
కలిర్వానిర్దశోద్వాహేదోషాస్త్యజ్యాస్సదాబుధైరి ॥
వివాహాదౌ ప్రతిష్ఠాయాం ప్రవేపుంసవనేతథా ।
కర్ణవేధేచచూడాయాందశయోగంవివర్జయేత్ ॥ ౨౯౭ ॥

తా॥ పైదశయోగములలో, ౦ కు వాతదోషమనియు; ౧కి ఆగ్ని
దోషమనియు; ౨కి అగ్నిదోషమనియు; ౬కి రాజదోషమనియు; ౧౦కి
చౌరదోషమనియు; ౧౧కి మృతిదోషమనియు; ౧౫కి రోగదోషమనియు;

౧౫కి వజ్రదోషమనియు ; ౧౯కి కలహదోషమనియు ; ౨౦కి హానిదోషమనియు ; ౧౦కిని దోషనాశంబులు. పండితులు వీటిని వివాహమునందు త్యజింపనగును. మొండ్లిలోను, ప్రతిష్ఠలోను, ఉపనయనమునను, పుంసవనమునను కర్ణవేధలోను, చౌలమునను కూడవర్జింప నగునని లల్లాచార్య వచనములు.

శ్లో॥ యోగాంకేవిషమేసై కేసమే నవసులోచనే ।
దళీకృతేశ్వినీపూర్వందశయోగమూదాహృతం ॥౨౯॥
దశయోగే మహాచక్రే ప్రమాదాద్యది విధ్యతే ।
క్రూరైస్సామ్యగ్రహైర్వాపిదంపత్యోశ్చైకనాశనం ॥

తా॥ ఇట్లు ఏర్పడిన సైయోగసంఖ్యలలో బేసిసంఖ్య వచ్చినప్పుడు ఒకటిని చేర్చి యర్ధించి నక్షత్రము నెఱుంగునది. సమసంఖ్య వచ్చినప్పుడు దానినర్ధించి దానికి ౧౪ను చేర్చి నక్షత్రము నెఱుంగవలయును. అనగా, దశయోగసంఖ్య ౧౦ అయితే, అర్ధించగా ౫ నిలచె, దీనికి ౧౪ను చేర్చిన ౧౯ అయ్యెను, ౧౯వది మూలనక్షత్రము ; దశయోగసంఖ్య ౧౫ గానుండిన దాని కొకటిచేర్చగా ౧౬ అయ్యెను, దాని నర్ధించగా ౮ నిలచెను, ౮వది పుష్యనక్షత్రము ; ఇట్లు వచ్చిన నక్షత్రము మొదలుకొని అభిజిత్తుతో కూడ ౨౭ నక్షత్రంబులను ౧౪ గీతలుగీచి వాటి చివరలో వ్రాయునది ఇదియె దశయోగ చక్రమనబడును. ఈచక్రమున క్రూరగ్రహమైనను సౌమ్యగ్రహమైనను సరియె చంద్రుడును మఱియొక గ్రహమును ఏకరేఖలోనుండిన నది పరస్పరావలో కనవేధయను దోషము గలదగును. ఈ వేధశుభాశుభఫల దాయకంబుకాదు. అని జ్యోతిస్సాగర వచనము.

34. దశయోగ చక్రదోషపరిహారము.

శ్లో॥ గురులగ్నాధిపే శుక్రే సవీర్యే లగ్నకేంద్రగే ।
దశదోషావినశ్యంతీయథాగ్నౌ తూలరాశయః ॥ 313 ॥

తా॥ గురుడుగాని లగ్నాధిపతిగాని శుక్రుడుగాని బలవంతుడై వివాహలగ్నమునకు కేంద్రంబులలోనుండిన నీదోషంబులును పరిహారమగును. అని భరద్వాజవచనము.

శ్లో॥ శుక్రేణగురుణావాపిసంయుతందృష్టమేవచ ।
దశయోగసమాయుక్తమపిలగ్నంశుభాపహం ॥ 314 ॥

తా॥ శుక్రుడుగాని గురుడుగాని చేరియో చూచియో లగ్నము బలయుతమైయుండిన దశయోగచక్రదోషము శుభఫలదంబగునని వ్యాసవచనముగలదు.

35. పంచకంబనుబాణ దోషవిచారము.

శ్లో॥ గతతిథియుతలగ్నంపంచధాస్థాపనీయం ।
తిథిరవిదశనాగై ర్వేదయుక్తంక్రమేణ ॥
నవహృత శరశేషే బాణసంజ్ఞాక్రమేణ ।
రుగనలనృపచౌరాః పంచమోమృత్యుసంజ్ఞాః ॥ 315 ॥

తా॥ ఏనాడు లగ్నముపెట్టవలయునో, నాటి తిథిసంఖ్యను లగ్నసంఖ్యను కలిపి, ౫ స్థలములలో వ్రాసి వాటిక్రిందవరుసగా రుగ-రు-న-ల-చౌ-

౯- సంఖ్యలను వ్రాసి వెవ్వేరుగానే౯చే భాగించగా నైదుస్థలములలోను శేషములు నిలుచును. వాటిలో నెచ్చట ౫ శేషములు నిలుచునో దానికి బాణమనిపేరు. మొదటిస్థానమున ౫ శేషించిన రోగబాణము; రెండవ స్థానమున శేషించిన ౫కు అగ్నిబాణమనిపేరు; 3వ స్థానమున శేషించిన ౫కి రాజబాణమనిపేరు; ౪వ స్థానమున శేషించిన ౫కి చోరబాణమనిపేరు; ౫వ స్థానమున శేషించిన ౫కి మృత్యుబాణమనిపేరు; ఈబాణము గల్గిన లగ్నము నామానుగుణంబుగా దోషయుక్తమని పరిత్యజించ వలయును. (ఇట్లు పంచకదోషము చూచెడు పద్ధతి మహారాష్ట్రదేశస్థులలో సంప్రదాయముగానున్నదని తెలియనగును.) ఈవచనము వివాహపటలమున సప్తర్షిమతమని చూపంబడినది.

శ్లో॥ సంక్రాంతియాతాంశకనందశేష।
స్తర్కాగ్నిరూపాప్తయుగైస్సమేతం॥
తత్పోగ్రవైరోగవహుతాశభూప।
స్తేనోమృతిశ్చేత్తిచపంచబాణాం॥ ౩౫౮॥

తా॥ సూర్యుడుండెడు రాసులలో నెన్నిభాగములు కడచినవో ఆ భాగసంఖ్యను మాత్రము తీసికొని (సుమారు పంచాంగమున వ్రాయబడు ఆనతేదులను ఉద్దిష్టలగ్న సంఖ్యతోకలిపి ౫ స్థానములలో వ్రాసి వెవ్వేరుగా౯చే భాగించిన నిలిచెడు శేషములలో నెచ్చట ౫ నిలుచుచో అది దోషపంచకము. వరుసగా నాస్థానములే రోగవహ్నిరాజ చౌరమృత్యుపంచకంబు లనబడునని కశ్యపవచనము. ఈ సంప్రదాయము బంగాళా ప్రాంత పాశ్చ్యదేశమున వాడుకలోనున్నది.

శ్లో॥ తిథివారభలగ్నాంకోర సాగ్న్యంబ్ష్టవేదయుక్ ।
నందా ప్తపంచశేషేరుగ్వహ్ని రాశ్చోరమృత్యుకృత్ ॥

తా॥ ముహూర్తకాలములోని తిథిసంఖ్యను వారసంఖ్యను నక్షత్ర సంఖ్యను లగ్నసంఖ్యను కలిపిన మొత్తమును ౫ స్థానములలో వ్రాసి, వాటిక్రింద వరుసగా ౬-3-౧-౮-౪ను వ్రాసి సంకలనముచేసి, వెవ్వేరుగా (౯) చే భాగించగా నైదుస్థానంబులలోను శేషములు నిలుచును. వాటిలో ౫వ స్థానము దోషపంచకంబని యెఱుంగనగును. వరుసగా నాయైదుస్థానములకును రోగపంచకము అగ్నిపంచకము రాజపంచకము చోరపంచకము మృత్యుపంచకము అని పేళ్లు. అని జ్యోతిశ్చింతామణి వచనము. అయిదు శేషించుటవలన దోషముగల్గునుగాన దీనికి పంచకదోషమని పేరుగల్గినది. ఈక్రమము ననుసరించియే కర్ణాటాంధ్ర ద్రావిడదేశంబులలో పంచకదోషమును పాటించుట నట్లాప్రదాయంబైయున్నది. ఈఫలితాంశమునే లోకులలో నిప్పుడు అందఱుచూచుచుండెడు క్రమమెట్టిదనిన ;—

శ్లో॥ తిథివారర్క్షలగ్నానాంరాశిం నవభిరాహరేత్ ।
త్రిపంచసప్తనవకశేషే నిష్పంచకంస్మృతం ॥
ఏకేమృత్యుర్ద్వ్యశేవహ్నిశ్చతుష్కే రాజపంచకం ।
షట్కే చోరోష్టకోరోగపంచకాఖ్యం వివర్జయేత్ ॥

తా॥ తిథివారనక్షత్ర లగ్నసంఖ్యలను కలిపిన మొత్తమును ౯చే భాగించగా నిలిచిన శేషము 3.౫.౭ ౯ (౦) గానుండిన నిష్పంచకమని చె

వ్వెదరు. దీనినే రహితంబైనదియని యాంధ్రదేశమున వాడెదరు. ౧ శేషించిన మృత్యుపంచకము ; ౨ వహ్నిపంచకము ; ౩ శేషించిన రాజపంచకము ; ౪ శేషించిన చోరపంచకము ; ౫ శేషించిన రోగపంచకమని తెలిసి వీటిని ముహూర్తములలో దోషములని గ్రహించవలయును.

౨. పంచకాపవాదము.

శ్లో॥ రోగంచౌరంత్యజేద్రాత్రౌ దివారాజాగ్నిపంచకం ।
ఉభయోస్సంధ్యయోర్మృత్యుమన్యకాలేననిందితం॥

తా॥ రాత్రిలో రోగచోర పంచకమును, పగటిలో రాజాగ్నిపంచకంబులును, రెండు సంధ్యలలోను మృత్యుపంచకమును, దోషప్రదములే గాని ; చెప్పిన కాలనియమము నతిక్రమించిన కాలంబులలో వాటి దోషమును లేవనియును ; జ్యోతిః ప్రకాశవచనము.

శ్లో॥ రవౌరోగంకుజేవహ్నిం శనౌచన్యపపంచకం ।
వజ్ర్యంపుణికుజేచౌరంబుధవారేచమృత్యుదం ॥

తా॥ ఆదిత్యవారము రోగపంచకంబు, మంగళవారమున చోరాగ్నిపంచకంబులు, శనివారమున రాజపంచకంబు, బుధవారమున మృత్యుపంచకంబును వర్జ్యంబులు. తక్కిన వారంబులలో పంచకదోషమే పరిగ్రాహ్యముకాదని దైవజ్ఞ మనోహరవచనము.

శ్లో॥ వేదాగ్ని శాస్త్ర శాస్త్ర్యృషట్కాస్తకవహ్నయః ।
యోజ్యాద్విపంచవస్వశ్వాఃపాదాపంచకేధ్రువం ॥

తా॥ లగ్నము పెట్టునపుడు పంచకము చూచుటలో మేషాదులకు వరుసగా ౪-౩-౬-౬-౬-౩-౩-౫-౪-౨ ఈసంఖ్యలు ధ్రువకంబులని, ఆయాలగ్న సంఖ్యతోడ నీసంఖ్యను చేర్చికొని పంచకరహితంబయ్యె నను కొనుచు కొందఱు చూచెదరు. ఈధ్రువకపద్ధతికి మూలాధారము లేదు.

శ్లో॥ నృపాఖ్యం రాజసేవాయాంగృహే గోవేగ్నిపంచకం ।
యానేచౌరం ప్రవేరోగంత్యజేన్మృత్యుంకరగ్రహే ॥

తా॥ రాజదర్శనంబున రాజపంచకంబును, గృహప్రవేశమున అగ్నిపంచకంబును, ప్రయాణసమయమున చౌరపంచకంబును ఉపనయనమున రోగపంచకంబును, వివాహమున మృత్యుపంచకంబును పరిత్యాజ్యంబులు, అని జ్యోతిఃప్రకాశవచనము.

౮౮. ఉదయాస్తశుద్ధికై గ్రహదృష్టివిచారము.

శ్లో॥ పూర్ణం పశ్యతి రవిజఃి ।
తృతీయదశమే త్రికోణమపి జీవరి ।
చతురశ్రం భూమిసుతఃి ।
సితారక-బుధహిమకరారి కళత్రంచ ॥ ౭౬-౭ ॥

తా॥ ఉదయమునగా వివాహాలగ్నము. అస్తమనగా దానికి సప్తమ లగ్నము. ఇవి రెండును శుద్ధినంది యుండవలయును. దానివిషయము ముందు చెప్పబడుచున్నది. దానికై మొదటిగ్రహముల దృష్టివిచారమెట్లనిన— శని పూర్ణదృష్టితో మూడవ యిల్లును, ౧౦వ యిల్లును, చూచుచున్నాడు; గు

రుడు శివ యింటిని దివ్య యింటిని పూర్ణదృష్టితో చూచుచున్నాడు ; అం గారకుండు రవ యింగిని రవ యింటిని పూర్ణదృష్టితో చూచుచున్నాడు రవి చంద్ర బుధ శుక్రులు శవ యింటిని పూర్ణదృష్టితో చూచుచుందురు. సామాన్యముగా శవ యింటికి కుజ గురు శని దృష్టియును గలదుగాని పూ ర్ణదృష్టిగాదని ఫలితాంశము. ఇది వరాహవచనము. శని దృష్టికిపాదదృష్టి యనియు, గురుదృష్టికి అర్ధదృష్టియనియు, కుజదృష్టికి త్రిపాదదృష్టియని యు, సప్తమదృష్టికి పూర్ణదృష్టియనియు సంకేతము.

౮౯. ఉదయాస్తలగ్న శుద్ధివిచారము.

శ్లో॥ యదాలగ్నాంశేశోలవమథ తనుంపశ్యతియుతో ।
భవేద్వాయంవోధుశ్శుభ ఫలమనల్పంరచయతి ॥
లవద్యూనస్వామీలవమదనభంలగ్నమదనం ।
ప్రపశ్యేద్వావధ్వాశ్శు భమితరథాజ్ఞేయమశుభం ॥

తా॥ వివాహలగ్నముయొక్క నవాంశను నవాంశాధిపతి సూచి నను ఆనవాంశయందే ఉన్నను ; లగ్నమును చూచినను లగ్నమునందే ఉం డినను ; వరునికి మిక్కిలి శుభము. అట్లై ఆనవాంశకు శవయింటిని తదధి పతి చూచినను శవ యింటిలోనున్నను లగ్నసప్తమమును జూచినను లగ్న సప్తమమునందున్నను ; పెండ్లికూతురికి మిక్కిలి శుభము. అట్లులేకపోయిన అశుభము. అనగా—ఈదాహారణము. మేషలగ్నము మిథునాంశలో ము హూర్తము పెట్టినారను కొందుము. అప్పుడు మిథునాధిపతి బుధుడు ధను

న్నానందుండి మిథునమును చూచుచుండినను మిథునమునందే ఉండినను; ఇది యొక యుదయశుద్ధియని గ్రహింపవలయును. ఆబుధుడు తులయందుండి మేషలగ్నమును చూచుచుండినను మేషమునందే ఉండినను; ఇదియొక యుదయశుద్ధియని గ్రహించవలయును. ఇట్లె సప్తమశుద్ధియనగా మిథునాంశకున ప్తమము ధనుస్సు, తదధిపతి గురుడు, ఆగురుడు ధనుస్సునందే ఉండినను మేషమునందుండెగాని సింహమునందుండిగాని మిథునమునందుండిగాని ధనుస్సుచు చూచుచుండినను; ఇదియొక అస్తశుద్ధియని గ్రహింపవలయును. ఆగురుడు లగ్నసప్తమమగు తులను చూచుచుండినను తులయందే ఉన్నను; ఇదియొక అస్తశుద్ధియని గ్రహింపవలయును. అస్తశుద్ధిలేకపోయిన వధువుకు హానియనియును, ఉదయశుద్ధి లేకపోయిన వరునికిహాని యనినను వశిష్ఠ వచనము "ఇష్టోదయాంశేనిజపత్యదృష్టై। వరస్యమృత్యుస్తను సంయుతే చే ॥ అస్తాంశకేప్యేవమదృష్టయుక్తె స్వస్వామినానాశముపైతికన్యా" అని ముహూర్త చింతామణిలో చెప్పంబడియున్నది.

శ్లో॥ లగ్ననవాంశకాస్వస్వ పతినావీక్షితౌయుతౌ।
నచేద్వాన్యోన్యపతినాశుభమి త్రేణవాథవా ॥౩౬॥
వరస్యమృత్యుస్సా స్థిత్తాభ్యాం స ప్తసప్తోదశాంశకా।
ఏవంతావీక్షితౌయుక్తామృత్యు ర్వధ్వారేకరగ్రహే ॥

తా॥ లగ్ననవాంశాధిపతులు లగ్ననవాంశలను చూచుచుండినను చేరియుండినను; లేక, నవాంశపతి లగ్నమును, లగ్నపతినవాంశను చూచుచుండినను; అప్పుడు వరునికి మిక్కిలి శుభము. అట్లుగాకున్న, శుభగ్రహ-

మయిన మిత్రగ్రహముయొక్క దృష్టిగల్గియున్నను సరియే. అటుగాకుండిన వరునికివాని. ఇట్లే; లగ్నసప్తమాధీశుడు లగ్నసప్తమమును, అంశసప్తమాధీశుడు అంశసప్తమమును చూచుచుండినను సరియే; వానిని వీడును వీనిని వాడును చూచుచుండినను సరియే; లేక, లగ్నసప్తమాధీశుడు అంశసప్తమమును అంశసప్తమాధీశుడు లగ్నసప్తమమును చూచినను చేరినను సరియే; శుభమిత్రదృష్టియయినను; వధువుకు మిక్కిలిశుభము లేనియెడల హానిగల్గునని నారదవచనంబులు.

శ్లో॥ ఉదయాంశస్య స్వనాథేనమిత్ర సౌమ్యేనవాయుతః।
ప్రేషితోవాతథాస్తాంశో దంపత్యోరిపుత్రపౌత్రదరి ॥

తా॥ పైనారదవచనంబులలో చెప్పినట్లు ఉదయాస్త లగ్నశుద్ధియసరియుండిన వక్షమున నాదంపతులకు పుత్రపౌత్ర సంపద బాగుగానుండునని వసిష్ఠవచనము,

౯౦. వజ్రయోగ విచారము,

శ్లో॥ తిథివారంచనక్షత్రం నవభిశ్చసమన్వితం।
సప్తభిస్తుహరేద్భాగం శేషాంకే ఫలమాదిశేత్ ॥ ౯౬ ౭॥
త్రిశేషేతుజలంవిద్యాత్పంచ శేషేప్రభంజనరి।
సప్తశేషేవజ్రపాతోజ్ఞేయం వజ్రస్యలక్షణం ॥ ౯౬ ౮ ॥

తా॥ తిథిసంఖ్యను వారసంఖ్యను నక్షత్రసంఖ్యను కలిపి దానికి ౯ చేర్చి; ౭ట భాగించగా ౩ శేషమునిలిచితే జలంబనియును, ౫ మిగిలిన వా

తంబనియును, ౭ నిలచితే వజ్రపాతంబనియును; వజ్రయోగలక్షణమును గ్రహించవలయునని టోడరానందచును గ్రంథమునందు చెప్పంబడినది. ఈయోగమును వివాహముహూర్తదినమునకు కొంద్దు చూచుచున్నారు.

౯౧. సంక్రాతిదోష విచారము.

శ్లో॥ విషువత్తోరయన్ద్యోర్దినత్రయం ।
హరిపదేషు షడశీతిముఖేషు చ ॥
పూర్వతోపి పరతోపి సంక్రమా ।
న్నాడికాశ్చ ఖలు షోడశ త్యజేత్ ॥ ౬౬
సంక్రాంతిదోషేత్వ చిరాత్కృతంయ ।
దుద్వాహపూర్వా ఖిలమంగళాద్యం ॥
లాక్షాసమూహోజ్వలి తాగ్నిమధ్యే ।
విలీయతెతద్వద శేషమేతత్ ॥ ౭౭౦ ॥

తా॥ విషువత్కాలంబులనగా మేషసంక్రమణము తులాసంక్రమణం బులలోను, అయనంబులనగా మకరసంక్రమణము కర్కాటక సంక్రమణం బులలోను, మూడు దినములనగా సంక్రమణమునాడు మఱియుందు వెనుక దినంబులను; తక్కిన వృషభ మిథున సింహకన్యా వృశ్చికధనుశ్శ కుంభమీన సంక్రమణంబు లెనిమిదింటను, షడశీతిముఖమని పంచాంగములలో వ్రాసెదు నాల్గురోజులలోను, ఆప్రవేశఘటికలకు ముందువెనుక ౧౬-౧౬ ఘడి

యల కాలమును ; వివాహ ప్రతాదులలో పరిత్యజింప వలయును. ఎందువల్లనగా నాసంక్రమణాది కాలంబులలో చేయబడిన వివాహాది మంగళకార్యంబులు అన్నియును మండుచుండు నిప్పులొక్క నడుమ లక్కకరగి పోవునట్లు నశించుచుండునని వసిష్ఠవచనంబులు.

౯౨. సంక్రాంత్యాదులలో ఫలవిశేషము.

శ్లో॥ అయనద్వయేసమూఢా । భర్తారంనాభినందతేనారీ ॥
విషువద్వయేపివిధవా । షడశీతిముఖేషుసాప్రియతే ॥
విష్ణుపదేషువిగీతా । కన్యావికలేంద్రియావ్యతీపాతే ॥
వైధృతివిష్టౌ ర్భష్టా।సుభగాశేషకరణేషు॥ ౭౭ ౭॥

తా॥ అయనములలో పెండ్లియైనవధువు పెనిమిటిని సంతోషపరచజాలనిదగును. విషువతాలంబులలో విధవయగును. షడశీతి ముఖంబులలో నైతే తానే చచ్చును. తక్కినసంక్రమణంబులలో పుంశ్చలియగును. వైధృతిలో నంగవైకల్యమునందును. వైధృతిలోను విష్టియను భద్రకరణంబులలో నుభ్రష్టయగును తక్కిన బవాదికరణంబులు మంగళ ప్రదంబులు. అని పౌనకవచనంబులు.

౯౩. నవాంశలగ్నదోషఫలవిచారము.

శ్లో॥ లగ్నేహి సర్వే శుభరాశయశ్చే ।
శుభేక్షితా వాథయుతా శ్శుభాన్స్యుః ॥

నవాంశకాస్తా విన్యయుగ్మవత్య ।
శ్చాపాద్యభా గశ్శుభదో నచాన్యే ॥ 123 ॥

శ్లో॥ ద్విభ ర్తృకా మేషనవాంశకే స్యా ।
ద్వృషాంశకే సా పశుశీలయుక్తా ॥
ధనాన్వితా పుత్రవతీ తృతీయే ।
తులీరకాంశే కులటా ప్యజస్రం ॥ 124 ॥

శ్లో॥ సింహాంశకే సా పతృమందిరస్థా ।
కన్యాంశకే వి త్తయుతా సుశీలా ॥
తులాంశకే సర్వగుణా సదాసా ।
కీటాంశకే నిస్స్వతరా విశీలా ॥ 125 ॥

శ్లో॥ చాపాంశకాద్యే ధనినీ ద్వితీయే ।
భాగేన్యసక్తా మలినా గదాఢ్యా ॥
నిస్స్వా యుంగాంశే విగుణా ఘటాంశే ।
విభ ర్తృకా యోగరతా విశీర్ష్ణా ॥ 126 ॥

శ్లో॥ మీనాంశకే భ ర్తృయుతా ఽర్థహీనా ।
శుభగ్రహైరి యు క్తనిరీక్షితే వా ॥
తస్మాత్స దైవో క్తనవాంశకేషు ।
కుర్యాద్వివాహం గుణసంప్రవృద్ధ్యై ॥ 127 ॥

సంపత్ కుమార్ మేడవరపు

శ్లో॥ నవాంశదోషస్సకలం గుణౌఘం ।
లగ్నోత్థసౌమ్యగ్రహసంభవంచ ॥
ధ్రువం నిహంతీవ వృకోఽజ సంఘం ।
షడ్వర్గజం సౌమ్యవియచ్చరాణాం ॥ ౨౮ ॥

తా॥ లగ్నవిషయమునందు అన్నిరాసుల్లును శుభరాసులే, మఱియు శుభగ్రహములు చూచియున్నను శుభగ్రహముతో నవి చేరియున్నను శుభకరంబులగును, అయితే, తులాకన్యామిథున నవాంశలును ధనుర్నవాంశలో నాదిభాగంబును శుభకరంబులు. తక్కిన నవాంశలన్నియును శుభకరంబులు కావు. ఎందువల్లననిన, అయ్యంశఫలంబుల నిచ్చేయుంగ బలయుననిన—మేషనవాంశయందు పెండ్లికూతురు రెండుమగండ్లు గలదగును. వృషాంశయందు పసలమువలె వర్తించునది యగును. మిథునాంశమున ధనపుత్రవతియగును. కర్కాటకాంశమున జారిణియగును. సింహాంశయైన పుట్టినింటయుండును. కన్యాంశయైన మంచిస్వభావము గలదియును బిడ్డలు గలదియునగును. తులాంశయైనచో నమస్తసుగుణంబులును గలదగును. వృశ్చికాంశలో భీదరాలును దుస్స్వభావయునగును. ధనురంశలో మొదటి యర్ధభాగమున ధనవంతురాలగును; రెండవ అర్ధభాగమున రోగిణియు మలినయు పరాసక్తయునగును. మకరాంశమున దరిద్రురాలు. కుంభాంశమున గుణహీనురాలును పతిని విడనాడినదియు విచ్చలవిడిగా పోవునదియు దౌర్భాగ్యురాలయునగును. మీనాంశయందు పతితోడ దరిద్రురాలైయుండును. ఈఫలంబు: శుభగ్రహములు చూచియున్నను కూడియున్నను తప్పవు. కావున

చెప్పిన నవాంశఫలంబుల నెఱింగి మంచి నవాంశలలో గుణాభివృద్ధి కొఱకై వివాహమును చేయనగును. తోడేలు మేకలగుంపును భక్షించునట్లు ఈ నవాంశలగ్న దోషంబు షడ్వర్గలలో శుభగ్రహ బలమున్నను లగ్నమునందలి శుభగ్రహ బలంబును కూడ నాశము చేయునని వసిష్ఠవచనంబులు.

౯౪. వర్గోత్తమాంశవిచారము.

శ్లో॥ వర్గోత్తమంవినాంత్యాంశో వివాహే నశుభప్రదం ।
వర్గోత్తమశ్చేదంత్యాంశం పుత్రపౌత్రాదివృద్ధిదం ॥

తా॥ ఏలగ్నమునందైనను ఆయంశకు వర్గోత్తమాంశయని పేరు. మిథునమున కడపటి మిథున నవాంశయే వర్గోత్తమాంశ. తులలో మొదటి తులయే వర్గోత్తమాంశ. కుంభమున నడిమికుంభ నవాంశయే వర్గోత్తమాంశ. ఇట్లేయుంగవలయును. ఏలగ్నమునందైనను కడపటి నవాంశశుభమునివ్వదు. ఆకడపటి యంశవర్గోత్తమంబై యున్నయెడల పుత్రపౌత్రాభివృద్ధినిచ్చునని వసిష్ఠవచనము.

౯౫. పంగ్వాదిలగ్నదోషవిచారము.

శ్లో॥ మేషోవృషోమృగేంద్రశ్చ దివసేంధాంప్రకీర్తితాం ।
నృయుక్కర్కటకన్యాశ్చ రాత్రావంధాంప్రకీర్తితాం ॥
తులాచవృశ్చికశ్చైవ దివసేబధిరాతథా ॥
ధనుశ్చమకరశ్చైవ బధిరౌనిశికీర్తితౌ ॥ ౩౮ ॥
కుంభమీనౌచపంగూద్వౌ దివారాత్రౌయథాక్రమం ॥

అంధేవైధవ్యమాప్నోతి దారిద్ర్యంబధిరేతథా ॥
అర్థనాశోభవేత్పంగా వితి ధాత్రాపినిశ్చితం ।
(ఇతి వసిష్ఠమునివచనాని) ॥ ౮౨3 ॥

తా॥ మేషము వృషభము సింహము ఇవి మూడును పగలు అంధ సంజ్ఞగలవి. మిథునము కర్కాటకము కన్య ఇవిమూడును రాత్రిలో నంధ సంజ్ఞగలవి. తుల వృశ్చికము పగలు బధిరసంజ్ఞగలవి. ధనుస్సు మకరము రాత్రి బధిరసంజ్ఞ గలవి.కుంభము పగలును, మీనము రాత్రియును పంగుసం జ్ఞగలది. అంధలగ్నములలో వివాహమైన వధువువితంతువ యగును. బధిర మున దారిద్ర్యము సంభవించును. పంగులగ్నమున ద్రవ్యనాశన మగును ఇట్లు బ్రహ్మవిధి గలదు.

౯౬. లగ్నభంగయోగ విచారము.

శ్లో॥ లగ్నేసప్తమగే కన్యా । విధవాసంవత్సరేష్టమేభవతి ॥ లగ్న
స్థోహిమరశ్మిః । మృత్యుంకుర్యాత్త్రియోవశేమాసే ॥
భౌమస్సద్యోవిధవాం।లగ్నస్థోబ్జోన్న సౌమ్యదృశ్యోగాత్
కామయుతసితవర్ణా।ల్లగ్నస్థేరవిసుతేబహూన్పురుషాన్ ।
శనివద్విధుంతుదస్యతు । విజ్ఞేయంసదసదితివిజ్ఞైః ॥
సోమకుజేపిహిజాతాం।ద్వాదశగేమద్యపాంశనైశ్చరుతే॥
మాసత్రయేణవిధవాం । నిధనస్థశ్చంద్రమాహికురుతే ।

మాసత్రయేణకన్యా । బుధేష్టమేయూతిపరిచత్వం ॥
అబ్దచతుష్కాన్నృత్యు । ర్దంపత్యోస్తేష్టమగేచంద్రే ।
లగ్నేశ్వరేపిచతథా।భృగుషట్కాత్తాదృశంఫలంశీఘ్రం ॥
ధన్యాధనగేశుక్రే । కృపణత్వంప్రాప్నుయాన్నారీ ।
దుశ్చిక్యగతేకన్యా । త్ర్యబ్దాద్భర్తృవియోగతాంభజతే॥
దంపత్యోర్ధనస్థరి । సప్తదశాబ్దాద్వియోగదోజీవరి ।
పంచత్వంనయతి భృగు । ర్ధనస్థస్సప్తభివర్షైరి ॥

దశమస్థేభూమిసుతే। మరణంస్యాత్కన్యదంపత్యోరి ।
అష్టమగేత్వవనిసుతే। మృత్యుస్సన్నిహితఏవనిశ్శంకం ॥

తా॥ ఈ చెప్పబోవు యోగములచేత, శుభదిన ముహూర్తమును వదలవలయును గాన వీటికి లగ్నభంగయోగంబులని పేరు. అవియేవియనిన ;—లగ్నమున రవియున్నప్పుడు వివాహమైతే కన్య రావ యేట విధవయగును. లగ్నమున చంద్రుడుండినచో ౧౩వ నెలలో నామగువచచ్చును. మఱుడు లగ్నమునందుండిన పెండ్లింటిలో విధవయగును ; అయిన శుభదృగ్యోగముండిన కొంతనెమ్మది. లగ్నమున శనియుండిన నావధూనీచుల నన్నకులను శామించిచెడును. శనివలెనే రాహువునకును ఫలము తెలియనగును ౧౩వ యింటిలో శనియున్నచో నావధువు మద్యపానము చేయును. ఆరింట చంద్రుడుండిన దంపతులు నాలుగేండ్లకు మృతినందెదరు. లగ్నే

శుక్రుడారింట నున్నచో, శుక్రుడారింటనుండిన నాథలము మజీయును శీఘ్ర ముగానగు. రెండింట శుక్రుడున్ననాపిల్ల ధన్యురాలైనను మిక్కిలి కృపణ యగును. మూడింట శుక్రుడున్న మూడేండ్లకు పతినివిడనాడి దుఃఖించును. ఎనిమిదవయింటిలో చంద్రుడు 3 నెలలో వైధవ్యమునిచ్చును; బుధుడుం డిన మూడునెలలలో కన్యమృతినందును; గురుడుండిన ౧౭ సంవత్సరము లకు పిదప దంపతులకు వియోగము గల్గును; శుక్రుండిన ౭ సంవత్సర ములకు మరణముగల్గునా; అంగారకుడుండిన నిస్సందేహముగా నప్పుడే మృత్యువెదుట బడినట్లు. ౧౦వ యింటిలో నంగారకుండు దంపతులలో నొకరికి హానిజేయును. అని శౌనకవచనంబులు. ॥ ౨౯ ॥

శ్లో॥ సప్తమస్థానగాస్సర్వేగ్రహాఽరిక్షుర్వంతిశీఘ్రతఃి ।
దంపత్యోర్మరణం యత్నాన్యదేకస్యచనసంశయఃి ॥

తా॥ ౭వ యింటిలో నేగ్రహమున్నను సరియే దంపతులలో నొకరికి తప్పక మరణముగాన నది పనికిరాదు. అని కశ్యపవచనము. కావున, ఈ పైన చెప్పంబడిన వివాహాలగ్న భంగయోగంబుల నెఱింగి సుముహూర్త ము నాలోచింపవలయును. ఈగ్రహస్థితులుపల్ప, తక్కిన స్థానంబులలో నాయాగ్రహాములు శుభులని భావము. ఈవరకును దోషనిరూపణంబయ్యెను; ఇంక గుణవిచారం బెట్లనిన:—

౯౭. తృతీయైకాదశాష్టమషష్ఠరవిగుణము.

శ్లో॥ బంధుజనేభ్యఽపిపూజాం।తింశద్వర్షాణిసహజగేత్వర్కే ॥
ప్రాప్నోతిధనంషష్ఠే।త్ర్యబ్దాదూర్ధ్వంసుతాశ్చైవ ॥

దంపత్యోస్సహమరణం। నిధనస్థేర్కేష్టస్తత్యా ।
కారయత్ధనవివృద్ధిం। త్యేద్బాదూర్ధ్వంతథాయుగస్సవితా ॥

తా॥ వివాహాలగ్నకాలమున, లగ్నమునకు 3టిలో నుండెడు రవి యస్త్రంపతులకు 30 యేండ్లు బంధు సంమానమునిచ్చును. ఆరవి ఓటిలో నుండిన, ధనమును మూండేండ్లపిదప నంతానంబునగును. ఆలో నుండిన 8ఆ సంపత్సరములు కాపురముచేయుదురు. 11లో నుండిన మూడేండ్లపిదప ధనాభివృద్ధి గల్గునని శౌనకవచనంబులు.

౯౮. తృతీయైకాదశాష్ట మషష్ఠస్థితశనిగుణము.

శ్లో॥ ధనధాన్యపుత్రయుక్తాం। పంచమసంవత్సరాత్తృతీయస్థం
షష్ఠష్టమద్వ్యర్థాసై। రసపత్నీం కన్యకాంకురుతే ॥ ౯౮॥
నిధనగతారిక్షికుర్యా। దామరణాదామయవియుక్తాం ।
ఆయగతోరిక్షికన్యాం। త్రివర్గయోగ్యాంకరోతిషణ్మాసాత్ ॥

తా॥ లగ్నమునకు 3లో నుండెడు శనివధువును ధనధాన్యపుత్ర సంపదగల దానిందేయును ; 5లో నుండెడు శని 5 మాసంబులలోగా మంచి నడతగల మగడుగల దానిందేయును ; 6లో నున్న శని యావజ్జీవము రోగములేని దానిందేయును ; 11లో నుండెడు శని 6 మాసంబులలోగా ధర్మార్థకామయుక్తు రాలిందేయును ; అని శౌనకవచనంబులు. రాహు కేతువులకును శనివలెనే ఫలంబులను చింతింపవలయును. " శనివద్విధుంతు దస్యతు " ఇత్యాది వచనముచేత (శ్లో॥ 38౬) గ్రాహ్యము.

౯౯. త్రీయాయారిగతకుజగుణము. షష్ఠగురుఫలంబును.

శ్లో॥ సహజస్థోభూమిసుత స్సౌభాగ్యకరస్తుయావదాయుష్యం।
సంవత్సరేణవిపులంధనాగమంశత్రుసంస్థస్తు ॥ ౯౯ ॥
మణికాంచనరత్నాఢ్యా మేకాదశగకుజోబ్జషష్ఠగేన ।
ఉభయకులానందకరీం కరోతినచిరాద్గుపుష్పమ్మే ॥

తా॥ 3వయింటిలో కుజుడున్న యావజ్జీవము సౌభాగ్యముగల్గును. 4వ యింటిలోనున్న ౧ సంవత్సరమునకు విశేష ధనలాభము. ౧౧లో నుండిన నారేండ్లలో పల నువర్ణరత్నా భరణంబులనిచ్చును. 6లో గురుడుండిన పుట్టినింటికిని అత్తవారింటికిని సంతసమిచ్చునట్టి దగును అని శౌనకవచనము. ఈచెప్పబడిన స్థానంబులుతప్ప తక్కిన వాట్లలో రవి శని కుజులు శుభులు కారని తానుగా నెఱుంగవలయును.

౧౦౦. వివాహలగ్నద్వాదశ భానస్థరవిఫలము.

శ్లో॥ మృత్యుర్లగ్నస్వంబహువిధధనంభ్రాతృహానిఃప్రజాగాం।
వ్యాధిస్సాఖ్యంబహువిధమథోభర్తృహానిశ్చిరాయుఃి ॥
శ్రేయోహానిర్భవతిహృదయ వ్యాధిరథాగమశ్చ ।
బ్రధ్నే శ్రీణామతిశయరు జోలగ్నభావాదినంస్థే ॥

తా॥ వివాహలగ్నమునకు వరుసగా ౧లో మరణము ; 2లో దారిద్ర్యము ; 3లో బహువిధ ధనము ; 4లో అన్నదమ్ములకుచేటు ; 5లో

బిడ్డలకొఱగాము ; ఓలో సౌఖ్యము ; 8లో పతికిహాని ; 9లో దీర్ఘాయుష్యము; 10లో శ్రేయోహాని ; 11లో ఉద్యోగము ; 12లో ధనలాభము ; 13లో దురాగభాధలు ;—ఇట్లు పెండ్లికూతురికి ఫలంబులను రవియిచ్చుచుండునని వసిష్ఠవచనము.

302. వివాహలగ్న ద్వాదశ భావస్థితచంద్రఫలము.

శ్లో॥ నాశేస్సంపద్బహువిధయశో బంధువృద్ధిర్ప్రజాప్తిర్ ।
శస్త్రాన్మృత్యుర్భవతినచిరా ద్దీర్ఘసాపత్న్యబాధాం ॥
ప్రవ్రజ్యాత్వందుహితృజననం వర్ధనంభోగభాక్త్వం ।
దాస్యంస్త్రీణాంతుహినకిరణే లగ్నభావాదిసంస్థే ॥ 300॥

తా॥ చంద్రుడు—1లో నాశమును ; 2లో సంపదను ; 3లో బహు తెఱంగులకీర్తి ; 4లో బంధువృద్ధిని ; 5లో సంతాన లాభమును ; 6లో శస్త్రమరణమును; 7లో చిరకాలము సవతిపోరును ;8లో సన్యాసమును; 9లో ఆడబిడ్డలను; 10లో వృద్ధిని ; 11లో భోగభాగ్యములను; 12లో స్త్రీసేవను ; ఇట్లు ఫలంబుల నిచ్చునని వచనము.

303. వివాహలగ్న ద్వాదశ భావస్థితకుజఫలము.

శ్లో॥ మృత్యుశ్శోకోబహువిధ ధనంభార్త్రవైరంకుబుద్ధిం ।
లక్ష్మీప్రాప్తిర్భవతిమరణం చోభయోర్వంశనాశం ॥
స్త్రీణాంద్వేషోవ్యసననిరతిం పుత్రపౌత్రాదిసిద్ధిం ।
భీతిర్భూమేర్బలినితనయే లగ్నభావాదిసంస్థే ॥ 303 ॥

తా॥ అంగారకుండు వరుసగా—౧ మృత్యువును ; ౨ శోకమును ; ౩ నానాధనంబులను ; ౪ భ్రాతృవైరమును ; ౫ దుర్బుద్ధిని ; ౬ లోలో లక్ష్మీప్రాప్తిని ; ౭ మరణమును ; ౮ ఉభయకులనాశనిని ; ౯ స్త్రీద్వేషమును ; ౧౦ వ్యసనమును ; ౧౧ పుత్రపౌత్రలాభమును ; ౧౨ భయమును ; ఈఫలంబులను ఇచ్చుచుండును. అనివసిష్ఠవచనము.

౧౦౩. వివాహలగ్నద్వాదశభావస్థితబుధఫలము.

శ్లో॥ ప్రీతివృద్ధిస్సుగుణని రతిర్బంధుపూజానుతాప్తి ।
స్సద్వైరపత్యంతనయరహితంత్వన్యథాభర్తృనాశం ॥
ధర్మేబుద్ధిర్భవతిధరణీలబ్ధి రత్యేచబుద్ధిం ।
హానిఃస్త్రీణాంహిమకరసుతే లగ్నభావాదిసంస్థే ॥

తా॥ బుధుండు వరుసగా లగ్నాదిభావంబులలో నిచ్చెడు ఫలంబులు—౧ ప్రీతి ; ౨ అభివృద్ధి ; ౩ సుగుణసంపద ; ౪ బంధుగౌరము ; ౫ పుత్రలాభము ; ౬ నిష్పుత్రపాతము ; ౭ బిడ్డలులేకపోపుట ; ౮ పతికిహాని ; ౯ ధర్మబుద్ధి ; ౧౦ భూలాభము ; ౧౧ సూక్ష్మబుద్ధి ; ౧౨ స్త్రీహాని ; అనివసిష్ఠవచనము.

౧౦౪. వివాహలగ్నద్వాదశ భావస్థితగురుఫలము.

శ్లో॥ లక్ష్మీప్రాప్తిర్భవతిసుయశో ప్రీతిరన్యోన్యవృద్ధిం ।
ఇష్టప్రాప్తిర్భవతివిధ మయంచాశ్రమాణాంవిరక్తిం ॥

పాపాస క్తిస్సుకృతనిరతిః భూరిలాభస్సుఖేజ్యే ।
స్త్రీణాంసౌఖ్యంరిపుకృత భయంలగ్నభావాధిసంస్థే ॥

తా॥ గురుండు వరుసగా లగ్నాది ౧౨ భావంబులలో నీఫలంబుల నిచ్చుచుండును;—౧ సంపల్లాభము; ౨ మంచికీర్తి; ౩ ప్రీతి; ౪ పరస్పరవృద్ధి; ౫ ఇష్టార్థలాభము; ౬ నానావిధమిశ్ర ఫలము; ౭ ఆశ్రమవిరక్తి ౮ పాపాసక్తి; ౯ పుణ్యాసక్తి; ౧౦ విశేషలాభము; ౧౧ స్త్రీసౌఖ్యము; ౧౨ శత్రుభయము;—అని వసిష్ఠవచనము.

౧౦౫. వివాహలగ్న ద్వాదశభావస్థితశుక్రఫలము.

శ్లో॥ భోగప్రాప్తివిచిత్రవిభవభవం సైరవృత్తిర్మహత్త్వం ।
ద్యుమ్నాధిక్యంభవతిని ధనంసర్వనాశోవసుత్వం ॥
తథ్యప్రీతిర్బహువిధగుణాః సర్వసంపత్సమృద్ధి ।
శ్చాస్వంస్త్రీణాముశనసితథాలగ్న భావాదిసంస్థే ॥౩౦౪॥

తా॥ లగ్నాది ౧౨ భావంబులలో శుక్రుడుండగా వరుసగా నీఫలంబులు గల్గును;—౧ సుఖలాభము; ౨ నానావిభవము; ౩ స్వేచ్ఛావిహారము; ౪ పూజ్యత; ౫ ద్రవిణసంపద; ౬ మరణము; ౭ సర్వనాశము; ౮ సువర్ణవృద్ధి; ౯ నశ్యాసక్తి; ౧౦ సుగుణసంపద; ౧౧ సమస్తసంపదలు; ౧౨ దారిద్ర్యము;—అని వసిష్ఠవచనము.

సంపత్ కుమార్ మేడవరపు

౧౦౬. వివాహలగ్నద్వాదశభావస్థశనిరాహుకేతుఫలం.

శ్లో॥ స్వచ్ఛందత్వంకదశనరతిర్వల్లభత్వంవిశీలం ।
వ్యాధిస్సుశ్రీరమృతిర థసుఖంగర్భపాతప్రవృత్తిరి ॥
ద్యూతాసక్తిర్భవతిరవిజే వైభవంవక్త్రిరోగం ।
స్వర్భానౌవాప్యథశిఖిని వాలగ్నభావాదిసంస్థే ॥౩౦౫॥

తా॥ లగ్నాది ౧౨ భావంబులలో శని రాహు కేతువులుండగా గల్గుఫలంబుల నిట్లు వరుసగా నెఱుంగనగును—౧ స్వేచ్ఛాచారము ; ౨ కుత్సితాహారము ; ౩ వాల్లభ్యము ; ౪ దుశ్శీలత ; ౫ రోగము ; ౬ మంచిసంపద ; ౭ మరణము ; ౮ సౌఖ్యము ; ౯ గర్భస్రావము ; ౧౦ జూదములోప్రీతి ; ౧౧ విభవము ; ౧౨ ముఖరోగము ;—అని వసిష్ఠవచనంబు. కావున;—సత్ఫలప్రదంబులైన స్థానంబులలో నాయాగ్రహము లుండునపుడు వివాహముహూర్తమును నిశ్చయింప వలయునని ఫలితాంశము.

౧౦౭. కర్తరీదోషాపవాదము.

శ్లో॥ పాపయోరికర్తరీకక్ష్యోఃశత్రునీచగృహస్థయోరి ।
యదాచాస్తగయోర్వాపి కర్తరీనైవదోషదా ॥౩౦౬॥

తా॥ వివాహలగ్నమునకు ౨-౧౨లలో క్రూరగ్రహములుండి కర్తరీయోగమనుదోషమున్నప్పుడు, ఆగ్రహములు అస్తంగతులైనను నీచస్థానస్థితులైనను, శత్రుక్షేత్రగతులైనను ; ఈదోషము లేదని వసిష్ఠవచనము.

శ్లో॥ క్రూరకర్తరిసంయుక్తం లగ్నంచంద్రంచనత్యజేత్ ।
కేంద్రత్రికోణసంస్థేషు గురుభార్గవవిత్యజేత్ ॥ 302 ॥

తా॥ ౧-౪-౧౦-౯-౫ ఈయింట్లలో బుధ గురు శుక్రులుండిన పక్షమున ; లగ్నమునకు కర్తరీదోషము గల్గియున్నను ; చంద్రునికి కర్తరీదోషముగల్గియున్నను ; ఆలగ్నమును వదలనక్కరలేదు. మేలుగల్గునని గురువచనము.

శ్లో॥ క్రూరగ్రహస్యాం తరగం విలగ్నం ।
మృతిప్రదం చంద్రమసం చరోగదం ॥
శుభైర్ధనస్థైరథ వాంత్యగే గురౌ ।
న కర్తరీ స్యాదిహ భార్గవా విదుః ॥ 3౦౩ ॥

తా॥ చంద్రునికి కర్తరియున్నచోగము; లగ్నమునకు కర్తరియున్న మరణము ; ఇట్లు భయంకర దోషమయినను ఆవ యింట్లో శుభగ్రహములుండి ౧౨లో గురుండుండినచో భయమక్కరలేదు. అని భార్గవవచనము.

౧౦౨. భృగుసమ్మతదోషాపవాదము.

శ్లో॥ నీచరాశిగతేశుక్రే శత్రుక్షేత్రగతేపివా ।
భృగుసమ్మత్యోక్తిదోషో నాస్తిత్రనసంశయః ॥3౦౯॥

తా॥ ఆరింట చంద్రుడు మహాదోషప్రదుడైనను, ఆశుక్రుడు నీచుండైనను శత్రుక్షేత్రమునందున్నను ఆదోషములేదని కశ్యపవచనము.

౧౦౯. కుజాష్టమదోష పరిహారము.

శ్లో॥ అస్తగే నీచగే భౌమే శత్రు క్షేత్రగతే పివా ।
కుజాష్టమోద్భవోదోషో నకించిదపివిద్యతే ॥ ౩౧౦ ॥

తా॥ లగ్నంలో నుండెడు కుజుడు మహాదోషము నిచ్చువాడైనను, ఆకుజుండు అస్తంగంతుడుగానున్నను, నీచక్షేత్రగతుడైయున్నను, శత్రుక్షేత్రగతుడైనను; దోషమిసుమంతయయినను లేదని కళ్యపవచనము.

౧౧౦. చంద్రదోషాపవాదము.

శ్లో॥ నీచరాశిగతే చంద్రే నీచాంశకగతే పివా ।
చంద్రే షష్టాష్టరిఫ్థస్థే దోషో నాస్తి న సంశయం ॥

తా॥ చంద్రుడు 3-8-12లో నుండిన మహాదోషప్రదుడు, అయినను ఆచంద్రుడు నీచరాశిగతుడైయున్నను నీచాంశలో పడియున్నను ఆదోషములేదు. అని కళ్యపవచనము.

౧౧౧. అష్టదోషాభ్యనేక దోషాపవాదము.

శ్లో॥ అబ్దాయనర్తుమాసోత్థాని పక్షతిథ్యృక్షసంభవం ।
తేసర్వేనాశమాయాంతి కేంద్రసంస్థేశుభగ్రహే ॥
కాణాంధబధిరోద్భూతా దగ్ధలగ్నతిథేర్భవాని ।
తేదోషానాశమాయాంతి కేంద్రసంస్థేశుభగ్రహే ॥

శ్లో॥ అకాలజాశ్చనీహారావిద్యు త్పాంస్వభ్రసంభవాః ।
పరివేషప్రతిసూర్యశక్రిచా పధ్వజాదయః ॥ 3౧౪ ॥
దోషప్రదామంగలేషు కాలజాశ్చేన్న దోషదాః ।
గురుకేంద్రస్థిశుక్రోవాయదివాబుధః ॥ 3౧౫॥
హరేస్మనతిర్యక్ఛాహంతితద్వద్దో షానకాలజాఃక ।
లత్తోపగ్రహచండీశ చంద్రజామిత్రసంభవాఃక ॥
తత్కేంద్రగోగురుహంతి సుపర్ణపన్నగానివ ।
(ఇతి కశ్యపమహర్షివచనాని.) ॥ 3౧౬ ॥

తా॥ అబ్దదోషము, అయనదోషము. ఋతుదోషము, మాసదోషము, పక్షదోషము, తిథిదోషము, నక్షత్రదోషము, దగ్ధయోగాదిదోషము:—ఈ అష్టదోషంబులను వివాహాలగ్నమునకు కేంద్రములలోనగా ౧-౪-౭౦లో శుభగ్రహము లుండినట్లయితే పరిహారమై మేలగల్గును. ఇట్లే కాలదోషంబులను ఆకాలవృష్ట్యాది సర్వదోషంబులను లత్తాదిదోషంబులుకూడ కేంద్రమునందు గురుడుండినచో, నాగురుండుగరుడుడు సర్పంబులను హరించునట్లు పోగొట్టి కాచుననుట.

౧౧౭. సర్వదోషపరిహారక శుభబలములు.

శ్లో॥ కావ్యేగురౌవాసౌమ్యేవా యదాకేంద్రత్రికోణగే ।
నాశంయాంత్యఖిలాదోషాఃపాపానీవ హరిస్మృతేః ॥

3-1-1 ముహూర్త రత్నావళియందు.

తా॥ శుక్రుడుగాని, బుధుడుగాని, గురుడుగాని, ౧-౫-౪-౯-౧౦ ఈయింట్లలోనున్న పక్షమున హరినామస్మరణచే పాపంబులు పరిహరించునట్లు సమస్త దోషంబులును పరిహరించునని కశ్యపవచనము.

శ్లో॥ యత్తైత్రికాదశేగేసూర్యే దోషానాశంయయు స్తదా ।
స్మరణాదేవగుద్రస్య పాపంజన్మశతోద్భవం ॥ 3౧౯ ॥

తా॥ పదునొకండవయింటిలో సూర్యుడుండిన వాడయితే జన్మజన్మాంతర పాపసమూహంబును శివస్మరణంబు పరిహరించునట్లు సమస్త దోషంబులను పరిహరించి రక్షించునని వసిష్ఠవచనము.

శ్లో॥ వర్గోత్తమగతేలగ్నేవర్గ దోషాలయంయయుఃి ।
చంద్రేవోషచయేవాపి గ్రీష్మేకుసరితోయథా ॥ 3౨౦ ॥

తా॥ లగ్నము వర్గోత్తమాంశలగ్నముగానున్నను, 3లో చంద్రుడున్నను, వేసవికాలములలో నదులు ప్రవాహములేక యెండిపోవునట్లు దోషంబులు నశించుచుండునని కశ్యపవచనము.

శ్లో॥ ముహూర్తలగ్నషడ్వర్గ కునవాంశగ్రహాదృవాఃి ।
యేదోషాస్తాన్నిహంత్యేవ యత్తైత్రికాదశగశ్శశీ ॥

తా॥ ముహూర్తదోషమును, లగ్నదోషమును, షడ్వర్గదోషమును, నవాంశదోషమును, అన్నిటిని ౧౧వ యింటిలో నుండెడు చంద్రుడు బలిష్ఠుడుగా నుండిన పరిహరించుచుండునని కశ్యపవచనము.

శ్లో॥ లగ్నాద్దుస్థానగవ్యోమచరోత్థం దోషసంచయం ।
శుభఃికేంద్రగతోహంతి దావాగ్నివిఃపినంయథా ॥

తా॥ లగ్నమునకు చెడుగుస్థానంబులలో నుండెడు గ్రహదోషంబులను, శుభకేంద్రములలోనుండెడు శుభగ్రహము, దవాగ్ని అడవిని కాల్చిన ట్లుధ్వంసము చేయు ననియును కశ్యపవచనంబు.

౧౧3. లగ్నాధిపతిబలము. ప్రధానము.

శ్లో॥ లగ్నేడ్లగ్నాంశనాథోవా చాయగకేంద్రగోపివా ।
రాశినిహంతిదోషాణా మింధనానీవపావకః ॥ 3_93 ॥

తా॥ లగ్నపతిగాని లగ్ననవాంశపతిగాని లాభమందో ౧-౪-౧౦ లోనో ఉండినపక్షమున అగ్ని కట్టెలను కాల్చినట్లు సమస్తదోషములను పరిహరించును. కావున లగ్నేశస్థితి నెఱింగి లగ్నము పెట్టవలయునని నారదవచనము.

౧౧౪. బుధశుక్ర గురుబలాధిక్యత.

శ్లో॥ బలవానేక-ంద్రగ స్సామ్యాహంత్రిదోషశతత్రయం ।
ద్యూనంవిహాయదై త్యేజ్యస్సహస్రంలక్షమంగిరాః ॥

తా॥ బలవంతుడైన బుధుడు ౧-౪-౧౦లో నుండిన 3౦౦ దోషంబులను పరిహరింపగలడు. ౧-౪లోనుండు బలవంతుడైన శుక్రుండు ౧౦౦౦ దోషములను పరిహరించును. అట్లే ౧-౪-౧౦ లో నుండు గురుండు లక్షదోషములనైనను పరిహరించునని కశ్యపవచనము.

౧౧౫. వింశోపక యోగవిచారము.

శ్లో॥ రవేస్సార్ధస్త్రయోభాగా శ్చంద్రేపంచగుణాత్రయః ।
ద్వ్యాశుక్రేద్వ్యబుధేచైవ ప్రోక్తాహ్యేవింశోపకాః ॥

మందేభౌమేతథారా హ్నాసార్ధంప్రత్యేకముచ్యతే ।
బలాబలవశాద్దేవం విజ్ఞాతవ్యంవిశోపకాః ॥ 3౯౬ ॥

తా॥ వివాహలగ్నమును పెట్టునపుడు, గ్రహబలము నెటింగిపెట్టవల యును. దాని నెట్లు తెలియవలెనన్న— స్వోచ్చమిత్రక్షేత్ర గతుండును షైనచెప్పంబడిన సుస్థానంబులలో నుండువాడును అగుగ్రహము శుభుడుమటి బలిష్ఠుడనియును,నీచశత్రుక్షేత్ర గతుడును దుఃస్థానంబులలో నుండెడువాడు దుర్బలుండు మటిపాపియనియును తెలియనగును. బలిష్ఠగ్రహంబులకు చెప్ప బోవుభాగలను వేసికొని మొత్తముచేసి అందులో గ్రభాగములకు మాదగి లోగా నుండిన కనిష్ఠ ముహూర్తము, వేరేలగ్నము దొరకకపోయినం దానిం జేయందగును. గటికి తగ్గిన నది పనికిరాదు. గంకి షైన గగిలోగా నున్న నది మధ్యమము. గగి షైన 3౧౫లోగా నుండునది ఉత్తమము, సంపూర్ణబలకరంబు అనగా 3౧౫ భాగము రాగల ముహూర్త ముత్తమో త్తమంబైనను, అది అసంభవము. ఎందువల్ల ననిన కేతువుకువచ్చిన రా హువుకు రాదు, రాహువుకువచ్చిన కేతువుకురాదు. అది యట్లుండని;— రవికి 3౫; చంద్రునికి గి; కుజునికి గ౫; బుధునికి 3; గురువునకు 3; శు క్రునికి 3; శనికి గ౫; రాహువునకు గ౫; కేతువునకు గ౫;— అని పరా శర వచనంబులు.

గగ౬. శ్వశురాది విభాగజ్ఞానము.

శ్లో॥ శ్వశ్రూస్తిథోర్క్ష శ్శ్వశుర స్తనుస్తనుః ।
జామిత్రపస్యాన్ధయితోమనశ్శశీ ॥

ఏతద్బలం సంప్రతిభావ్య తాంత్రిక ।
స్తేషాంసుఖం సంప్రవదేద్వివాహతశ్చ ॥ 3_౭౭ ॥

తా॥ పెండ్లికూతురికి— అస్తమయే శుక్రుడు ; మావయేరవి ; లగ్న మే తనదేహము ; ౭ వ- యింటి కధిపతియే మగడు ; చంద్రుడే మనస్సు ; వీట్ల యొక్క బలములను సిద్ధాంతవేత్త యెఱింగినవాడై, వివాహానంతరము పెం డ్లికూతురికి గల్గు శుభాశుభ ఫలంబులను నిరూపింపనగును. అని శౌనకముని నూక్తులను సంగ్రహించి ముహూర్త చింతామణికారులు చెప్పియున్నారు.

౧౧౭. సంకీర్ణజాతి వివాహనియమము.

శ్లో॥ కృష్ణేపక్షే భానుభామార్కజానాం ।
వారేయోగేచాపధిష్ణ్యనిషిద్ధే ॥
సంకీర్ణానాం దారకర్మప్రశస్తం ।
ప్రీత్యర్థాయుఃప్రాప్తయేశౌనకాద్యాః ॥ 3_౭౮ ॥

తా॥ ఇక నను లోమవిలోమ జాతులకంటికిని, కృష్ణపక్షము, శని మంగళ రవివారంబులు, నిషిద్ధ నక్షత్రంబులు, నిషిద్ధయోగంబులు, ఇవ న్నియును ప్రశస్తంబులై వారికి ప్రీతిని ఆయుస్సును ధనమును, కలుగించు నని శౌనకాది మునులు సమ్మతించినట్లు జ్యోతిషోపచనము. (కావున వర్ణా శ్రమ ధర్మకర్మ నియమములగల యుత్తమ వర్ణస్థులకే ఈ ముహూర్తపరిశో ధనం బావశ్యకముగాని విధిబద్ధులుగాని సంకరజాతికి అక్కరలేదని ఫలి తాంశము, ఈవచనము నెఱింగి, "మనకీ కర్మ మేల? ఏమియనుచూడక చేసి

కొనువారెంత భోగులుగానున్నారు ? " అని ఆక్షేపించు క్రొవ్వుమాటలాడు వారు శుద్ధుత్తరమును గ్రహింపనగును. గనుక ; దురాచార పరులకేదియు పనిలేదు. వారికి పారత్రిక గతియునక్కలేదా ?)

౧౧౪. ప్రాక్కర్తవ్యావశ్యకకర్మకు దినశుద్ధి.

శ్లో॥ విధ్వోర్భలమవేక్ష్యవా దళనకండనంవారకం ।
గృహాంగణవిభూషణాన్యథచవేదికామండపాత్ ॥
వివాహవిహితోడుభివిరచయే త్తథోద్వాహతో ।
నపూర్వమిదమాచరే త్త్రినవషణ్మితేవాసరే ॥3-౭౬॥

తా॥ వివాహమునకు మునుపు వసపు, కుంకుమ తీసుకొనిరావడము గోధుమాది ధాన్యముల పిండివిసరడమును దళనకర్మ, బియ్యం దంచడము మొదలగు కండనకర్మ, మంగళకలశములను పెట్టడమును వారకకర్మ, అలుకు ముగ్గులు మొదలగు గృహాంగణ విభూషణకర్మ, వేదికాస్థాపనము, మంటపనిర్మాణము, పీట్లకన్నిటికిని చంద్రబలంబును చూచికొని వివాహోక్త నక్షత్రంబులలో మంచిది. అయిన వివాహలగ్నమునకు 3-౬-౯ ఈ మునుపటి దినములు పనికిరావు. అని ముహూర్తచింతామణి వచనము.

౧౧౯. వేదికాలక్షణంబును, మంటపోద్వాసనాది దిన నియమంబును.

శ్లో॥ హస్తోచ్ఛ్రితాంచతుర్వ్యస్తైశ్చతురస్రాం సమంతతః ।
స్తంభైశ్చతుర్భిస్సుశ్లక్ష్ణైర్వివామభాగేస్వసద్మనః ॥330॥

సమంటపాంచతుర్థిక్షు సోపానై రుపశోభితాం ।
ప్రాగుదక్పశ్చిమారంభాం స్తంభై ర్నానాకృతాదిభిః ॥330॥
విచిత్రితాంచిత్రకుంభై ర్విచిత్రై స్తోరణాంకురైః ।
ఏవంవిధాంసమారోహే న్నిశునంసాగ్నివేదికాం ॥331॥
సమేతుదివసేకుర్యా ద్దేవతోత్థాపనంబుధః ।
షష్ఠంచవిషమంనేష్టం ముక్త్వాపంచమసప్తమా ॥333॥

తా॥ పురుషప్రమాణము మీఁద చేతియెత్తున చచ్చౌకముగ నుండున ట్లును నాల్గు ప్రక్కలలోను ద్వారంబులును పడికట్లును గల్గియుండునట్లు మంగళ మంటపంబును ఇంటికి నెడమప్రక్కలో నిర్మించి, దానిలో కదళీ స్తంభ తోరణంబులచేతను పూర్ణకుంభంబుల చేతను హంసశుకాది చిత్రపు పనులచేతను సింగరించి, యజ్ఞేశ్వరునితోడ విలసిల్లు నామంటపమును వధూ వరులు ప్రవేశింప నగును. ఇట్లు వివాహమయిన పిదప మంటపాద్యుద్వాస నకు సమదినంబులలో ౬ వ దినంబును విషమ దినంబులలో ౫-౭ వ దినం బులునుతప్ప తక్కినవి యోగ్యము కాదు. అనినారద వచనము.

౧౨౦. గోధూళి లగ్న విచారము.

శ్లో॥ యావద్దినాంతే దిశిపశ్చిమాయాం ।
పశ్యే త్తృతీయం రవిబింబభాగం ॥
తస్మాత్పరం నాడికాయుగ్మమేకే ।
గోధూళికాలం మునయోవదంతి ॥ 334 ॥

తా॥ పగటి కడపట్టిభాగమున పశ్చిమదిక్కులో సూర్యబింబము మూడవవంతు కనుబడుచుండగా పిమ్మట ఏ గడియలప్రొద్దు గోధూళిలగ్న మని మునులచే చెప్పంబడినది. అని ప్రాచీనాచార్య సూక్తిగలను.

శ్లో॥ ప్రాచ్యానాంచకలింగానాం ముఖ్యంగోధూళికంస్మృతం।
గాంధర్వాదివివాహేషు వైశ్యోద్వాహేచయోజయేత్
చతుర్థమభిజల్లగ్న ముదంయర్తృత్తుస్తమం ।
గోధూళికంహిభవతి సంపత్పుత్రాది సౌఖ్యదం ॥

తా॥ బంగాళాప్రాంతమువారికిని, కళింగదేశస్థులకును, గోధూళిలగ్నము ముఖ్యమని చెప్పబడినది. మటియును గాంధర్వాదివివాహంబులలో వైశ్యుల వివాహంబునను దీనినుపయోగింప వగును. ఉదయలగ్నమునకు రవలగ్నను అభిజిత్తనంబడును. ఆ వలగ్నము గోధూళిలగ్నమనబడును. ఈ గోధూళిలగ్నము పుత్రపౌత్రాది సౌఖ్యప్రదముగానుండును. అని నారద వచనంబులు.

శ్లో॥ లగ్నశుద్ధిర్యదానాస్తి కన్యాయూవనశాలినీ ।
తదావైసర్వవర్ణానాంలగ్నం గోధూళికంశుభం ॥332॥

తా॥ దోషరహితమయిన శుభలగ్నము దొరకపోయినపుడు, కన్యకయు ఈసువచ్చి కాలాతిక్రమమునట్టి సంబర్భము తేటస్థించినప్పుడును, సమస్త వర్ణంబుల వారికిని ఈగోధూళిలగ్నము శుభకరంబుగానుండునని వైద్యజ్ఞమనోహర వచనము.

శ్లో॥ యత్రైకాదశగశ్చంద్రో ద్వితీయేఽహ్నితృతీయగః ।
గోధూళికాతువిజ్ఞేయా శేషాధూళిరితిస్మృతా ॥3:౮॥

తా॥ వివాహలగ్నమునకు ౧౧ లోగ్గాని ; ఆ లోగ్గాని 3 లోగ్గాని చంద్రుడుండిన పక్షమున నది గోధూళియనబడును. అంతేగాని తక్కిన గోధూళి లగ్నము ధూళియైయుండును. అని సంహితాచారవచనంబు.

౧౨౧. వివాహసల్లగ్న సాధనము.

ఘటికాజల యంత్రము.

శ్లో॥ ఏవంగుణగణా న్వీక్ష్యలగ్నం నిశ్చిత్యయత్నతః ।
సిద్ధాంతోక్తేన మార్గేణలగ్నకాలం ప్రసాధయేత్ ॥
జలయంత్రేణ తల్లగ్నం దద్యాత్తేనార్చితోద్విజః ।
ముఖం వృత్తం ద్వాదశభిరంగులై శ్చషడున్నతం ॥
ఘటార్ధవత్తామ్ర పాత్రం కుర్యాత్తద్దశభిః పలైః ।
షష్టిభిర్జేదహో రాత్రే ఘటికాపాత్ర ముత్తమం ॥
మాషత్రయత్ర్యంశ యుతస్వర్ణ వృత్తశలాకయా ।
చతుర్భిరంగులై రాయతయావిద్ధం స్ఫుటంన్యసేత్ ॥
రవేరర్థోదయం దృష్ట్వావాప్యర్ధా స్తమయం తథా ।
పూర్వోక్తలక్షణం యంత్రం మంత్రేణానేన నిక్షిపేత్ ॥

"యంత్రాణాంముఖ్యయంత్రంత్వ మితిధాత్రా పురాకృతం ।
దంపత్యోరాయుర్వృద్ధ్యర్థం పుత్రాదిధన హేతవే ॥
జలయంత్రక మేతస్మా దిష్టసిద్ధిప్రదోభవ"—
ఇతికశ్యప సంహితాయాం ఘటికాయంత్రవిధిః ॥ 3౮౫

తా. ఇట్లు గుణముల సమూహము గల్గియుండునట్లు చక్కగా పరిశీలించి. సిద్ధాంతశాస్త్రోక్త మార్గము ననుసరించి, లగ్నకాలమును సాధించవలయును. (ఇచట-సిద్ధాంత శాస్త్ర ప్రకారముగా లగ్నసాధనాది క్రమమును నిరూపింప వచ్చునుగాని తత్ప్రక్రియను జిజ్ఞాసువులు; జ్యోతిస్సిద్ధాంతాది గ్రంథంబులనుండి సులభంబుగా నెఱుంగవచ్చును. దానికి నాంధ్ర భాషా వివరణంబును ఉదాహరణంబును గలదు. ఈ ముహూర్త గ్రంథమున నావిషయమును కూడ వివరింపుటకు గ్రంథ విస్తరంబగునని విరమింపబడినది.) ఇఁక ఘటికా మానమును తెలియుటకు సాధనంబుగా ఆశ్లేయముగా నచ్చిన జలయంత్రాది క్రమము పై శ్లోకంబుల లోకిశ్యపుల చేత చూపంబడినది. తత్తద్దైవజ్ఞులంబులలో మాహూర్తికులు ఆశ్లే సాధించుచునుండిరిగాని యిక్కాలమున జేబులలో చేతులమీద తోలు కడియముల మీద గూడ గడియారంబులు రాజించు చుండుట చేత నానిరూపణంబన వసరంబైనది. మనప్రాచీన ప్రక్రియ లిట్లుండినవి యని చూపుటకై శ్లోకములు వ్రాయంబడినవి. అయిన నిక్కాలవు ఘంటామానము మీద ఘటికలను తెచ్చునపుడు; తత్తద్దైవజ్ఞులు ఆయా గ్రామమునందలి యహోరాత్రమాణమును సూర్యోదయాస్త కాలములను చూచికొని, సవరించు కొనవలయు. ఎందువల్లనని, కాశీ రామేశ్వరంబులోను, బొంబాయి మదరాసుల

లోను సర్వత్ర ౬ ఘంటలన్నపుడు దానింబట్టి ౪ ఘంటలకు ఉదయమై ౫ గడియలైనది అనుకొనిన లగ్నములే మారిపోవును, కావున బుద్ధిశాలురు కాల సంస్కారములను జాగ్రత్తతో చూచికొనవలను. మూహూర్తికులకు ఇదియొక ముఖ్యమైన సూచనగా నున్నది.

౧౨౨. వివాహ ముహూర్త స్వరూపము.

శ్లో॥ శాస్త్రోక్తమూర్ధ్వేనసులగ్నకాలం।
స్ఫుటంసమానీయ జలాదియంత్రైర్ధి ॥
సంలభ్యతం మంగళ సూక్ష్మకాలం।
సంలోకయేత్ర త్రమిథోర్ధ్వ దృష్టిః ॥ 3౮౬.

తా॥ వివాహ ముహూర్తమనగా నవనేకులు మాంగల్య ధారణమని యును, కన్యాదానం బనియును, ఇట్లు పలుతెఱంగులుగా భావించెదరు. ఇతఁడు భర్తయని వధువును ఈమెనా యిల్లాలని వరుండును దృఢముగా పరస్పరము నిరీక్షించి కొనుటయే వివాహ ముహూర్తము. దానికే పెట్టి జడినది లగ్నము. ఆలగ్నము షడ్వర్గబలాదియుక్తమై సూక్ష్మముగా నుండును, ఆసూక్ష్మ కాలంబుననే ఆవధూవరనిరీక్షణమును జరుగవలసునని వసిష్ఠవచనంబు. అంతేకాని లగ్నములోగడియలున్నది, దానిలో కన్యాదాన మయితేనేమి, మాంగల్య ధారణమయితే నేమి, అనియోచించుచు, సాకులు పెట్టి ముహూర్తకాలమును అతిక్రమించరాదు. సదాచార సత్సంప్రదాయ శాస్త్ర పద్ధతియందు విశ్వాసంబును భయ భక్తులుగల సదాస్తికులిట్లు తాత్త్విక విషయంబులను పరికింతురు గాత.

ఇట్లు ముహూర్త రత్నావళియను గ్రంథమున
౬-వ వివాహ ప్రకరణము సంపూర్ణము.

ముహూర్తరత్నావళి లో.

౭ వ - వధూప్రవేశ ప్రకరణము.

౧-౩౭. వధూప్రవేశ కాలనియమము.

శ్లో॥ వధూప్రవేశనం కార్యంపంచమే సప్తమేదినే ।
నవమేచ శుభేవారే సులగ్నేశశినోబలే ॥ ౧.

తా. వివాహమైన పిదపవధువు అత్తవారింటికి ప్రవేశించుట వధూప్రవేశమనబడును. దానిని వివాహదినము మొదలు ౫-౭-౯ ఈదినంబ్బులలో శుభవారమున శుభలగ్నమున చంద్రుడు బలిష్టుడై యుండగా చేయనగునని జ్యోతిర్నిబంధ వచనము.

శ్లో॥ ఆరభ్యోద్వాహదివసాత్సప్తమే వాప్యష్టమేదినే ।
వధూప్రవేశస్సం పత్త్యైదశమేథ సమేదినే ॥ ౨.

తా. వివాహదినము మొదలు ౬-౮-౧౦ ఈ మొదలగు సమదినంబులలో సంపదలభి వృద్ధికొఱకై వధూప్రవేశమును ఆచరింప నగునని నారద వచనము. పైవచనమున విషమదినంబులు చెప్పంబడె, ఈ వచనమున సమదినంబులు చెప్పంబడెనని సందేహించవలదు. ఎందు వల్లననిన ;—

శ్లో॥ వివాహమారభ్య వధూప్రవేశో ।
యుగ్మేదినే షోడశవాసరాంతరే ॥

ఊర్ధ్వంతతో బ్దే౭ యుజిపంచమాంతం ।
పునఃపరస్తాన్నియమోన చాస్తి ॥ 3.

తా. వివాహమైన పదునారు దినంబులవరకును, సమదినంబులలోను; పిమ్మట ౫ పిండ్లవరకును బేసి సంవత్సరములలోను, వధూప్రవేశము చేయనగును. ౫పిండ్లనునపిదప సరిబేసి నియమము లేకనే ఎప్పుడైనను సరియె, అని సంగ్రహవచనము. కావున ౧౬ దినంబులలోగా నైనచెప్పిన వచనంబులంబట్టి యథాను కూలముగా జరుపనగునని భావము.

శ్లో॥ వధూప్రవేశః ప్రథమేత్రవర్షే ।
తథాతృతీయే ప్యథపంచమేవా ॥
సూర్యేందుదేవేజ్యబలేన కుర్యా ।
త్పుంసో మునిర్గౌతమ ఆహ సత్యం ॥ ౫॥

తా. వధూప్రవేశమును ౧౬ దినము లతిక్రమించిన పిదప, మొదటి సంవత్సరమునను, అదితప్పిన మూడవయేటను, అదితప్పిన నైదవయేటను చేయనగును. ఎప్పుడుచేసినను పురుషునికి రవిచంద్ర గురుబలముగల కాలము ప్రశస్తము అని గౌతమముని చెప్పియుండును. అని వివాహపటల వచనము.

శ్లో॥ సమేవర్షే సమేమాసే యదినారీగృహం వ్రజేత్ ।
ఆయుష్యంహరతే భర్తు స్సానారీమరణం వ్రజేత్ ॥ ౬.

తా. ౧౬ దినము లతిక్రమించిన పిదప సరిసెలలలో నైనను, సంవత్సరమతిక్రమించిన పిదప సరియేండ్లలోను వధువు మగనియింటికి ప్రథమ

ప్రవేశము జేసెనేని, పతికిని ఆయుస్సు క్షయించును. తనకును హానిగల్గు నని నారద వచనము.

౧౨౪. వధూప్రవేశోచిత తిథివార నక్షత్రంబులు.

శ్లో॥ పౌష్ణాత్ర భాచ్చ శ్రవణాచ్చయుగ్మే।
హస్తత్రయే మూలమఘోత్తరాసు॥
పుష్యేచమైత్రేచ వధూప్రవేశో।
రిక్తేతరేవ్యక్త కుజేచశస్తం॥ ౬॥

తా. రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢా, ఉత్తరాభాద్ర, ఆశ్విని, పుష్యమి, హస్తచిత్ర, అనూరాధ, రేవతి, మృగశిర, శ్రవణ, ధనిష్ఠ, మూల — ఈ నక్షత్రంబులును; చవితి, నవమి, చతుర్దశి, తప్పతక్కిన తిథులును; ఆదిత్యాం గారక వారంబులు తప్పతక్కిన వారంబులును; వధూప్రవేశమునకు ప్రశస్తంబులయినవి.

౧౨౫. వివాహానంతరమునందు వధువు యొక్క పిత్రాదిగృహనివేశఫలంబులు.

శ్లో॥ ఉద్వాహోత్పత్తిథమే ళుచౌయదివసేద్భర్తృగ్రహేకన్యకా।
హన్యాత్తజ్జననీంతథేనిజతనుం జ్యేష్ఠేపతిజ్యేష్ఠకం॥
సాష్టేచశ్వశురం పతించమలినే మైత్రేస్వపిత్రాలయే।
తిష్ఠంతీపితరం నిహంతి నభయంతేషామభావేభవేత్॥

తా, పెండ్లియైన పిదప—తొలియాషాఢ మాసమున మగనింట నిన సించిన నామగుప అత్తనుచంపును. మొదటిజ్యేష్ఠ మాసమున మగనింటనుం డిన తానేచచ్చును. తొలిజ్యేష్ఠమున మగనింట నుండిన భావగారిని చంపును. తొలిపౌషమునందు మగనియింటనుండిన మామగారిని చంపును. తొలియధిక మాసమున మగని యింటనుండిన పతినిచంపును. తొలిచైత్రమున పుట్టినింట నుండిన తండ్రిని చంపును. (ఆయాఫలంబులు మరల నామాసము వచ్చు నంతలోనని రియుంగనగు.) కావున నానెలలు తక్కినకాలంబు నిర్భయం బుగానుండును. అని ముహూర్త మార్తాండ వచనము.

౧౨౬. ద్విరాగమ విచారము.

శ్లో॥ చరేదథోజహాయనే ఘటాళిమేషగే రవౌ ।
రవీజ్య శుద్ధియోగతశ్శు భగ్రహస్య వాసరే ॥
నృయుగ్మమీనకన్యకా తులావృషే ఽలగ్నకే ।
ద్విరాగమం లఘుద్రువేచరే ప్రవేమృదూడుభిః ॥ ౮॥

తా. మొదట నప వధూప్రవేశమయిన పిదప, మరల పుట్టినింట పోయి యథేష్టముగా చిరకాలము నిలచి నమగువ రండవతూరి వెనిమి టింటికి వచ్చుట ద్విరాగమం బనబడును. బేసి సంవత్సరమున కుంభపృశ్చిక మేషంబులలో రవియుండగా, పురుషునికి రవిగురు బలముగల్గి యుండగా, శుభవారములలో, మిథునమీన కన్యాతులా వృషభలగ్నంబులలో, శుభ దృష్టిగాని శుభయోగముగాని గల్గియుండగా, చరమృదు ద్రువలఘునక్షత్రం బులలోను మూలలోను, మగనియింటికి వచ్చి చేరవలయును.

౧౩౭. వధూప్రవేశమున లగ్నశుద్ధి.

శ్లో॥ ఉపచయగతే జీవే భృగౌ కేంద్రము పాగతే ।
శుద్ధేలగ్నే శుభాక్రాంతే గం తవ్యంభర్తృ మందిరం ॥

తా. 3 లో గురుడు, కేంద్రమున శుక్రుడు, నుండగా శుద్ధలగ్న మున శుభగ్రహ యోగమున్నప్పుడు వధూప్రవేశము తగునని బాదరాయణ వచనము.

౧౩౮. గురుశుక్రాస్త సంముఖ శుక్రదోషములు.

శ్లో॥ అస్తంగతేభృగోరి పుత్రేతథా సంముఖమాగతే ।
నష్టేజీవేనిరంశౌవానై వ సంచాలయేద్వధూం ॥ ౧౦॥
గర్భిణ్యాబాలకే నాపి నవ వధ్వాద్విరాగమే ।
పదమేకంనగంతవ్యం శుక్రేసంముఖ దక్షిణే ॥ ౧౧॥
గుర్వినేనవతే గర్భంబాలో వామరణంవ్రజేత్ ।
నవావధూర్భవేద్వంధ్యా శుక్రేసంముఖ దక్షిణే॥ ౧౨.

తా. శుక్రుడస్తంగతుడై యుండగా, శుక్రుడు సంముఖుడై యుండ గాను, గురుడస్తంగతుడై యుండగాను, వధూప్రవేశము తగదు; గర్భిణి యును వెడలరాదు; చంటి బిడ్డతల్లియును వెడలదగదు ; ద్విరాగమంబు కూడదు; గర్భిణి వెడలిన గర్భస్రావమగును ; బిడ్డతల్లి వెడలిన బిడ్డకు హాని; నవ వధువు నొడ్డాలగును ; కావున సంముఖ శుక్రుడుతగదు. అనినశుక్రుడు పశ్చిమదిక్కులలో నుదయించి యున్నప్పుడు పూర్వోత్తర దిక్కులకును; తూర్పు

నసుదయించి యుండిన దక్షిణ పశ్చిమ దిక్కు-లఘ్నను వెడల వచ్చునని ఫలితాంశము. అని నారదవచనంబులు.

౧౩౯. ప్రతిశుక్ర దోషాపవాదము.

శ్లో॥ ఏకగ్రామేపురేవాపి దుర్భిక్షే రాష్ట్రవిప్లవే।
వివాహేతీర్థయాత్రాయాం ప్రతిశుక్రో నదుష్యతి॥ ౧౩ ॥

తా. ఒక గ్రామమునను, పురమునను, దుర్భిక్షము వచ్చియున్నప్పుడును, రాజకీయబాధగల్గినప్పుడును, వివాహోద్దేశ యాత్రయందును, తీర్థయాత్రలలోను, సమ్ముఖ శుక్రదోషములేదని బాదరాయణ వచనము.

౧౩౦. ప్రౌఢస్త్రీకి గోత్రబలముచే సంముఖశుక్రదోషములేదు.

శ్లో॥ పిత్ర్యేగృహేచేత్కుల పుష్పసంభవే।
స్త్రీణాంనదోషే ప్రతిశుక్ర సంభవే॥
భృంగ్వంగిరోవత్స వసిష్ఠకశ్యపా।
త్రీణాంభరద్వాజమునేశ కులేతథా ॥ ౧౪ ॥

తా. తండ్రియింటిలోపిల్ల ప్రౌఢయైనపిదప వధూ ప్రవేశమగునట్లయిన, భృగ్వంగిరోవత్సాది గోత్రముల వారికి సమ్ముఖ శుక్రదోషములేదని ముహూర్తచింతామణి వచనము.

ఇట్లు ముహూర్త రత్నావళీ గ్రంథమునందు
౭వ-వధూప్రవేశ ప్రకరణముపూర్ణము.

సంపత్ కుమార్ మేడవరపు

ముహూర్తరత్నావళిలో రవ-అగ్న్యాధాన ప్రకరణము.

అవతారిక—"శ్లో॥ అగ్న్యాధానం దారకాలేవిధేయం।
కైశ్చిత్పోక్తం తచ్చదాయాద్యకాలే "=పెండ్లిచేసి
కొనినప్పుడే అగ్న్యాధానమును చేయవలెను. కొందఱు దాయభాగవిభాగ
కాలమున నారంభించెదరు అని మహేశ్వర వచనము చెప్పుచున్నది.
"యావజ్జీవం హోష్యామి" =బ్రతికియున్నంతవరకు అగ్నినారాధించెదనని
పెండ్లిచేసి కొందురుగాని, ఆప్రతిజ్ఞను నాడేమరచి. అగ్న్యాధానస్వరూ
పమునే విచారించక జీవితకాలమును కొల్లబెట్టుచుండెడు ఇకార్లపు బ్రా
హ్మణులగతియేమో; ఏమిమతములో, ఎట్టిభక్తులో, ఎవ్విధ భజనలో అ
రచేతిలోని వైకుంఠమువలె తామె ముక్తి సోపానము నెక్కినట్లు విర్రవీగు
చుండుట డాంభిక లోకవ్యవహారమై బరగుచున్నది. ఇదియే కలివైభవ
ము. కావున దానివిషయమై విచారంబే అనవసరంబైనను, శాస్త్రీయ
వ్యాదనుల్లంఘించచాలక యిచ్చట తత్పరికరణము సంగ్రహముగా నిరూ
పింపఁబడును.

శ్రుతి—యదహరేవైనంశ్రద్ధోపరమేత్తదహరేవావదధ్యాత్॥

సూత్రము—సోమేనయష్ట్వామాగ్నేయం చర్తుం ప్రతీక్ష్యేన్నక్షత్రం.

తా॥ శ్రద్ధగల్గినప్పుడే ఆధానాదులను ఆచరింపనగును. అను శ్రుతి స్మృతులచేత ముహూర్త నిబంధమేలేదు. అనిన నుక్తకాలమయిన వివాహము దాయభాగము వసంతశరదాదికాలములు వీట్లలో నక్కరలేదు. అటుగాక వైదికకాల నియమమును అతిక్రమించి,ఇచ్చవచ్చినప్పుడు అగ్న్యాధానమును చేయవలయునన్న మునులుచెప్పిన సంహితలలోని జ్యోతిశ్శాస్త్ర ముహూర్తవిధి ననుసరింపనగును.

౧౩౧. ఉత్తరాయణ ప్రాశస్త్యము.

శ్లో॥ గృహ ప్రవేశవైవాహ ప్రతిష్ఠామాంజి బంధనం ।
మఖాదిమంగళం కర్మవిధేయం చోత్తరాయణే ॥ ౧ ॥

తా। ఉపనయనము, గృహప్రవేశము, వివాహము, దేవప్రతిష్ఠ, అగ్న్యాధానాదులు, ఈమంగళ కర్మలకన్నిటికిని ఉత్తరాయణము ప్రశస్తమని నారదవచనము.

౧౩౨. అగ్న్యాధానోచిత నక్షత్రంబులు.

శ్లో॥ ప్రాజాపత్యే పూషభేసద్వైదే వే ।
పుష్యే జ్యేష్ఠాస్వైందవే కృత్తికాసు ॥
అగ్న్యాధానం హ్యుత్తరాణాం త్రయేపి ।
శ్రేష్ఠం ప్రోక్తం ప్రాజ్ఞనైః విప్రముఖ్యైః ॥ ౨ ॥

తా॥ విశాఖ, రేవతి, రోహిణి, పుష్యమి, జ్యేష్ఠ, మృగశిర, కృత్తిక ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, వీట్లలో అగ్న్యాధానాదులు కర్తవ్యంబులని ప్రాచీనాచార్యులు సంమతించినట్లు శ్రీపత్యాచార్యవచనము.

౧౩౩. అగ్న్యాధానమునందు వర్జ్యదోషములు.

శ్లో॥ కుజేందుజీవైరిపురాశిసంస్థైః ।
పరాజితైర్నీచ గృహోపగైర్వా ॥
అస్తంగతైర్వాపి పరిగ్రహంయది ।
కరోతిహాస్యం విదుషాం సయాతి ॥ 3 ॥

తా॥ చంద్ర కుజగురువులు శత్రుక్షేత్ర గతులుగా నుండరాదు; సమాగమ యుద్ధంబులలో నోడియుండరాదు; నీచక్షేత్ర గతులుగానుండరాదు; అస్తంగతులుకాకూడదు; అట్టికాలంబున అగ్న్యాధానమును చేసినవాడు పండిత హాస్యమునకు పాత్రుడగును, అనిన శ్రేష్టుండగును. కావున కుజచంద్ర గురువులు బలిష్ఠులై యుండవలయునని రత్నమాలావచనము.

౧౩౪. అగ్న్యాధాన లగ్నశుద్ధి.

శ్లో॥ నక్రేవిలగ్నేంబుచరే ఘటేవా ।
తదంశకేవా ప్యథవా శకాంకే ॥
ఆధానకాలే ద్విజ పుంగవానాం ।
జాతేపి నిర్వాణము పైతిసిద్ధిం ॥ ౪ ॥

తా॥ మకర మీన కుంభలగ్నములు, తన్నవాంశలు, వాట్లలో చంద్రుడుండుటయును, ఆధానకాలమునకు ప్రశస్తముకాదు. అట్టి సమయంబున నారంభించిన నగ్ని చల్లారిపోవును. అని శ్రీపతి వచనము.

శ్లో॥ త్రికోణకేంద్రోపచయేషు సూర్యే ।
బృహస్పతౌ శీతకరే కుజేవా ॥
శేషగ్రహేషూపచయే స్థితేషు ।
ధూమధ్వజోత్పాదన మామనంతి ॥ ౪ ॥

తా॥ రవి కుజ చంద్ర గురువులు ౧-౪-౫-౭-౧౦ స్థానంబుల లోను, తక్కినవారు 3-౬-౧౧ లో నుండగా నగ్న్యాధానమునకు ప్రశస్తమని శ్రీపతివచనము.

శ్లో। యస్యైవాధానలగ్నస్థం చంద్రదేవాభ్రగునందనే ।
ఉపైతితస్యజాతోగ్నిర్న్యర్వాణం సతతంజ్వలత్ ॥ ౬ ॥
పంచాంగశుద్ధిదివసే చంద్రతారాబలాన్వితే ।
చంద్రేశుద్ధియుతేలగ్నే చాష్టమోదయవర్జితే ॥ ౭ ॥

తా॥ ఆధానలగ్నమున చంద్రుడునుండరాదు. శుక్రుడు నుండరాదు. చంద్రతారాబలయుక్తమయిన పంచాంగ శుద్ధి దినంబున శుద్ధిగల లగ్నమున ౮ లో నేగ్రహమును లేనపుడు ఆధానమునకు మంచిదని కశ్యపవచనంబులు.

౧౩౫. ఆధానలగ్నమునుండియూగయోగములు.

శ్లో॥ లగ్నస్థేచాపగేజీవే మేషేవాస్తకర్మగే ।
కుజేర్కత్రిషడాయస్థేచంద్రదేవాగ్ని జ్వలత్యలం ॥౮॥

తా॥ ఆధానసమయమున—౧ గురుడు ధనుర్లగ్నమయి, ఆలగ్న మందుండుట ; ౨ మేషము లగ్నమైదానియందు కుజుడుండుట ; ౩ లగ్న మునకు ౭ లో కుజుడుండుట ; ౪ లగ్నమునకు ౧౦ లో కుజుడుండుట ; ౫ చంద్రుడు ౩ ట నుండుట ; ౬ చంద్రు డారింటనుండుట ; ౭ చంద్రుడు ౧౧ లో నుండుట ; ౮ రవి ౩ లో నుండుట ; ౯ రవి ౬ లో నుండుట ; ౧౦ రవి ౧౧ లో నుండుట ;— ఇట్లు ౧౦ యోగంబులు, వీట్లలో నాధా నము చేసినవారు, యజ్ఞయాగాది క్రతువుల నాచరించెదరని కశ్యప వచ నము తెలుపుచున్నది.

ఇట్లు ముహూర్తరత్నావళి గ్రంథమునందు.

౨వ - అగ్న్యాధాన ప్రకరణము.

ముహూర్తరత్నావళిలో ౨వ-రాజాభిషేకప్రకరణము.

౧౩౬. రాజాభిషేకోచిత సమయనిచారము.

శ్లో॥ అథాతస్సం ప్రవక్ష్యామి భూపానామభిషేచనం ।
సామ్యాయనేసితేజీవే నాస్తగేనచవృద్ధగే ॥ ౧ ॥

తా॥ ఉత్తరాయణంబునను, గురుశుక్రుల స్తంగతులు కానప్పుడును, వార్ధక్యము నందనప్పుడును రాజాభిషేకము తగునని కశ్యపవచనము.

శ్లో॥ మృతేరాజ్ఞి నకాలస్యనియమోత్ర విధీయతే ।
నృపాభిషేకరి కర్తవ్యోదైవజ్ఞేన పురోధసా ॥ 2 ॥

తా॥ ముసలిరాజు పోయినపుడు పుత్రాదులకు కాలాంతర ప్రతీక్ష లో దోషములు సంభవించుచున్న, ఏగుణ దోషంబులను విచారించక వెంటనే పట్టాభిషేకము కర్తవ్యమై యుండునని దైవజ్ఞమనోహరవచనము

132. పట్టాభిషేకసమయగ్రహ స్థితివిచారము.

శ్లో॥ మూలత్రికోణ స్వగృహోచ్చమిత్ర ।
గృహస్థితైర్వాపితదంశసంస్థరి ॥
శుభేవిలగ్నేసతతం గ్రహేంద్రారి ।
దిశంతిలక్ష్మీం విపులాంచకీర్తిం ॥ 3 ॥
స్వనీచగై శ్శత్రుగృహస్థితైశ్చ ।
తదంశసంస్థైరి స్వగృహోపగైర్వా ॥
పాపోదయేశోకభయంత్వకీర్తిం ।
దిశంతిరాజ్ఞాం భృశమంతరాయం ॥ 4 ॥

తా॥ శుభలగ్నమునందు మూలత్రికోణంబులలోనో మిత్రక్షేత్రంబుల లోనో స్వక్షేత్రంబులలోనో ఉచ్చక్షేత్రంబులలోనో తుదకు తత్తదంశ లలోనో గ్రహములందును బలిష్ఠులై యుండగా పట్టాభిషేకము జరిగితే గ్రహంబులు మహాసామ్రాజ్యమును విస్తారమయిన కీర్తిని కాపాడుచుండు

రు, అట్లు, లేక దానికి వ్యతిరిక్తముగా నీచ శత్రుక్షేత్రగతులలో తదంశస్థితులలో అయ్యుండినను; లగ్నమున పాపగ్రహమున్నను; రాజులకు విఘ్నంబును అపకీర్తిని దుఃఖభయంబును కలుగజేయుదురని వసిష్ఠ వచనంబులు పలుకుచున్నవి.

శ్లో॥ అధానజన్మే శదశాధినాథ ।
భవీందుభౌమేజ్యసి తైర్బలిష్ఠైః॥
ఊత్పాతదోషాది వివర్జితేషు ।
పదంస్థిరం స్యాచ్చనరాధిపానాం ॥ ౫ ॥

తా॥ పట్టాభిషేక లగ్న జన్మలగ్నముల కధిపతులును, జాతకమున నుసరించి తత్కాల దశావిదశాధిపతులును, రవి చంద్రాంగారక గురువులును, బలవంతులై యుండగా; ఉత్పాతాది దోషంబులు లేని సమయమునందు; పట్టాభిషేకము జరిగి నారాజ్యపదవి స్థిరముగా నుండునని యిను వసిష్ఠ వచనము.

శ్లో॥ త్రికోణకేంద్రత్రిధనేషు సౌమ్యైః ।
త్రిషష్ఠలాభర్క్షగతైశ్చ పాపైః ॥
షష్ఠాష్టలగ్న వ్యయవర్జితేన ।
చంద్రేణరాజ్ఞాం శుభదోభిషేకః ॥ ౬ ॥

తా॥ లగ్నమునకు ౧-౩-౩-౪-౫-౭-౯-౧౦ లోశుభగ్రహంబులును, ౬-౩-౧౧-లో పాపగ్రహంబులును; ౬-౮-౧౨-౯తిలో చంద్రుడులేకయుం

మంటి యనగా తక్కిన స్థానములలో నుండునప్పుడును, రాజులకభిషేకము శుభప్రదంబనియును వసిష్ఠ వచనము.

౧౩౮. రాజాభిషేకోచిత నక్షత్రంబులు.

శ్లో॥ ఉత్తరాత్రయమైత్రేంద్ర ధాతృచంద్రకరోడుషు ।
సశ్రుత్యశ్వీజ్యపౌష్ణేషు కుర్యాద్రాజాభిషేచనం ॥ 2 ॥

తా॥ ఆశ్విని, పుష్యమి, హస్త, శ్రవణము, ధనిష్ఠ, మృగశిర, చిత్ర అనూరాధ, రేవతి, రోహిణి, ఉత్తర, ఉత్తరాభాద్ర, ఉత్తరాషాఢలు;- ఇవి రాజాభిషేకమునకు సముచితంబులయినవని వసిష్ఠవచనంబు.

౧౩౯. దోషగ్రహస్థితిఫలములు.

శ్లో॥ పాపగ్రహైరి స్వాంత్యగతైశ్చనిస్వా ।
రోగీ విలగ్నోపగతై ర్భవేత్సరి ॥
పదచ్యుతస్సప్తచతుర్థగైస్తు ।
పుత్రస్థితై స్సర్వసుతై ర్విహీనరి ॥ ౮ ॥

తా॥ పాపగ్రహములు పట్టాభిషేకసమయమున లగ్నమునకు ౧౨ లో నుండిన దరిద్రుండగును. లగ్నమునుండిన రోగమునగలవాడగును. ౪-౭ లో నుండిన రాజ్య పద భ్రష్టుండగును. ౫లోనుండిన పుత్రులులేకయోపుత్రులచే విడ నాడ బడియోయు నుక్తిఖించు ననియును వసిష్ఠవచనము.

౧౪౦. సంపత్స్థైర్యకర యోగములు.

శ్లో॥ యస్యాభిషేకే పురుహూతమంత్రీ ।
లగ్నేత్రికోణేయది వా భవేత్సరిః ॥
షష్ఠారికుజారికర్మగతశ్చ శుక్రః ।
సమోద తేవిక్ర మలాజ్యలక్ష్మ్యా ॥ ౯ ॥

తా॥ గురుడు ౧-౫-౯ లోనుండి, ౬ లో కుజుండు నుండి ౧౦ లో శుక్రుడునుండి ఆలగ్నమున పట్టాభిషేకమనందిన మహారాజు అఖండ సామ్రాజ్యముతో మహాపరాక్రమశాలియై యొప్పుచుండును. అని వసిష్ఠ ప్రోక్త యోగమిదియొకటి.

శ్లో॥ త్రిలాభస్థశ్శనిస్సూర్య శ్చతుర్థేవాంబరే గురుః ।
యస్యాభిషేకరి క్రియతేత్రతస్య మహీస్థిరా ॥ ౧౦ ॥

తా॥ 3 లోనో ౧౧లోనో సూర్యుడును శనియును; ర లోనో ౧౦లోనోగురుండును; ఉండగా పట్టాభిషేకము జరిగిన నారాజునకు సామ్రాజ్యముస్థిరము గానుండునని కశ్యపప్రోక్తయోగమిదియొకటి.

ఇట్లు, ముహూర్త రత్నావళిలో.

౯ వ - రాజాభిషేక ప్రకరణంబు.

ముహూర్తరత్నావళిలో.

౧౦వ. యాత్రాప్రకరణము.

౧౪౧. యాత్రాస్వరూప విచారము.

శ్లో॥ పరవిషయే విజయార్థం ।
గంతుర్యాత్రాతు సమరవిజయాఖ్యా ॥
నిఖిలాపరయాత్రాయా ।
స్సామాన్యాసా భవేద్ద్వివిధా ॥ ౧ ॥
కథితతిథివాసరర్క్షై ।
స్వభిమతఫలదా భవేచ్చ సామాన్యా ॥
సమరాహ్వయాచ యాత్రా ।
యోగవిలగ్నతిథి శేయోగేషు ॥ ౨ ॥

తా. శత్రుదేశమునందు జయముకొఱకై పోవువాని యాత్రకు విజయయాత్రయనిపేరు. తక్కిన సమస్తయాత్రలకును సామాన్యయాత్రయని పేరు. ఇట్లు యాత్రయనగా ప్రయాణమనునది రెండు తెఱంగులుగానున్నది. ఇందు సామాన్యయాత్రయనునది ప్రయాణవిషయమై సంహితలలో చెప్పంబడిన తిథివార నక్షత్రంబులలో నిష్టఫలప్రాప్తి గల్గును. ఇక విజ

యయాత్రయునది నృపుని యోగంబులంబట్టియు, ప్రయాణవిషయకంబగు సంహితలలో చెప్పబడిన విశేష యోగంబులం బట్టియును తత్కాలలగ్నబలంబు ననుసరించియును గ్రాహ్యముగానున్నది. అని వసిష్ఠవచనంబులు.

౧౪౨. రాజప్రయాణ ముఖ్యత్వము.

శ్లో॥ సుగుణయుతానాంరాజ్ఞాం ।
కథయామి విధాన మత్రయాత్రాయాం ।
జాతక మవలోక్య వదే ।
త్ఫలసిద్ధిస్త్వన్య థా మృషా భవతి ॥ 3 ॥

తా. శత్రువులు తప్ప తక్కిన సమస్తప్రాణులకును రాజు హితుడగుటచేత నృపునికి చెప్పబోవు సమస్త శుభాశుభ సముదాయంబు సకల శిష్ట సంమతంబగుటవలన తద్విధానము ఈయాత్రాప్రకరణంబున చెప్పంబడుచున్నది. అయిన జాతకము నవలోకించి, ప్రయాణ కాలౌచిత్య ఫలంబులను చెప్పందగును. లేనిచో సంతయు దుర్బలమగుననియు వసిష్ఠవచనము.

౧౪౩. ప్రబలయాత్రలలో విశేషము.

శ్లో॥ తస్మాన్న్పపరి కుసుమపుష్పఫలాగ్రహస్తరి ।
స్నాస్తరి ప్రణమ్య రవయే హరిదిజ్ముఖస్థరి ॥
హోరాంగశాస్త్రకుశలాస్త్రిరిశ్చ ।
సంగృహ్యాదైవగణ కాన్సకృదేవపృచ్ఛేత్ ॥ ౪ ॥

శ్లో॥ అథనృపతిసమీపే దైవవి త్పృష్టమాత్రే ।
ఫలముపయనిమిత్తైస్తర్క-యేచ్ఛాస్త్రదృష్ట్యా ॥
నదసినదితివాచ్యం యద్యపిస్యాచ్చనిష్టం ।
స్ఫుటమపికథనీయం మంత్రిణేభూభుజేవా ॥ ౫౫ ॥

తా. అందువల్లనగాని, రాజకీయ దుష్టాదుష్ట ఫలంబులు ప్రాణులకంటికిని పట్టునుగాన, నందభ్యము వచ్చినప్పుడు రాజైనవాడు శూర్పుగా శూర్పుండి ఫలపుష్పంబులను చేతబూని సూర్యునికి నమస్కరించి, ఆ ప్రశ్నలను గణితజ్ఞులను హోరాశాస్త్రము నందు నేర్పరులను అగు వారిని పిలుపించి, ఒకేమారు ప్రశ్నజేయనగును. పిమ్మట దైవజ్ఞుండైనవాడు మాత్రము రాజసన్నిధిలో శాస్త్ర లక్ష్యముచేత లగ్నాది నిమిత్తంబులలో ఫలమును చక్కగా నూహింపవలయును. అయితే ఒకవేళ అనిష్టఫలమున్నను సభలోనంతరూ బాగుగా నున్నదని పలుకనగును. రాజుతోనైనను మంత్రితోనైనను యథార్థవిషయముగా రహస్యముగా నెఱుకజేయ వలయును. అనివరాహమిహిరవచనము. (ఇప్పటికి నిట్టిపద్ధతులు గ్రంథములలోనె నెఱుంగవలసివచ్చె. ఎచ్చటనైనను దైవజ్ఞులున్నను రాజులు నపరాగరికులై, కలివైభవమున చిక్కిపోవుటచేత జీర్ణమంగే సుభాషితంబన్నట్లు విద్యలు నశించుచువచ్చె. కావున నివిమొదలగు విశేష విచారముజూపు శాస్త్రవచన ముదాయంబును ఇప్పుస్తకమున విపులంబుగా గ్రాయుటమాని; లోకుల కుపయోగించుటకు తగినంత సంగ్రహింపంబడి యున్నది.)

౧౫౫. జాతకానుగుణ ముహూర్తము ఫలకారి.

శ్లో॥ జన్మరాశేర్లగ్నగతే తదీశేవాపిలగ్నగే ।
అభీష్టఫలదా యాత్రా రాశీశశ్చేచ్ఛుభగ్రహరి ॥ ౬ ॥

జన్మలగ్నేలగ్నగతే తదీశేవాపిలగ్నగే ।
అథలాభప్రదాయాత్రా లగ్నేశశ్చేచ్ఛుభగ్రహరి ॥ ౭ ॥

జన్మరాశివిలగ్నాభ్యాం లగ్నేవోపచయేగృహే ।
సంపూర్ణఫలదాయాత్రా తదైవవిజయప్రదా ॥ ౮ ।

తా. ఎవఁడు ప్రయాణము చేయవలయునో, వాని జనకాలమున చంద్రుడుండెడు రాశిజన్మ రాశియనఁబడును ; ఆజన్మరాశియే ప్రయాణలగ్నమైనను ; ఆజన్మరాశ్యధిపతి ప్రయాణలగ్నమునందున్నను ; ఆగ్రహము శుభుఁడుగానుండిన నయ్యాత్ర యిష్టార్థము నిచ్చునదియగును. మఱియును; జన్మకాలమునందలి లగ్నమే ప్రయాణలగ్నమైనను; ఆలగ్నేశుఁడు ప్రయాణలగ్నమునందున్నను; ఆలగ్నపతిశుభగ్రహముగా నుండినయెడల ఆప్రయాణము లాభమునిచ్చును. మఱియును ; జన్మరాశికిగాని జన్మలగ్నమునకుగాని ప్రయాణలగ్నము ఉపచయమనగా మూడవరాశిగానుండిన నాప్రయాణము విజయప్రదంబుగా సంపూర్ణఫలము నిచ్చునని యీయను వసిష్ఠవచనంబులు. (జన్మకాలకుండలి లేనప్పుడు ప్రశ్నకాలముమీఁద శుభాశుభ పరిజ్ఞానము చెప్పఁబడినది) అది ప్రశ్నరత్నావళిలో గ్రాహ్యము.

౧౪౫. రవినిఁబట్టి ప్రయాణోత్తమ మధ్యమాధమంబులు.

శ్లో॥ యాత్రాజసింహతు రగోపగతేవరిష్ఠా ।
మధ్యాశనైశ్చరబుధోశన సాంగ్యహోషు ॥
భానౌకుళీరఋషవృశ్చికగేతిదీర్ఘా ।
శస్తస్తుదేవలమతేఽధ్వనిపృష్ఠగోఽర్కఃి ॥ ౯ ॥

తా. సూర్యుడు మేష సింహ ధనుస్సులలోనుండగా చేయుప్రయాణంబు శ్రేష్ఠమైనది ; అసగా శుభఫలప్రదంబు. మిథునకన్యా వృషభతులా మకర కుంభంబులలో రవియుండగా ప్రయాణము మధ్యమంబు ; అశుభఫల ప్రదంబుకాదని భావము. కర్కివృశ్చిక మీనంబులలో రవియుండగా నగు ప్రయాణము అతి దీర్ఘంబు ; అనిన హీనఫలదాయకంబని భావము. ప్రయాణమున సూర్యుండు పృష్ఠమునందుండుట శుభమని దేవలమతము, అని అల్లాచార్య వచనము.

౧౪౬. పృష్ఠగార్క నిర్ణయము.

శ్లో॥ లగ్నస్థేవరుణాశాం ।
హిబుకస్థేదక్షిణాం రవౌ యాయాత్ ।
నవ్తమగే పూర్వాశాం ॥
మేషూరణసంస్థితే సామ్యాత్ ॥ ౧౦ ॥

తా. ప్రయాణలగ్నమునందు రవియుండగా పడమటకును ; రలో సూర్యుడుండిన దక్షిణదిక్కునకును ; ఒలో రవియన్న తూర్పునకును ;

౧౦లో రవియుంశే ఈశత్తరంబునకును ; పశుగణము జేయనగునని దేవల వచనము. (ఇచ్చట—౭-౮-౩లోనున్న నైరుత్యమునకును ; ౫-౬-౬లోనున్న ఆగ్నేయంబునకును; ౮-౯లోనున్న ఈశాన్యంబునకును; ౧౧-౧౩లోనున్న వాయవ్యమునకును జననగునని భావంబు.)

౧౫౭. వసిష్ఠోక్త ప్రయాణ తిథిఫలంబు.

శ్లో॥ వశిష్ఠపక్షే ప్రతిపత్ప్రియాణే ।
భంగప్రదా వా నిధనప్రదావా ।
యశస్కరీ భూరిధన ప్రదాచ ।
యా పంచమీ మృత్యుకరీ చ షష్ఠీ ॥ ౧౧ ॥

శ్లో॥ సప్తమీ విజయదా హ్యథాష్టమీ ।
శోకదుఃఖి భయదా మయప్రదా ॥
నవదుఃఖి శమనీ యశస్కరీ ।
లాభదాచ దశమీ నిరంతరం ॥ ౧౨ ॥

శ్లో॥ పశుప్రదా మానకరీసుగంధ ।
రక్తాంబరానేక శుభప్రదాస్యాత్ ॥
ఏకాదశీ చిత్ర మృగప్రభూతా ।
ధాన్యాకరాహ్యుత్త మవస్తుదా స్యాత్ ॥ ౧౩ ॥

శ్లో॥ భూరి భూతి నాశినీ । భూరి కర్మ హారిణీ ॥
భూరిభీతి దాయినీ । ద్వాదశీ ప్రభంగదా ॥ ౧౪ ॥

శ్లో॥ త్రయోదశీసు భోగదా । విపక్ష పక్ష నాశినీ ॥
వినాశదాథ పూర్ణిమా । యశశ్చి తృయం కరోత్యమా ॥

తా. శుక్లపక్షమున ప్రాగ్యామిలో ప్రయాణము చంద్రుడతిక్షీణంబుగాన భంగమునిచ్చును ; ఒకవేళ చంద్రుండుదయించకయుండిన మరణమునేఇచ్చును. (" ప్రతిపత్ను ప్రయాతానాం సిద్ధిరేవ నసంశయః=" పాడ్యమిలో ప్రయాణముచేయువారికి ఉద్దేశములు నెరవేరుచుండును. అనువచనము కృష్ణప్రతిపత్తు నిగ్రహింపనగును విదియ తిదియలు మేలనియును చవితిచేటనియును " పష్ఠ్యష్టమీద్వాదశికా రిక్తామావర్జితాసుచ । యాత్రా శుక్లప్రతిపది నిషనాయభవేదితి " అనునారద వచనంబు ననుసరించి గ్రాహ్యము.) ఇంక పంచమి ధనకీర్తులనిచ్చును. షష్ఠి మృత్యుప్రదంబు. నప్తమి విజయమునిచ్చును, అష్టమి భయరోగ దుఃఖములనిచ్చును. చవతివలె నవమియును చేటు, దశమి యెప్పుడును దుఃఖములనణచి కీర్తిలాభంబులనిచ్చును. ఏకాదశి పశులాభమును మానరక్షణమును పరిమళవస్త్రాంబులను ఇచ్చేపలుతెఱంగులలో మంచిది. అది చిత్ర మృగశిర నక్షత్రంబులలో నారంభించిన యేకాదశియైనచో మేలయిన వస్తువులనిచ్చును. ఇంక ద్వాదశిలో పశులుచెడును, సంపదపోవును, అధిక భయమగును, అవమానముగల్గును. త్రయోదశి సుఖ ప్రదమయినది. చతుర్దశి శత్రుపక్షమును ధ్వంసముచేయునట్టిది. పున్నమ నాశకరము. అమావాస్య కీర్తిని నాశముచేయుచుండును.

౧౪౮. ప్రయాణోత్తమాధమమధ్యమ నక్షత్రంబులు.

శ్లో॥ పౌష్ణద్వ్యాదిత్య కరేజ్యమిత్ర ।
మిందుర్వరి ఢాసవభాని యాని ॥
శ్రేష్ఠాని యాత్రాసు న వైష్ణవభాని ।
ముక్తాన్వితి పంచాదిమ నప్తమాని ॥ ౧౬ ॥
త్రిస్తోత్తరా వారుణనైఋ తేంద్ర ।
పూర్వాత్రయం బ్రహ్మభయుగ్దశైవం ॥
మధ్యాని నైష్ఠాన్య నలానిలేశ ।
ద్విద్వైవచిత్రాహి మఖాంతకాని ॥ ౧౭ ॥

తా. అశ్విని, పునర్వసు, మృగశిర, అనురాధ, పుష్య రేవతి, హస్త, ధనిష్ఠ, శ్రవణము ;—ఈ ౯ నక్షత్రంబులు ప్రయాణమునకు మిక్కిలి ప్రశస్తంబులైనవి ఉత్తర, ఉపా, ఉభా, పూష, పూషా, పూభా, మూల శతతార జ్యేష్ఠ, రోహిణి;— ఈ ౧౦ నక్షత్రంబులు మధ్యమంబులు, కృత్తిక, స్వాతి, ఆర్ద్ర, విశాఖ, చిత్ర, ఆశ్లేష, మఖ, భరణి;—ఈ ౮ యాయనుఅనిష్టంబులైనవి. ౧-౩-౫-౭ తారలుపనికిరావు. అనివసిష్ఠవచనము.

౧౪౯. వారశూలలు

శ్లో॥ నమందేందుది నేప్రాచీం నవజేద్దక్షిణాం గురౌ ।
సితార్కయోర్న ప్రతీచీంనోదీచీం జ్ఞారయోరపి ॥౧౮॥

తా. సోమశని వారములలో ఊర్ధ్వనక్షును; గురువారమున దక్షిణమునకును; భానుశుక్రవారములలో పడమటనును; మంగళ బుధవారంబులలో నుత్తరమునకును; శూలవారలుగాన ప్రయాణము తగదని నారదవచనంబు.

౧౫౦. నక్షత్ర శూలలు.

శ్లో॥ పురుహూతదిశం పురందరర్క్షే ।
నైయాద్యామ్యదిశం త్వజాంఘ్రిధిష్ణ్యే ॥
జ్వలనాఖ్యదిశం పితామహర్క్షే ।
శూలాఖ్యాన్యథ సౌమ్యమర్యమర్క్షే ॥ ౧౯ ॥

తా. తూర్పుకు జ్యేష్ఠా నక్షత్రమునాడును; దక్షిణమునకు పూర్వాభాద్రనాడును; రోహిణినాడు పశ్చిమమునకును; ఉత్తర ఫల్గునినాడు ఉత్తరంబునకును; నక్షత్ర శూలలుగావున ప్రయాణముతగదని వసిష్ఠవచనము.

౧౫౧. శూలఫలములు.

శ్లో॥ శూలసంజ్ఞానిధిష్ణ్యాని శూలసంజ్ఞాశ్చ వాసరాః ।
యాయినాంమృత్యుదా శ్శీఘ్రమథవాచార్థహానిదాః ॥

తా. పైశూల నక్షత్రములనాడును వారములనాడును ప్రయాణము చేసితే మరణముతప్పదు; ఒకవేళ ప్రబల శుభయోగముండి తప్పినను ధనన్యూనము తప్పదని వసిష్ఠవచనంబు.

౧౫౨. వారశూల పరిహారంబు.

శ్లో॥ సూర్యవారేఘృతం ప్రాశ్యంసోమవారే పయస్తథా ।
గుడమంగారకేవారే బుధవారే తిలానపి ॥ ౬౧ ।
గురువారేదధి ప్రాశ్యం శుక్రవారేయవాగపి ।
మూషాభుక్త్వాశనేర్వారే గచ్ఛశూలేనదోషభాక్ ॥
తాంబూలం చందనం మృచ్చపుష్పం దధిఘృతంతిలాః ।
వారశూల హరాణ్యర్కా- ద్దానాద్ధారణతోఽదనాత్ ॥

తా. భానువారమున నెయ్యిని, సోమవారమున పాలును, మంగళవారమున బెల్లమును, బుధవారమున నూనెలను, గురువారమున పెరుగును, శుక్రవారమున గంజిని, శనివారమున మినుములను. భుజించిపోవుటలో శూలదోషము బాధించదు. మఱియు భానువారాదిగా, తాంబూలము చందనము మృత్తిక పుష్పము పెరుగు నెయ్యి తిలలు ; వారశూల పీడా పరిహారముగా దానంబులంజేసి, దేహమున ధరించియును తినియునుదోష పరిహారం బగునని గురువచనంబు.

౧౫౩. నక్షత్రంబులకు పూర్వాహ్ణాదికాల విశేషము.

శ్లో॥ స్థిరసాధారణదిగ్ధైర్య్యే : పూర్వాహ్ణేనైవగమనం సత్ ॥
గమనంనదారుణక్షేఽరి । దినదళసమయే నకార్య్యమశు
భంస్యాత్ ॥ ౬౨ ॥ తీక్ష్ణైర్నాపరవాసర । సమయే

మృదుభిర్మ్రాత్రిముఖే । ఉగ్రఖ్యైర్నిశిసమయే ।
చరధిష్ణ్యైరుషసి నక్షేష్టం ॥ ౨౫ ।

తా. పూర్వాహ్ణమున ధ్రువనక్షత్రంబులలోను మిశ్రనక్షత్రంబులలోను ; మధ్యాహ్నమున తీక్ష్ణనక్షత్రంబులలోను ; అపరాహ్ణంబున క్షిప్రనక్షత్రంబులలోను ; రాత్రిలో నుగ్రనక్షత్రంబులలోను ; ఉషఃకాలమున చరనక్షత్రంబులలోను ; రాజప్రయాణము తగదని వసిష్ఠవచనములు.

౧౫౮. ఆవశ్యకమున నక్షత్ర త్యాజ్య ఘటికలు.

శ్లో॥ నిష్ఫేష్వపిబుక్షేషు త్యక్త్వాదుష్టఘటీం క్రమాత్ ।
తదన్యాఘటికాగ్రాహ్య అవశ్యగమనేసతి ॥ ౨౬ ॥
భరణ్యాంసప్తఘటికా వహ్నిభేనైక వింశతిం ।
ఏకాదశఘటీం పిత్ర్యేత్రిపూర్వాసుచ షోడశ ॥ ౨౭ ॥
స్వాతీసార్పవిశాఖాసు జ్యేష్ఠాయాంచచతుర్దశ ।
వర్జయేచ్ఛేషఘటికాయాతు శుభఫలప్రదాం ॥ ౨౮ ॥

తా॥ ప్రయాణమునకుతగని నక్షత్రంబులలో నావశ్యకముగాచేయవలసిన ప్రయాణము తటస్థించినపుడు, ఆనక్షత్ర ప్రమాణఘటికలలో ఈచెప్పబోవు ఘటికలనువదలి తక్కిన ఘటికలలో ప్రయాణముచేసిన నదిశుభఫలప్రదంబుగానుండును. ఎట్లనిన;— భరణిలో ౭ గడియలు ; కృత్తికలో ౨౧ గడియలు ; మఖలో ౧౧ గడియలు ; పుబ్బపూర్వాషాఢ పూర్వాభాద్ర

లలో ౧౬ గడియలు; స్వాతిఆశ్లేషవిశాఖజ్యేష్ఠ వీట్లలో ౧౮ గడియలు, మొదటినుండి త్యాజ్యంబులు. తక్కినవిమంచివి.

౧౫౫. రాహుస్థితిచే మృతజీవ పక్షఫలము.

శ్లో॥ రాహుస్థితర్క్షాంతస్యాస్యం పుచ్ఛంపంచదశాంతతరి ।
తదేవకేతుర్విజ్ఞేయం సదారాహుంహి ప్రతీపగరి ॥ 29 ॥
త్రయోదశచదేయాని ధిష్ణ్యాన్యుభయ పార్శ్వయోరి।
ముఖభాగామృతేపక్షో జీవపక్షస్తు పృష్ఠగరి ॥ 30 ॥

తా॥ రాహువేనక్షత్రమున నుండునో ఆనక్షత్రము రాహుముఖనక్షత్రమనంబడును. వానికి ౧౫వ నక్షత్రము పుచ్ఛనక్షత్రంబు. అదియే కేతువనంబడును. ఎప్పుడునురాహువు వెనుకతసంచరించువాఁడు. ఇరుగెలంకులలోను ౧౩ డేసినక్షత్రంబులు, అనగాముఖ భాగంబున ౧౩ మృతపక్షంబనియును. పుచ్ఛభాగంబున ౧౩ జీవపక్షంబనియను గ్రహింపవలయునని పసిష్ఠవచనంబులు. ఇంకవీటిఫలమును స్వరోదయగ్రంథము తెలుపుచున్నది. ఎట్లనిన;—

శ్లో॥ జీవపక్షేక్షపాయాంథే మృతపక్షేరవౌతథా ।
తస్మిన్కాలేశుభాయాత్రావిపరీతాతు హానిదా ॥ 31 ॥
చంద్రాదిత్యోదయాహ్యుక్తా జీవపక్షేవ్యవస్థితౌ ।
తత్రక్షేమంజయోలాభోయాత్రాకాలేనసంశయరి॥ 32॥

మృతపక్షేయథాకాలే సంస్థితౌ చంద్రభాస్కరౌ ।
తదాహానిర్భయంభంగంమృత్యుర్యాత్రాఫలంమతం ॥

తా॥ జీవపక్షమునందు చంద్రుండున్న, మృతపక్షంబున రవియునుండగాచేసెడు ప్రయాణము శుభకరము. జీవపక్షమునరవియును, మృతపక్షమునచంద్రుండునుండగాచేయుప్రయాణము హానినిచ్చును. మఱియు ; చంద్రసూర్యులిరువురును జీవపక్షమునసే ఉండినసప్పటి ప్రయాణంబు క్షేమప్రదము, లాభమునిచ్చును, జయకరంబునగును. అట్లే ఇరువురును మృతపక్షంబుననుండినచో నప్పటి ప్రయాణము భయాపజయమృత్యు ప్రదంబై యుండునని ఫలంబు.

౧౫౬. అకులకులాకుల చక్రము.

శ్లో॥ ద్వితీయాదశమీషష్ఠీకులాకులముదా హృతాగ్ ।
విషమాఅకులాస్సర్వాఃశేషాశ్చతిథయఃకులాఃు ॥ 3౮॥
రవిశ్చంద్రోగురు స్సూరిశ్చత్వారోహ్యా కులామతాఃు ।
భౌమశుక్రాకులాఖ్యాచబుధవారఃు కులాకులఃు ॥ 3౯ ॥

శ్లో॥ వారుణార్ద్రాభి జిన్మూలం కులాకులముదీరితం ।
కులానిమాస ధిష్ణ్యాని శేషభాన్యకులానితు ॥ 3౬ ॥
తిథావాశేచ నక్షత్రే అకులే యాయినోజయఃు ।
కులాఖ్యేస్థాయినో జ్ఞేయస్సంధిశ్చైవ కులాకులే ॥ 3౭ ॥

తా. విదియ-దశమి-పష్ఠి-ఇవి 3ను కులాకులంబులు. ౧-3-౫-౭-౯ ౧౧-౧3-౧౫ ఇవియున్ను అకులంబులు. తక్కిన ౪-౮-౧౭-౧౪-30 ఇవికులంబులు. ఇట్లే, రవిచంద్రగురు శనివారంబులునాల్గును అకులంబులు. అంగారకశుక్రవారంబులు కులంబులు. బుధవారము కులాకులంబు. ఇట్లే, శతతార, ఆర్ద్ర, అభిజిత్తు, మూలము, ఇవినాల్గును కులాకులంబులు, చిత్ర విశాఖ జ్యేష్ఠ ఉత్తరాషాఢ శ్రవణము ఉత్తరాభాద్ర అశ్విని. కృత్తిక మృగశిర పుష్యమి మఖ ఉత్తరఫల్గుని- ఇవి౧౭ను కులంబులు. తక్కినవిఅకులంబులు. అనిసంకేతము నెఱుంగనగును. వీటికిఫలంజేమనిన—— అకుల తిథియందును అకుల వారమునను అకులనక్షత్రమునందును ప్రయాణముచేయువారికి జయము. కులతిథివారనక్షత్రంబులలో ప్రయాణము యథాస్థితంబు- కులాకులంబులలో సంధిగల్గునని యిదిరాజ ప్రయాణవిషయము.

౧౫౭. షష్ఠిరాహు చక్రము.

శ్లో॥ తిష్యాశ్వాహివిశాఖాశ్చమైత్రం శతభిమగ్వసుఠి ।
ఏతానిసప్తఋక్షాణి ధర్మపూర్వేని యోజయేత్ ॥ 3౮॥
అజపాదమఘాస్వాతీ యామ్యజ్యేష్ఠాః పునర్వసుఠి ।
శ్రవణంసప్త తారాశ్చధనమూర్ధే ప్రకీర్తితాః ॥ 3౯॥
అహిర్బుధ్న్యభిజిన్మూల భగత్వాష్ట్రార్ద్రకృత్తికాః ।
ఏతావత్యస్సప్తతారాఠి కామమూర్ధేవ్యవస్థితాః ॥౪౦॥

విధీందువిశ్వ హస్తాశ్చ ఉత్తరావారి పౌష్ణకాః ।
స ప్తసంఖ్యాకబుక్షాణిమోక్ష మాశ్లేష్యవస్థితాః ॥ ౪౧ ॥
సూర్యేధర్మగతేచంద్రోధనే మోక్షేశుభప్రదః ।
సూర్యేధనగతే విత్తమోక్షమార్గే శుభశ్శశీ ॥ ౪౨ ॥
కామే రేఫ ధర్మ- మోక్షార్థేసంస్థశ్చంద్రో జయప్రదః ।
మోక్షే రేఫ ధర్మగశ్చంద్రః శుభోన్యత్రనశోభనః ॥ ౪౩॥

ధర్మమార్గం	అశ్వి	పుష్య	ఆశ్లే	విశా	అనూ	శ్రవ	శత
అర్థమార్గం	భర	పుష్య	మఖ	స్వా	జ్యే	శ్రవ	పూభా
కామమార్గం	కృ	ఆర్ద్రా	పూభ	చిత్ర	మూ	అభి	ఉభా
మోక్షమార్గం	రో	మృగ	ఉభ	హ స్త	పూషా	ఉపా	రేవ

తా॥ ఈవైనచక్రమునం దుదానోరించియుండునట్లు నక్షత్ర స్థితినిను తింగి,వాటిలో సూర్యుడు ధర్మమార్గనక్షత్రంబులలలో నుండగా, చంద్రుడు అర్థమోక్షమార్గంబులలో నుండినను; రవిఅర్థమార్గమునందుండగా, చంద్రుడు అర్థమోక్షమార్గంబులలో నుండినను ; రవి కామమార్గంబున నుండగా. చంద్రుడు ధర్మమోక్షార్థ మార్గంబులలో నుండినను, రవిమోక్షమార్గంబునను నుండగా, చంద్రుడుధర్మ మార్గంబుననుండినను ; జయమునుశుభమును ప్రయాణముచేసిన వారందగలరు. దీనికివ్యతిరేకముగా నుండిన శుభఫలదంబుగానుండదని పథికాహుచక్రఫలము ఆదియామళ్ప్రోక్తంబు.

౧౫౮. ప్రయాణమునకు తిథిచక్రము.

శ్లో॥ మాసేశశుక్లాదికేపౌ తిథిప్రతిపదాదితః ।
ద్వితీయాద్యాస్తుమాఘేస్యుః తృతీయాద్యాస్తుఫాల్గునే ॥
ఏవంచాన్యేషుమాసేషు తిథ్యోద్వాదశసంజ్ఞకాః ।
లేఖ్యాశ్చక్రేత్రయోదశ్యాంసంవిహాయతిథిత్రయం ॥౪౫॥
తృతీయాదిత్రయేతత్ర త్రయోదశ్యాదికేఫలం ।
యానేప్రాచ్యాదికాష్ఠాసు వహ్నేద్వాదశధాక్రమాత్
సౌఖ్యంశూన్యంధనా ర్థిశ్చలాభోలాభోభయంధనం ।
కష్టంసౌఖ్యంకలిర్మృత్యుఃశూన్యంప్రాచ్యాంఫలంక్రమాత్ ॥ ౪౬ ॥క్లేశోనైస్వ్యంవ్యథాసౌఖ్యం ద్రవ్యార్థిర్లాభపీడనం । సౌఖ్యంలాభఃకష్టసిద్ధిఃలాభస్సౌఖ్యంతుదక్షిణే ॥ ౪౭ ॥ భయంనైస్వ్యంప్రియార్థిశ్చభయంద్రవ్యంమృతిర్ధనం । క్లేశాల్లాభోర్థసిద్ధిఃస్యాల్లాభోమృత్యుశ్చపశ్చిమే ॥ ౪౮ ॥ ధనంమిశ్రంధనంలాభఃసౌఖ్యంలాభఃసుఖంసుఖం । కష్టంద్రవ్యత్వశూన్యత్వకష్టముత్తరదిక్ఫలం ॥ ౫౦ ॥*

---

*ప్రక్క.పుటలోని చక్రమే వీటికర్థమును తెలుపు చున్నది.

ప్రయాణ విధిప్రకరణము.

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది	పూర్వదిక్కు	దక్షిణం	పశ్చిమం	ఉత్తరం
౧	౩	౬	౫	౪	౨	౧	సౌఖ్యం	క్షేమం	భీతిః	లాభః
౩	౬	౫	౪	౨	౧	౩	హానిర్వ్యయం	నష్టం	నష్టం	మిశ్రఫలం
౬	౫	౪	౨	౧	౩	౬	వ్యయం	దుఃఖము	లాభః	ఐశ్వర్యం
౫	౪	౨	౧	౩	౬	౫	లాభః	సౌఖ్యం	భయం	లాభః
౪	౨	౧	౩	౬	౫	౪	ధనలాభః	భయం	ధనలాభః	సౌఖ్యం
౨	౧	౩	౬	౫	౪	౨	భయం	లాభః	మృత్యుర్భీ	లాభః
౧	౩	౬	౫	౪	౨	౧	ధనం	కష్టం	లాభః	సుఖం
౩	౬	౫	౪	౨	౧	౩	కష్టం	సౌఖ్యం	లాభః	సుఖం
౬	౫	౪	౨	౧	౩	౬	సౌఖ్యం	లాభః	అర్థనిధిః	కష్టం
౫	౪	౨	౧	౩	౬	౫	క్షేమం	నిద్రా	ధనం	ద్రవ్యలాభం
౪	౨	౧	౩	౬	౫	౪	మృత్యుర్భీ	లాభః	లాభః	హానిర్వ్యయం
౨	౧	౩	౬	౫	౪	౨	హానిర్వ్యయం	సౌఖ్యం	మృత్యుర్భీ	కష్టం

తా॥ ప్రక్కలోనిచక్రమునందు మొదటిబంతిలో మాసనామంబులు. మఱిదినర్కులు, పిదప శ్రేందనుండెడు సంఖ్యలు పాడ్యమిమొదలు ద్వాదశిన రకుతిథులను తెలుపును. దిక్కులక్రిందివి వాటిఫలంబులు. ౧౩ త్రయోదశి, ౧౪ చతుర్దశి, ౧౫ పున్నమలకు-3 తృతీయ, ౪చవితి, ౫పంచమికిచెప్పిన ఫలములనేగ్రహించునది. ప్రయాణసమయమున మాసమును తిథిని పోవుదిక్కును ఎటింగి దానికి వీనిలో చూపియుండెడు ఫలంబులను తెలియవచ్చును. ఇదిగోరక్షసిద్ధుని కాలఫలవిచారముగానున్నది. గౌరీపంచాగమువలెనిదియునొక్కటి. దేనిని నమ్మినవానికి దాని ఫలముతప్పక గల్గుచుండును. (ఆవశ్యకసమయం బునదిగ్రాహ్యంబని ముహూర్తచింతామణి.)

౧౫౯. సర్వాంకజ్ఞానము.

శ్లో॥ తిథివారంచ నక్షత్రం సంయుక్తం స్థాపయే త్త్రిధా।
ద్వాభ్యాంరామైస్తథా వేదైర్గుణయిత్వాథతద్భవేత్॥
భాజితంచాష్టమునిభిస్తథాద్విగుణ పావకైః।
ఆదిశూన్యే భవేత్పీడా మధ్యశూన్యే మహద్భయం॥
అంత్యశూన్యే మహద్ధాని స్సర్వశూన్యే నజీవతి।
సర్వాంకే విజయోరాజ్ఞో ధనలాభో రిపోర్వధః॥ ౫౩॥

తా॥ అత్యావశ్యకంబుగా రాజప్రయాణము సంఘటించినపుడు తిథిసంఖ్యను వారసంఖ్యను నక్షత్రసంఖ్యను ఈ మూడింటినికలిపి; మూడు ప్రతులుగావ్రాసిమొదటివానిని రెంటిచేతను, రెండవదానిని మూటిచేతను,

మూడవదానిని ౪ చేతనుగుణించి ; మొదటిదానిన్ని ౯ చేతను, రెండవదానిని ౭చేతను, మూడవదానిని ౬చేతను, భాగించితే : మొదటిదానిలో శేషము శూన్యమైనచో పీడగల్గును. రెండవది శూన్యశేషమైనచో మహాభయము, మూడవది శూన్యశేషమైనచో మహాత్మైనహానిగల్గును. మూడును శూన్యశేషంబులైనచో బ్రతుకడు. మూడింటిలోను శేషాంకములున్నట్లయిన శత్రుజయముధనలాభముగల్గును. అనిదైవజ్ఞమనోహరమున చండేశ్వరవచనంబులు. (ఇది యాకస్మికరాజ ప్రయాణావసరంబునగల్గిన రాజ ప్రయాణాదికశుభాశుభసూచకంబని యెఱుంగనగును.)

౧౬౦. అడల భ్రమణఫలములు.

శ్లో॥ చంద్రాధిష్ఠితభాంతమేవ గణయేదర్కాన్వితర్క్షాదితో ।
నక్షత్రాణ్యపిన ప్తన ప్తగమనేదద్యుర్ఘ ఫలంసాభిజత్ ॥
క్షేమంతాడనమార్తిమాయురభయందేశభ్రమంతాడనం ।
యాతుశ్చాడలదోష ఏవసకలేకార్యేచచింత్యోథవా ॥

తా॥ సూర్యుడున్న నక్షత్రము మొదలు అభిజిన్నక్షత్రముతో గూడియుండునటుల చంద్రుడుండెడు నక్షత్రమువరకు నేడేసినక్షత్రములుగణింపవలయును ; అవి నక్షత్రంబులకును ౭ వంతున నాల్గుఖండములగును. ఏ ఖండములోనైననుసరియె వరుసగా నేడింటికిని అడలభ్రమణఫలంబులు చెప్పంబడినవి, ౧ క్షేమము ; ౨ ప్రహారము ; ౩ మనఃపీడ ; ౪ ఆయుర్వృద్ధి ; ౫ భయరాహిత్యము ; ౬ దేశసంచారము ; ౭ తాడనము ; ఇట్లు వ్ర

యాణకాలంబున చూచికొనవలయునని కాలామృతవచనము, అన్నిసంగతు లలోను చూడవచ్చునని యు సూచింపంబడినది.

౧౬౧, యాత్రాలలాట ఫలము.

శ్లో॥ ప్రాచ్యాది ప్రభవోర్క్ష కుజరాహ్వార్క్షందు వి ట్సూరయో । యద్దిగ్రాజహితర్క్షగు క్తగృహగే తాం తాందిశంన వ్రజేత్ ॥ ప్రాగాదిక్రమశోఽ ప్రదక్షిణవి ధా భానుప్రవిష్టాలయా । ద్దిక్ష్వేకంద్వితయంవిదిక్షు మృతికృద్యాత్రాలలాటంత్విదం ॥ ౫౫ ॥

తా॥ తూర్పుదిక్కుమొదలు వరుసగాప్రదక్షిణక్రమంబున రవి శుక్ర కుజ రాహు శని చంద్ర బుధ గురువులు అధిపతులు. కాఱునసే దిక్కునకు నెవడు రాజో వాడు ఆదిక్కునసుండగా నాదిక్కుకు ప్రయాణముచేయ రాదు. దాని నెఱుంగుట యెట్లనిన— సూర్యుడుండెడురాశినితూర్పనంగు భావింపనది. ఆదిమొదలు ఈశాన్యమున ౨రాసులు; ఉత్తరమున ౧, వా యవ్యమున౨, పశ్చిమమున ౧, నైఋత్యము౨, దక్షిణమున ౧౨ ఆగ్నేయ మున ౨; ఇట్లు ౧౨ రాసులను స్థాపించికొనవలను. ఈరాశిసంస్థ అప్రద క్షిణముగా చెప్పంబడినది. పిదప, తూర్పుకు సూర్యుడధిపతిగాన నాది క్కునకు ఆరాశిలో ప్రయాణముచే యరాదు. పిదప ౨ రాసులలో గురు డుండిన పశ్చిమనారాసులలో నీశాన్యమునకు పోరాదు. పిదప ౪ వ రాసి ఉత్తరముగాన నారాశిలో బుధుడుండిన నా దిక్కునకు

ప్రయాణముతగదు. పిదప ౫-౬ రాసులు వ్యాయవ్యయోగాన వాటిలో చంద్రుడుండిన నాదిక్కునకు పోరాదు. పిదప ౭ వ రాశి పశ్చిమముగానందు శనియుండిన నాదిక్కునకుం జనదగదు, పిదప ౮-౯ రాసులు నైరుత్యముగానందు రాహువున్న నాదిశంజనందగదు. పిదప ౧౦ వరాశి దక్షిణముగాన నందుకుజుండుండిన నాదిక్కునకు ప్రయాణము చేయరాదు. పిదప ౧౧-౧౨ వరాసులు ఈశాన్యముగాన నీశాన్యాధిపతి శుక్ర డచ్చట నుండగా నీశాన్యదిక్ప్రయాణము మంచిదికాదు. అనిభావము. దీనికియాత్రా లలాటంబనిపేరు.

ఈవిషయమున — "శ్లో॥ లగ్నస్థోభాస్కరశ్చ ప్రాచ్యాం దిశియాతుర్లలాటగశ్చ । ద్వాదశైకాదశే శుక్ర ఆగ్నేయ్యాంతులలాటగశ్చ ॥ దశమస్థశ్చకుజోలగ్నా ద్యామ్యాయాంతులలాటగశ్చ । నవమాష్టగతోరాహు ర్నైరుత్యాంతు లలాటగశ్చ ॥ లగ్నాత్సప్తరుగస్సౌరిశ్చ ప్రతీచ్యాంతుల లాటగశ్చ । షష్ఠపంచమగశ్చంద్రో వాయవ్యాంచలలాటగశ్చ ॥ చతుర్థస్థానగ స్యాస్యుత్తరస్యాంలలాటగశ్చ । ద్వితీస్థానగతో జీవఐశాన్యాంతులలాట గశ్చ । లాలాటికిదిక్పతింత్యక్త్వా జీవితేప్సుప్రజేన్నృపః ॥" — అనునార దసంహి తావచనంబులంబట్టి లగ్నమునసూర్యుడుండగా తూర్పునకును, ౧౨-౧౧లో శుక్రుండిన నాగ్నేయమునకును, ౧౦లో కుజుడుండిన దక్షిణ మునకును, ౯-౮లలో రాహువుండిన నైరుత్యముకును, ౭లో శనియుండిన పడమరకును, ౬-౫లో చంద్రుడుండిన వాయవ్యమునకును, ౪లోబుధుడుం డినను త్తరంబునకును, 3-౨లో గురుడుండిన నీశాన్యమునకును జీవితాశగల

నృపుడు ప్రయాణముచేయరాదని యర్థము చక్కగానున్నది. ఇచ్చట కాలావృతవచనము "శీతోష్ణభవనే సూర్యాత్ జ్ఞమిసితోభవతిశీకరం" అను వచనావచన ప్రకారముగా దోషయుక్తమగును. కావున నీనారదముని వచనములయర్థము సమాధరణీయంబైయుండును.

౧౬౨. యాత్రాభాషణీ చక్రఫలము.

శ్లో॥ త్రీణిత్రీణిశశిస్థభాంతగణనాకాద్యార్కసంస్థోమతరిం।
పంచస్యుర్విషమాణిరోగభయదాన్యన్యానిచత్వారితు॥
యుగ్మాన్యేవసదిష్టదాసి తదిదంయాత్రాభాషణేర్యత్ఫలం।
కించక్రేణభణిస్వరూపమశుభం త్యాజ్యంశుభేకర్మణి॥

తా॥ ప్రయాణముచేయువారు సూర్యుడుండెడు నక్షత్రమొదలు చంద్రుడుండెడు నక్షత్రముపరకు మూడేసివంతున గణనము చేయవలయును. ఇట్లుచేయుటలో ౨౭ నక్షత్రంబులకును ౯ త్రికంబులగును. వాటిలో దేనిలో నైనను చంద్రుడుండునుగదా? ఈత్రికంబులలో ౧-౩-౫-౭-౯ ఈవిసమత్రికంబులలో చంద్రుడున్నపుడు ప్రయాణముచేసిన రోగభయముగల్గునని యును; ౨-౪-౬-౮ ఈత్రికంబులలో చేసిన నక్షత్రంబులలో చంద్రుడున్నపుడు చేసినప్రయాణము ఆరోగ్యసుఖకరంబనియును యాత్రాభాషణీ చక్రఫలంబున్నట్లుగా కాలావృతకారులచే చూపంబడినది.

౧౬౩. చంద్రగర్భఫలము.

శ్లో॥ ఆగ్నేయర్క్షమఖానురాధవసుభేష్వేకైకభాత్సంభిజి।
న్నక్షత్రాణిచసప్తసప్తగమనేదద్యుర్ప్రయాతుర్ఫలం॥

మృత్యువ్యాధిభయార్థరాశివసుధాభీత్యామయాఖ్యంక్ర
మాత్ । కించక్రేణతు చంద్రగర్భఫణితం త్వేతన్మయా
నిశ్చితం ॥ ౫౭ ॥

తా॥ కృత్తికమొదలు ఆశ్లేషవరకును, మఘమొదలు విశాఖవరకును, అనూరాధమొదలు అభిజిత్తుతోకూడ శ్రవణమువరకును, ధనిష్ఠమొదలు భరణివరకును. ఏడేసినక్షత్రంబులు వరుసగానీఫలంబులను ప్రయాణకాలమున నివ్వదగియున్నవనిచంద్రగర్భఫలము తెలియజెప్పంబడినది. ౧మృత్యువును; ౨ వ్యాధిని ; 3 భయమును ; ౪ ధనరాశిని ; ౫ భూమిని; ౬ భీతిని ; ౭ రోగమును ; కలుగజేయునని భావము.

౧౬౪. చంద్రగర్భ విశేషసూచనము.

శ్లో॥ రోగేకుజస్థనక్షత్రాద్యుద్ధేచ పురుషక్షతిరి ।
యాత్రాయాంకృత్తికాది న్యా దర్క–స్థాచ్ఛుభకర్మణి ॥

తా॥ పైనచెప్పినశ్లో యాత్రాకాలమునందు కృత్తికాదిగాచంద్రుడుండెడునక్షత్రమునసరించి ఏడుఫలంబులు చెప్పంబడినవి. రోగమువచ్చియున్నప్పుడు చంద్రగర్భమును చూడవలయనినిన కుజుడుండెడు నక్షత్రముమొదలు చంద్రుడుండెడు నక్షత్రమువరకు లెంచి వరుసగానాయేడేసి; ఫలంబుల నెఱుంగనగును. యుద్ధకాలమున స్వజన్మనక్షత్రమునుండి చంద్రుడున్ననక్షత్రమువరకు లెంచవలయు. అట్లే తక్కినసకలశుభకర్మలయందును. సూర్యుడుండెడు నక్షత్రమునుండి చంద్రాధిష్ఠితనక్షత్రమువరకు గణనంబని యెఱుంగనగును. అని మునివచనసంమతిగలదు.

౧౬౫. ఘాతచంద్రవిచారము.

శ్లో॥ భూపంచనంద్రా యమషడ్దిశశ్చే ।
వహ్న్యబ్ధివేధావసురుద్రసూర్యాః ॥
మేషాదికానాం క్రమశోభవంతి ।
యాత్రాసుయుద్ధేషు చఘాతచంద్రాః ॥ ౫౯ ॥

శ్లో॥ యుద్ధేచ వివాదేచ కుమారీపూజనేతథా ।
రాజసేవావాహనాదౌ ఘాతచంద్రంవివర్జయేత్ ॥౬౦॥

తీర్థయాత్రావివాహన్న ప్రాశనోపనయాదిషు ।
మాంగల్యసర్వకార్యేషు ఘాతచంద్రంనచింతయేత్ ॥

తా. ప్రయాణలగ్నము మేషమైన లగ్న చంద్రుడును, వృషభమైన మకర చంద్రుఁడును, మిథునమైన కుంభ చంద్రుఁడును, కర్కాటకమైన సింహ చంద్రుఁడును, సింహమైన మకర చంద్రుఁడును, కన్యయైన మిథున చంద్రుఁడును, తులయైన ధనుశ్చంద్రుఁడును, వృశ్చికమైన వృషభ చంద్రుఁడును, ధనుస్సయితే మీన చంద్రుఁడును, మకరమయితే సింహ చంద్రుఁడును, కుంభమయితే ధనుశ్చంద్రుఁడును, మీనమైతే కుంభ చంద్రుఁడును, ఘాత చంద్రుఁడనంబడును. అట్లుండగా యుద్ధము వివాదము కుమారీ పూజనము రాజసేవనము వాహనా రోహణము మొదలయినవి ప్రయాణంబుతగదని భావము. తీర్థయాత్ర వివాహము అన్న ప్రాశనము ఉపనయనము తక్కిన మంగళ కార్యంబులు వీట్లలో ఘాత చంద్రదోషము గణనీయంబు కాదనియును పీయూష సుధాకరోదాహృత వచనంబులు,

౧౬౬. ఘాతతిథి విచారము.

శ్లో॥ గోస్త్రీర్కుమేషఘాత తిథిస్తుపూర్ణా ।
భద్రాన్వయుక్కర్కటకేథ నందాః ॥
కౌర్వ్యాబ్జమోర్నక్ర ఘుకేచరిక్తా ।
జయాధనుర్ఘ కుంభహరౌ నశస్తాః ॥ ౬౨ ॥

తా. వృషకన్యా మకరంబులలో పంచమీ దశమీ పూర్ణిమలును; మిథున కర్కాటకంబులలో ద్వితీయా సప్తమీ ద్వాదశీలును; మేషవృశ్చిక కుంభములలో ప్రతిపత్ షష్ఠ్యేకాదశీ తిథులును; మకరతులలలో చతుర్థీ నవమీ చతుర్దశీ తిథులును; ధనుర్ఘ కుంభ సింహములలో తృతీయాష్టమీ త్రయోదశీ తిథులును; ఘాత తిథులనంబడును. అనగా నాతిథులయందా లగ్నంబులలో ప్రయాణము అమంగళ ప్రదంబు. అని రామపండితోక్తి.

౧౬౭. ఘాతవారంబులు.

శ్లో॥ నక్రేభామోగోహరిస్త్రీఘమంద ।
శ్చంద్రోద్వంద్వే రోకజభేజ్ఞశ్చకర్కే ॥
భక్రకికోదండాళి మీనేఘకుంభే ।
జూకేజీవ్రోఘాత వారానశస్తాః ॥ ౬౩ ॥

తా. మకరమునకు మంగళవారము, వృషసింహ కన్యలకు శనివారము, మిథునమునకు సోమవారము, మేషమున కాదిత్యవారము, కర్కాటకమునకు బుధవారము, ధనవృశ్చిక మీనంబులకు శుక్రవారము, కుంభ

తులలకు గురువారంబు ఘాత వారంబులుగాన వావారంబులలో నా లగ్నంబులు వానినిచ్చునని ముహూర్త చింతామణి.

౧౬౨. ఘాతనక్షత్రంబులు.

శ్లో॥ మఖాకరస్వాతిమైత్ర మూలశ్రుత్యంబుపాంత్యభం ।
యామ్యబ్రాహ్మేశ సార్పంచమేషాదేర్ఘాతభంననత్ ॥

తా. మేషమునకు మఖ, వృషభమునకు హస్త, మిథునమునకు స్వాతి, కర్కాటకమునకు అనూరాధ, సింహమునకు మూల, కన్యకు శ్రవణము, తులకు శతతార, వృశ్చికమునకు రేవతి, ధనస్సునకు భరణి, మకరమునకు రోహిణి, కుంభమునకు ఆర్ద్ర, మీనమునకు ఆశ్లేష;—ఇవి ఘాతనక్షత్రంబులనిన నీ నక్షత్రంబులనాడు ఈ లగ్నంబులలో ననిష్టఫలదంబుకావున ప్రయాణము తగదనియు నచ్చటనే చెప్పంబడినది.

౧౬౯. యోగినీ విచారము.

శ్లో॥ పూర్వస్యాముదయే బ్రాహ్మ్యాపథమేనవమేతిథా ।
మాహేశీచోత్తరస్యాంతు ద్వితీయాదశమీతిథా ॥ ౬౫॥
ఏకాదశ్యాంతృతీయాయాం కౌమారీవహ్నికోణగా ।
చతుర్థీద్వాదశీప్రోక్తా వైష్ణవీనైఋతేతథా ॥ ౬౬ ॥
వారాహీదక్షిణేభాగే పంచమీచత్రయోదశీ ।
షష్ఠీచతుర్దశీచైవఇంద్రాణీ పశ్చిమేతథా ॥ ౬౭ ॥

పూర్ణిమాయాం చసప్తమ్యాంవాయవ్యేచండికోదయః।
నష్టచంద్రదినాష్టమ్యా మహాలక్ష్మీశ్శివాలయే ॥౬౮॥
పృష్ఠతోదక్షిణేవాసి యోగినీగమనేహితా।
వామసంముఖయోర్నేష్టా వాయుమేవంవిచింతయేత్ ॥
యత్రోదయగతాదేవీ తతోయామార్ధభుక్తిగా।
భ్రమతీ తేనమార్గేణ భవేత్తత్కాలయోగినీ ॥ ౭౦ ॥

తా. పాడ్యమి నవమిలలో తూర్పున బ్రాహ్మీయోగిని యుదయించును. దశమీ ద్వితీయలలో నుత్తరంబున మాహేశ్వరీయోగిని యుదయించును. తృతీయైకాదశీ తిథులలో నాగ్నేయమున కౌమారీ యోగిని యుదయించును. చతుర్థీ ద్వాదశీలలో నైరుత్యమున వైష్ణవీయోగిని యుదయించుచున్నది. పంచమీ త్రయోదశీలలో దక్షిణంబున వారాహీ యోగిని యుదయించును. షష్ఠీ చతుర్దశీలలో పశ్చిమంబున నింద్రాణీ యోగిని యుదయించును. నప్తమీ పూర్ణిమలలో వాయవ్యంబున చండికాయోగిని యుదయించును. అమాష్టమీలలో నీశాన్యంబున మహాలక్ష్మీ యోగిని యుదయించును. ప్రయాణము చేయువాడు పెనుకప్రక్కను కుడిప్రక్కను యోగిని యుండగా నేదిక్కుకు ప్రయాణము చేసినను శుభము ఘటిల్లును. యోగిని యుండెడు దిక్కునకును యోగిని నెడమప్రక్క నిల్వియును. ప్రయాణము చేసిన ననిష్టమగును. మఱియు; ఈయోగినీదేవి ఏనాడు ఎచ్చట నుదయించునో నాడు పైనచెప్పిన మార్గము ననుసరించియే ౧౫ జాములపంతున క్రమముగా దిక్కులలో సంచరించుచుండును. దీనికి కాలయోగిని యని నామము. అనిస్వరోదయమున చెప్పంబడి యున్నది.

౧౭౦. వారయోగినీఫలంబు.

శ్లో॥ ఇంద్రచంద్రోగ్నినైరుత్య యామ్యతోయానిలేహరా ।
సూర్యాదిషుచవారేషు వర్జయేద్వారయోగినీం ॥ ౭౧ ॥
జయదాపృష్ఠజఘన్యా భంగదావామసంముఖీ ।
త్రివిధంయోగినీచక్రమిత్యుక్తం బ్రహ్మయామళే ॥ ౭౨॥

తా. తూర్పునకు రవివారమునందు, ఉత్తరమునకు సోమవారము నందు, ఆగ్నేయమునకు మంగళవారము నందు, నైరుత్యమునకు బుధవారమునందు, దక్షిణమునకు గురువారమునందు, పశ్చిమమునకు శుక్రవారమునందు, వాయవ్యంబునకును ఈశాన్యంబునకు శనివారము నందును, ప్రయాణము తగదని వారయోగినీ నిర్ణయమును స్వరోదయమున చెప్పంబడినది. బ్రహ్మయామళోక్తమయిన ఆర్ధయామయోగిని వారయోగిని తిథియోగిని యనుత్రివిధయోగినీలును ప్రయాణమునకు ముఖ్యము.

౧౭౧ కాలపాశయోగము.

శ్లో॥ రవావుత్తరతశ్చకాలస్సోమేవాయవ్యభాగకే ।
భౌమేతుపశ్చిమేభాగే బుధేనైరుత్యకోణకే ॥ 23 ॥
జీవేచయామ్యదిగ్భాగే శుక్రేచాగ్నేయకోణకే ।
శనౌతుపూర్వదిగ్భాగే కాలచక్రంప్రకీర్తితం ॥ ౭౪ ॥

తా॥ ర. ఉత్తరమునందు; చం. యవ్యామున; కు. పశ్చిమమున; బు. నైరుత్యమున; గు. దక్షిణమున; శు. ఆగ్నేయమున; శ. తూర్పున; వారక్రమమునసరించి కాలచక్రగతి రత్నసారమున చెప్పంబడినది.

శ్లో॥ వారోత్థిపూర్వాదిగ్భాగే సతస్స్థేనమందగతిః ।
యత్రస్థస్తత్రకాలస్స్యా త్పాశస్తస్యేతుసంముఖతిః ॥
దక్షిణస్థశ్శుభకాలః పాశోవామదిగాశ్రయః ।
యాత్రాయాంసమరే శ్రేష్ఠస్తతోన్యత్రనశోభనతిః ॥

తా॥ కాలచక్రమునకు నేఋగాసంముఖమయ్యుండునది పాశచక్రము అనగా, ర. దక్షిణమున ; సో, ఆగ్నేయమున ; కు. ఊర్ధ్వమున; బు. ఈశాన్యమున ; గు. ఉత్తరమున ; శు వాయవ్యమున ; శ. పశ్చిమమున ; పాశచక్రమని భావము, అనగా కాలదిక్కుకు నెవదిక్కు పాశదిక్కునియెఱుంగనగును, ప్రయాణముచేయువారు కాలపాశంబులను సంముఖముగా పెట్టికొని యాదిక్కుకు వెడలరాదు. కాలపాశంబులు ప్రక్కలలోనుండిన బాధకము లేదు. అందులోను కాలముకుడిప్రక్కను పాశము ఎడమప్రక్కను ఉండగాచేయు ప్రయాణము శుభప్రదమని స్వరోదయనిర్ణయము. ఈకాలపాశంబులు "రాత్రౌజ్ఞేయావిలోమతః" అనిచెప్పంబడినందున రాత్రికాలమున నాయావారంబులలో, పాశదిక్కునకాలమును, కాలదిక్కునపాశమును, గ్రహింపనగును.

౧౭. పరిఘాదండ చక్ర స్వరూపము.

శ్లో॥ అగ్నిధిష్ణ్యాత్సప్తసప్త క్రమాద్ధిష్ణ్యానిపూర్వతిః ।
వాయ్వగ్నిదిగ్గతందండంపరిఘంతునలంఘయేత్ ॥ 22॥

తా॥ కృత్తికమొదలు ౭ నక్షత్రములు తూర్పున, మఖమొదలు ౭ దక్షిణమున, అనూరాధమొదలు ౭ నక్షత్రములు పశ్చిమమున, ధనిష్ఠమొద

లు 8 నక్షత్రములు ఉత్తరమున ప్రాసిన వీటికి పాశిఘంబులనిపేరు. ఆగ్నేయమునుండి వాయవ్యమువరకు నొకరేఖ ఈశాన్యమునుండి నైరుత్యమువరకు నొకరేఖప్రాసినవీటికి దండములనిపేరు. ఏదిక్కునానేనక్షత్రములుగలవో ఆనక్షత్రములలో నాదిక్కుకుపోరాదు. ఇది ప్రయాణమున పరిఘాలంఘనమనిపేరు. అనికశ్యపవచనము.

౧౨3, విదిగ్గమనవిధి.

శ్లో॥ ప్రాగ్ద్వారికైశ్చనక్షత్రై రాగ్నేయ్యాంశోభనాగతిః ।
దక్షిణస్థైశ్చనైఋత్యాం వాయవ్యాంవారుణైరపి ॥
ఐశాన్యాందిశ్యుదక్సంస్థైః యాత్రాతీవశుభప్రదా ।

తా॥ ఇక నాగ్నేయమూలకు పూర్వపాశిఘంబులును, నైఋత్యమునకు దక్షిణపాశిఘంబులును, వాయవ్యమునకు పశ్చిమపాశిఘంబులును, ఈశాన్యంబునకు నుత్తరపాశిఘంబులును యోగ్యనక్షత్రంబులుగాన వాటిలో ప్రయాణము శుభకరమని గురువచనంబుగలదు.

౧౨౪. సర్వదిగ్యోగ్య నక్షత్రంబులు.

శ్లో॥ పుష్యాశ్వినమైత్రాణి సర్వదిగ్ద్వారభానిచ ।
సర్వదిక్ష్వపియాత్రాయాం సర్వకామార్థదానిచ ॥౨౯॥

తా॥ పుష్య, అశ్విని, అనూరాధ, హస్త ఈనాల్గునక్షత్రంబులును సర్వదిగ్ద్వారనక్షత్రంబులుగాన; వీటిలో నన్నిదిక్కులకును ప్రయాణము ప్రశస్తంబని వసిష్ఠవచనంబుగలదు.

శ్లో॥ పుష్యాశ్వినీ హస్తమైత్రాణి పౌష్ణవైష్ణవసౌమ్యభం ।
వాసవంసర్వదిక్ష్వాశు యాత్రాయాంశోభనానిహి ॥

తా॥ పైనాల్గుగాక, రేవతిశ్రవణ మృగశిరఢ్ఢనిష్ఠలుగూడ అన్నిదిశల కును ప్రశస్తంబులని గురువచనంబు.

౧౨౫. యాత్రకు ఏకార్గళాదులుతగవు.

శ్లో॥ ఏకార్గళహతంధిష్ణ్యం క్రూరాక్రాంతంచవిద్ధభం ।
ఉత్పాతదూషితంయత్త ద్యాత్రాయాంభంగదంసదా ॥

తా॥ ఏకార్గళహతనక్షత్రము, క్రూరగ్రహవిద్ధనక్షత్రము, క్రూరగ్ర హాక్రాంతనక్షత్రము ఉత్పాతదూషితము;— ఇవి ప్రయాణమునకు తగవనివ సిష్ఠవచనము.

౧౨౬. గ్రహవక్రత్వ దోషము.

శ్లో॥ ఏకోపివక్రగఃఖేటోలగ్న స్థోవారిరాశిగః ।
నీచస్థోవాతదఃశస్థో యాత్రాఫలవినాశదః ॥ ౩ ॥

తా॥ వక్రగ్రహమొక్కడైనను లగ్నమునందుగాని, ఓవ ఇంటిలోగాని, నీచుండైయున్నను, నీచాంశలోనున్నను, ప్రయాణ ఫలమును నాశ ముచేయును.

౧౨౭. బలిష్ఠవార వర్గలుశుభము.

శ్లో॥ బలప్రదస్యఖేటస్య వారవర్గశ్శుభప్రదః ।
ఇతరగ్రహవారాది యాత్రాయామశుభప్రదం ॥ ౩॥

తా॥ బలిష్ఠుడైన గ్రహమునుయొక్క వారము లగ్నము హోరద్రేక్కాణము నవాంశ ద్వాదశాంశ త్రింశాంశలు ప్రయాణమున శుభఫలదంబులు. దుర్బలగ్రహవారవర్గలు అశుభదంబులని వసిష్ఠవచనము.

౧౭౮. యాత్రకు అయనశుద్ధిముఖ్యము.

శ్లో॥ చంద్రార్కాదక్షిణగతౌయాయాద్యామ్యంపరాంప్రతి।
సౌమ్యాయనగతౌయాయాత్ప్రాచీంసౌమ్యాందిశంప్రతి॥

తా॥ సూర్యచంద్రులుదక్షిణమునసుండగా శత్రువులనుద్దేశించి దక్షిణంబునకును, ఉత్తరంబునసుండగా సుత్తరంబులకును, ప్రయాణమున్నపుల కులేగునని పరాశరవచనంబు.

౧౭౯. యాత్రకుసంముఖ శుక్రదోషము.

శ్లో॥ పశ్చాదభ్యుదితేశుక్రే యాయాత్ప్రాచీంతథోత్తరాం ॥
ప్రాచ్యామభ్యుదితే శుక్రేప్రతీచీం దక్షిణాందిశం ॥ ౮౫॥

తా॥ శుక్రుడుపశ్చిమమున సుదయించియుండిన పూర్వమునకును ఉత్తరంబునకును; పూర్వమునసుదయించియుండిన పశ్చిమంబునకును దక్షిణంబునకును ప్రయాణము తగునని వసిష్ఠవచనము.

౧౮౦. శుక్రమూఢ సంముఖఫలము.

శ్లో॥ మూఢేశుక్రేకార్యహానిఃప్రతిశుక్రేపరాజయః ॥ ౮౬ ॥

తా॥ శుక్రుడస్తమించియుండగా ప్రయాణము హానినిచ్చును. సంముఖముగా శుక్రునినుచిచేయు ప్రయాణము పరాజయమునిచ్చును. అనినార

చవచనము. అత్యావశ్యకమైనపుడు శాంతివిధి వసిష్ఠసంహితయందు విస్తారముగా గలదు. మఱియు ;శుక్రవక్రత్వాదులుకూడఁగవనియు, ఇవన్నియు నూతన ప్రయాణమునకును రాజదిగ్విజయ ప్రయాణాదులకు తగినవనియును ; విశేషవిషయంబులు మిగులగలవు. గ్రంథవిస్తరమగునని ఇక్కడ్డలమునకు సంగ్రహింపంబడినది.

లగ్న ప్రయాణలగ్నశుద్ధి.

శ్లో॥ జన్మరాశేర్లగ్నగతే తదీశేవావిలగ్నగే ।
అభీష్టఫలదాయాత్రా రాశీశశ్చేచ్ఛుభగ్రహీ ॥ ౮౭ ॥

తా॥ ఎవఁడు ప్రయాణముచేయునో, వానిజాతకమున చంద్రుఁడెకిరానరాశికి అధిపతియైనగ్రహము ప్రయాణలగ్నమునందున్నను. ఆరాశియే ప్రయాణలగ్నమైనను, ఆరాశ్యధిపతి శుభగ్రహంబుగానుండినను, యాత్రయిష్టఫలము నిచ్చునని వసిష్ఠవచనము.

శ్లో॥ స్వాష్టలగ్నేలగ్నగతే రాశేర్వాలగ్నగేసతి ।
యాతుర్భంగోభవే త్తత్ర ద్వాదశేవాథలగ్నగే ॥ ౮౮॥

తా. తాను జనించిన లగ్నమునకు ౮ వ లగ్నముగాని, జన్మరాశికి ౮ వ రాశిగాని, ౧౨ వ లగ్నముగాని, ౧౨ వ రాశిగాని, ప్రయాణ లగ్నమైన పక్షమున నాప్రయాణము అపజయము నిచ్చునిన వసిష్ఠవచనము.

శ్లో॥ పూర్వాదిదిక్షుమేషాద్యాఃక్రమాద్దిగ్ద్వారరాశయః ।
దిగ్ద్వారరాశయస్సర్వేతద్దిగ్యాతుశ్శుభప్రదాః ॥ ౮౯ ॥

తా. మేషసింహధనస్సులు తూర్పునకును, వృషకన్యా మకరములు దక్షిణమునకును, మిథునతులా కుంభములు పశ్చిమంబునకును, కర్కవృశ్చికమీనములు ఉత్తరంబునకును, ఇట్లు తత్తద్దిగ్రాసులు ఆయా దిక్ప్రయాణయోగ్యలగ్నంబులని వసిష్ఠవచనము.

శ్లో॥ యోగ్రహోజన్మని శుభోయోరాశిర్వేశిసంజ్ఞికరి ।
తావుభౌజన్మలగ్నంచయాత్రాయాంశుభదంత్రయం ॥

తా. జన్మకాలములో శుభగ్రహము, వేశిరాశియును, జన్మలగ్నంబును, ఈమూడును ప్రయాణ సమయంబున శుభఫల దంబులని నారదవచనంబుగలదు.

౧౮. యాత్రకు సమయబలము.

శ్లో॥ పూర్వాహ్ణేపూత్తరాంగచ్ఛే త్రాచీంమధ్యందినేతథా।
దక్షిణాంచాపరాహ్ణేతు పశ్చిమామర్ధరాత్రికే ॥ ౯౧ ॥
నత్రాంగారకోవిష్టిరి వ్యతీపాతోనవైధృతిరి ।
సిద్ధ్యంతిసర్వకార్యాణి యాత్రాయాందశోణేరవిరి ॥౯౨॥

తా. రవిదక్షిణంబున నుండగా, ఉత్తరమున ప్రొద్దున ౧౦ ఘంటలకు లోపలను, తూర్పునకు మధ్యాహ్నంబునను, దక్షిణమునకు పగలు ౩ ఘంటల పిమ్మటను, పశ్చిమమునకు అర్ధరాత్రిలోను, ప్రయాణము చేసిన సకల కార్యంబులును సిద్ధించును. అపుడు వైధృతివ్యతీపాతభద్ర మొదలగు దోషంబులును ఏమియును చేయచాలవని వసిష్ఠవచనము.

౧౮౩. యాత్రాభిజిత్ప్రాశస్త్యము.

శ్లో॥ అష్టమోహ్యభిజి దాహ్వాయక్షణో।
దక్షిణాభిముఖ యానమంతరా ॥
కీర్తితోఽపరకకుప్పున్నసూరిభి।
ర్న్యాయినా మభిమతార్థసాధనే ॥ ౯౩ ॥

తా. ప్రయాణ సమయమున దక్షిణదిక్కు తప్ప తక్కిన దిక్కులకు పగలు ౧౪ గడియల పిదప ౧౬ గడియలవరకు నభి జిన్ముహూర్తము మిక్కిలిప్రశస్తంబై యిష్టసిద్ధినిచ్చునని శ్రీపతి వచనంబు.

౧౮౪. సామాన్యలగ్న గ్రహబలము.

శ్లో॥ కేంద్రత్రికోణగై స్సౌమ్యైస్త్రిభవారిగతైఃపరైరిః ।
అలగ్నరిష్ఫచంద్రేణ యాత్రాభీష్టఫలప్రదా ॥ ౯౪ ॥

తా. ౧-౪-౫-౭-౧౦ ఇండ్లలో శుభగ్రహంబులును, ౩-౬-౮-౧౧ ఇండ్లలో పాపగ్రహంబులునుండగా; లగ్నమునందును పండ్రెండవ యింటిలోను చంద్రుడు లేకయుండగా; ప్రయాణము మంగళప్రదంబని సర్వజ్ఞుని సంమతంబయినది.

౧౮౫. ద్వాదశభావ గ్రహఫలములు.

శ్లో॥ మూర్తిఃకోశోధనస్వినశ్చ వాహనంమంత్రసంజ్ఞకరిః ।
శత్రుర్మార్గస్తథాయుశ్చ మనోవ్యాపారసంజ్ఞకరిః ॥ ౯౫ ॥
ప్రాప్తిర్ప్రాప్తిరుదయా ద్భావాస్స్యుర్ద్వాదశైవతే ॥

తా॥ ౧ దేహము, (ఇదియే ప్రయాణలగ్నము); ౩ ధనసంచయము; ౩ విలుగాండ్రు; ౪ శాహనము; ౫ ఆలోచన; ౬ శత్రు; ౭ మార్గము; ౮ ఆయుస్సు; ౯ మనస్సు; ౧౦ వ్యాపారములు; ౧౧ లాభము; ౧౨ వ్యయము;—ఇట్లు రాజప్రయాణసమయమున భావవివరణము నెఱుంగవలయునని నారదవచనము. వీటిని సామాన్యముగా నంతటప్రయాణసమయమున తత్తదుచితవిషయ ప్రాబల్యతంబట్టి గ్రహబలమునెఱింగి ముహూర్తము పరికల్పనీయంబై యుండును. ఇక బాదరాయణమునిప్రోక్తలగ్నాది భావస్థితగ్రహఫలంబు లెట్లనిన.

శ్లో॥ రాహుర్భౌమ దివాకరేందురవిజారి ప్రస్థానలగ్నేగతారి।
క్షుత్తృష్ణాగ్ని విషాయుధజ్వరభవా రోగాశ్చనానావిధాం ॥ జీవస్సోమసుతస్థితేవభృగుజో యాత్రోదయస్థోన్నతాం। సాయాత్రాధనధాన్యభోగ సుఖదాపుణ్యైర్యుతైర్లభ్యతే ॥ ౯౬ ॥

తా॥ ప్రయాణలగ్నమునందు రవి చంద్ర కుజ శని రాహువులున్న పక్షమున ఆకలి దాహము అగ్ని విషము ఆయుధము జ్వరము వీనివలన పుట్టెడు నానావిధరోగంబులుగల్గును. మఱి నరులకు నాప్రయాణసమయమున బుధ గురు శుక్రులు లగ్నమునందుండిన నాయాత్రలో ధనము ధాన్యములు భోగములు సుఖములుకలుగును. పుణ్యవంతులగువారికి అట్టి శుభలగ్నంబు లబ్బును.

శ్లో॥ కోశస్థానేనరాణాం సురగురుబుధైర్ధర్మకామార్థలాభం।
పుత్రోత్పత్తించజీవో ధనసుఖమతులం శత్రుపక్షక్షయంచ ॥ మందోబంధంసుదీర్ఘం మృతిమవని సుతఃకోశహానించభాస్వాం । శ్చంద్రఃకుర్యాన్నరేంద్రం ప్రియజనసహితంరాహురుత్పాతరూపం ॥ ౯౭ ॥

తా॥ కోశస్థానమనగా లగ్నమునకు రెండవయింటిలోనుండెడియే బుధ శుక్రులు నరులకు ధర్మార్థ కామలాభంబుల నిచ్చెదరు. గురుడుండిన పుత్ర లాభమును శత్రునాశమును అసమానమైన ధనసుఖలాభమును ఇచ్చును. శనియుండిన దిర్ఘ్ కాయుబంధనమునిచ్చును. అంగారకుండు మృత్యువుని చ్చును. రవి కోశమునుహరించును. చంద్రడు ప్రియజనుల సహవాసము నిచ్చును. రాహువు కష్టములస్వరూపుడైయుండును.

శ్లో॥ ప్రస్థానేభూమిపస్యాన్నిధిసుతరవిజౌ తిగ్మభానుశ్చరాహుఃశుక్రశ్చంద్రాత్మజోవా సురగురురథవాశీత రశ్మిర్ధనాయుః ॥ దుశ్చిక్యస్థానసంస్థోగజతురగ రథాన్వాప్య సర్వార్థసిద్ధిఃజిత్వాశత్రూనశేషా న్విచరతివసుధాగోకులే గోపవేషఃి ॥ ౯౮ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు 3 వ యింటిలో రవి కుజ బుధ శనులుండినను రాహువుండినను శుక్రుడున్నను చంద్రుడున్నను గురుడున్న ఆప్పుడు యాత్రవెడలిన నప్పుడు శత్రువులనుజయించి సమస్తలాభంబుల

నంది గజరథతురకంబుల్తోడ భూమియందంతట గోవులతోడ శ్రీకృష్ణుండు విహరించినట్లు వినోదించును.

శ్లో॥ బంధుస్థాన గతోదవాతివిపులా న్భోగాన్భగోరాత్మ
జో । జీవశ్శత్రు వినాశమిచ్ఛతిమహా లాభంకరోతీందు
జ ॥ హానింబంధుగతఃకరోతిరవిజో వృద్ధింవ్యయంచం
ద్రమా । రాహుస్సమి సుత స్థోష్ణకిరణాః కుర్వంతి
దుఃఖంమహత్ ॥ ౯౯ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు నాల్గవయింటిలో శుక్రుడు విస్తారభోగంబులనిచ్చును. గురుడు శత్రువినాశనమునిచ్చును. బుధుడు అమితలాభమునిచ్చును. శనిహానినిచ్చును. చంద్రుడు అభివృద్ధినిష్యయమునుకూడ కలుగచేయును. రవి కుజ రాహువులు దుఃఖమును కలుగజేయుదురు.

శ్లో॥ కుర్యాదర్థస్య సిద్ధింసుతభవనగతో వాక్పతిశ్శత్రునాశం।
శుక్రశ్శీతాంశుపుత్ర స్సురగురుసదృశం యుద్ధకాలేకరోతి॥
సూర్యశ్చంద్రశ్చ భౌమోదినకర తనయ స్సింహికానం
దనోఽసౌ । సర్వేతేపంచమస్థా వివిధభయకరాః పార్థి
వానాం రణోర్వ్యాం ॥ ౧౦౦ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు పై యింటిలో బుధ గురువులు ధనలాభమును అర్థసిద్ధినిచ్చెదరు. శుక్రుడు శత్రుజయమునిచ్చును. రవి చంద్ర కుజ శని రాహువులు రాజులకు రణాంగణమున వివిధభయంబుల నొదవించెదరు.

శ్లో॥ శత్రుస్థానేనరాణాందినకరతనయోభూమిపుత్ర స్తథార్క॥
శీతాంశుర్దైత్యమంత్రీ రజనికరసుతస్సింహికేయోథజీవ॥
కుర్వంత్యే వార్థలాభం పరబలమథనం సిద్ధిమాప్నోతి
కార్యం । శత్రుఘ్నం భూమిపానాంభవతి హిగమనే
ధర్మ కామార్థసిద్ధిః ॥ ౧౦౧ ॥

తా॥ ఆకవయింటిలో ప్రయాణసమయమున రవ్యాదిసప్తగ్రహంబులును శత్రుజయంబును ధనలాభమును కార్యసిద్ధిని శత్రుహానిని ధర్మకామార్థసిద్ధిని కలుగజేయుదుదు.

శ్లో॥ నాశేంశుక్రదివాకరార్కతనయారాహు స్తథాభూమిజః।
క్షిప్రంశత్రు వశంనయంతి పథికం స్థానేస్థితాస్సప్తమే ॥
సౌమ్యోమిత్రస మాగమం సురగురుస్త్రీ విత్తలాభం
నృణాం । చంద్రోభీష్టసుఖం దదాతిచధనం యాత్రాసు
జామిత్రగః॥

తా॥ ప్రయాణలగ్నమునకు ఏడవయింటిలోనుండెడు శుక్రుడు రవి రాహు కుజులును త్వరగా ప్రయాణముచేసినవానిని శత్రువశునిజేసి నాశముచేయును. బుధుడుండిన స్నేహితులతోజేర్చును, గురుడుండిన స్త్రీ ధనలాభమునిచ్చును. చంద్రుడు అభీష్టసుఖమునుధనముల నిచ్చును.

శ్లో॥ ఆరోగ్యంచంద్ర పుత్రోజనయతి భృగుజస్సర్వకామార్థ
సిద్ధిం । జీవోరక్షత్య శేషంసుతమివ జననీ యాత్రికం
నైధనస్థం। చంద్రార్కౌ చే త్తమోవాజనయతినియతం
శత్రుపక్షస్యవృద్ధిం । భౌమశ్చాష్టాత్మజోవా జనయతి
సతతంతస్కరేభ్యోభయంచ ॥ ౧౦౩ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు ఆ లోనుండిన బుధుడు ఆరోగ్యమును, శుక్రుడు సమస్తేష్టలాభమును, గురుడు తల్లివలెరక్షణమును, చంద్రసూర్యులుగాని రాహువైనను శత్రుపక్షమున కభివృద్ధిని, కుజశనులు దొంగలచే భయమును, కలుగజేయుదురు.

శ్లో॥ శుక్రోతిసౌఖ్యం నవమోబుధశ్చ ।
జీవోజయశ్రీ ధనధాన్యలాభం ॥
చంద్రార్కసౌరా నవమాస్సభౌమాఃి ।
కుర్వంత్యనేకా న్పురుషస్యదోషా ॥ ౧౦౪ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు తొమ్మిదింటనుండెడు శుక్రుడును బుధుడును సౌఖ్యమునిచ్చెదరు. గురుడు సంపదను ధనధాన్యలాభమునిచ్చును. చంద్రుడు రవి శని కుజుడును అనేకిదోషంబులను కలుగజేయుదురు.

శ్లో॥ కర్మస్థనస్థితోర్కఃి ప్రచురజయకరః పుష్టిదశ్శీతరశ్మిఃి ।
జీవస్సంగ్రామకాలే భవతిశుభకరస్సర్వకార్యప్రదోజ్ఞఃి ।

శుక్రస్సాక్రమాజ్యలక్ష్మీం వితరతిచమహీనందనః ప్రాజ్య
కీర్తిం । రాహుర్వైరాపనుత్తిం జనయతిసతతం దీ
ర్ఘరోగంతథార్కిః ॥ ౧౦౫ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు ౧౦ లోనుండెడు రవి విశేషజయమును, చంద్రుఁడును గురుఁడును బిక్కిలిశుభమును, బుధుఁడు సకలకార్యలాభ మును, శుక్రుఁడు ప్రభుత్వసంపదను, అంగారకుండు గొప్పకీర్తిని, రాహువు శత్రుజయమును, శని దీర్ఘరోగమును, ఇచ్చుచుందురు.

శ్లో॥ శశిబుధగురుశుక్రా స్సూర్యరాహ్వర్కిభౌమాః ।
వ్రజతిహినరనాథః క్షిప్రమేకాదశస్థాః ।
ద్రుతమిహరిపువర్గం ఘ్నంతినూనంప్రయాతుః ।
విచరతిగజరాజోయుద్ధమధ్యస్థితోవా ॥ ౧౦౬ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు ౧౧ లోనుండెడు రవి చంద్ర కుజ బుధ గురు శుక్ర శని రాహువులు, ప్రయాణముచేసినరాజును యుద్ధమధ్యమం దున్నవానినైనను గజరాజువలె క్రీడించువానిజేసి జయమునిచ్చుచుందుర నిన ౧౧ లో నన్నిగ్రహంబులును మంచిదనిభావము.

శ్లో॥ క్షితిజరవిసుతార్కాస్సైంహికేయోనరాణాం ।
జనయతిరజనీశః శ్రేష్ఠభృత్యేషుభేదం ॥
రిపుజయధననాశం భృత్యనాశంచకుర్యుః ।
యదబుధగురుశుక్రా ద్వాదశస్థాభవంతి ॥ ౧౦౭ ॥

తా॥ ప్రయాణలగ్నమునకు ౧౨లోనుండెడు కుజ రవి శని రాహు వులును చంద్రుడునుతనమేలైన సేవకులలో మిత్రభేదమును కలుగజే యుదురు. బుధ గురు శుక్రులు అపజయమును ధననాశమును భృత్యనాశ ముసు చేయుదురు.

౧౪౬. త్రివిధనవమీ నిషేధము.

శ్లో॥ ప్రవేశాన్నిర్గమశ్చైవ నిర్గమాచ్చప్రవేశనం ।
నవమీజాతునోకుర్యా ద్దినేవారేతిథావితి ॥ ౧౦౪ ॥

తా॥ ప్రయాణముచేసిన ౯వ దినమునగాని ౯వ తిథిలోగాని ప్రవేశముచేయరాదు. ప్రవేశముచేసిన తొమ్మిదవనాడు మరలనచ్చటనుండి కెడలరాదు. ఎప్పటికినిది నష్టకష్టములనిచ్చునది. దీనికేప్రయాణనవమిప్రవేశ నవమిప్రత్యక్షనవమి యని వాడుచుందురు. నవమీప్రయాణము నిషిద్ధము.

౧౪౭. నక్షత్ర దోషాదము.

శ్లో॥ అలభ్యలభ్యభక్ష్యాన్నాన్నృత్వాస్నృప్లష్వాథతాన్వేషేత్
దత్వావాసిద్ధిమాప్నోతి దుష్టభాదీషుభూపతిం ॥ ౧౦౯ ॥

తా॥ రాజు ఆవశ్యకప్రయాణసమయమున నక్షత్రదోషము గల్గియు న్నచో నప్పుడు, తన్నక్షత్రోక్తశాంతికర భక్ష్యంబులను భుజించి వెడలిన నాదోషములేదు. ఒకవేళ అవి లభించనిచో స్మరించిగాని, స్పర్శజేసిగాని, దానముచేసిగాని వెడలనగునని గురువచనము. కుల్మాషాన్నాది తద్దినము యు మును నారదసంహితలో నెఱుంగనగును. వీటిని పాటించు నృపులుగదా పరికింపనగును.

౧౮౮. వారదోహదము.

శ్లో॥ సూర్యవారేఘృతంప్రాశ్యం చంద్రవారేపయస్తథా ।
గుడమంగారకేవారే బుధవారేతిల్లానఘి ॥ ౧౧౦ ॥
గురువారేదధిప్రాశ్యం శుక్రవారేయవాగపి ।
మాషాన్భుక్త్వాశనేర్వారే శూలేగచ్ఛేన్నదోషభాక్ ॥

తా॥ వారశూలలలో ప్రయాణము చేయవలసివచ్చినప్పుడు వరుసగా రవ్యాదివారంబులకు శాంతిగా నెయ్యి పాలు బెల్లము తిలలు పెరుగు యవలు ఉద్దులు వీటిని ఆహారముచేసికొని వెడలిన నాదోషము వారించునని వసిష్ఠవచనము. ఈవిషయము ౧౫౭ వ విషయముగా వ్రాయబడియున్నది. అయిన, మునుల సహింతలు ఏకరూపంబులనుటకై చూపఁబడె.

౧౮౯. దిగ్దోహదము.

శ్లో॥ ఘృతాన్నం కృసరాన్నంచమత్స్యాన్నం ఘృతపాయసం।
పూర్వాదిషుక్రమాద్భుక్త్వాయాతి రాజాజయత్యరీన్ ॥

తా॥ దిగ్దోషము తటస్థించినపుడు నృపుడు, తూర్పుకు నెయ్యివంటకమును, దక్షిణమునకు తులతిలాన్నమును, పశ్చిమమునకు మత్స్యాన్నమును, ఉత్తరమునకు ఘృతపాయసమును, భుజించివెడలిన జయకరంబని భావము. అని వసిష్ఠవచనము.

౧౯౦. తిథిదోహదము.

శ్లో॥ అర్కపత్రంభవేద్యాతుఃప్రథమాయాంతుభక్షణం ।
ద్వితీయాయాంభవేద్యాతుఃభక్ష్యంసత్తాంధులోదకం ॥

తృతీయాయాంయథాసర్పిఃయవాగూస్స్యాత్తతఃపరం।
పంచమ్యారభద్ధవిష్యంచషష్ట్యాం వాకాంచనోదకం ॥
అపూపభుక్తిస్సప్తమ్యా మష్టమ్యాంబీజపూరకం ।
నవమ్యాంతోయపానంస్యా ద్దోమాత్రంతుతతఃపరం॥
ఏకాదశ్యాంయవానద్యా ద్ద్వాదశ్యాంపాయసంభవేత్ ।
త్రయోదశ్యాంగుడంలేహ్యం రుధిరంస్యాచ్చతుర్దశే ॥
ముద్గోదనంభవేదోభ్యం పంచదశ్యాంయియాసతిః ।
పక్షయోరుభయోరేవంయాత్రాయోగేవిధిస్స్మృతిః॥

తా. రెండు పక్షంబులలోను ౧౫ తిథులకు వరుసగా తిథిశాంతికంబుగా భక్షణంబులు చెప్పంబడినవి, ౧ అర్కపత్రము; ౨ తండులోదకము; ౩ ఆజ్యము ; ౪ గంజి ; ౫ ఘృతాము; ౬ కాంచనోదకమనిన బంగారు పాత్రలోని నీళ్లనో, గోరోచనోదకమునో ; హరిద్రోదకమునో; ౭ అపూపములు ; ౮ మాదీఫలము ; ౯ జలప్రాశనము ; ౧౦ పంచితము; ౧౧ గోధుమలు; ౧౨ పాయసము; ౧౩ బెల్లము ; ౧౪ రక్తము; ౧౫-౩౦ లలో ఫలగము ; అని బృహస్పతి వచనము.

౧౯౧. శుభ శకునములు.

శ్లో॥ ప్రజ్వలాగ్నిశ్చతురగ నృపాసనపురాంగనాః ।
గంధపుష్పాక్షతచ్ఛత్ర చామరాందోళికాగజాః ॥౧౯౪.
భక్ష్యోత్కుంకుశమృష్టాన్న మధ్వాజ్యదధిగోవృషాః ।
మత్స్యమాంససురాధౌత వస్త్రశంఖరవధ్వజాః॥౧౯౯

పణ్యస్త్రీపూర్ణకలశ రత్నభృంగారదర్పణం ।
భేరీమృదంగపటహశంఖ వీణాదినిస్వనాఢి ॥ ౧౨౦.

వేదమంగళఘోషాస్సున్న ర్యానివై కార్యసిద్ధిదాఢి ।
కార్యసిద్ధిర్భవేద్భద్ర్యై శవేరోదనవర్జితే ॥ ౧౨౧.

తా. మండెడు నిప్ప, గుట్టెము, సింహాసనము, ఊరినారులు, గంధము, పుష్పములు, అక్షతలు, ఛత్రము, చామరములు, పల్లక్కి, ఏనుగ, భత్యములు, చెఱుకు, అంకుశము, అన్నము; తేనె, నెయ్యి, పెఱుగు, ఎద్దు, మత్స్యము, మాంసము, మద్యము, చలవబట్టలు, శంఖధ్వని, ధ్వజములు, లంజలు, పూర్ణకుంభము, రత్నములు, అద్దములు, మంగళ వాద్యములు, వేదఘోషణము, ఏడ్పులేనిశవము; ఇవి ప్రయాణ సమయమున కార్యసిద్ధి కరంబులగు వస్తువులు అని నారద వచనములు.

౧౯౨. అశుభ శకునములు.

శ్లో॥ ఔషధక్లీబబధిరై ర్జటి లోన్మత్తపావకైఃి ।
అభ్యక్తాంగారకాష్ఠాస్థి చర్మాంధచిరరోగిభిఃి ॥ ౧౨౨.

తైలకార్పాసలవణగుడ తక్రక్షౌరోరగైఃి ।
పంకకుబ్జైఃపదకమున్మక్త కేశబుభుక్షితైఃి ॥ ౧౨౩.

సనగ్నముండైర్దీప్తస్తు యాత్రాసై వఫలప్రదా ।
ప్రవేశేరోదనయుతశ్శవ స్సాయత్తుశవప్రదఃి ॥ ౧౨౪.

శాఖామృగోలూకకానాం దర్శనంశబ్దితంతథా ।
శశసూకరగోధానాం యాతుఃికార్య వినాశనం ॥ ౧౨౫.

తా. మూలికలు, చెవిటి వాఁడు, కుంటివాఁడు, జడలు దాల్చిన వాఁడు, వెట్టివాఁడు, నిప్పు, నూనెంటు కొన్నవాఁడు, రగులు చుండు కట్టెలు, ఎముకలు, చర్మములు, గ్రుడ్డి, దీర్ఘరోగి, నూనె, ప్రత్తి, ఉప్పు, బెల్లము, మజ్జిగ, కసవు పాము, బురద, పొట్టి, తలవిరియ బోసినవాఁడు, ఆకలిగొన్న వాఁడు, దిగంబరుఁడు, క్షౌరము చేసికొన్నవాఁడు, ఇవి కనుపడెనేని ప్రయాణమున ఫలము కాదు. ప్రవేశమున పీనుగపడి యేడ్చు చుండుటను చూచినన్నట్లే శవలాభము నిచ్చును, కోతిగూబలు కనుపడినను కూసినను కార్యహాని. కుందేలుపంది ఉడత ఇవిగూడ కార్యహాని నిచ్చును. అని కశ్యపవసిష్ఠవచనంబులు ఇట్లే, ఇంకయును ప్రయాణాగ్నము నపసరించిగల్గు శుభాశుభ శకునంబులు మొదలగునవి విస్తారముగా శకున శాస్త్రంబున నుప్రసిద్ధంబులు ; గ్రంథ విస్తరముచే నిచట సంక్షేపింపంబడి యున్నది.

"యదాహిశకునంపశ్యే ద్విపరీత ముపస్థితం । సఫృతం కాంచనం దత్వానిర్విశంకస్సుఖం ప్రవేత్" అపశకునమయినపుడు, అత్యావశ్యకముగా వెడలవలసి యున్నచో హిరణ్యముతోడ భృతదానముంజేసి నిర్భయముగా వెడలనచ్చునని రత్నమాలలోను ; "జాతేవిరుద్ధేశకునేనైవ్యనీనో । వ్యావృత్యకృత్వాకర పాదశౌచం ॥ ఆచమ్యచ స్థిరతరోరగస్థాన్। తిష్ఠే త్ప్రపశ్యేచ్ఛకునాంతరాణి" అపశకునమైన వెనకకుతిరిగి చేతులు కాళ్లు కడిగి ఆచమనంబుజేసి, పాలచెట్టుక్రింద శుభశకునమును నిరీక్షింపుచుని వసం తరాజవచనము. ఇట్లు సంగ్రాహ్య విషయంబులు అపారంబులు.

17-3. కార్యనిర్ణయము.

శ్లో॥ సమస్తగుణసంపదాం నఖలులబ్ధికర్తైర్నిజై ।
గుణప్రచురతా తతో బహుమతాచదోషాల్పతా ॥

నభూరిగుణసంచయే ప్రభవతీహ్య దోషాల్పతా ॥
హ్యుదర్చిషిహుతాశనే సలిలబిందురేకోయథా ॥౧౬౬

తా. క్రొద్ది పినంబులలో సకలగుణ సంపూర్ణంబగు సుముహూర్తము దుర్లభముగదా ? కావున గుణబాహుళ్యముగల్గి దోషము లల్పముగానుండెడు ముహూర్తము గ్రాహ్యము. ఎక్కువ గుణములున్నపుడు అల్ప దోషములు ఏమియునుచేయవు. ఎట్లనిసి జ్వలించుచుండెడు అగ్నియందు నీటి చుక్కలు నలె పోవును. అని శ్రీపత్యాచార్య వచనము.

మం గ ళ ము.

శ్లో॥ యశ్శివోనామరూపాభ్యాం యాదేవీసర్వమంగళా ।
తయోస్స్మరణమాత్రేణ సర్వదాజయమంగళం ॥ * ॥

తా. ఏభగవంతుండు రూప నామంబులతో మంగళాత్మకుండో, ఏదేవత సర్వమంగళాంబయని సుప్రసిద్ధురాలో ; ఆదంపతుల స్మరణమాత్ర ముచేత జయంబును మంగళంబును గల్గుచుండును.

సమస్త సన్మంగళానిభవంతు, సర్వేజనా స్సుఖినోభవంతు. ధర్మోవర్ధతు.

ఇట్లు శ్రీమత్సిద్ధాంతి శివశంకరశాస్త్రి పుత్రుండైన శ్రీ సుబ్రహ్మణ్య శర్మచే సంగ్రహించి వ్రాయంబడిన ఆంధ్రతాత్పర్య వివరణముతో సమేతంబయిన ముహూర్త రత్నావళిలో ౧౦ వ
యాత్రా ప్రకరణము, సర్వంబును
సమాప్తము.

శ్రీకాలాత్మకుండగు లోకాత్ముండు ప్రసన్నుండగు గాత.

సంపత్ కుమార్ మేడవరపు

ముహూర్త రత్నావళియొక్క

విషయ సూచిక.

(దీనిలో ౪౮ విషయంబులు నిరూపింపబడియున్నది.)

సంఖ్య	విషయములు.	పుట	సంఖ్య	విషయములు.	పుట
౧	మంగళాదికము.	౧	౧౦	దగ్ధయోగము	౬
౨	గ్రంథ ప్రయోజనము.	౨	౧౧	విషయోగము	౭
	(౧. శుభాశుభ		౧౨	హుతాగనయోగము	...
	ప్రకరణము.)		౧౩	యమఘంటకయోగము	...
౩	తిథ్యధిపతులు	౨	౧౪	మాసశూన్యతిథులు	౮
౪	తిథిసంజ్ఞా ఫలములు	౩	౧౫	తిథినక్షత్ర యోగవిశేషము	౯
౫	నందాదియోగ ఫలములు	...	౧౬	వైత్రాదుల శూన్యతారలు	...
౬	వారనిషిద్ధతిథులు	౪	౧౭	వైత్రాదుల శూన్యరాసులు	౧౦
౭	వారనిషిద్ధనక్షత్రములు	...	౧౮	తిథిగతదగ్ధల్గ్నంబులు	౧౧
౮	క్రకచాది యోగములు	౫	౧౯	ఆనందాది యోగంబులు	౧౨
౯	కృత్యవిశేష నిషిద్ధతిథులు	...	౨౦	హాలాహల యోగఫలము	౧౩

సం	విషయములు.	పు
౨౧	దుర్యోగహార రవియోగము	౧౪
౨౨	వైయోగంబులకు దేశవ్యవస్థ	౧౪
౨౩	శుభకర్మ వర్జ్యవస్తువులు.	...
౨౪	కులికాదిమర్మ ... ర్మములు.	౧౯
౨౫	హోలాష్టకనిషేధము	౨౦
౨౬	భద్రాపవాదము	౨౧
౨౭	మలమాసత్యాజ్యములు	౨౨
౨౮	గురుశుక్రాస్తాదిదోషము	౨౩
౨౯	సింహమకర గుర్వపవాదము	౨౪
౩౦	గురుశుక్ర సమస్తకదోషము	...
౩౧	వారప్రవృత్తి ఫలము	...
౩౨	ప్రశ్నకాలిక హోరాఫలము	౨౫
౩౩	ఇష్టైనక్షత్రంబులలోను.	౨౬
౩౪	శుభకర్మవర్జ్యదినములు	...
౩౫	యుగాదులు.	౨౭
౩౬	మన్వాదులు	...

సం	విషయములు.	పు
	(౨ నక్షత్ర ప్రకరణము.)	
౩౭	నక్షత్రేశ కృత్యములు	౨౮
౩౮	ధ్రువనక్షత్ర కృత్యములు	౩౬
౩౯	చరనక్షత్ర కృత్యములు	...
౪౦	ఉగ్రనక్షత్రకృత్యములు	౩౭
౪౧	మిశ్రనక్షత్ర కృత్యములు	౩౮
౪౨	లఘునక్షత్ర కృత్యములు	...
౪౩	మృదునక్షత్ర కృత్యములు	౩౯
౪౪	తీక్ష్ణ నక్షత్ర కృత్యములు	౪౦
౪౫	ఆధోముఖ ... కృత్యములు	...
౪౬	ఊర్ధ్వముఖర్క్ష కృత్యములు	౪౧
౪౭	తిర్యఙ్ముఖర్క్ష కృత్యములు	...
౪౮	నవవస్త్ర ధారణకు	౪౨
౪౯	ప్రవాళ పలయాది ధారణకు	౪౩
౫౦	రత్నాభరణ ధారణకు	...
౫౧	స్త్రీలకు పీట్లలో విశేషము	౪౪
౫౨	స్త్రీశతభిషక్ స్నాననిషేధము	...

సం	విషయములు	పు	సం	విషయములు.	పు
౫౩	అకస్మిక దగ్ధ వస్త్రోత్థఫలము	౮౫	౭౦	ఖడ్గాది ధారణకు	౫౫
౫౮	నింద్యకాలనవ వస్త్రోధారణము	౮౬	౭౯	శయ్యాది గ్రహణమునకు	...
౫౫	వృక్షలతాద్యా రోపణకు	౮౭	౭౨	అంధకాది నక్షత్రంబులు	౫౬
౫౬	గోక్రయ విక్రయమునకు	...	౭౩	అంధాది నక్షత్రంబులు	...
౫౭	భైషజ్య ముహూర్తము	...	౭౪	ధనప్రయోగ నిషిద్ధ తారలు	౫౭
౫౮	ఆయుష్కర యోగంబులు	౮౮	౭౫	జలాశయా రంభమునకు	...
౫౯	నైస్వమున జన్మర్క్ష నిషేధము	...	౭౬	సంగీత నృత్తాదులకు	౫౮
౬౦	సూచీకర్మ ముహూర్తము	...	౭౭	సేవకాదానముహూర్తము	౫౯
౬౧	క్రయ విక్రయ మునకు	౮౯	౭౮	ఋణదానా దానమునకు	౬౦
౬౨	అశ్వ విషయ ముహూర్తము	౯౦	౭౯	దున్నుటకు ముహూర్తము	౬౧
౬౩	హస్తి కార్యమునకు	౯౧	౮౦	బీజావాపమునకు	౬౨
౬౪	సామ్నులుచేయించుటకు	౯౨	౮౧	బీజావాప ఫణిచక్రము	...
౬౫	రత్నాభరణంబులకు	౯౩	౮౨	భీజావాప లగ్నశుద్ధి	౬౩
౬౬	ముక్తావజ్రాది భూషణాంబులకు	౯౩	౮౩	హలచక్రము	...
౬౭	వెండి బంగారు పాత్రలకు	...	౮౪	వస్తి విశేచ నాదులకు	౬౪
౬౮	ముద్రాపాతనమునకు	...	౮౫	శాంతికపౌష్టిక కర్మలకు	౬౪
౬౯	నూతన వస్త్ర క్షాళనకు	౯౪	౮౬	ధానచ్ఛేద మునకు	...

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౮౭	ధాన్యమర్పన మునకు	౬౫	౧౨౪	సామాన్య లగ్నశుద్ధి	౭౬
౮౮	సస్య రోపణ మునకు	...	౧౦౫	జ్వరోత్పత్తి నక్షత్రఫలము	౭౭
౮౯	ధాన్యస్థాపన మునకు	...	౧౦౬	రోగిమాన యోగములు	౭౮
౯౦	ధాన్య వృద్ధికి	౬౭	౧౦౭	ప్రేతదాహ ముహూర్తము	౭౯
౯౧	శాంతిక పౌష్టికాదికమునకు	...	౧౦౮	క్రిపుష్కర యోగంబులు	౮౦
౯౨	హోమ మాహుతి శుద్ధికి	౬౮	౧౦౯	శవదాహ నిషిద్ధ కాలములు	౮౧
౯౩	తన్మూహూర్త దోషశాంతి	౭౦	౧౧౦	అభుక్తమూల స్వరూపము	౮౨
౯౪	హోమకాల విశేషము	...	౧౧౧	మూలాశ్లేషజనన ఫలం	౮౩
౯౫	వాస్తి కనవాన్న భక్షణము	౭౧	౧౧౨	జ్యేష్ఠాజనన ఫలము	౮౪
౯౬	నౌకాఘటనమునకు	౭౨	౧౧౩	విశేష సూచన	...
౯౭	నౌకాచలన మునకు	...	౧౧౪	జలాశయారామ దేవప్రతిష్ఠకు	౮౫
౯౮	నౌకా యాత్రకు	౭౩	౧౧౫	ప్రతిష్ఠావిశేషము	౮౬
౯౯	ఆభి చారిక మునకు	...	౧౧౬	నైనాశక నక్షత్రంబులు	౮౭
౧౦౦	ఆరోగ్య స్నానమునకు	...	౧౧౭	పక్షిణాయనదేవ ప్రతిష్ఠ	౮౮
౧౦౧	శిల్ప విద్యాముహూర్తము	౭౪	౧౧౮	ప్రతిష్ఠావార ఫలములు	...
౧౦౨	సంధాన ముహూర్తము	౭౫	౧౧౯	ప్రతిష్ఠా లగ్నశుద్ధి	౮౯
౧౦౩	పరీక్షాముహూర్తము	...	౧౨౦	దేవోచితలగ్న నక్షత్రములు	౯౧

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
	(3సంక్రాంతి ప్రకరణం)		౧౩౬	వేధావిచార ప్రయోజనము	...
౧౨౧	సంక్రాంతి నామఫలంబులు	౯౨	౧౩౭	రవి భావసంచార ఫలము	౧౦౬
౧౨౨	సంక్రమణ కాలఫలంబులు	౯3	౧౩౮	చంద్ర భావసంచార ఫలము.	౧౦౭
౧౨3	జన్మర్క్ష సంక్రాంతిఫలము	౯౪	౧౩౯	కుజ ౧౨ భావచార ఫలము	౧౦౮
౧౨౪	చంద్రాది సంక్రమణంబులు	...	౧౪౦	బుధ ౧౨ భావచార ఫలము	౧౦౯
౧౨౫	సంక్రాతి శుభా శుభంబులు	౯౬	౧౪౧	గురు ౧౨ భావచార ఫలము	...
౧౨౬	సంక్రమణ బలానుగుణ ఫలము	౯౭	౧౪౨	శుక్ర ౧౨ భావచార ఫలము	౧౧౦
౧౨౭	తారాబలముపై చంద్ర శుభము	౯౮	౧౪3	శని ౧౨ భావచార ఫలము	౧౧౧
౧౨౮	చంద్రునితోచేరినగహఫలములు	౯౯	౧౪౪	రాహు ౧౨ భావచార ఫలము	౧౧౨
౧౨౯	మలమాసపర్జ్యావర్జ్య విచారము	౧౦౦	౧౪౫	గ్రహఫలపరిపాకము.	...
	(౮ గోచర ప్రకరణంబు)		౧౪౬	గోచరబలములేనిబోవర్జ్యము	౧౧3
౧౩౦	రవిగోచర విచారము	౧౦౨	౧౪౭	అపుడు శాంతిముఖ్యము	...
౧౩౧	చంద్రగోచర విచారము	౧౦3	౧౪౮	శాంత్యనావశ్యక సూచనలు	౧౧౪
౧౩౨	కుజగోచర విచారము	...	౧౪౯	రాహు గోచరవిశేషము	...
౧౩3	బుధగోచర విచారము	౧౦౪	౧౫౦	చంద్రబలమున విశేషము.	౧౧౭
౧౩౪	గురుగోచర విచారము	...	౧౫౧	పక్షాను సారచంద్ర ఫలము	...
౧౩౫	శుక్రగోచర విచారము	౧౦౫	౧౫౨	పీడానివారక రత్నధారణము.	౧౧౮

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౧౫౩	చంద్ర తారాబల విచారము.	...	౧౬౯	ప్రథమర్తుశుభ ఫలాపవాదము	౧౩౧
౧౫౪	ఉత్తమాధమ తారలు	౧౫౯	౧౭౦	ప్రథమర్తు కాలఫలము	...
౧౫౫	చంద్రతారాబల తారతమ్యము	...	౧౭౧	ప్రథమర్తు నక్షత్రఫలము	౧౩౨
౧౫౬	దుష్టతారకు శాంతి	౧౬౦	౧౭౨	ప్రథమర్తు వస్త్రీఫలము	౧౩౩
౧౫౭	తారాంశాది విచారము	...	౧౭౩	ఆర్తవబిందు ఫలము	...
౧౫౮	చంద్రుని ద్వాదశావస్థలు	౧౬౧	౧౭౪	ప్రథమర్తు సమయఫలము	౧౩౪
౧౫౯	దుర్దోష పరిహారకశాంతి	౧౬౨	౧౭౫	నిందర్శన జోదర్శనము	...
౧౬౦	ఫలకారి గ్రహకాలము	...	౧౭౬	ఆర్తవస్థల విశేష ఫలము	౧౩౫
౧౬౧	పంచాంగదోష శాంతి	౧౬౪	౧౭౭	ఆర్తవస్థల విశేషఫలము	౧౩౫
౧౬౨	గోచరఫల పరిపాకము	౧౬౫	౧౭౮	రజోచర్మనా స్పృశ్యత్వము	...
	(౫ సంస్కార ప్రకరణం)		౧౭౯	తత్తారణ నిరూపణము	౧౩౬
౧౬౩	సంస్కార విచారము	౧౬౬	౧౮౦	రజోవతికి కర్మాధికారము	...
౧౬౪	సంతాన మహిమ	౧౬౭	౧౮౧	స్త్రీలకు ఋతుకాలావధి	...
౧౬౫	గర్భాధాన కాలనిషేధము	౧౬౮	౧౮౨	ప్రథమార్తవ స్నానమునకు	౧౩౭
౧౬౬	ప్రథమార్తవ ఫలఫలము	౧౬౯	౧౮౩	దుష్టరజో దర్శనశాంతి	...
౧౬౭	ప్రథమర్తు వారఫలము	౧౭౦	౧౮౪	గర్భాధాని షేధకాలము	౧౩౮
౧౬౮	ప్రథమర్తు లగ్నఫలము	...	౧౮౫	గర్భాధాన లగ్నవిచారము	౧౩౯

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౧౮౬	మధ్యమన క్షత్ర గ్రాహ్యత	౧౪౧	౨౦౩	ప్రసూతా స్నానము	౧౫౪
౧౮౭	సీమంత సంస్కారమునకు	...	౨౦౪	తన్నిషిద్ధ నక్షత్రంబులు	...
౧౮౮	దీనికి శుక్రాస్తాదులు లేవు	౧౪౪	౨౦౫	స్తన్యపాన ముహూర్తము	౧౫౫
౧౮౯	గర్భిణీజ్ఞమా సాధ్వీశ్వరులు	...	౨౦౬	దంతజనన ఫలవిచారము	...
౧౯౦	పుంసవన ముహూర్తము	౧౪౫	౨౦౭	డోలా చక్రము	౧౫౬
౧౯౧	పుంసవన వారఫలంబులు	...	౨౦౮	డోలా ముహూర్తము	౧౫౭
౧౯౨	తద్దోక్కాణాంశ ఫలము	౧౪౬	౨౦౯	నిష్క్రమణ మునకు	౧౫౮
౧౯౩	తన్నక్షత్ర విశేష ఫలము	...	౨౧౦	శిశువుకురవి చంద్రదర్శనము	౧౫౯
౧౯౪	గర్భరక్షార్థ విష్ణుపూజ	౧౪౭	౨౧౧	సూతికా జలపూజ	...
౧౯౫	తత్పూజావిధి	౧౪౮	౨౧౨	అన్నప్రాశన కాలము	౧౬౦
౧౯౬	జాతకర్మ విధానకాలము	౧౪౯	౨౧౩	తన్ముహూర్తము	...
౧౯౭	జాతకర్మ ప్రయోజనము	౧౫౦	౨౧౪	జన్మనక్షత్ర ప్రాశస్త్యము	౧౬౧
౧౯౮	నామకరణ విధానము	...	౨౧౫	లగ్నగ్రహస్థితి ఫలములు	౧౬౨
౧౯౯	నామకర్మ విశేషము	౧౫౧	౨౧౬	పూర్ణచంద్ర లక్షణము	౧౬౩
౨౦౦	నామకరణ ప్రయోజనము	౧౫౨	౨౧౭	భూమ్యుపవేశనమునకు	...
౨౦౧	ఇదిజన్మనక్షత్రానగుణము	౧౫౩	౨౧౮	జీవికా పరీక్షణము	౧౬౪
౨౦౨	మాసవాసకరణంబు	౧౫౩	౨౧౯	శిశువుకుతాంబూల భక్షణము	౧౬౫

సం	విషయములు.	పు	సం	విషయములం.	పు
౨౨౦	కర్ణవేధము హూర్తము	౧౬౬	౨౩౫	జ్యేష్ఠాదులు తగవు	౧౭౮
౨౨౧	కర్ణవేధలో విశేషము	౧౬౮	౨౩౮	సామాన్య క్షౌరమునకు	...
౨౨౨	అబ్దపూర్తి విచారము	...	౨౩౯	క్షౌరవార ఫలములు	...
౨౨౩	చౌలకర్మ విచారము	౧౬౯	౨౪౦	నిషేధక్షౌర మలక్ష్మీకరము	౧౭౯
౨౨౪	భూమకేశా దయమతగదు	...	౨౪౧	క్షౌరవర్జ్య కాలములు	౧౮౦
౨౨౫	కేతులక్షణంబులు	౧౭౦	౨౪౨	ప్రాయశ్చిత్త క్షౌరము	...
౨౨౬	గురుశుక్రాస్తములుతగవు.	౧౭౧	౨౪౩	గర్భిణీపతికి తగదు	౧౮౧
౨౨౭	చంద్రబాల్య వృద్ధనిర్ణయం	౧౭౨	౨౪౪	ముఖక్షౌర విధి	...
౨౨౮	చౌల ముహూర్తము	౧౭౩	౨౪౫	తీర్థక్షౌరము	౧౮౨
౨౨౯	చౌలవారా పవాదము	...	౨౪౬	హోరాప్రాశస్త్యము	...
౨౩౦	చౌలలగ్న నిర్ణయము	౧౭౪	౨౪౭	క్షౌరమున మృతిసూచన	...
౨౩౧	చౌలతారా బలముముఖ్యము.	౧౭౫	౨౪౮	అక్షరాభ్యాసమునకు	౧౮౩
౨౩౨	చౌల ప్రయోజనము	...	౨౪౯	విద్యారంభమునకు	౧౮౪
౨౩౩	క్షౌరచౌల భేదము	౧౭౬	౨౫౦	దీనికి గ్రహబలము	౧౮౫
౨౩౪	చౌలము తగని కాలము	...	౨౫౧	అంకురార్పణవిచారము	...
౨౩౫	దుష్టతారా పవాదము	౧౭౭	౨౫౨	అంకురార్పణ విధానము	౧౮౬
౨౩౬	చౌలకోల విశేషము	...	౨౫౩	అంకురార్పణ ముహూర్తము	౧౮౭

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౨౫౪	ఉపనయన విచారము	...	౨౭౧	గ్రహబలములలో విశేషము	౨౦౦
౨౫౫	తత్కర్తవ్యకాలము	౧౭౯	౨౭౨	త్రైవర్ణికులకు గ్రహబలము	౨౦౧
౨౫౬	ఉపనయన నక్షత్రములు	౧౯౦	౨౭౩	శాఖోక్తుల కస్తదోషము	...
౨౫౭	శాఖాభేద నక్షత్రములు	౧౯౧	౨౭౪	జ్యేష్ఠపుత్రునికి విశేషము	...
౨౫౮	నక్షత్ర వేధతగదు.	...	౨౭౫	ఆబ్దబల ముఖ్యత	౨౦౨
౨౫౯	పంచశలాకావేధ	౧౯౨	౨౭౬	అష్టకవర్గశుద్ధి ముఖ్యత	...
౨౬౦	ఉపనయన వారములు	౧౯౩	౨౭౭	పర్జ్యతిథులు	...
౨౬౧	శాఖాధిప వారములు	...	౨౭౮	రవ్యాదర్క్యంశఫలము	౨౦౩
౨౬౨	ఉపనయన తిథిఫలము	...	౨౭౯	తదంశస్థ చంద్రఫలము	...
౨౬౩	అశుభతిథులు	౧౯౫	౨౮౦	కేంద్రపాప నిషేధము	౨౦౪
౨౬౪	ఉపనయనదిన సమయము	...	౨౮౧	గుణాధిక్య గ్రహణము	౨౦౫
౨౬౫	తల్లగ్న ఫలవిచారము	...	౨౮౨	దోష దౌష్ట్యము	౨౦౬
౨౬౬	లగ్నగ్రహ బలవిచారము	౧౯౭	౨౮౩	మాతృ రజోదోషము	...
౨౬౭	చంద్రలగ్నశుభయోగము	౧౯౮	౨౮౪	తత్ప్రనుయ కర్తవ్యము	౨౦౭
౨౬౮	లగ్నచంద్రవిశేషము	౧౯౯	౨౮౫	చూడికాబంధనము	౨౦౮
౨౬౯	శాఖాధీశబలంబు	...	౨౮౬	సమావర్తనముసకు	౨౦౯
౨౭౦	తద్బలానుసారఫలంబు	...	౨౮౭	మరల వివాహకాలము	...

సం	విషయములు.	పు
	ప్రథమభాగ పూర్తి.	
	ద్వితీయ భాగమున	
	౬ వివాహప్రకరణం.	
౧	లగ్నశుద్ధి ప్రాముఖ్యము	౨౧౨
౨	అష్టవిధ వివాహములు	...
౩	ఉక్తకాలమే గ్రాహ్యము	౨౧౨
౪	వివాహప్రశ్న	...
౫	కుజదోష విచారము	౨౧౪
౬	వైధవ్యపరిహారోపాయము	౨౧౬
౭	వరనిశ్చయనిమిత్తములు	౨౧౭
౮	ఉపగ్రహతి విచారము	౨౧౮
౯	కన్యావరణ ముహూర్తము	౨౧౯
౧౦	వరణ ముహూర్తము	...
౧౧	కన్యాదాన కాలము	౨౨౦
౧౨	వివాహవయశ్ఫలము	౨౨౧
౧౩	గురుశుద్ధి ముఖ్యము	...

సం	విషయములు.	పు
౧౪	వివాహోచిత మాసములు	౨౨౨
౧౫	జన్మమాసాదుల నిషేధము	౨౨౩
౧౬	జ్యేష్ఠత్రయ నిషేధము	౨౨౪
౧౭	పరివేష నిర్ణయ విచారము	౨౨౫
౧౮	మంగళమునమంగళనిషేధము	౨౨౬
౧౯	అబ్దభేదము ముఖ్యము	౨౨౯
౨౦	మూలాశ్లేషాజకన్యావిచారము	౨౩౦
౨౧	విశాఖజ్యేష్ఠకన్యావిచారము	...
౨౨	దశకూట ఘటితార్థము	౨౩౧
౨౩	౧౮ కూటములు	...
౨౪	౯ కూటముల గుణసంఖ్య	౨౩౨
౨౫	వర్ణకూటవిచారము	౨౩౩
౨౬	వశ్యకూటవిచారము	౨౩౪
౨౭	దినకూట విచారము	౨౩౫
౨౮	యోనికూట విచారము	...
౨౯	గ్రహమైత్రీ విచారము	౨౩౭
౩౦	గణకూట విచారము	౨౩౯

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౩౦	గణకూటాపవాదము	౨౪౧	౪౮	నక్షత్రైక్య రాశ్యైక్యములు	౧౫౫
౩౨	ఏకాధిపత్య ముఖ్యత	...	౪౯	ఏకవింశన్మహా దోషంబులు	౧౫౬
౩౩	రాశికూట విచారము	౧౪౧	౫౦	తత్తారల ఫలవిశేషము	౧౫౭
౩౪	నాడీకూట విచారము	౧౪౪	౫౧	దశదోషంబులు	౧౫౮
౩౫	నాడులకు దేశభేదవ్యవస్థ	౧౪౫	౫౨	షడ్వర్గ దోషవిచారము	౧౫౯
౩౬	నాడీకూటాపవాదము	౧౪౬	౫౩	యోగినీ నక్షత్రంబులు	౧౬౨
౩౭	నాడీకూట వేధ	౧౪౭	౫౪	గండాంత దోషము	౧౬౩
౩౮	నాడీదోషశాంతి	౧౪౮	౫౫	తద్దోషపరిహారము	౧౬౫
౩౯	మహేంద్రకూటము	౧౪౯	౫౬	కర్తరీదోష విచారము	౧౬౬
౪౦	రజ్జుకూట విచారము	...	౫౭	క్రూరసామ్యాగ్రహములు	౧౬౭
౪౧	రజ్జుకూటాపవాదము	౧౫౦	౫౮	సంగ్రహ దోషవిచారము	...
౪౨	వేధాకూట విచారము	...	౫౯	అష్టమ లగ్నదోషము	౧౬౯
౪౩	స్త్రీ దీర్ఘము	౧౫౧	౬౦	తపద్దోషవాదము	...
౪౪	మహేంద్రాదుల వ్యవస్థ	...	౬౧	ద్వాదశ లగ్నదోషము	౧౭౦
౪౫	గుణపరిజ్ఞానము	౧౫౨	౬౨	విషఘటీదోషము	...
౪౬	వర్ణకూట విచారము	౧౫౩	౬౩	తిథులలో విషఘటికలు	౧౭౧
౪౭	నామనక్షత్ర గ్రహణము	౧౫౪	౬౪	వారవిషదోషములు	...

సం	విషయములు.	పు	సం	విషయములు	పు
౬౫	తద్దోష సాపవాదము	౨౭౩	౮౨	జామిత్ర దోషవిచారము	౨౯౧
౬౬	దుర్ముహూర్త దోషము	౨౭౪	౮౩	తద్దోషా పవాదము	౨౯౨
౬౭	వేధదోష విచారము	౨౭౫	౮౪	దశయోగ చక్రదోషము	౨౯౩
౬౮	అభిజిన్ముహూర్త విచారము.	...	౮౫	తద్దోషా పవాదము	౨౯౪
౬౯	పంచశలాకాచక్రము	౨౭౬	౮౬	భౌణదోష విచారము	౨౯౭
౭౦	గ్రహవేధలకు ఫలములు	౨౭౭	౮౭	పంచకదోషా పవాదము	...
౭౧	తద్విశేష సూచనలు	౨౭౮	౮౮	గ్రహదృష్టి విచారము.	౩౦౦
౭౨	సప్తశలాకావేధ	౨౭౯	౮౯	ఊర్ధ్వాస్తలగ్నశుద్ధి	౩౦౨
౭౩	క్రూరాక్రాంత దోషము	౨౮౨	౯౦	వజ్రయోగ విచారము	౩౦౪
౭౪	లత్తాదోష విచారము	౨౮౩	౯౧	సంక్రాంతి దోషవిచారము	౩౦౫
౭౫	పాతదోష విచారము	౨౮౪	౯౨	సంక్రాంతి ఫలవిశేషము.	౩౦౬
౭౬	ఖర్జూర దోషము.	౨౮౫	౯౩	నవాంశలగ్న దోషము	...
౭౭	ఏకార్గళ దోషము	౨౮౬	౯౪	వర్గోత్తమాంశ విచారము	౩౦౯
౭౮	ఉగ్రగ్రహ దోషము	౨౮౭	౯౫	పంచ్వాదిలగ్న దోషములు	...
౭౯	ఉపగ్రహ దోషము	౨౮౮	౯౬	లగ్నభంగ యోగములు	౩౧౦
౮౦	వారదుష్ట ఋక్ష దోషము	౨౮౯	౯౭	3-౧౧-౮-౬ రవిగుణము	౩౧౧
౮౧	పంచాంగదోష విశేషము	...	౯౮	3-౧౧-౮-౬ శనిగుణము	౩౧౩

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౯౯	౩-౧౧-౬ కుజ౬గురుఫలము.	౩౧౪	౧౧౬	శ్వశురాదివి ఘాగజ్ఞానము	౩౩౪
౨౦౦	ద్వాదశభావరవి ఫలము	...	౧౧౭	సంకీర్ణజాతి వివాహము	౩౩౫
౨౦౧	ఆశ్లే చంద్రఫలము	౩౧౫	౧౧౮	ప్రాక్కర్మకు దినశుద్ధి	౩౩౬
౨౦౨	ఆశ్లే కుజఫలము	...	౧౧౯	వేదికాదిని యమము	...
౨౦౩	ఆశ్లే బుధఫలము	౩౧౬	౧౨౦	గోధూళిలగ్న విచారము	౩౩౭
౨౦౪	ఆశ్లే గురుఫలము	...	౧౨౧	వివాహలగ్న సాధనము	౩౩౯
౨౦౫	ఆశ్లే శుక్రఫలము	౩౧౭	౧౨౨	వివాహము హూర్తము	౩౩౧
౨౦౬	ఆశ్లే శనిరాహుకేతు ఫలము	౩౧౮			
౨౦౭	కర్తరీదోష పవాదము	...		౭. వధూప్రవేశ ప్రకరణం	
౨౦౮	భృగుషష్ఠదోష పవాదము	...			
౨౦౯	కుజాష్టమదోష పవాదము	౩౧౦	౧౨౩	వధూప్రవేశో కాలనియమం	౩౩౧
౨౧౦	చంద్రదోష పవాదము	...	౧౨౪	ప్రవేశోచిత తిథ్యాదులు	౩౩౪
౨౧౧	అనేకదోష పవాదము	...	౧౨౫	పిత్రాదిగృహని వేశఫలము	౩౩౪
౨౧౨	దోషహర శుభబలము	౩౨౧	౧౨౬	ద్విరాగమ విచారము	౩౩౫
౨౧౩	లగ్నపతి బలప్రధానత	౩౨౩	౧౨౭	వధూప్రవేశలగ్న శుద్ధి	౩౩౬
౨౧౪	బుధగురు శుక్రబలాధిక్యత	...	౧౨౮	గురుశుక్రా స్తాదిదోషము	...
౨౧౫	వింశోపకయోగ విచారము	...	౧౨౯	ప్రతిశుక్రదోష పవాదము	౩౩౭

ముహూర్తా_రత్నాకరము_లిపయస్తూర్తిక.

సం	విషయములు.	పు
	౯.అగ్న్యాధానప్రకరణం౯	
౧౩౦	అగ్న్యాధానా వతారిక	౩౩౮
౧౩౧	ఈశ్వరాయణ ప్రశస్తి	౩౩౯
౧౩౨	అగ్న్యాధాన నక్షత్రములు	...
౧౩౩	వర్జ్య దోషము	౩౪౦
౧౩౪	ఆధాన లగ్నశుద్ధి	౩౪౦
౧౩౫	దానిచేయగ యోగము	౩౪౧
	౯రాజాభిషేకప్రకరణము	
౧౩౬	అభిషేకోచిత సమయము-	౩౪౩
౧౩౭	తద్గ్రీహస్థితి విచారం	౩౪౩
౧౩౮	తదుచిత నక్షత్రంబులు	౩౪౫
౧౩౯	దోషగ్రహస్థితి ఫలం	...
౧౪౦	సంపద్యోగములు	౩౪౬
	౧౧ యాత్రాప్రకరణం.	
౧౪౧	యాత్రా స్వరూపము	౩౪౭
౧౪౨	రాజప్రయాణ ముఖ్యత	౩౪౮

సం	విషయములు.	పు
౧౪౩	ప్రబలయాత్రా విశేషము	...
౧౪౪	జాతకాను గుణముహూర్తము	౩౫౦
౧౪౫	రవిస్థితిచే యాత్ర	౩౫౧
౧౪౬	పృష్ఠగార్క నిర్ణయము	...
౧౪౭	పసిష్ఠోక్త తిథిఫలం	౩౫౩
౧౪౮	ఉత్తమాధ మతారలు	౩౫౪
౧౪౯	వారశూలలు	...
౧౫౦	నక్షత్రశూలలు	౩౫౫
౧౫౧	శూల ఫలములు	...
౧౫౨	శూలపరి హారము	౩౫౬
౧౫౩	నక్షత్రకాల విశేషము	...
౧౫౪	నక్షత్రవర్జ్య ఘటికలు	౩౫౭
౧౫౫	మృతజీవ పక్షఫలము	౩౫౮
౧౫౬	ఆకులాది చక్రము	౩౫౯
౧౫౭	పథిరాహు చక్రము	౩౬౦
౧౫౮	ప్రయాణతిథి చక్రము	౩౬౧
౧౫౯	సర్వాంక జ్ఞానము	౩౬౪

సం	విషయములు.	పు	సం	విషయములు.	పు
౧౬౦	అడల భ్రమణము	౩౬౫	౧౭౮	అయన శుద్ధిముఖ్యము	౩౭౮
౧౬౧	యాత్రాలలాటము	౩౬౬	౧౭౯	సంముఖ శుక్రదోషము.	...
౧౬౨	యాత్రా ఫణిచక్రము	౩౬౮	౧౮౦	శుక్రమూఢ సంముఖఫలము.	....
౧౬౩	చంద్ర గర్భఫలము	...	౧౮౧	ప్రయాణ లగ్నశుద్ధి	౩౭౯
౧౬౪	చంద్రగర్భ విశేషము	౩౬౯	౧౮౨	యాత్రా సమయబలము	౩౮౦
౧౬౫	ఖాతచంద్ర విచారము	౩౭౦	౧౮౩	యాత్రాభిజి న్ముఖ్యత	౩౮౧
౧౬౬	ఘాతతిథి విచారము	౩౭౧	౧౮౪	లగ్నగ్రహ బలములు	...
౧౬౭	ఘాత వారంబులు	...	౧౮౫	ద్వాదశభావ గ్రహ ఫలము	...
౧౬౮	ఘాత నక్షత్రంబులు	౩౭౨	౧౮౬	నవమిత్ర యునిపేధము	౩౮౮
౧౬౯	యోగినీ విచారము	...	౧౮౭	నక్షత్ర దోహదము	...
౧౭౦	వారయోగి నీఫలంబు	౩౭౪	౧౮౮	వారదోహదము	౩౮౯
౧౭౧	కాలపాశ యోగము	...	౧౮౯	దిగ్దోహదము	..
౧౭౨	పరిఘామండ చక్రము	౩౭౫	౧౯౦	తిదిదోహదము	...
౧౭౩	విదిగ్ధ మనవిధి	౩౭౬	౧౯౧	శుభశకు నములు	౩౯౦
౧౭౪	సర్వదిఙ్ము క్షత్రంబులు	...	౧౯౨	అశుభ శకునములు	౩౯౧
౧౭౫	యాత్రైకార్కభాది దోషము	౩౭౭	౧౯౩	కార్య నిర్ణయము. మంగళం.	౩౯౨
౧౭౬	గ్రహవక్ర త్వదోషము	...	౧౯౭	ఇట్లు విషయ సూచిక	
౧౭౭	బలవద్వార వర్గులు శుభము	...	౧౯౦	సమాప్తము.	